गीना देवी शोध संस्थान
द्वारा पटियाला, श्रीगंगानगर व नेपाल से प्रसारित
साहित्य, शिक्षा, संस्कृति एवं शोध का अंतर्राष्ट्रीय मासिक

ISSN : 2321-8037
January 2026
(Special Issue)

Impact Factor :
7.834

Gina Shodh SANGAM

AN INTERNATIONAL MULTI DISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL

ప్రాచీన భారతీయ సాహిత్యం : వ్యక్తిత్వ వికాసం

प्राचीन भारतीय साहित्ये .....व्यक्तित्व विकासः



ప్రత్యేక సంచిక సంపాదకులు
శ్రీమతి వై. అరుణ ఝాన్సీ రాణి
డాక్టర్ కె. అరుణ

సంపాదకులు
డాక్టర్ నరేష్ కుమార్ సిహాగ్
(అడ్వ కేట్)

CH. S.D.ST. THERESA'S COLLEGE FOR WOMEN (A), ELURU
Autonomous since 1987, College of Excelllence
NAAC A+3.34/4, CGPA (V Cycle) IIC 3 ***
ELURU - ANDHRAPRADESH-534003
DEPARTMENT OF HINDI & TELUGU

CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN (A), ELURU

Autonomous since 1987, College of Excellence, NAAC A+ 3.34/4 CGPA (V Cycle), IIC 3 ***

In Collaboration with

CENTRE OF EXCELLENCE FOR STUDIES IN CLASSICAL TELUGU

(Central Institute of Indian Languages)

International Conference on

8th & 9th of January 2026

ప్రాచీన భారతీయ సాహిత్యం : వ్యక్తిత్వ వికాసం

प्राचीन भारतीय साहित्य : व्यक्तित्व विकास



Vishista Atidhi
Brahmasri
Mylavarapu Lakshmi Narasimham



Key Note Speaker
Prof. M. Sampath Kumar
Project Director ,
Prachcena Bhasha visista Adhyayana Kendram,



Key Note Speaker
Prof. SVSSN Raju
HOD, Hindi, Central University Tamilnadu



Special Guest
Dr. Sunita Sharma
Writer, New Zealand



Special Guest
Prof. Sita Ratnam Ayyagari
Dept of Telugu
GDC, Tanarapuvalsa



Speaker
Dr.K.Neeraja
Associate Prof. in Hindi
SKR Govt Degree college, Rajamahendravaram



Speaker
Dr.Konda Ravi
HOD,Telugu, Sri Vivekananda Degree College, Narayanapuram



Speaker
Dr. Varalakshmi
Associate Professor in Sanskrit, YN College Narasapur



Speaker
Dr. V.V. Sharma
Asst. Professor in Sanskrit, Gayathri College, Visakhapatnam.



Chief Guest for Validictory
Dr. Prasad Thotakura
Former President ,TANA



Speaker
Radhika Mangipudi
Writer, "Sri Sanskrurhika kala Saradhi", Singapore.



Speaker
Dr. Naresh Kumar Sehwag
Advocate, Editor
Bohal Shodh Manjusha



Speaker
Dr.J.VijayaBharathi
Asst. Professor, Dept of Hindi, GDC,Yellamanchili



Speaker
Dr.S.Priskilla
Lecture in Telugu Government Degree College, Rajamahendravaram



Speaker
Dr.India Sandhya
Tara Degree & P G College, Sangareddy, Hyderabad



Speaker
Dr. Bandana chand
Asst Professor.. HindiGDC, Champavath, Uttarakhand



Speaker
Dr. Varsha Rani
Deptt. Of Sanskrit
K. M. Institute Dr. Bhaimrao Ambedkar University Agra

Organizing Committee

Chief Patron



Mother Ernestine Fernandes
Superior & Correspondent STC

Patron



Dr.Sr. Mercy. P
Principal STC

Convener



Dr.Ch.V.Mahalakshmi
HOD. of Second Languages STC

Co - Convener



Dr.Sr. Sunila Rani. P
Vice Principal STC

www.ginajournal.com

संगम SANGAM

बहुभाषिक बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक

AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL

Chief Patron :
Mother Ernestine Fernandes
Superior & Correspondent
Ch. S. D. St. Theresa's College for Women(A), Eluru.

Patron :
Dr. Sr. P. Mercy
Principal,
Ch. S. D. St. Theresa's College for Women(A), Eluru.

Executive Editor :
Mrs. Y. Aruna Jhansi Rani, Asst. Prof in Telugu.
Dr. K. Aruna, Asst. Prof. in Telugu.
Ch. S. D. St. Theresa's College for Women(A), Eluru.

Editor :
Dr. Naresh Kumar Sihag, Adv.

Advisory Committee :
Dr. Sr. Sunila Rani. P, Vice Principal
Dr. Sr. M. Suseela, PG Directress & Controller of Examinations
Sr. M. Pallavi, Office Superintendent.
Ch. S. D. St. Theresa's College for Women(A), Eluru.

Editorial Board :
Dr. Ch. V. Mahalakshmi
HOD of Hindi & Telugu Dept.
P. Ch. Jani, Asst. Prof. in Hindi.
Ch. S. D. St. Theresa's College for Women(A), Eluru.

Chief Patron's Epigraphic Note



Dear Mrs Dr.Ch. V Mahalakshmi

At the very outset I would like to Heartily Congratulate the departments of Hindi and Telugu under the care of your able leadership, for this beautiful initiative of conducting an International Conference and for inviting me to write a foreword for the proposed journal for which I am thankful.

Titled "Ancient Indian Literature and Personality Development" this International Conference, received a very good response, was held on 8th and 9th January 2026 and was funded by Centre of Excellence for Studies in Classical Telugu – Nellore. With gratitude we thank this notable Centre for the collaboration and funding.

As goes the age-old saying Literature is the mirror of society, there is no denying the fact that every aspect of human life in all its dimensions finds a coverage under the vast umbrella of Literature-namely prose, poetry, drama, epics, etc etc. History and Culture are like the two sides of the same coin. Every period of history has its culture and customs reflected in the Literature of that age. This in turn has its impact of the life and personality of the individuals in particular and on the society at large.

Different dimensions of character building and personality development can be traced to different literary characters. Personality development of an individual refers to emotional, social, psychological, moral, and intellectual growth. It involves developing qualities such as spiritual awareness, self –discipline, emotional balance, leadership and responsibility, decision –making, accountability and credibility. Indian Literature offers many opportunities for promoting emotional maturity, encouraging ethical thinking, strengthening cultural identity, inspiring leadership and social responsibility.

I am confident that this Conference has achieved its desired goals. The Conference must have been a very enriching, educative formative and memorable experience for all involved in it, both the speakers and spectators. My sincere appreciation and applause goes to the Organizing Committee, the Convener, the Co-ordinators, the Speakers and members of the dual departments of Hindi and Telugu.

With renewed Congratulations and sincere thanks, I conclude cherishing the hope that this venture will pave the way for many more to come in the years that follow.

With prayerful best wishes,
Sr. Ernestine Fernandes.
Superior and Correspondent, Ch,S.D.St.Theresa's College for Women (A), Eluru.

Patron's Invocation



The International Journal on Ancient Indian Literature and Personality Development is not merely a publication—it is a profound call to action and reflection. Rooted in the timeless wisdom of the Vedas, Upanishads, Ramayana, Mahabharata, Bhagavad Gita, and Yoga Sutras, its pages illuminate the enduring relevance of self-realization, ethical conduct, discipline, and compassion in shaping holistic personalities for the modern age. This journal stands as a bridge between the ancient and the contemporary, reminding us that the pursuit of knowledge and virtue is a continuous journey that enriches both the individual and society.

Figures such as Rama, Arjuna, Bhishma, and Krishna embodied integrity, resilience, and wisdom, serving as timeless role models. Their lives show that personality development rests not on external success but on inner strength and moral clarity. Concepts like Triguna, Panchakosha, and the poetic vision of Sanskrit literature remind us that growth is a continuous journey of balancing qualities and cultivating self-mastery. Thus, literature becomes both a mirror of society and a guiding light for human conduct.

This journal calls upon scholars, educators, and readers to bring ancient principles into modern life, education, and leadership. In doing so, it enriches character, strengthens communities, and fosters harmony between tradition and modernity, timeless values and present-day challenges. As Patron of this esteemed initiative, I extend heartfelt gratitude to all contributors whose scholarship and presence have made this dialogue possible. Special congratulations are due to Dr. Ch. V. Mahalakshmi, Head of the Department of Hindi and Telugu, and to all members of the editorial and organizing committee, for their dedicated efforts in bringing forth this International Journal. Their commitment ensures that the wisdom of India's literary heritage continues to inspire generations and remains a living force in academic and cultural discourse.

It is my sincere hope that this journal becomes a catalyst for discovery, dialogue, and transformation—encouraging the harmonious blending of ancient wisdom with contemporary thought. May it inspire individuals to cultivate integrity, compassion, and resilience, and may it guide communities toward building a society enriched by values, knowledge, and collective progress. In this endeavor, the journal stands as both a tribute to our heritage and a promise to the future.

Dr.Sr.Mercy.P
Principal
Ch.S.D.St.Theresa's College For Women (A),Eluru



Prefatory Reflection

"ప్రాచీన భారతీయ సాహిత్యం – వ్యక్తిత్వ వికాసం" అనేది కేవలం ఒక మేధోపరమైన చర్చ మాత్రమే కాదు; అది మనిషి అంతర్ముఖ వికాసానికి, నైతికతకు మానసిక దృఢత్వానికి, మానవ విలువల ఆవిష్కరణకు మార్గదర్శకమైన ఒక జీవన తత్వం. ప్రాచీన భారతీయ సాహిత్యం—వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, భగవద్గీత—మనకు కేవలం జ్ఞానం మాత్రమే కాదు, జీవన విధానాన్ని నేర్పాయి. వ్యక్తిత్వ వికాసంలో భాగంగా మానవ హృదయాన్ని ఆత్మతో అనుసంధానించాయి.

ఈ సందర్భంలో ఉపనిషత్తుల నుంచి ఒక అర్థవంతమైన సూక్తిని మననం చేసుకోవడం సార్థకం: "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" – కఠోపనిషత్

వ్యక్తిత్వ వికాసానికి మూలమైన ఈ మహావాక్యం మనల్ని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపి, నిరంతర అధ్యయనం ద్వారా పరిపక్వత సాధించమని ప్రేరేపిస్తుంది. సాంకేతిక పురోగతి వేగంగా జరుగుతున్నప్పటికీ, సత్యం, ధర్మం, కర్తవ్యబోధ, ఆత్మనియంత్రణ వంటి విలువలను ప్రాచీన భారతీయ సాహిత్యమే మనకు బోధించింది. ఈ అంతర్జాతీయ సదస్సు విజ్ఞాన వినిమయం, సంస్కృతుల మధ్య మేధోమథనం, సమగ్ర మానవ వికాసంపై లోతైన అవగాహనకు వేదికగా నిలిచింది.

పండితులు, విద్యావేత్తలు, పరిశోధకులు ఆ జ్ఞానాన్ని ఆధునిక సందర్భంలో పునర్వ్యాఖ్యానించి వ్యక్తిత్వ వికాసానికి కొత్త దిశలను ఆవిష్కరించారు. ఈ సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను పుస్తకరూపంలోకి తీసుకువచ్చిన హిందీ–తెలుగు విభాగానికి అభినందనలు.

డాక్టర్. సిస్టర్. సునీల రాణి. పి
ఉప ప్రధానాచార్యులు
సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాల, ఏలూరు.

ప్రవేశిక



అత్యంత గౌరవం మరియు సంతోషంతో మేము "ప్రాచీన భారతీయ సాహిత్యం మరియు వ్యక్తిత్వ వికాసం" అనే అంతర్జాతీయ సదస్సు పరిశోధనా పత్రికను సమర్పిస్తున్నాము. మానవ వ్యక్తిత్వ వికాసం అనేది అనేక యుగాలుగా విభిన్న సంస్కృతులలో చర్చనీయాంశం. ప్రాచీన భారతీయ సాహిత్యం మన సంస్కృతి, ఆధ్యాత్మికత, నీతి, జ్ఞానం, జీవన విధానాల సమాహారం. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలు, కవిత్వం వంటి రూపాల్లో అది మనకు అందింది. ఈ సాహిత్యం వ్యక్తి ఆత్మవికాసానికి మార్గదర్శకంగా నిలిచి, ధర్మం, న్యాయం, కర్తవ్యబోధను నేర్పుతుంది. ఉపనిషత్తులు, యోగసూత్రాలు మనసు నియంత్రణ ద్వారా శ్రేయస్సు సాధ్యమని చెబుతాయి. సాహిత్యం సమానత్వం, దయ, క్షమ, సహనం వంటి విలువలను పెంపొందిస్తుంది.

ఈ సదస్సు యొక్క ప్రధాన అంశం మానవ వ్యక్తిత్వ వికాసంలో ప్రాచీన భారతీయ సాహిత్యం యొక్క శాశ్వత ప్రాముఖ్యతను వెలుగులోనికి తేవడమే. మన ప్రాచీన గ్రంధాలు వ్యక్తిత్వం అనేది కేవలం బాహ్య ఆకర్షణ మాత్రమే కాకుండా నిజాయితీ, క్రమశిక్షణ, సహన శక్తి బలాలను పెంపొందించుకోవడమే అని గుర్తు చేస్తాయి.

ప్రాచీన భారతీయ సాహిత్యం కేవలం వారసత్వం కాదు; అది నేటి విద్యార్థులకు, సమాజానికి మార్గదర్శి. వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన విలువలు, ధర్మబోధ, ఆత్మవిశ్వాసం ఇందులో నిక్షిప్తమై ఉన్నాయి. రామాయణం, మహాభారతం, ఉపనిషత్తులు, యోగసూత్రాలు నిజాయితీ, ధైర్యం, జ్ఞానం, క్రమశిక్షణను బోధించి, యువతకు ఆదర్శాలుగా నిలుస్తాయి. ఈ సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆచరణలో పెట్టినప్పుడు సమాజం సుస్థిరంగా, సద్గుణసంపన్నంగా మారుతుంది.

ఈ సదస్సు నిర్వహణను సుసాధ్యం చేసిన యాజమాన్య సభ్యులు కరెస్పాండెంట్ గౌరవనీయులు మదర్ ఎర్నెస్టిస్ ఫెర్నాండెస్, ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మర్సి గారు, ఉప ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ సునీల రాణి, పరీక్షల నియంత్రణధికారిణి డాక్టర్ సిస్టర్ సుశీల గార్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అదేవిధంగా ఆఫీసు సూపరింటెండెంట్ సిస్టర్ పల్లవి, సిస్టర్ సునీత గార్లకు కూడా మా మనఃపూర్వక ధన్యవాదాలు. వారి సమర్థత మరియు అంకితభావం ఈ సదస్సును నిర్విఘ్నంగా నడిపించాయి.

ఈ సంచిక మన ప్రాచీన భారతీయ సాహిత్యం లోని విభిన్న గొప్ప వ్యక్తిత్వాలను భావితరాలకు అందిస్తుందని అని ఆశిస్తున్నాము.

డా. సిహెచ్. వి. మహాలక్ష్మి
హిందీ_ తెలుగు శాఖాధ్యక్షులు
సిహెచ్. ఎస్. ది సెయింట్ మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాల.

కృతజ్ఞతాభివందనములు





ప్రాచీన భారతీయ సాహిత్యానికి మానవ వ్యక్తిత్వ వికాసంతో విడదీయరాని సంబంధం ఉంది. సాహిత్యం అనేది కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, మానవ జీవన విధానంను వివలను నిక్షిప్తమైన శక్తిని వెలికితీస్తూ ఉన్నతమైన జీవన విధానానికి దారితీస్తుంది.

సాహిత్యం సమాజానికి దర్పణమై వ్యక్తి ఆలోచనలను ఆదరణను సామాజిక బాధ్యతను మలిచే శక్తిగా నిలుస్తుంది. వేదాలు పురాణాలు ఉపనిషత్తులు ఇతిహాసాలు భగవద్గీత వంటి ప్రాచీన భారతీయ గ్రంథాలన్నీ మనకు జ్ఞానాన్ని ప్రసాదించడమే కాకుండా విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసాన్ని బోధించాయి. ఈ గ్రంథాలు ఆత్మసాక్షాత్కారానికి అమ్మ నిర్వహణకు సమగ్ర మానవాభివృద్ధికి మార్గదర్శకాలుగా నిలిచాయి.

మానవుడు సమాజంలో ఆదర్శవంతమైన ఫలప్రదమైన జీవనాన్ని గడపటానికి సత్యము అహింస త్యాగము పవిత్రత వంటి సద్గుణాలను ఆచరించాలని, తద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమని బోధించేది ప్రాచీన సాహిత్యము. అంతేకాకుండా ఈ సాహిత్యం మానవుని లోపల ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని, కరుణను, సమన్వయాన్ని పెంపొందిస్తూ సమాజాన్ని సౌభ్రాతృత్వంతో, సద్వ్యవహారంతో నడిపిస్తుంది.

ఈ అంతర్జాతీయ సదస్సు మానవ వ్యక్తిత్వ నిర్మాణమునకు, సమగ్ర మానవాభివృద్ధి సంబంధిత తాత్విక_ విద్యాపరమైన చర్చలకు వేదికగా నిలిచింది. ఈ సదస్సు విజయానికి సహకరించిన యాజమాన్యానికి, విద్యావేదిక సఫలం కావడానికి కృషి చేసిన మా విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. వి. మహాలక్ష్మి గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాము.

శ్రీమతి వై- అరుణ యూన్సీ రాణి

డాక్టర్ కె. అరుణ

తెలుగు అధ్యాపకులు

సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాల, ఏలూరు.

https://doi.org/10.5281/zenodo.20187050



संस्थापक सम्पादिका :
स्मृति शेष
डॉ. विश्वकीर्ति

संगम SANGAM

बहुभाषिक बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक

AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL

www.ginajournal.com



संस्थापक संरक्षक :
स्मृति शेष
श्री हरविन्द्र कमल चौधरी

वर्ष : 14, अंक : 1, जनवरी 2026 (प्राचीन भारतीय साहित्य एवं व्यक्तित्व विकास विशेषांक) ISSN : 2321-8037

सम्पादक :
डॉ. रेखा सोनी
टांटिया वि.वि., श्रीगंगानगर, राज.

प्रधन सम्पादक :
डॉ. नरेश सिहाग एडवोकेट
सचिव, गीना देवी शोध संस्थान,
भिवानी (हरियाणा)

अंतर्राष्ट्रीय सम्पादक मण्डल :
डॉ. लक्ष्मी जोशी
त्रिभुवन वि.वि. काठमाण्डू।
शिओंग छन श्यू, चीन।
डॉ. ऋतु शर्मा ननंन पाँडे
साहित्यकार, शिक्षाविद, नीदरलैंड।
डॉ. सुनीता शर्मा
हिन्दी साहित्यकार, कवयित्री, संपादक
एवं शिक्षाविद् मेलबोर्न, ऑस्ट्रेलिया
डॉ. अनुरुद्ध बायन
मध्य कामरूप कॉलेज, सुभा
जिला बारपेटा, असम।
डॉ. सृष्टि चौधरी
लेक्चरर, इलेक्ट्रानिक्स एंड
कम्युनिकेशन, सरकारी पॉलिटेक्निक
कॉलेज फॉर गर्ल्स, पटियाला, पंजाब।
श्री श्रेष्ठ चौधरी,
सीनियर मैनेजर,
स्टेट बैंक ऑपफ इंडिया, साहिबजादा
अजित सिंह नगर, मोहाली, पंजाब।

कानूनी सलाहकार :
डॉ. रामफल दलाल एडवोकेट,
श्रीमती रूपिन्द्र कौर, एडवोकेट

सलाहाकार समिति (Advisory Committee)

डॉ. सुलक्षणा अहलावत
अंग्रेजी प्रवक्ता, शिक्षा विभाग
नूंह (हरियाणा)
डॉ. अरूणा अंचल
बाबा मस्तनाथ विश्वविद्यालय,
रोहतक (हरियाणा)
डॉ. सुशीला
चौधरी बंसीलाल विश्वविद्यालय, भिवानी।
डॉ. अल्पना शर्मा
आईएएसई विश्वविद्यालय सरदारशहर
डॉ. विजय महादेव गाडे
बाबा साहेब चितले महाविद्यालय
भिलवडी (महाराष्ट्र)
डॉ. लता एस. पाटिल
राजीव गांधी बीएड कॉलेज
धारवाड़ (कर्नाटक)
डॉ. रीना कुमारी
दशमेश गर्ल्स कॉलेज,
अल्ला बक्श, मुकेरिया, पंजाब।
श्री राकेश शंकर भारती
साहित्यकार, अनुवादक, यूक्रेन।
डॉ. हेमराज न्यौपाने
काठमाण्डु, नेपाल।
डॉ. ममता तनेजा
अबोहर, पंजाब।
डॉ. प्रियंका खंडेलवाल
बराण, राजस्थान।
डॉ. संदीप
ओम विश्वविद्यालय, हिसार।
डॉ. मधुबाला
राजकीय महाविद्यालय, लाखनमाजरा।
डॉ. पीयूष कुमार द्विवेदी
जगद्गुरू रामभद्राचार्य दिव्यांग
विश्वविद्यालय, चित्रकूट, उत्तरप्रदेश
डॉ. हवासिंह ढाका
राजकीय महाविद्यालय, हिन्दुमलकोट,
श्रीगंगानगर (राजस्थान)
डॉ. मानसिंह दहिया
संस्कृत प्रवक्ता, शिक्षा विभाग हरियाणा
डॉ. राजेश शर्मा
शिक्षा संकाय, टांटिया विश्वविद्यालय,
श्रीगंगानगर (राजस्थान)
डॉ. मोहिनी दहिया
माती जीतोजी कन्या महाविद्यालय,
सूरतगढ़ (राजस्थान)
डॉ. मुद्दस्सिर अहमद भट्ट
हिन्दी विभाग,
कश्मीर विश्वविद्यालय श्रीनगर, कश्मीर
डॉ. सीहेच वी. महालक्ष्मी
सीहेच एसडीएसटी थेरेसा महिला
महाविद्यालय, एलुरू, आंध्र प्रदेश
डॉ. मोरवे रोशन के.
यूनाईटिड किंगडम।
डॉ. अनुपमा, पूर्व प्रोफेसर,
अंकारा विश्वविधालय, अंकारा, टर्की
डॉ. आर.के विश्वास
अध्यक्ष होम्योपैथिक, लखनऊ।

प्रकाशक, स्वामी एवं मुद्रक **डॉ. नरेश सिहाग**, एडवोकेट ने **मनभावन प्रिन्टर्ज**, पुराना बस स्टैण्ड रोड़, नया बाजार, भिवानी से छपवाकर 202, पुराना हाऊसिंग बोर्ड, भिवानी-127021 (हरियाणा) से जारी किया।

संगम SANGAM

बहुभाषिक बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक

AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL

(Journal of Literature, Arts, Science, Commerece, Culture, Humanities and Social Sciences)

सचिव :

डॉ. नरेश सिहाग एडवोकेट
202, पुराना हाऊसिंग बोर्ड,
भिवानी-127021 (हरियाणा)

Email : grngobwn@gmail.com
मो. 09466532152

संगम मासिक पत्रिका में प्रकाशित रचनाओं/लेखों की मौलिकता का दायित्त्व स्वयं रचनाकारों/लेखकों का है। उससे सम्पादक व प्रकाशक का सहमत होना आवश्यक नहीं। किसी भी प्रकार का विवाद होने पर न्यायक्षेत्र केवल भिवानी (हरियाणा) होगा।
सम्पादन और प्रबंधन के सभी पद पूर्ण रूप से अवैतनिक हैं।

Published by :
Gugan Ram Educational & Social Welfare Society (Regd.)
202, Old Housing Board,
Bhiwani-127021 (Haryana) INDIA
Email : grsbohal@gmail.com
Facebook.com/bohalshodhmanjusha
Website : www.bohalsm.blogspot.com
WhatsApp : 9466532152

All Right Reserved by Publisher & Editor

Price

Individual/Institutional : 1300/-

Disclaimer :

1. Printing, Editing, Selling and distribution of this Journal is absolutely honorary and non-commercial.
2. All the Cheque/Bank Draft/IPO should be sent in the name of Gugan Ram Educational & Social Welfare Society payable at Bhiwani.
3. Articles in this journal do not reflect the Views or Policies of the Editor's or the Publisher's. Respective authors are responsible for the originally of their views/opinions expressed in their articles.
4. All dispute will be Subject to Bhiwani, Hry. Jurisdication only.

Printed by : Manbhawan Printers, Old Bus Stand Road, Naya Bazar, Bhiwani (Hry.)

Impact Factor : 7.834

ISSN : 2321-8037

Gina Shodh SANGAM

Peer Reviewed & Refereed Research Journal

International Journal of Literature, Arts, Culture, Humanities and Social Sciences

UGC Valid Journal (The Gazette of India, Extraordinary Part III, Section 4, Dated July 2018)

Publisher : Gugan Ram Educational & Social Welfare Society (Regd.)

तालिका– 2

शैक्षणिक / शोध अंक की गणना हेतु विश्वविद्यालय और महाविद्यालय के शिक्षकों के लिए कार्यप्रणाली

(आकलन शिक्षकों द्वारा प्रस्तुत साक्ष्यों पर आधारित होना चाहिए, जैसेः प्रकाशनों की प्रति, परियोजना स्वीकृति पत्र, विश्वविद्यालय द्वारा जारी उपयोग तथा पूर्णता प्रमाण पत्र, पेटेंट दर्ज कराने संबंधी अभिस्वीकृति और स्वीकृति पत्र, विद्यार्थियों को पीएचडी उपाधि प्रदान किए जाने संबंधी पत्र इत्यादि।)

क्रम सं.	शैक्षणिक / शोध क्रियाकलाप	विज्ञान / अभियांत्रिकी / कृषि / चिकित्सा / पशु–चिकित्सा विज्ञान संकाय	भाषा / मानविकी / कला / सामाजिक विज्ञान / पुस्तकालय / शिक्षा / शारीरिक शिक्षा / वाणिज्य / प्रबंधन तथा अन्य संबंधित विधाएं
1	समकक्ष व्यक्ति समीक्षित अथवा विश्वविद्यालय अनुदान आयोग द्वारा सूचीबद्ध पत्रों में शोध पत्र	08 प्रति पत्र	10 प्रति पत्र
2	प्रकाशन (शोध पत्रों के अतिरिक्त)		
	(क) लिखी गई पुस्तकें, जिन्हें निम्नवत के द्वारा प्रकाशित किया गया :		
	अंतर्राष्ट्रीय प्रकाशक	12	12
	राष्ट्रीय प्रकाशक	10	10
	संपादित पुस्तक में अध्याय	05	05
	अंतर्राष्ट्रीय प्रकाशक द्वारा पुस्तक का संपादक	10	10
	राष्ट्रीय प्रकाशक द्वारा पुस्तक का संपादक	08	08
	(ख) योग्य संकाय द्वारा भारतीय और विदेशी भाषाओं में अनुवाद कार्य		
	अध्याय अथवा शोध पत्र	03	03
	पुस्तक	08	08
3	आईसीटी के माध्यम से शिक्षण ज्ञान– अर्जन, शिक्षण शास्त्र और विषयवस्तु का सृजन तथा नए और नवोन्मेषी पाठ्यक्रमों और पाठ्यचर्या का विकास		
	(क) नवोन्मेषी अध्यापन का विकास	05	05
	(ख) नई पाठ्यचर्या और पाठ्यक्रमों को तैयार करना	02 प्रति पाठ्यचर्या / पाठ्यक्रम	02 प्रति पाठ्यचर्या / पाठ्यक्रम

202, Old Housing Board, Bhiwani, Haryana-127021

www.bohalsm.blogspot.com grsbohal@gmail.com 8708822674 9466532152

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయము	వ్యాస రచయిత	పుట సంఖ్య
1	ప్రాచీన సాహిత్యం లో స్త్రీ పాత్రలు -వ్యక్తిత్వ వికాసాంశాలు	డా. అయ్యగారి సీతారత్నం	14--17
2	మనుచరిత్రలో పాత్రలు – వ్యక్తిత్వ వికాసం	శ్రీమతి వై. అరుణ ఝాన్సీ రాణి	18--22
3	శ్రీమద్భగవద్గీత 16 వ అధ్యాయం - వ్యక్తిత్వ వికాసం	డా. కొలిపాక అరుణ	23--26
4	నన్నయ మహాభారత కథలు- వ్యక్తిత్వ వికాసం	డా. లెంక సత్యనారాయణ	27--37
5	రామాయణంలో మండోదరి	డా. పి. శర్వాణి	38--39
6	ఆంధ్ర మహాభాగవతం – సమగ్ర జీవన దర్శనం	డా. కె. ఎమ్. లక్ష్మి దారపు రెడ్డి	40--44
7	ఆంధ్రమహాభారతంలోని మూషిక మార్జాల వృత్తాంతం - నైతిక విలువలు	డా. కాళిశెట్టి సంధ్య	45--50
8	పాల్కురికి సోమనాధుని రుద్ర పశుపతి కధ - వ్యక్తిత్వ వికాసం	డా. ఉడుము ఝాన్సీ	51--55
9	రామాయణము, మహాభారతం నుండి నైతిక విలువలు మరియు వ్యక్తిత్వ నిర్మాణం	డా. బి. రమేష్	56--66
10	తెలుగు భగవద్గీత - వ్యక్తిత్వ వికాసం	డా. జరుపుల రమేష్	67--74
11	శ్రీమద్రామాయణము - వ్యక్తిత్వ నిర్మాణము	డా. అయినవోలు మంజుల	75--77
12	బలి చక్రవర్తి - వ్యక్తిత్వ వికాసము	డా. జూరెడ్డి నిర్మల	78--82
13	బౌద్ధంలోని క్రమశిక్షణ అంశాలు - నేటి యువతకు ఆదర్శనీయం - ఒక పరిశీలన	డా. కె. రామ్ రెడ్డి	83--88
14	ప్రాచీన భారతీయ గురుకుల విద్య విధానంలో వ్యక్తిత్వ వికాసం – ఒక పరిశీలన	డా. యల్.ఇందిరా దేవి	89--92
15	రామాయణంలో అహల్య పాత్ర విశిష్టత	డా. రొబ్బి శశికళ	93--96
16	వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలు	డా. ఆర్. అరుణ దేవి	97--101
17	భక్తి సాహిత్యం – ఆత్మ వికాసం	డా. కె. సరళ	102--104
18	నన్నయ పద్యాలు - వ్యక్తిత్వ వికాస సూత్రాలు	డా. ఎమ్. టి. జ్యోత్స్న	105--109
19	జాతకమాల - ఉత్తమ గుణాలు	డా. ఎమ్. సమత	110--121
20	ప్రాచీన భారతీయ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం	డా. ఇండ్ల సంధ్య	122--127

21	ధమ్మ పదంలో నైతిక విలువలు	డా. సముద్రాల ప్రిస్కిల్ల	128--130
22	మహాభారతంలో "అసూయా పర్వం"	శ్రీమతి ఎం. ఎల్. ఎస్. కుమారి	131--133
23	ప్రాచీన భారతంలో శకుంతల వ్యక్తిత్వము - ఒక పరిశీలన	సాదే యాకోబు	134--138
24	సుభాషితాలలోని వ్యక్తిత్వ వికాసం	శ్రీమతి బాదార్ల ఈశ్వరి	139--141
25	ప్రాచీన భారతీయ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం - ఒక పరిశీలన	తోట చిట్టిబాబు	142--145
26	ఆంధ్రమహాభారతంలో గిరిజనుల ప్రస్తావన	గుగులోతు పూల్ సింగ్	146--151
27	సుభాషిత రత్నా లు - వ్యక్తిత్వ వికాసం	పెదప్రోలు శివ ప్రసాద్	152--156
29	శ్రీ మదాంధ్ర మహాభారతం - వ్యక్తిత్వ వికాసం	డా. నారగోని సైదులు	157--164
30	వ్యక్తిత్వ వికాసంలోని నైతిక విలువలు	వై.జ్యోతి	165--172
31	శతక సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం	బూర్ల అనూష	173--175
32	ఇతిహాసాలలో వ్యక్తిత్వ వికాసం	చిలకా విజయ	176--180
33	భర్తృహరి నీతి శతకం: వ్యక్తిత్వ వికాసం	గూడపాటి అనిల్	181--188
34	భగవద్గీత - వ్యక్తిత్వ వికాసం	జి. విజయభాస్కర రావు	189--192
35	ప్రాచీన భారతీయసాహిత్యం : వ్యక్తిత్వ వికాసం	శ్రీమతి కె. కుసుమ కుమారి	193--195
36	ఆంధ్ర మహాభారతము మానవ విలువలు - ఒక పరిశీలన	బి. శంకర్, ఎస్. రవికుమార్	196--203
37	भर्तृहरि सुभाषितेषु...व्यक्तित्व विकासः	డా. వారణాసి వెంకటేశ్వర శర్మ	204--207
38	श्रीमद्भगवद्गीता...व्यक्तित्व विकासः	డా. కె..వి.ఆర్.బి. వరలక్ష్మి	208--213
39	**వేదోపనిషత్తులు - వ్యక్తిత్వవికాసము**	డా.జి. అమృత పల్లి తాయారు	214--219
40	भगवद्गीता अनुसरेण व्यक्तित्व निर्माणं एकम् शास्त्रीयमवलोकनम	డా. ఎ. రామకృష్ణ, బి.వినాయకుడు	220--223
41	महिला साहिधकारता...प्राचीनाधुनिकपरिप्रेक्षा	డా. పి. శ్రీవల్లి	224--229

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 14–17
https://doi.org/10.5281/zenodo.20187050

ప్రాచీన సాహిత్యం లో స్త్రీ పాత్రలు -వ్యక్తిత్వ వికాసాంశాలు

డా.అయ్యగారిసీతారత్నం
తెలుగు ప్రొఫెసర్

ఇంగ్లీషులోని పర్సనాలిటీకి సమానర్థకాలుగా మూర్తిమత్వం లేదా వ్యక్తిత్వం అని ఉపయోగిస్తున్నారు. ప్రాచీన కాలంలో భారతదేశంలో దీనికి శీలము అనేపదం ఉపయోగించేవారు.

మూర్తిమత్వం లేదా పర్సనాలిటీ అనే పదం లాటిన్ పదమైన పర్సోనా అనే పదం నుంచి ఆవిర్భవించింది. పర్సోనా అంటే ముసుగు లేదా మాస్క్ అని అర్థం. గ్రీకు నాటకాలలో మాస్కల్ ధరించి పాత్రలు వేసేవారు.కొడుకుగా, తండ్రిగా,భార్యగా మొదలగు అనేక పాత్రల కోసం తగిన ముసుగు వేసుకునేవారు. ముసుగుకు మూల రూపమైన పర్సోనా అనే పదం కాలక్రమంలో వ్యక్తి యొక్క లక్షణాల సమాహారం అనే అర్థం లోకి మారిపోయింది.

"వ్యక్తిలోని సమగ్ర వాస్తవ ప్రవర్తన రీతులే మూర్తిమత్వము" అని ఐసెంక్ అనే శాస్త్రవేత్త, "వ్యక్తిలోని సాంఘిక సర్దుబాటు ను విశదపరిచే పరిపూర్ణమైన ప్రవర్తన రీతులే మూర్తిమత్వమని "డేషియల్ పేర్కొన్నారు.దీర్ఘకాల వాస్తవ పరిశీలన ద్వారా వ్యక్తమయ్యే విశ్వసనీయమైన క్రియాత్మక శక్తుల సముదాయమే మూర్తిమత్వం అని ఎక్కువమంది అంగీకరించిన నిర్వచనం .

భారతీయ తత్వవేత్తలు విలువలు కలిగి ఉండడమే వ్యక్తిత్వంగా పేర్కొంటారు. విలువ అంటే విశ్వసనీయమైన అంశాన్ని నమ్మి పాటించటం.

అర్థవంతమైన ఒక తాత్విక ధోరణి నమ్మి దానిని ఎన్ని కష్టాలు ఉన్నా విడిచిపెట్టకుండా పాటించడమే విలువలతో కూడిన ప్రవర్తనగా చెబుతారు. ఏకపత్నీ వ్రతం, పితృ వాక్య పరిపాలన అనేవి శ్రీరాముడు నమ్మి పాటించిన విలువలు. అలాగే సత్య వాక్య పరిపాలనలో హరిశ్చంద్రుడు, అహింసని పాటించడంలో గాంధీజీ, మదర్ తెరిసా సేవకి, వినోబాభావ నిరాడంబరత్వం, ..ఇలా ఉత్తమ వ్యక్తిత్వాలకి చక్కని ఉదాహరణలు.

వ్యక్తిత్వం మీదే మనిషి ప్రవర్తన ఆధారపడి ఉంటుంది. శారీరక, మానసిక, సాంఘిక, నైతిక, భాషా వికాసాలు కలిసి పరిపూర్ణమైన వ్యక్తిత్వంగా పేర్కొనవచ్చు

. శారీరక అంశాలు:

శరీర ధారుడ్యం,సౌందర్యం,హావభావ చేష్టలు వాని ఔచిత్యం మొదలైన అంశాలు వారి ప్రవర్తనని నిరూపిస్తాయి. సీత, ద్రౌపది , సత్యభామ..సావిత్రి దమయంతి ,మొదలగు పాత్రలు అన్ని శారీరకధారుడ్యం కలిగినవి.శివవిల్లుని అవలీలగా పక్కకి జరిపిన సీత శక్తి అందరికీ సుపరిచితమే.అలాగే ద్రౌపది కూడా చతురంగబలాలనీ తానే స్వయంగా పర్యవేక్షించడం, నిరంతరం రాజ్యగృహ కార్యాల్లో నిమగ్నమవడం గుర్తించదగినది.నరకాసుర వధ సందర్భంలో కృష్ణునితో యుద్ధభూమికి వెళ్లి విల్లందుకొని "వీర శృంగారభయరౌద్రవిస్మయములుగలసిభామినియ్యెనోకాకయనగ..."భయంకరమైన యుద్ధం చేసిశక్తిసామర్థ్యాలని ప్రకటితం చేసిన ధీరవనిత గా కనిపిస్తుంది.

మానసిక అంశాలు:

మానసికాంశాలలో ప్రధానమైనవి ఉద్వేగాలు. ఉద్వేగాలు రెండు రకాలు. అనుకూల ఉద్వేగాలు, ప్రతికూల ఉద్వే గాలు. అనుకూల ఉద్వేగాలంటే సంతోషకరమైన భావాలు. ప్రేమ ,వాత్సల్యం ,ఆనందం ,ఉల్లాసం సానుభూతి మొదలైనవి. ప్రతికూల ఉద్వేగాలంటే భయం, కోపం ,అసూయ, ఆందోళన, వైరం, అపరాధిత్వం మొదలగునవి. అనుకూల ఉద్వేగాలు కలిగిన పాత్రలుగా యశోద, దేవకి హిడింబి, బెజ్జమహాదేవి మొదలగునవి.

వాత్సల్యం,ప్రేమకి ప్రతీకలు దేవకి యశోద పాత్రలు.దివ్య మంగళ స్వరూపుడే తన బిడ్డ అని తెలిసినా మాతృ గర్వం లేదు. కాస్త బిడ్డ అందంగా ఉన్నా, తెలివిగా ఉన్నా అసలు బిడ్డకి మేము కాబట్టి జన్మనిచ్చామని అంతా తమ గొప్ప అనుకోవటం సామాన్య స్త్రీ లక్షణం. కానీ దేవకి విష్ణుమూర్తిని బిడ్డగా పొందినానోచిన నోములు ఫలించాయి అని మాత్రమే తృప్తి పడింది దేవకి. .

నేటికీ కూడా స్ఫూర్తిదాయకమైన పాత్ర ఆదర్శవంతమైన పాత్ర యశోద. నిజానికి సీతారాములు పార్వతీ పరమేశ్వరులు రాధాకృష్ణులు అంటారే గాని తల్లి బిడ్డల్ని పదబంధంగా ఒక్క యశోద కృష్ణులకే దక్కింది. తల్లి అంటే యశోద, బిడ్డ అంటే కృష్ణుడు. యశోద కృష్ణ లీలలు వింటే మోడులు కూడా చివురి స్తాయి అంటారు.

ఇరుగుపొరుగులతో ఎంతో మంచి సంబంధాలు కలిగి ఉంటుంది .అందుకే "మన యశోద చిన్ని మగవానుని కనినట చూచి వత్తం మమ్మ "అని అందరూ కలిసి మరీ వెళ్తారు.ఇరుగుపొరుగులతో మంచి సంబంధాల్ని కలిగిఉంటుంది యశోద.కరుణ,ప్రేమలతో ఎంతో సహనంతో కృష్ణుని అల్లరి మాన్పించాలనుకొంటుందే తప్ప ఏమాత్రం దండించదు.విసిగిపోదు.ఎవరెన్నిచెప్పినా బిడ్డ కి ఎంతో భద్రతనిచ్చిన ఆదర్శ వంతమైన యశోద .నేటి తల్లులు కి ఆదర్శమాతృమూర్తి .యశోద కృష్ణుడికి చేసిన వేడుకలన్నీ తెలుగు వారి సంస్కృతి కి శాస్వతత్వాన్ని ప్రసాదించాయి.

దుఃఖము లాంటి ప్రతికూల భావనలో కూడా సానుకూల ధోరణి ప్రదర్శించి సహృదయగా నిలిచిన పాత్ర భాగవతద్రౌపది.ఉపపాండవులని చీకటిలో రాత్రిపూట

అశ్వద్ధామ సంహరించిన పిమ్మట ద్రౌపది దుఃఖాన్ని చూసి చలించిపోయిన భీమార్జునులు అశ్వత్థామని నిర్బంధించి తీసుకొని వచ్చి ద్రౌపది ముందు ఉంచుతారు. అతనిని చూసి దీనంగా నీచేతులు ఎలా వచ్చాయి చంపడానికని అడుగుతుందే తప్ప అశ్వద్ధామ ని చంపవద్దని నివారిస్తుంది.

ద్రోణుని తో శిఖింబడకద్రోణ కుటుంబిని యున్నదింట న
క్షీణతనూజశోకవివశీకృతనైవిలపించు భంగినీ
ద్రౌణి దెరల్చితెచ్చుటకుదైన్యము నొందుచునెంతపొక్కునో?
ప్రాణవియక్తుడైననతిపాపముబ్రాహ్మణహింసమానరే.

తాను అనుభవిస్తున్న గర్భశోకం అశ్వద్ధామ తల్లి అనుభవించకూడదని అశ్వద్ధామ ని విడిచి పెట్టమని చెప్పిన సహృదయ.

ప్రతికూల భావాలు తో తమ జీవితాలను ఇతరుల జీవితాలను కూడా కలవర పరిచిన పాత్రలు మంథర, కైకేయి,కద్రువ ,వినత, దేవయాని, శర్మిస్ట గాంధారి మొదలగు పాత్రలు.

రామాయణంలో మొదటిసారి కథ ఆగి పోవడానికి ప్రధానమైన కారణం మంథర. శ్రీరాముని పట్టాభిషేకం జరిగితే కథే లేదు. కైకేయి రాజమాతగా ఉన్నప్పుడు తాను ఉన్నత స్థాయి దాసిగా గౌరవాలు అందుకోవాలని దురాశతో తాపత్రయపడి రామ పట్టాభిషేకం కైకేయి వరాలనెపంతో ఆపగలిగింది.

జైమిని భారతం లో చండి పాత్ర.ఆమె అతి పరుష వచన దుశ్శీల. ఏనాడూ భర్త ఉద్దాలకుడు ఆమెలో నయ గుణాన్ని మాత్రం చూడలేదు. ఆమెకి ఏ పని చెప్పినా ప్రతికూలంగానే నిర్వహిస్తుంది.ఆఖరికి ఆమె భర్తచే శపించబడి శిలగా మారుతుంది.

భారతంలోని గాంధారి పాత్ర కూడా ఈర్ష అసూయలతో తను గర్భవిచ్ఛిత్తిచేసుకొంది.

ఇలా అనేక పాత్రల ద్వారా ప్రతికూల భావాల ప్రమాదం ప్రాచీన సాహిత్యంలో సు స్పష్టమవుతుంది

నైతికాంశాలు:

ఎటువంటి విపత్కర పరిస్థితిలు వచ్చినా నిబద్ధతతో విలువలను కాపాడుకోవడం, విలువల కోసం ధైర్యం గానిలబడడం. దీనికి చక్కని ఉదాహరణ సీత,శకుంతల పాత్రలు. మొల్ల రామాయణంలో సీతకి రావణాసురుడు తన సంపద శక్తిసామర్థ్యాల గురించి చెప్పి ప్రలోభ పెడదామనుకుంటాడు.

“ఎవ్వా ని వీటికి నేడు వారాసులు
పెట్టని కోటలై పెచ్చు పెరుగు
నెవ్వాని సేవింతు రింద్రాదిదేవతల
నుచరబలులయియనుదినంబు
నెవ్వానిచెఱసాలనేప్రొద్దునుందురు

సురయక్షగరుడకాంత
లెవ్వానిభండారమిరవొందవిలసిల్లు
నవవిధానంబులవివిధభంగి
సకలలోకంబులనుమహోత్సాహవృత్తి
నెవ్వానికిజెల్లుబుష్పకమెక్కి తిరుగు.... అని రావణాసురుడు ఎంతో గొప్పగా తన గురించి తాను చెప్పుకొని సీతాదేవిని ఆకర్షిద్దామని ప్రయత్నించినప్పటికీ సీతాదేవి నిబద్ధతతో ఏమాత్రం అతని సంపదని గాని శక్తిని గాని పట్టించుకోకుండా తన సాహసమును తానే గొనియాడు నా తండు హీనగుణుండని...అతనిని ఏమాత్రం లక్ష్య పెట్టకుండా భర్త శ్రీ రాముని పట్ల నమ్మకాన్ని ప్రదర్శిస్తుంది. నేటి కాలంలో ఇటువంటి వ్యక్తిత్వ శోభ లేక డబ్బు వస్తువులకి ప్రాధాన్యతనిచ్చి ఎన్నో బాధలకి గురవుతున్నారు.

భాషావికాసాంశాలు:

చక్కని మాట తీరు, ఉపయోగించే భాష సందర్భానుసారంగా చమత్కారంగా ధైర్యంగా మాట్లాడగలిగే నేర్పు కూడా వ్యక్తిత్వ వికాసాంశలో భాగమే. ఇటువంటి భాషా వికాసానికి ఉదాహరణగా ద్రౌపది లీలావతి, తార ,శకుంతల ,అంబ ,మదనలేఖ మొదలగు పాత్రలు కనిపిస్తాయి.

శృంగార నైషధం లో శ్రీనాధుడు దమయంతిని "నానా విధచిత్ర వ్యాక్య రచనాచణ"అని అభివర్ణించారు. ఆమె వాక్చాతుర్యం అనితర సాధ్యం. ఆమె మాట తీరు ఎదుటివారిని ముగ్ధుల్ని చేస్తుంది. అప్పుడప్పుడు స్తబ్దుల్ని కూడా చేస్తుంది. దేవతలు దూతగా వచ్చిన నలుడితో దమయంతి మాట్లాడిన తీరు ఆమె మాటతీరు కి మచ్చుతునక . అతని పేరు అడిగితే నలుడు ఎవరి పేరు వారు చెప్పుకోవడం శాస్త్ర సమ్మతం కాదంటాడు. అప్పుడు ఆమె "పేరు చెప్పిన నీకనాచారమేని మాకు న్యాయంబే నీ తోడ మాటలాడ?....

"తగవే కులకన్యలకును
మగవారల తోడ రూప మహనీయులతో
మిగులంగ తడవు లోపలి
నగళులలో మాటలాడ నయతత్వనిధీ!" అని పలికిన దమయంతి మాటలకి నలుడికి ఏమి చెప్పాలో అర్థం అవ్వదు. దమయంతి ధైర్యంగా సూటిగా తెలివిగా సంభాషిస్తుంది.

నన్నయ శకుంతల దుష్యంతుని కొలువుకు వచ్చి భార్యాపుత్రుల ప్రాశస్త్యాన్ని చెప్పి ఆఖరి గా సత్యవాక్కు ప్రాశస్యాన్ని వివరిస్తుంది.

నుతజలపూరితంబులగు నూతులు నూఱిటికంటెసూనృత
వ్రత యొకబావిమేలుమఱిబావులు నూఱిటికంటెనొక్క స
త్క్రతువదిమేలు తత్క్రతుశతంబునకంటెసుతుండుమేలుత
త్సుతశతంబుకంటెనొకసూనృతవాక్యముమేలుసూడగన్.

అని సత్యవాక్కు యొక్క గొప్పతనాన్ని రాజుకే చెప్పగల ధైర్య సాహసాలు గల మాటకారి స్త్రీగా చిత్రీకరించారు.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 18–22
https://doi.org/10.5281/zenodo.20187050

మనుచరిత్రలో పాత్రలు - వ్యక్తిత్వవికాసం

యర్రా అరుణ ఝాన్సీ రాణి
తెలుగు శాఖ అధ్యాపకురాలు
సి హెచ్ ఎస్ డి సెయింట్ థెరీసా
స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాల.
ఏలూరు.
Gmail : .yaruna Jhansi5@ gmail.com

ప్రబంధ యుగంగా ప్రసిద్ధి గాంచిన శ్రీకృష్ణదేవరాయల కాలంలో అల్లసాని పెద్దనచే రచింపబడి, శ్రీకృష్ణదేవరాయలకి అంకితమీయబడిన గొప్ప ప్రబంధం మనుచరిత్ర. ఈ మహాకావ్యం తెలుగు పంచకావ్యాలలో మొదటిగా ప్రసిద్ధి గాంచింది. ఈ కావ్యాన్ని రాసి తనకి అంకితం ఇవ్వవలసినదిగా శ్రీకృష్ణదేవరాయలే స్వయంగా అల్లసాని పెద్దనను కోరినట్టు తెలుస్తుంది.

అల్లసాని పెద్దన తెలుగు సాహిత్యంలోని ప్రప్రథమ ప్రబంధ కావ్య రచన, మార్కండేయ పురాణంలోని స్వారోచిష మనువు కథను ఆధారం చేసుకుని, ప్రవరుడు-వరూధిని ప్రణయ కథతో వెలువడింది. "ఆంధ్ర కవితా పితామహుడు" అనే బిరుదు ఉంది.

వ్యక్తిత్వవికాస నేపథ్యం

భారతీయ ప్రాచీన తెలుగు సాహిత్యం విలువలకు నిలయం. వ్యక్తిత్వ వికాసం సాహిత్యంలో అంతర్భాగం వ్యక్తిని శక్తిగా తీర్చగలిగిన శక్తి సాహిత్యానికి ఉంది. ఈ కాలం వారికి పద్య సాహిత్యం చదవడానికి కష్టం అనిపించినా ఇష్టంతో చదివితే వ్యక్తిత్వ వికాసానికి ప్రాచీన సాహిత్యం ఎంతగానో దోహదపడుతుంది. ప్రాచీన భారతీయ సాహిత్యం "నారికేళ పాకం" వంటిది. కాస్త శ్రమిస్తే గొప్ప జ్ఞానాన్ని పొందగలుగుతాం. సమస్యల ఊబిలో చిక్కుకుని ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్న నేటి తరానికి మానసిక వైద్యం చేయగలిగినది తెలుగు సాహిత్యం. వ్యక్తిత్వ వికాస కోణంలో పరిశీలించినప్పుడు మిగిలిన ప్రబంధాల కంటే అల్లసాని పెద్ద న రచించిన మను చరిత్రకు ప్రత్యేకత ఉంది. తన గురించి తాను ఆలోచించుకోవడం స్వార్థం. పదిమంది గురించి ఆలోచిస్తూ వారి మంచి కోరుకోవడం. స్వార్థాన్ని విడనాడి పరమార్థాన్ని చేరుకునే క్రమంలో మనిషి మనస్సు పొందే వికాసమే 'వ్యక్తిత్వ వికాసం.

అల్లసాని పెద్దన రచించిన 'మనుచరిత్ర' ప్రబంధం కూడా అలాంటిదే కేవలం కావ్యం మాత్రమే కాకుండా ఉత్తమ వ్యక్తిత్వ వికాసానికి ఒక మార్గదర్శి.

ప్రవరుడు

"అచటి విప్రులు మెచ్చరఖి విద్యా ప్రౌఢీ...

.....గొమ్మన జెవ"

ముందుగా పెద్దన్న పైపద్యంలో చెప్పినట్లుగా అరుణాస్పదపురంలో ఉండే బ్రాహ్మణులు సకల విద్యల్లో ఆరితేరి తలపండిన బ్రహ్మను సైతం మించిపోయారని అరుణాస్పదపురం సంపద కలిగిన పట్టణమని అర్థమవుతుంది అక్కడ నివసించే ప్రవరుడు మనోని గ్రహం కలిగిన వాడు గృహస్థ ధర్మం తెలిసినవాడని వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేస్తున్నాడు

"ఆపురి బాయకుండు మకరాంకశశాంక.....

ప్రవారాఖ్యా డలేఖ్య తనువిలాసుడై. "

ఈ పద్యం నిజానికి ప్రవరుని యొక్క వృత్తి గొప్పతనం గురించి చెబుతూ గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఇక్కడ ప్రవరుడిని " **భాష పరశేష భోగిగా** " అంటే భాషా విషయంలో మరో ఆదిశేషువని పెద్దన్న ఉద్దేశం. పాముకు రెండు నాలుకలు ఉంటే ఆదిశేషులకి రెండు వేల నాలుకలు ఉంటాయి అంటే ప్రవరుడు గొప్ప వాక్చాతుర్యం కలవాడని అర్థం.

"వివిధాధ్వరనిర్మలధర్మకర్మ దీక్షాపరుడు" అంటే పలు రకాలైన యజ్ఞాలు, పుణ్యకార్యాలు దీక్ష చేసేవాడని, క్రమశిక్షణ పట్టుదల కలవాడని, ధర్మానికి కట్టుబడి జీవిస్తాడని, నిత్య జ్ఞాన సమపార్జన, విద్యాధ్యయనం పట్ల ఆసక్తి కలవాడని, ఒక వ్యక్తి ఆదర్శవంతమైన జీవితం జీవించాలంటే చక్కని మాట తీరు కలిగి ఉండాలి ధర్మానికి కట్టుబడి ఉంటూ మంచి పనులు చేయాలి నిత్యం జ్ఞాన సముపార్జన విద్యాధ్యాయనం పట్ల ఆసక్తి జిజ్ఞాస కలిగి ఉండాలని పెద్దన చెప్పకనే చెప్పారు

"ఆ పురి భాయకుండు " అంటే ఆ ఊరిని విడిచి ఉండడని అర్థం ఎన్ని పనులు చేసి కీర్తిని సంపాదించిన ఎంత జ్ఞానాన్ని పొందిన తిరిగి నీ దేశానికి నీ గ్రామానికి జ్ఞానం అందించాలి అని పై చదువులు పేరుమీద విదేశాలకు వెళ్లి అక్కడ స్థిరపడిపోతున్న యువతకు ఈ పద్యం మంచి గుణపాఠం. పెద్దన్న గారు నిజమైన వ్యక్తిత్వానికి ప్రవరుని పాత్రను చక్కగా తీర్చిదిద్దారు.

సోమిదమ్మ

ప్రవరుని భార్య సోమిదమ్మ ప్రవరుని భార్య . నిజానికి ఈ పాత్ర లేకపోతే ప్రవరుడు యజ్ఞాలు, యాగాలు చేయలేడు. ధాన ధర్మాలు చేయలేడు. సంసార సాగరాన్ని ఈదలేడు. ప్రవరుడు చేసే ప్రతి మంచి పని వెనుక సోమిదమ్మపాత్ర ఉంది. ప్రవరుని భార్య సాక్షాత్తు అన్నపూర్ణాదేవి వంటిదని సోమిదమ్మ వెయ్యి మంది అతిథులు ఇంటికి వచ్చిన అలసిపోకుండా వంట చేసి పెడుతుంది.

రాత్రిపగలనే తేడా లేకుండా ఏ సమయంలో అతిథి వచ్చిన అన్నం పెడుతుంది. అంటే ప్రవరుని ఇంట్లో నిత్యం అన్నదాన సంతర్పణ జరుగుతూ ఉంటుంది. చాలా గొప్ప ఆచారం. ఆనాటి గృహిణులకు ప్రతినిధి సోమిదమ్మ. ప్రతి ఇంట్లోనూ ఎలా అతిథులను ఆదరిస్తే పేదరికం ఎక్కడ ఉంటుంది. మనిషి స్వార్థాన్ని విడనాడి సమాజాన్ని ప్రేమించడమే

నిజమైన వ్యక్తిత్వ వికాసం ఇది సోమిదమ్మ పాత్ర ద్వారా మనకు అర్థమవుతుంది.

సిద్ధుడు

మనుచరిత్ర మొత్తం కావ్యానికి సిద్ధుడి పాత్ర వల్లె బీజం ఏర్పడింది. ఇది చిన్న పాత్రే అయినా చాలా కీలకమైన పాత్ర. తీర్థ యాత్రలు చేస్తూ వుండే ఈ సిద్ధుడు ఒక రోజు ప్రవరుడి ఊరికి వస్తాడు.

ప్రవరుడి ఆహ్వానం మేరకు అతడి ఇంటికి వెళ్లి వారి ఆతిధ్యం స్వీకరిస్తాడు. సిద్ధుడు గొప్ప లోకజ్ఞానం కలవాడు. ప్రవరుడి ఆతిథ్యానికి మెచ్చుకుని గృహస్థుని వల్ల సమాజానికి ఎంత మేలు జరుగుతుందో ప్రవరునికి వివరిస్తాడు. వ్యక్తిత్వం వికసించడానికి సిద్ధుని మాటలు ప్రేరణగా నిలుస్తాయి.

వరూధిని

ప్రవరుని వ్యక్తిత్వం గొప్పది అయిన ఆయన మనోని గ్రహానికి కి పరీక్ష పెట్టింది మాత్రం వరూధిని పాత్రే. వరూధిని పాత్ర ప్రతిరోజు ప్రతి మనిషి ఎదుర్కొనే వ్యామోహాలకు ప్రతీక. సగటు మనిషి నిత్యజీవితంలో ఎదురయ్యే ఆకర్షణలు మనిషిని ఎంతగా మభ్యపెడతాయో వరూదిని పాత్ర ద్వారా అర్థం చేసుకోవచ్చు. మాటకారితనంతో, అందంతో, ప్రేమతో వరూధిని ప్రవరుణ్ణి చాలా మభ్యపెడుతుంది . కానీ స్వతసిద్ధంగా ధర్మనిష్ఠ కలిగినవాడు కాబట్టి, వైరాగ్యం కలవాడు కాబట్టే అగ్నిపరీక్షకు తట్టుకొని ప్రవరుడు నిలబడ్డాడు.

ప్రవరుడు వరూధిని ఇంటికి వళ్లే మార్గం అడిగినప్పుడు

వరూధిని ప్రవరునితో ఈ విధంగా పలుకుతుంది . ఓ విప్రుడా!ఒంటరిగా ఉండే అమ్మాయిలను పలకరించే ఉద్దేశం లేకపొతే చారడేసి కనులు పెట్టుకొని ఇతరులను దారి అడుగుతావెందుకు. నిజంగా నీకు దారి తెలియదా? నేను అంత చులకనగా కనిపిస్తున్నానా? అని పలుకుతుంది. ఇలా మాట్లాడడంలో ఆమె ప్రవరుడని మభ్యపెట్టాలని చూస్తుందని స్పష్టం. నిత్య జీవితంలో మనిషికి ఎదురయ్యే ఆకర్షణలు అలానే ఉంటాయి. ఇక్కడ ప్రవరుడు మనసు మాట వినాలా ? ధర్మానికి కట్టుబడాలా? అంటే కచ్చితంగా ధర్మానికి కట్టుబడతాడు. అదే వ్యక్తిత్వ వికాసం.

మాయా ప్రవరుడు

మాయాప్రవరుడి అసలు పేరు కలి. ఇతడొక గంధర్వుడు. వరూధినిపై మనసు పడి ఆమె తిరస్కరిస్తే అవకాశం కోసం ఎదురు చూసి మాయా ప్రవరుడి రూపంలో ఆమెను పొందుతాడు. తత్ ఫలితంగా స్వరోది జన్మిస్తాడు. జీవితంలో మనిషి ఎలా ఉండకూడదు అని చెప్పడానికి పాత్ర ఉపయోగపడుతుంది.

ప్రవరుణ్ణి ఎలాగైనా పొందాలని తపన వరూధినీకి బలహీనతగా మారింది. అదే మాయా ప్రవరుడికి బలం అయింది. మన బలహీనతలు ఎదుటి వారికి ఎప్పుడూ బలం అవ్వకూడదు. వరూధిని బలహీనతను అద్దం పెట్టుకుని మాయా ప్రవరుడు ఆమెను వశం చేసుకోగలిగాడు. సరైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలంటే మన బలహీనతలను చంపుకోవడం చాలా అవసరం.

స్వరోచి

ఒక రోజు స్వరోచి వేటకి వెళ్తాడు. కొంత సేపటికి అలిసిపోయి విశ్రాంతి తీసుకుంటున్నా సమయంలో ఒక ఆర్తనాదంవినిపిస్తుంది ఆమె పేరు మనోరమ. ఆమెను రాక్షసుని భారి నుండి రక్షిస్తాడు. రాక్షస రూపంలో ఉన్న ఇందీవరాక్షుడికి విముక్తి కలిగిస్తాడు. ఎవరో ముక్కు, మొహం తెలియని ఆమెను రక్షించడానికి తన ప్రాణాన్ని లెక్క చేయకుండా పోరాడి ఆమెను కాపాడిన మనసున్న మాంజు స్వరోచి ఇంతకంటే ఉన్నతమైన వ్యక్తి త్వం ఇంకెక్కడ ఉంటుంది ఉంటుంది. ఎవరో ఒకరు వచ్చి కాపాడతారు మనకెందుకులే లేనిపోని కష్టాలు అని తమ దారిన తాము పోయేవాళ్లు ఎంతోమంది ఉన్నారు. స్వరోచి అలా అనుకోలేదు. ఆ అమ్మాయి ని కాపాడడం తన బాధ్యత గా భావించాడు.నేటి సమాజంలో మన కళ్ళ ముందే ఎన్ని ఘోరాలు జరిగిపోతున్నా పట్టించుకోకుండా వెళ్ళిపోయే వాళ్ళు స్వరోచి పాత్రను చూసి ఎంతో నేర్చుకోవాలి. అలాంటి వ్యక్తిత్వాన్ని సంపాదించాలి అంటే మనిషికి ధైర్యం తెగింపు చాలా అవసరం అలాంటి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి స్వరోచి.

బ్రహ్మ మిత్రుడు

బ్రహ్మమిత్రుడు ఒక గురువు. ఆయుర్వేద విద్య నేర్పిస్తూ ఉంటాడు. ఆ విద్యను అభ్యసించడానికి వచ్చిన ఇందివరాక్షుని తిరస్కరిస్తాడు. జ్ఞానాన్ని సంపాదించుకోవడం ప్రతి ఒక్కరి హక్కు దాన్ని తిరస్కరించే అధికారం ఎవరికి లేదు.కేవలం ఇందీవరాక్షుడు గంధర్వుడని, రాజని అతడికి విద్య నేర్పించనని చెబుతాడు. ఏ విద్య అయినా సరే ఏ ఒక్కరి సొత్తు కాదు.పైగా నలుగురికీ సమానంగా విద్యనభ్యసించే గురువే ఇలా చేయడం వలన ఆ ప్రభావం తక్కిన విద్యార్థుల పై పడి వారు కూడా భవిష్యత్ లో అలాగే చేస్తారు.. ఒక విద్యార్థిమనస్సుని గురువు నడవడిక, ప్రవర్తన ఎంతగానో ప్రభావితం చేస్తాయి అందుకే గురువు తన నడవడికపై తాను ముందుగా శ్రద్ధ వహించాలి. ఒక వర్గం వారికో, తనకి ఇష్టమైన వారికో పాఠం చెప్పి తక్కిన వారికి చెప్పకపోవడం సమంజసంగా అనిపించదు. బ్రహ్మమిత్రుడు ఇందీవరాక్షుడిని తిరస్కరించడం వల్లే అతడికి రహస్యంగా విద్యనభ్యసించాలనే దుర్బుద్ధి విద్యనభ్యసించే అవకాశం ఇచ్చి ఉంటే అతడికి గురువు పట్ల భక్తి భావం పెంపొందేది. మతాలు, కులాలు, కులమతాలు వర్గాలు పేరుమీద విద్యార్థులను విద్యకు దూరం చేసే ఉపాధ్యాయులు ఇప్పటికైనా మారాలి. జ్ఞానాన్ని అందరికీ సమానంగా అందించాలి బ్రహ్మ మిత్రుడు పాత్రని పెద్దన్న విమర్శించకపోవడం ఒక లోపం అని చెప్పక తప్పదు.

ముగింపు

అల్లసాని పెద్దన్న రచించిన మనుచరిత్ర మనిషిలో జరిగే సంఘర్షణకు అద్దం పడుతుంది. ఇష్టానికి ప్రాధాన్యత ఇచ్చిన వారి జీవితాలు ఎలా ఉంటాయో ధర్మాన్ని నమ్ముకున్న వారి వారి జీవితాలు ఎలా ఉంటాయో మనుచరిత్రలో అల్లసాని పెద్దన వివిధ పాత్రల ద్వారా కళ్ళకి కట్టినట్లు చూపించారు. ఒకరకంగా చెప్పాలంటే మనుచరిత్రలో ప్రతి పాత్ర మనిషి లో జరిగే ఒక్కొక్క సంఘర్షణకు ప్రతిరూపం. రకరకాల వ్యక్తిత్వాలు కలిగిన పాత్రలు ఈ కావ్యం లో

ఉన్నాయి.అటువంటి పాత్రల సమాహారమే మనుచరిత్ర. ఆ పాత్రల సంఘర్షణల నుంచే వ్యక్తిత్వ వికాసం జనిస్తుంది .వ్యక్తిత్వవికాసం కోసం ఈనాడు మనం ఇతరుల ముందు అర్రులు చాచాలిసిన అవసరం లేదు.

భారతీయ సాహిత్యంలో వ్యక్తిత్వ వికాసం ఒక అంతర్లీనమైన భాగం. యావత్ ప్రపంచంమనవైపు చూస్తున్నా ఈ తరుణంలో, మనం మన సాహిత్యాన్ని మరింతగా ఆస్వాదించి, ఆచరించడం ముఖ్యం భారత దేశం, భారతీయ సాహిత్యం , భారతీయ తత్వ శాస్త్రం వ్యక్తిత్వ వికాసానికి చిరునామాలు .

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 23–26
https://doi.org/10.5281/zenodo.20187050

శ్రీమద్భగవద్గీత 16వ అధ్యాయం - వ్యక్తిత్వ వికాసం

పత్ర సమర్పణ

డా॥కొలిపాక అరుణ

అధ్యాపకురాలు, తెలుగుశాఖ

సి. హెచ్.ఎస్.డి. సెయింట్ థెరిస్సా స్వయం

ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాల, ఏలూరు

Gmail : kanuri.aruna800@gmail.com

వ్యాససంగ్రహం : భగవద్గీత 16వ అధ్యాయం వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమైన మార్గదర్శకం. ఇందులో దైవీ గుణాలు (సత్యం, అహింస, క్షమ, వినయం) వ్యక్తిని ఉన్నతుడిగా తీర్చిదిద్దుతాయి; ఆసురీ గుణాలు (అహంకారం, దురాశ, క్రోధం) వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి. గీతా బోధనలు మనిషికి నైతిక విలువలు, స్వీయ నియంత్రణ, మానసిక శాంతి అందించి మంచి వ్యక్తిత్వాన్ని ఏర్పరుస్తాయి. అందువల్ల మంచి గుణాలను పెంపొందించుకోవడం అవసరం.

కీలక పదాలు: వ్యక్తిత్వ వికాసం, భగవద్గీత, దైవీ సంపద, అసురీ సంపద, నైతిక విలువలు

ప్రవేశిక : నిమిత్త మాత్రం భవ సవ్యసాచిన్. ధీరుడైన అర్జునుడు కురుక్షేత్ర సంగ్రామమున భీరువుగా మారిన తరుణంలో అతనిని కర్తవ్యోన్ముఖునిగా చేయడానికి ఉపనిషత్తులు అనే గోవుల నుండి శ్రీకృష్ణుడు అనే గోవుల కాపరి వెతికిన పాలు భగవద్గీత. కేవలం ఇది అర్జునుని సమస్యలకే కాదు ఆధునిక మానవుని సంక్షోభాలకు, వ్యక్తిత్వ వికాసానికి కూడా సమాధానం దొరుకుతుంది గీతలో.

విషయ వివరణ : భారతీయ తత్వశాస్త్రంలో భగవద్గీత అత్యంత ప్రాముఖ్యమైన గ్రంథాలలో ఒకటి. ఇందులోని 16వ అధ్యాయం "దైవాసుర సంపద్విభాగ యోగం" మానవ వ్యక్తిత్వాన్ని నిర్మించే రెండు ముఖ్యమైన లక్షణాలను – దైవీ సంపద (దివ్య గుణాలు) మరియు ఆసురీ సంపద (అనైతిక గుణాలు) లను వివరిస్తుంది. ఈ పరిశోధన వ్యాసం ద్వారా భగవద్గీత 16వ అధ్యాయంలో పేర్కొన్న గుణాలు వ్యక్తిత్వ వికాసానికి ఎలా మార్గదర్శకంగా నిలుస్తాయా విశ్లేషించబడింది. ఆధునిక సమాజంలో వ్యక్తుల నైతిక అభివృద్ధికి మరియు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం స్థాపనకు ఈ బోధనలు ఎంత ముఖ్యమో ఈ అధ్యయనం సూచిస్తుంది.

వ్యక్తిత్వ వికాసం అనేది వ్యక్తి యొక్క ఆలోచనలు, ప్రవర్తన, నైతిక విలువలు మరియు ఆధ్యాత్మిక అవగాహనల సమగ్ర అభివృద్ధి. భారతీయ తత్వశాస్త్రంలో వ్యక్తిత్వ నిర్మాణానికి ప్రాచీన గ్రంథాలు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చాయి. వాటిలో ముఖ్యమైనది భగవద్గీత.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి మానవ జీవితం గురించి, ధర్మం గురించి, ఆత్మజ్ఞానం గురించి వివిధ బోధనలు చేశాడు. ముఖ్యంగా 16వ అధ్యాయం వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్మించే గుణాలను స్పష్టంగా వివరిస్తుంది. ఈ అధ్యాయం ప్రకారం మనిషిలో రెండు రకాల స్వభావాలు ఉంటాయి. దైవీ స్వభావం మరియు ఆసురీ స్వభావం. వ్యక్తిత్వ వికాసం అంటే దైవీ గుణాలను పెంపొందించుకొని ఆసురీ గుణాలను తగ్గించుకోవడం.

భగవద్గీతపై అనేక మంది తత్వవేత్తలు మరియు పండితులు విశ్లేషణాత్మక అధ్యయనాలు చేశారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ తన రచనలలో భగవద్గీతను నైతిక మరియు ఆధ్యాత్మిక మార్గదర్శకంగా వివరించారు. ఆయన అభిప్రాయం ప్రకారం గీతా బోధనలు వ్యక్తి అంతర్ముఖతను పెంచి ఉన్నత వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో సహాయపడతాయి.

అలాగే స్వామి వివేకానంద గీతలోని బోధనలు యువతకు ధైర్యం, ఆత్మవిశ్వాసం మరియు నైతిక బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఆయన దృష్టిలో గీత వ్యక్తిని సమాజానికి సేవ చేయగల నాయకునిగా తీర్చిదిద్దుతుంది. ఈ అధ్యయనాలు భగవద్గీతలోని 16వ అధ్యాయం వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమైన సిద్ధాంతాలను అందిస్తుందని సూచిస్తున్నాయి.

ఈ మూలాల ఆధారంగా 16వ అధ్యాయంలోని గుణాలను వ్యక్తిత్వ వికాసం దృష్టిలో విశ్లేషించడం జరిగింది.

భగవద్గీత 16వ అధ్యాయంలో శ్రీకృష్ణుడు దైవీ సంపద అనే మంచి గుణాలను వివరించాడు. ఇవి ఉన్న వ్యక్తి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటాడు.

దైవీ గుణాలలో ముఖ్యమైనవి:

నిర్భయత్వం	అహింస
హృదయ శుద్ధి	సత్యం
జ్ఞానం	క్షమ
దానం	వినయం

స్వీయ నియంత్రణ

ధర్మబద్ధమైన కార్యాలను చేయడంలో ఎలాంటి భయం లేకపోవడం. ఇది వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, న్యాయం కోసం నిలబడే ధైర్యాన్ని కలిగిస్తుంది. సమాజంలో సత్యాన్ని కాపాడే నాయకత్వ లక్షణానికి ఇది పునాది. శారీరకంగా మాత్రమే కాకుండా, వాచికంగా మరియు మానసికంగా కూడా ఇతరులకు హాని చేయకుండా ఉండటం. ఇది సహానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించి సమాజంలో శాంతి మరియు సామరస్యాన్ని నెలకొల్పుతుంది. లోభం, ద్వేషం, అసూయ వంటి నెగటివ్ భావనల నుండి విముక్తి పొందడం. ఇది వ్యక్తిని నిజాయితీగా,

నిస్వార్థంగా ప్రవర్తించేలా చేసి నైతిక స్థిరత్వాన్ని కలిగిస్తుంది. ఆలోచన, మాట, చర్యలలో నిజాయితీని పాటించడం. ఇది వ్యక్తి నమ్మకాన్ని పెంచి, వ్యక్తిగత మరియు సామాజిక సంబంధాలలో స్థిరత్వాన్ని కలిగిస్తుంది. సత్యాన్ని గ్రహించి, వివేకంతో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం. ఇది వ్యక్తిని అవివేకం నుండి దూరంగా ఉంచి, సన్మార్గంలో నడిపిస్తుంది. ఇతరుల తప్పులను సహనంతో అంగీకరించి క్షమించడం. ఇది మనసులో ద్వేషాన్ని తగ్గించి మానసిక శాంతిని పెంపొందిస్తుంది. వ్యక్తిత్వ పరిపక్వతకు ఇది ఒక ముఖ్య సూచిక. స్వార్థరహితంగా అవసరమైన వారికి సహాయం చేయడం.

ఇది వ్యక్తిలో దయ, సేవాభావం మరియు సామాజిక బాధ్యతను పెంచుతుంది. అహంకారాన్ని విడిచి, సరళతతో ప్రవర్తించడం. ఇది వ్యక్తిని గౌరవప్రదంగా మార్చి ఇతరులతో సాన్నిహిత్యాన్ని పెంచుతుంది. ఇంద్రియాలను, భావోద్వేగాలను మరియు కోరికలను నియంత్రించగల శక్తి. ఇది క్రమశిక్షణను పెంపొందించి వ్యక్తిని స్థిరమైన జీవన విధానంలో నడిపిస్తుంది.

ఈ గుణాలు ఉన్న వ్యక్తి సమాజంలో గౌరవం పొందుతాడు మరియు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాడు. వ్యక్తిత్వ వికాసం కోసం ఈ గుణాలను అభ్యసించడం అవసరం.

ఆసురీ సంపద మరియు దాని ప్రభావం : భగవద్గీత ప్రకారం ఆసురీ గుణాలు వ్యక్తి వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి. ఈ గుణాలు ఉన్న వ్యక్తి తనకు తాను, సమాజానికి హానికరంగా మారుతాడు.

ఆసురీ గుణాలలో ముఖ్యమైనవి:

అహంకారం	అసత్యం
దురాశ	క్రూరత్వం
క్రోధం	అవినీతి

ఈ లక్షణాలు వ్యక్తి జీవనాన్ని అసంతృప్తితో నింపుతాయి. అందువల్ల వ్యక్తిత్వ వికాసం కోసం ఆసురీ గుణాలను నియంత్రించడం అవసరం.

ఆధునిక సమాజంలో గీతా బోధనల ప్రాముఖ్యత: ప్రస్తుతం సమాజంలో నైతిక విలువలు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో భగవద్గీత బోధనలు ఎంతో ప్రాముఖ్యతను పొందుతున్నాయి. గీతా బోధనలు మనిషికి : నైతిక జీవనం, సమాజ సేవ, మానసిక శాంతి, స్వీయ నియంత్రణ వంటి విలువలను నేర్పిస్తాయి. ఇవి వ్యక్తి వ్యక్తిత్వాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి.

ముగింపు : భగవద్గీత 16వ అధ్యాయం వ్యక్తిత్వ వికాసానికి అత్యంత ముఖ్యమైన మార్గదర్శకం. ఈ అధ్యాయంలో పేర్కొన్న దైవీ సంపద అనే మంచి గుణాలను, నిర్భయత్వం, సత్యం, అహింస, క్షమ, వినయం, దానం, స్వీయ నియంత్రణ వంటి లక్షణాలను -పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని పొందగలడు. ఈ గుణాలు వ్యక్తిని నైతికంగా బలంగా తయారు చేసి సమాజంలో గౌరవాన్ని కలిగిస్తాయి. మరోవైపు అహంకారం, దురాశ, క్రోధం, అసత్యం వంటి ఆసురీ గుణాలను నియంత్రించడం ద్వారా వ్యక్తి తనలోని దుష్ప్రవర్తనలను తగ్గించుకొని సద్గుణాలను అభివృద్ధి చేసుకోవచ్చు. దీనివల్ల వ్యక్తిగతంగా మానసిక శాంతి లభించడమే కాకుండా, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరియు నైతిక విలువలు స్థిరపడతాయి. ఆధునిక కాలంలో విలువలు తగ్గుతున్న నేపథ్యంలో గీతా బోధనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. అందువల్ల భగవద్గీత బోధనలు కేవలం ఆధ్యాత్మిక గ్రంథాలుగా మాత్రమే కాకుండా, ప్రతి మనిషి జీవితాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత వ్యక్తిత్వ వికాస మార్గదర్శకాలుగా భావించవచ్చు.

ఆధార గ్రంథాలు

1. భగవద్గీత గ్రంథం - గీతా ప్రెస్ గోరఖ్ పూర్ ప్రచురణలు

2. డా||ద్వానా శాస్త్రి - తెలుగు సాహిత్య చరిత్ర

3. తెలుగు నిఘంటువు (తెలుగు అకాడమీ)

4. పరవస్తు చిన్నయ సూరి - శబ్దరత్నాకరం

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 27-37
https://doi.org/10.5281/zenodo.20187050

నన్నయ మహాభారత కథలు – వ్యక్తిత్వ వికాసం

పత్ర సమర్పకులు:

డా. లెంక సత్యనారాయణ,
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు,
కాకతీయ డ్రిగీ కళాశాల (స్వయం),హన్మకోండ,
హన్మకోండ జిల్లా,
తెలంగాణ – 506 001.
సెల్ నెం. 9989732382
Email ID: lenkasatayanarayana@gmail.com

కీలక పదాలు:

వ్యాసుడు, మహాభారతం, వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, పంచమవేదం, ఆదిశంకరచార్యులు, నన్నయ్య, వ్యక్తిత్వత్తం, స్వార్థం, పరమార్థం, సంకుచితం, శకుంతల, దుష్యంతుడు, పుత్రుడు, సత్యవాక్కు, గృహస్థధర్మం, పంచభూతలు, ఆదిపర్వం, పరీక్షితు, క్రోదం, శమము, ఉదంకుడు, గురుభక్తి.

ఉపోద్ఘాతం:

ప్రాచీన తెలుగు సాహిత్యం అనగానే మనకి ప్రాథమికంగా గుర్తుకువచ్చేవి మూడు. అవి, శ్రీమద్రామాయణం, ఆంధ్ర మహాభారతం, శ్రీమద్భాగవతం. ఎన్నో ప్రాచీన తెలుగు కావ్యాలు ఈ మూడింటిలోని కథనే వస్తువుగా చేసుకున్నాయి. ముఖ్యంగా ఆంధ్ర మహాభారతంతో మన తెలుగు సాహిత్యం ప్రారంభమయ్యింది అని చెప్పుకోవచ్చు.

ఆంధ్ర మహాభారతం కంటే ముందు కూడా సాహిత్యం ఉందనడానికి తగిన ఆధారాలు ఉన్నప్పటికీ, ఆంధ్ర మహాభారతానికి తెలుగు సాహిత్యంలో ఉన్న స్థానం విశిష్టమైనది. మొత్తం తెలుగు సాహిత్యానికి ఒక దిశానిర్దేశం చేసింది ఆంధ్ర మహాభారతమే. ఆంధ్ర మహాభారతంలోని పర్వాలు 18. అష్టాదశ పర్వాలు అష్టాదశ పురాణాలకి సమానంగా ప్రఖ్యాతిగాంచాయి.

భారత జాతి సంస్కృతిని, సంప్రదాయాలని, భారతీయ న్యాయ, రాజకీయ, ఆర్థిక, భౌగోళిక, సాంఘిక, చారిత్రక వైభవాన్ని యావత్ప్రపంచానికి చాటి చెప్పిన ఇతిహాసం మహాభారతం. అటువంటి మహాభారత గాథ, దేవభాషగా పిలువబడే సంస్కృత భాషలో మొట్ట మొదటిసారి గ్రంథ రూపంలో వెలువడింది. తర్వాత ఎన్నో భారతీయ భాషల్లోకి అనువదించబడింది.

నన్నయ మహాభారత ప్రాశాస్త్యాన్ని ఇలా వివరించాడు.

మ. అమితాఖ్యానకశాఖలం బొలిచి, వేదార్థమలచ్ఛాయ మై,
సుమహద్వర్గచతుష్కపుష్పవితతిన్ శోభిల్లి, కృష్ణార్జునో
త్తమనానాగుణకీర్తనార్థఫలమై, ద్వైపాయనోద్యానజా
త మహాభారత పారిజాత మమరున్ ధాత్రీసురప్రార్థ్య మై.[1] (ఆంధ్ర. ఆది. 1:66)

'అనేక ఉపాఖ్యానాలనే కొమ్మలతో ఒప్పి, వేదాలలోని అర్థమనే నిర్మలమైన నీడ కలదై, నాలుగు పురుషార్థాలనే పూవుల సముదాయంతో ప్రకాశించి, కృష్ణార్జునుల సద్గుణాలను కీర్తించడం వల్ల మేలు (ఉద్దేశం) అనే పండ్లు కలదై, వ్యాసుడనే ఉద్యానవనంలో పుట్టిన మహాభారతేతిహాసం కల్పవృక్షమై అందరికీ పూజనీయంగా తోస్తోంది' అంటూ నన్నయ ఈ పద్యంలో మహాభారతేతిహాసాన్ని కల్పవృక్షంగా తలచి కీర్తించాడు.

క. వేదములకు నఖిల స్మృతి
వాదములకు బహు పురాణ వర్గంబులకున్
వా దైస చోటులసు దా
మూదల ధర్మార్థ కామ మోక్ష స్థితికిన్.[2] (ఆంధ్ర. విరాట. 1:4)

"వేదాలకు, స్మృతులకు, పురాణాలకు, ధర్మార్థ కామ మోక్షాల విషయంలో వివాదం ఏర్పడితే ఆయా సందర్భాల్లో మహాభారతం పురుషార్థ నిర్ణాయక గ్రంథంగా నిలుస్తుంది' అని మహాభారత ప్రాముఖ్యతను తిక్కన తెలియజేశాడు. వేదాలు అపౌరుషేయాలైతే, శాస్త్రకారులు, మహాకవులు రాసినవి స్మృతులు, పురాణాలు, వీటిలో కొన్ని చోట్ల పరస్పర వైరుధ్యాలు కనిపించవచ్చు. అటువంటి సమయంలో భారతం మాత్రమే ప్రామాణికం అని తిక్కన బోధించాడు.

"మహాభారతం ఎలా తేల్చగలదు అంటే జగత్తంత విస్తృతమైన త్రైకాలికమైన సృష్టితత్వం తెలుపుతుంది కనుక. ఇతిహాసం కనుక. మానవ సమాజంలోని వైవిధ్యం, స్థాయి భేదాలు, పుణ్యపాపములు, అనంతమైన సంవాద వివాదాలు మహాభారతంలో ఉన్నాయి కనుక"[3] (సుప్రసాన్నాచార్య, కోవెల, 2012: 41).

వ్యాసుడు:

శ్లో: యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న కుత్రచిత్
ధర్మేచార్థే చ కామేచ మోక్షేచ భరతర్షభ.[4] (సం. మ.భా.ఆది. 56:33).

"పురుషార్థాలైన ధర్మ, అర్థ, కామ మోక్షాల విషయంలో భారతంలో ఉన్నదే లోకంలో అంతటా ఉంది. భారతంలో లేనిది ఈ లోకంలో ఎక్కడా లేదు' అని వ్యాస మహర్షి భారతం ప్రారంభంలోనే చెప్పాడు. ఆ మాట ఆకాలానికే కాదు, ఏ కాలానికైనా పర్తిస్తుంది. భారతంలో ఉన్న రకరకాల పాత్రలు ఆయా

పరిస్థితులలో ప్రవర్తించిన తీరు, తరతరాలకు మార్గనిర్దేశం చేస్తాయి. ధర్మంగా జీవించి, తద్వారా సిద్ధించిన అర్థంతో కోరికలను నెరవేర్చుకుని మోక్ష సిద్ధి కోసం ప్రయత్నించడమే మానవుడి అంతిమ లక్ష్యం అని మన తాత్త్విక గ్రంథాలు బోధిస్తున్నాయి. ఆంధ్ర మహాభారతం అటువంటి విలువలకు, మూలాలకు కట్టుబడిన గ్రంథమే.

వ్యక్తిత్వ వికాసం – విషయ విశ్లేషణ:

ఒక వ్యక్తి తన గురించి తాను ఆలోచించుకోవడం స్వార్థం. పదిమంది గురించి ఆలోచిస్తూ వారి మంచి కోరుకోవడం పరమార్థం. మనిషి స్వార్థాన్ని విడనాడి పరమార్థాన్ని చేరుకునే క్రమంలో మనిషి మనస్సు పొందే వికాసమే 'వ్యక్తిత్వ వికాసం (Personality Development). అయితే, ఈ క్రమంలో వ్యక్తి తన జీవితాన్ని కోల్పోకూడదు. తన జీవితాన్ని కోల్పోకుండా ఇతరుల మంచి కోరుకోవడం అన్నమాట.

ఒక వ్యక్తి తన అవసరాలను తాను తీర్చుకునే స్థాయి నుండి, సామాజిక అవసరాలు గుర్తించి, తన ద్వారా సమాజం అభివృద్ధి చెందే విధంగా విశాలభావంతో ప్రవర్తించడమే వ్యక్తిత్వ వికాసం. వ్యక్తుల కలయికే సమాజం. వ్యక్తులలో ఉండే విశాలభావాలే సామజిక పురోగమనానికి పునాది అవుతాయి. అందువల్ల వ్యక్తిత్వ వికాసం సామాజికాభ్యుదయానికి దోహదపడే చాలా ముఖ్యమైన అంశం.

శ్లో॥ సమష్టి వ్యష్టి రూపౌ ద్వౌ పదార్థ సర్వ సమ్మతౌ
సమష్టిరీస్వరౌ, వ్యష్టిర్జీవో వేదాంత డిండిమః[5] (వేదాంత. 1993: 5)

అంటూ ఆదిశంకరాచార్యుల వారు ఇదే భావనని 'వేదాంత డిండిమం'లో వ్యక్తం చేశారు. వ్యష్టి జీవుడు, సమష్టి దేవుడు. ఈ పరిణామంలో మనిషి మనస్సు సంకుచితత్వాన్ని విడనాడి విశాల దృక్పథాన్ని అలవర్చుకుంటుంది. వ్యక్తిత్వం వికసించినప్పుడే, 'మానవత్వం కలవాడే మనిషి' అన్న మాటకి సార్థకత.

శకుంతల కథ – వ్యక్తిత్వ వికాసం:

దుష్యంతుడి మాటలకి ముగ్ధురాలై శకుంతల దుష్యంతుడిని గాంధర్వ వివాహం చేసుకుంది. ఆ సమయంలో శకుంతల తండ్రియైన కణ్వమహర్షి అక్కడ లేరు. ఇది తండ్రి అభిప్రాయం కోసం ఎదురు చూడకుండా శకుంతల తీసుకున్న నిర్ణయం కాబట్టి, పర్యవసానాలు ఎలా ఉన్నా తానే ఎదుర్కోవడానికి సిద్ధపడింది. దుష్యంతుడి నిండు సభలో శకుంతల తన జీవితం కోసం తానే పోరాటం చేసింది. దుష్యంతుడి వరప్రసాదం వలన పుట్టిన కుమారుని పుత్రునిగా స్వీకరించమని పుత్రప్రాధాన్యతను వివరించెను.

పుత్రుడు అనే శబ్దానికి పున్నామనరకాల నుండి రక్షించేవాడు అని వ్యుత్పత్త్యర్థం. పుత్రుడు ఇరువంశాల వారిని ఉద్ధరిస్తాడని శకుంతల స్పష్టం చేసెను. తండ్రి తనని తాను ఎంత ప్రేమించుకుంటారో. ప్రేమిస్తాడు.

మ. విపరీతప్రతిభాష లేమిటికి నుర్వీనాథయీ పుత్రగా !
త్రపరిష్వంగసుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం

ద్రపరాగ ప్రసరంబ్నఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుం బుత్త్రగా
త్రపరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కదున్ శీతమే.[6] (ఆంధ్ర. ఆది. 4:91)

'ఓరాజా! విరుద్ధాలైన మారుమాటలు ఎందుకు? ఈ పుత్రుడిని కౌగిలించుకొని ఈతడి కౌగిలివలన కలిగే సుఖాన్ని అనుభవించుము. ముత్యాలహారాలు, పచ్చకర్పూరపు దట్టమైన పొడి ప్రసారం, మంచి గంధము, వెన్నెలయు జీవులకు పుత్రుని కౌగిలివలె మనసుకు సుఖాన్ని, మంచి చల్లదనాన్ని కలిగించలేవు' అని శకుంతల పలికెను.

చ. సుతజలపూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత
వ్రతయొక బావి మేలు!: మణి బావులు నూఱిటికంటె నొక్కస
త్క్రతువది మేలు; తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు; త
త్సుత శతకంబుకంటే నొక సూనృతవాక్యము మేలు సూడఁగన్.[7] (ఆంధ్ర ఆది. 4:94).

'మంచినీటితో నిండిన చేదుడు బావులు నూరిటి కంటే ఒక దిగుడుబావి మేలు; కాగా, బావులు నూరిటి కంటే ఒక మహాయజ్ఞం మేలు; అటువంటి నూరు మహాయజ్ఞాలు కంటే ఒక పుత్రుడు మేలు; అట్టి పుత్రులు నూరుమంది కంటే ఒక సత్యవాక్యం మంచిది' అని దుష్యంతుడికి సత్యవాక్కు గొప్పతనాన్ని చెప్పెను.

గృహస్థాశ్రమ ధర్మానికి మూలమైన నాలుగు స్తంభాలలో గృహస్థుడు, గృహిణి, పుత్రుడు/పత్రికల ప్రాధాన్యాన్ని దుష్యంతుడికి వివరించిన శకుంతల చివరిగా సత్యం (సత్య స్వరూపమైన పరమ ధర్మం) గురించి దుష్యంతుడికి చెప్పింది. సత్యం ఈ ప్రపంచంలో అన్నింటికంటే గొప్పది. కుమారుడి గొప్పతనం గురించి ముందే వివరించిన శకుంతల, అటువంటి కుమారులు వందమంది కంటే సత్యమే గొప్పది అని ఉద్ఘాటించింది.

సీ. ధర్మార్థకామసాధన కుపకరణంబు / గృహనీతివిద్యకు గృహము, విమల
చారిత్రశిక్ష కాచార్యకం, బన్వయ / స్థితికి మూలంబు, సద్గతికి నూఁత,
గౌరవంబున కేకకారణం, బున్నత / స్థిరగుణమణుల కాకరము, హృదయ
సంతోషమునకు సంజనకంబు భార్యయ / చూవె భర్తకు నొండ్లు గావు ప్రియము,
ఆ. లెట్టి ఘట్టములను నెట్టి యాపదలను
నెట్టితీఱములను ముట్టబడిన
వంతలెల్ల బాయు నింతులఁ బ్రజలను
నొనరఁ జూడఁగనిన జనుల కెందు.[8] (ఆంధ్ర. ఆది. 4:85)

'ధర్మం, అర్థం, కామం అనే పురుషార్థాలను సాధించడానికి అనువైన సాధనము, గృహనీతి అనే

విద్యకు నెలవైనది, నిర్మలమైన శీలాన్ని గురించి భోదించే గురుస్థానము, వంశం నిలవడానికి ఆధారమైనది, ఉత్తమగతులను పొందడానికి ఊతకర్రయైనది, మన్ననకు ముఖ్యహేతువైనది, ఆదర్శప్రాయమైనవి, కలకాలం నిలేచేవి అయిన మణులవంటి గుణాలకు నెలవైనది. హృదయానందాన్ని కలిగించేది భర్తకు భార్యయే సుమా! మగనికి ఇల్లాలికంటే ఇంపైనది వేరొకటి లేదు. ఆలు బిడ్డలను ఆప్యాయంగా చూసేవారికి ఏచోటనైనా, ఎటువంటి పరిస్థితులలోనైనా, ఎటువంటి ఆపదలలోనైనా, ఏ తీరాలలోనైనా చుట్టుముట్టిన దుఖాలన్నీ తొలగిపోతాయి'.

నేటి తరానికి అన్వయించుకుంటే ఈ పద్యం ఎంత ప్రాచీనమో అంత ఆధునికం, వాస్తవికం. నేటి తరంలో ఠఈ ఒక్కటే కదా అనుకుంటూ రోజూ కొన్ని వందల అబద్ధాలు చెబుతుంటారు. వాటి వల్ల జరిగే నష్టం పెద్దగా ఏం లేదు అనుకుంటారు. కానీ, అది ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేస్తుందని గ్రహించరు. చుట్టూ ఉండేవారు కూడా అందరూ చేసేదే కదా అని వాళ్లు కూడా చాలా తేలికగా అబద్ధాలు చెప్పేస్తుంటారు. ఇలా అబద్ధాలు చెప్పడం ముఖ్యంగా పిల్లల్ని, యువతరాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

చిన్న చిన్న అబద్ధాలే అలవాటుగా మారి, ఎప్పుడూ సత్యాన్ని బయటకు రానివ్వవు. నిజం మాట్లాడేది అవతల వారి మెప్పు కోసం కాదు, మన ఆత్మ సంతృప్తి కోసం అనే విషయాన్ని అందరూ గ్రహించడం చాలా ముఖ్యం. సత్యమార్గంలో నడిచేవారికి ముందు కష్టాలు తప్పవు. అబద్ధాలుఅప్పటికి హాయిగా అనిపించినా దీర్ఘకాలికంగా తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. కానీ, అంతిమంగా జయించేది సత్యమే. సత్యాన్ని నమ్ముకుని వారి దైనందిన జీవితాల్లో ఆచరించిన వారి గురించి నేటికీ మాట్లాడుకుంటున్నామంటే సత్యం మాట్లాడడంలో ఉండే సంతృప్తి ఏంటో అర్థం అవుతూనే ఉంది. ఎప్పుడూ సత్యాన్నే నమ్ముకునే వారి వ్యక్తిత్వాలు చిరకాలం నిలిచిపోతాయన్న విషయం కూడా స్పష్టమవుతోంది. నిత్యజీవితంలో నిజాలే మాట్లాడితే అది అలవాటుగా మారుతుంది. మన చుట్టూ ఉన్నవారికి సైతం స్ఫూర్తిని కలిగిస్తుంది.

ఈ ఘట్టంలో నిండుసభలో శకుంతల చేసిన ధార్మికోపన్యాసంలోని వ్యాస హృదయాన్ని గ్రహించడం ప్రధానం. మహాకవులు వ్యాసుడు, నన్నయ చెప్పిన విధంగా గృహస్థాశ్రమ ధర్మాన్ని అర్థం చేసుకుని, అన్వయించుకుని ఆచరించగలిగితే నిత్యజీవితంలో సగటు యజమానికి ఎదురయ్యే ఎన్నో సమస్యలకు పరిష్కారాలను సాహిత్యమే సూచిస్తుంది.

క. వెలయంగ నశ్వమేధం.
బులు వేయును నొక్కసత్యమును నిరుగడలం
దుల నిడి తరీఁపఁగ సత్యము
వలనన ములుసూపు గౌరవంబున పేర్మిన్.[9] (ఆంధ్ర. ఆది. 4: 95)

తే. సర్వతీర్థాభిగమనంబు సర్వవేద

సమధిగమము సత్యంబుతో సరియ్నుఁ గావు
ఎఱ్నుఁగు మెల్ల ధర్మంబుల కెందుఁ బెద్ద
యంద్రు సత్యంబు ధర్మజ్ఞు లైన మునులు.[10] (ఆంధ్ర. ఆది. 4:96)

'ఒక త్రాసులో బాహాటంగా వేయి అశ్వమేధాల (ఫలాన్ని) ను ఒకవైపు, ఒక సత్యాన్ని మాత్రమే మరొకవైపు ఉంచి రెండువైపుల తూచగా సత్యంవైపు బరువు వలన ములుచూపి (మొగ్గు చూపి) సత్యమే గొప్పదని నిరూపిస్తుంది'.

'తీర్థాలన్నింటినీ సేవించడం, వేదాలన్నింటినీ అధ్యయనం చేయడం సత్యంతో సాటి కావు. ధర్మం బాగా తెలిసిన ఋషులు ఎల్లప్పుడూ అన్ని ధర్మాల కంటే సత్యమే గొప్పదని అంటారు. దీన్ని గమనించుము'.

సత్యం యొక్క గొప్పతనాన్ని దుష్యంతుడికి బోధపరిచే క్రమంలో నన్నయ మరిన్ని విషయాలను పాఠకులకు, పరిశోధకులకు అందించాడు. వెయ్యి అశ్వమేధ యాగాల ఫలం, తీర్థాలన్నింటినీ సేవించడం, వేదాధ్యయనం కూడా ఒక సత్య వాక్యానికి సాటి రావు అంటున్నాడు. నన్నయ. సత్యానికి ఉన్న విలువ అటువంటిది. సత్యానికి భగవంతుడి కంటే ఉన్నతమైన స్థానాన్నిచ్చాయి మన వేదశాస్త్రాలు. అటువంటి సత్యాన్ని విస్మరించి అబద్ధమాడి నీ కీర్తికి మచ్చ తెచ్చుకోవద్దని శకుంతల దుష్యంతుడికి తన శక్తి మేరకు బోధన కావించింది.

"సత్యమేశ్వర లోకే/ సత్యే ధర్మః ప్రతిష్ఠితః/ సత్యమూలాని సర్వాణి/ సత్యాన్నాస్తి పరమపదం" అని పురాణోక్తి. లోకంలో సత్యమే ఈశ్వరుడు; సత్యంలోనే ధర్మం నిత్యంగా నిలిచి ఉంటుంది; సర్వజగత్తుకూ సత్యమే మూలం; సత్యం కంటే ఉత్తమపదం మరొకటి లేదు. సత్యమంటే సత్యవాక్యమని, నిత్యసత్యమని రెండర్థాలున్నాయి. ఈ రెండూ ఈ సందర్భంలో గృహస్థాశ్రమపరంగా అన్వయిస్తాయి".[11] (ఆంధ్ర. ఆది. పుట. 4. : 342)

పరీక్షిత్తు కథ: వ్యక్తిత్వ వికాసం:

నన్నయ రచించిన ఆదిపర్వంలోని పరీక్షిత్తు కథ విభిన్నమైన వ్యక్తిత్వాల సమ్మేళనం. ఈ ఘట్టంలోని ప్రతీ పాత్ర గొప్ప సందేశాన్నిస్తుంది. ఒక్కోసారి జీవితంలో చేసే చిన్న చిన్న తప్పులవల్ల మనిషి ఎంతగా నష్టపోవాల్సి వస్తుందో ఈ కథ చదివితే తెలుస్తుంది.

వ. కని 'మునీంద్రా! నాచేత నేటువడి మృగం బమ్ముతోన యిటవచ్చె, నది యెక్కడంబాఱె? నీ వెఱుంగుదేని చెప్పుమనిన, నమ్ముని మౌనవ్రతుండు గావునఁ బలుకకున్నంగినిసి, తత్సమీపంబున నపగతప్రాణం బై పడియున్నపాముం దనవింటికొప్పున నెత్తి, యమునియఱుతం, దగుల వైచి, క్రమ్మఱి హస్తిపురంబునకు వచ్చియున్నంత.[12] (ఆంధ్ర. ఆది. 2: 166)

'చూచి, 'ఓ ముని శ్రేష్ఠ! నా చేత బాణపు దెబ్బ తిన్న లేడి ఆ బాణంతో కూడా ఇక్కడికి వచ్చింది. అది

ఎక్కడికి పారిపోయింది? నీకు తెలిసి ఉంటే చెప్పుము' అని అడుగగా ఆ ముని మౌనవ్రతం కలవాడు. కావున, సమాధానం ఏమీ చెప్పకుండా ఉండగా, కోపించి అతనిచెంత చచ్చి పడి ఉన్న ఒక పామును తనవింటి కొనచే పైకితీసి ఆ శమీకముని మెడలో తగిలించి తిరిగి హస్తినాపురానికి వచ్చి ఉండగా".

శమీకమహాముని మౌనవ్రతంలో ఉండడం వల్ల పరీక్షిత్తు ప్రశ్నకి ఆయన సమాధానం చెప్పలేదు. ఒక మహారాజు అయ్యుండి, మునులతో ఎలా నడుచుకోవాలో అలోచించకుండా పరీక్షిన్మహారాజు ఆగ్రహించాడు. మునుల అనుగ్రహం రాజులకి, రాజ్యపాలనకి అవసరం. అసలు, తపస్సు చేసుకుంటున్న మునిని పలకరించడమే అధర్మం. ఒకవేళ అంతటి అవసరమే వచ్చినా, ముందు వారికి నమస్కరించి, ఆశీస్సులు వేడుకుని, వారు ప్రసన్నులు అయిన తర్వాత ఏమైనా అడగాలి. పరీక్షిత్తు అంతటి మహారాజు ఇలా ప్రవర్తించడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది.

శమీకమహాముని సమాధానం చెప్పనప్పుడైనా పరీక్షిత్తు ఆలోచించుకుని ఉండవలసింది. కానీ, ఆగ్రహాన్ని అదుపు చేసుకోలేక, చచ్చిన పామును తెచ్చి మునిపై పడేయడం అతడి మూర్ఖ ప్రవృత్తినీ, అహంకారాన్నీ, గర్వాన్ని తెలియజేస్తోంది. అందుకు తగిన ఫలితాన్నే పరీక్షిత్తు తర్వాతి కథలో అనుభవించవలసివచ్చింది. ఏ పామునైతే శమీకుడిపై వేసి వెళ్లాడో, అదే జాతి (నాగులు) వల్ల, శాపవశాత్తూ తక్షకుడి విషానికి బలికావలసివచ్చింది.

మనిషి ఆగ్రహాన్ని అదుపు చేసుకోకపోతే, అది ఎంతటి పరిస్థితులకు దారి తీస్తుందో ఈ చిన్న కథ ద్వారా తెలుస్తోంది. వినయం ఎల్ల వేళలా మనిషికి ఉండవలసిన లక్షణం అని అర్థం అవుతోంది. వినయం వ్యక్తిత్వ నిర్మాణంలో చాలా కీలకమైన గుణంగా కనిపిస్తోంది.

క. క్రోధమ తపముం బెఱుచును;
గ్రోధమ యణిమాదు లైన గుణములఁ బాపం:
గ్రోధమ ధర్మక్రియలకు
బాధ యగుం; గ్రోధిగాఁ దపస్వికిఁ జన్నే?[13] (ఆంధ్ర. ఆది. 2: 172)

క. క్షమ లేని తపసితనమును,
భ్రమత్తుసంపదయు, ధర్మబాహ్యప్రభురా
జ్యము భిన్నకుంభమున తో
యములట్టుల యధ్రువంబు లగు నివి యెల్లన్.[14] (ఆంధ్ర. ఆది. 2: 173)

'కోపమే తపస్సును చెడగొడుతుంది. కోపమే అణిమ, లఘిమ మొదలైన అష్టసిద్ధులను పోగొడుతుంది. కోపమే ధర్మంతో కూడిన కార్యాలకు బాధ కలిగిస్తుంది. కావున, తపస్సు చేసే ముని కోపం కలవాడు అవ్వడం తగునా!'

'ఓర్పు లేని ముని తపస్సు, ప్రమాదపడేవాడి ధనం, ధర్మం నుండి తొలగిన రాజ్యం, ఇవన్నీ బద్దలైన కుండలో నీళ్లపలె అస్థిరాలపుతాయి'.

శమీకుడు ఎంత గొప్ప మునో ఈ పద్యాలు చూస్తే అర్థమవుతుంది. మునికి ఉండాల్సిన అన్ని లక్షణాలు శమీకుడిలో కనిపిస్తాయి. మునులు, మహర్షులలో ప్రధానంగా కనిపించే గుణం శాంతగుణం. అది శమీకమహామునికి సంపూర్ణంగా ఉంది. తనపై చచ్చిన పామును పడేసిన పరీక్షిత్తుపై ఆయన ఆగ్రహించకపోగా, ఆవేశానికి లోనై పరీక్షిత్తుకి శాపాన్నిచ్చిన తన కుమారుడిని శాపాన్ని వెనక్కి తీసుకొమ్మని అడగడం అత్యంత ఉన్నతమైన అతడి వ్యక్తిత్వానికి నిదర్శనం.

శమీకుడు చెప్పిన మాటలు అతడి కొడుకుకే కాదు, నేటి సమాజానికి కూడా గొప్ప జీవిత పాఠాన్ని నేర్పిస్తాయి. కోపం వల్ల మనిషి అన్నింటినీ కోల్పోవలసి వస్తుందని, కోపం వల్ల ధర్మ కార్యాలకు అడ్డంకి కలుగుతుందని, కోపం మనిషికి నిజమైన శత్రువని శమీకుడు తెలియజేశాడు.

రెండు పద్యాలోనూ నన్నయ సూక్తివైచిత్రి స్పష్టంగా కనిపిస్తుంది. ధర్మం నుండి తొలగిన రాజ్యం, ఓర్పు లేని తపస్సు పగిలిన కుండలో నీటివంటివి అని శమీకుడు అతడి కుమారుడికి చెప్పినట్లుగా నన్నయ మనకి తెలియజేశారు. ఈ మాటలు నేటి సమాజానికి గొప్ప సందేశాన్నిస్తాయి. మనిషి వ్యక్తిత్వం సంపూర్ణంగా ఉండాలంటే ఓర్పు, ధర్మదృష్టి వంటి లక్షణాలు అవసరమనే విషయం ఈ పద్యాల ద్వారా అర్థమవుతోంది.

సీ. అడవిలో నేకాంతమతి ఘోరతపమున / నున్న మా గురులపై సురగశపము
వైచుట విని యల్గి, వారి తనూజుండు / శృంగి యన్వాఁడు కార్చిచ్చునట్టి
శాపంబు నీ కిచ్చె, సప్తాహములలోన / నా పరీక్షిత్నఁడు నాయలుకఁ జేసి
తక్షకవిషమున దగ్ధుఁ డయ్యెడు మని, / దానికి గురులు సంతాప మంది
ఆ. భూతలేశ! నన్నఁ బుత్తెంచి రిప్పుడు,
తద్భయంబులెల్లఁదలఁగునట్టి
మంత్రతంత్రవిధు లమర్చి యేమఱకుండు
నది నిరంతరంబు ననియుఁ గఱప.[15] (ఆంధ్ర ఆది. 2: 179)

'అడవిలో ఏకాగ్రమైన మనస్సుతో తీవ్రమైన తపస్సు చేస్తున్న పూజ్యులైన మా గురువుగారిపై నీవు చచ్చిన పామును వేయడం విని కోపించి శృంగి అనే పేరుగల వారి కుమారుడు 'ఏడు రోజులలో ఆ పరీక్షిత్తు నా కోపం చేత తక్షకుడనే పాము విషం చేత దహింపబడుగాక! అని దావాగ్ని వంటి శాపం నీకిచ్చాడు. అలా అతడు శాపమివ్వడానికి మా గురువుగారు శోకించి, 'ఓ రాజా! దానివల్ల కలిగే భయాలన్నీ తొలగించేటి మంత్రాలు, తంత్రాలు మొదలైన విధానాలన్నీ ఏర్పరిచి సంతతం జాగురూకతతో ఉండాలని నీకు బోధించే కొరకు నన్నిప్పుడు నీ కడకు పంపారు'.

కొడుకు పరీక్షిన్మహారాజుకి ఇచ్చిన శాపానికి ఎంతో చింతించిన శమీకమహాముని, ఎంతో బాధ్యతగా ఆలోచించి తన శిష్యుడైన గౌరముఖుడిని పరీక్షిత్తు వద్దకు పంపాడు. ఇది శామీకమహాముని ఔదార్యాన్ని, బాధ్యతని మనకి తెలియజేస్తుంది. శాపం ఇచ్చిన విషయం రాజుకి తెలియజేస్తే, అతడు ఈ ఏడు రోజుల్లో చేయవలసిన పనులు పూర్తి చేసుకుంటాడని, మహారాజుగా చేయవలసిన బాధ్యతలు చేస్తాడని శమీకమహాముని ఆలోచించి ఈ విధంగా చేశాడు. ఈ చర్య శమీకుడి క్షమాశక్తిని, సౌజన్యాన్ని సూచిస్తుంది. తనని అవమానించినవాడిని క్షమాగుణంతో విడిచిపెట్టేంత గొప్ప వ్యక్తిత్వం శమీకుడిది. శమీకుడు ముందు శృంగిని ఇచ్చిన శాపం వెనక్కి తీసుకోమని అడిగాడు. అది వీలు కాదని తెలిశాక, కనీస బాధ్యతగా గౌరముఖుడిని మహారాజు వద్దకు పంపించి శమీకుడు అత్యున్నతమైన తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నాడు. శమీకుడి వ్యక్తిత్వం నేటికీ ఎంతో ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

క. కొని వచ్చుడు. లోపల న
ల్లని క్రిమి యై తోఁచి, చూడ లత్తుక వర్ణం
బునఁ బామై, విషవహ్నులు
దనుకఁగఁ గురువీర్ఁ గఱచి తక్షక్ఁ దరిగెన్.[16] (ఆంధ్ర. ఆది. 2: 197)

'ఆ పండును గ్రహించి చీల్చిన వెంటనే నల్లని పురుగై కనబడి, చూస్తుండగానే పారాణివంటి ఎర్రనిరంగుతో పామై, విషం యొక్క అగ్నులు జ్వలించగా వీరుడైన పరీక్షిత్తును తక్షకుడు కరచి వెళ్లాడు'.

ఎంత ప్రయత్నించినా సరే, విధిరాతను ఎవరూ మార్చలేరు అనే విషయాన్ని పరీక్షిత్తు కథ మనకి తెలిజేస్తుంది. పరీక్షిత్తు తాను ముని శాపవశాత్తూ ఏడు రోజుల్లో పాము విషం వల్ల మరణిస్తాడని తెలుసుకుని, మానవప్రయత్నం చేయాలి కాబట్టి, పాము ఎక్కడానికి వీలుపడని ఒంటిస్తంభపు మేడ కట్టించుకుని, ఆ భవనానికి పూజలు చేయిస్తాడు. చివరి రోజుల్లో భాగవత శ్రవణం వల్ల మోక్షం లభిస్తుందని గ్రహించి భాగవత కథలను ఆస్వాదిస్తాడు. ఏది ఎలా ఉన్నా, ముని వాక్కుకి తిరుగు ఉండే అవకాశం లేదు. అందుకే, పండులో సూక్ష్మ రూపంగా చేరి తక్షకుడు పరీక్షిత్తుని తన విషానికి బలి చేశాడు.

మరణం నుంచి తప్పించుకోవడానికి మహత్తరమైన ప్రయత్నం చేసిన పరీక్షిత్తు, తాను అసలు శమీకుడిపై గర్వించి, చచ్చిన పామును పడేసి అవమానించకుండా ఉంటే ఇటువంటి పరిస్థితే వచ్చేది కాదు. ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు మనిషి జీవితాన్ని అతలాకుతలం చేస్తాయనడానికి పరీక్షిత్తు వృత్తాంతం ఒక ఉదాహరణ. పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలంటే ఆగ్రహావేశాలకు పోవద్దని ఈ కథ మనుషులందరికీ బోధిస్తోంది.

ఉదంకుడి కథ – వ్యక్తిత్వ వికాసం:

నన్నయ రచించిన ఆదిపర్వంలో ఉదంకోపాఖ్యానంలో విద్యార్థుల వ్యక్తిత్వం ఎలా ఉండాలో

"వివరించారు. విద్యార్థులకి గురువుల పట్ల ఉండవలసిన గౌరవం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

క. కర మిష్టము సేసితి మా
కరిసదనదీన నీకునగు సత్ఫలముల్ !;
గురుకార్యనిరతులగు స
త్పురుషులకగుటరుదె? యధికపుణ్యఫలంబుల్[17] (ఆంధ్ర. ఆది. 1: 119)

'శత్రువులను సంహరించువాడా! మాకు మిక్కిలి ప్రియాన్ని కలిగించావు. ఈవిధంగా చేయడం వలన నీకు మంచి ఫలితాలు కలుగుతాయి. గురువుల పనులందు ఆసక్తులయ్యే సజ్జనులకు గొప్ప పుణ్యాలు చేసిన ఫలాలు కలగడంలో వింత లేదు'.

"అథసేవామనిచ్ఛంతం గురు మర్దేన తోషయేత్! గుర్వర్థే యతమానం తం అనుగృహ్ణంతి దేవతాఃా"[18] (ఆంధ్ర. ఆది. 1. పుట: 78).

ఉదంకుడు తన గురువు ఆజ్ఞ మేరకు ఎంతో శ్రమించి కుండలాలను తెచ్చి గురుదక్షిణగా సమర్పించాడు. గురువుల ఆశీస్సులు పొందినవారు అనుకున్నది సాధిస్తారు. అంతే కాకుండా వారికి గొప్ప పుణ్యాలు చేసిన ఫలాలు కలుగుతాయి అని పై పద్యంలో స్పష్టం చేశారు. నన్నయ రుచిరార్థసూక్తినిధిత్వానికి ఈ పద్యం ఒక ఉదాహరణ. గురువుల ఆశీస్సులు ఉండడం వల్లే ఉదంకుడికి కార్యసిద్ధి కలిగింది. ఒక విద్యార్థి/ విద్యార్థిని జీవితంలో ఎన్ని విజయాలు సాధించడానికి కారణం, ఎంత గొప్పవాడైనా తాను తనకి విద్య నేర్పించిన గురువుల ఆశీస్సులు అతడికి / ఆమెకి మెండుగా ఉండడం వల్లే అనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి అనే విషయాన్ని ఈ ఘట్టం ద్వారా తెలుసుకోవచ్చు.

ముగింపు:

మనిషి ఎదుగుదలలో వ్యక్తిత్వ నిర్మాణం చాలా కీలకమైన అంశం. వ్యక్తిత్వాన్ని ప్రాథమిక దశ నుండి సరైన దిశగా పెంపొందించుకోకపోతే అది జీవితం పై ఎంతో పెను దుష్ప్రభావాలను చూపిస్తుంది, మంచి పెంపకం వల్ల, స్వతహాగా వ్యక్తిత్వ నిర్మాణం పట్ల తీసుకున్న జాగ్రత్తల వల్ల వికసించిన వ్యక్తిత్వాలు ఎలా ఉన్నత స్థితికి చేరుకుంటాయో నన్నయ్య ఆంధ్ర మహాభారత కథలు మన కళ్ల ముందు అత్యంత వాస్తవికంగా ఆవిష్కరించబడినవి. నన్నయ్య మహాభారత కథలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుచున్నవి. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తుల సమూహమే సమాజ పురోగతిని నిర్దేశిస్తుందని ఆంధ్ర మహాభారతం ద్వారా స్పష్టమౌతోంది. వ్యక్తిత్వ వికాసం అంటే వ్యక్తిగత ఎదుగుదల కాదని, వ్యక్తి సామాజిక అవసరాలను గుర్తించి, తన ద్వారా సమాజం అభివృద్ధి చెందే విధంగా విశాలభావంతో ప్రవర్తించడమే 'వ్యక్తిత్వ వికాసం' అని నన్నయ్య మహాభారత కథల ద్వారా నిరుపితమైనది.

పాదసూచికలు:

1. ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, 1:66
2. ఆంధ్ర మహాభారతం, విరాట పర్వం, 1:4
3. కోవెల సుప్రసాన్నాచార్య, 2012, 41.
4. సంస్కృత మహాభారతం, ఆదిపర్వం, 56:33.
5. ఆదిశంకరచార్యులు, వేదాంత డిండిమస్తోత్రం, 1993, 5.
6. ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం.

ఆధార గ్రంథాలు:

1. ఆంధ్ర మహా భారతోపన్యాసములు, 2007, హైద్రాబాద్, ఆంధ్ర సరస్వత పరిషత్.
2. ఆంధ్ర మహా భారతం, 2000, పోట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
3. ఆరుద్ర, 1990, సమగ్రాంధ్ర సాహిత్యం, మద్రాస్, ప్రజాశక్తి బుక్‌హౌస్.
4. ఆదిశంకారచార్యులు, 1993, వేదాంత డిండిమస్తోత్రం (శంకర గ్రంధ రత్నావళి)
5. చంద్రశేఖరం కె. 2009, ఆంధ్ర మహాభారతం మానవ సంబందాలు.
6. రామబ్రహ్మం, బేతవోలు, 2001, నన్నయ భారతి, హైద్రాబాద్, తెలుగు విశ్వవిద్యాలయం.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 38–39
https://doi.org/10.5281/zenodo.20187050

రామాయణంలో మండోదరి

డా.పి.శర్వాణి
తెలుగు అధ్యాపకురాలు
మహారాజా స్వయంప్రతిపత్తి క
ళాశాల
విజయనగరం

రామాయణంలో మండోదరి లంకాధిపతి రావణాసురుని పట్టమహిషి. మాయాసురుడు(మయబ్రహ్మ) ,అప్సర హేమల కుమార్తె. అందానికే కాదు, అసాధారణ మేధస్సు, ధర్మ నిష్టతో ప్రసిద్ధి చెందింది. రావణుడి చెడు మార్గాలను ఎప్పుడూ ఖండించినా, అతన్ని ప్రేమించి, ధర్మం వైపు నడవమని సలహాలిచింది. ఇంద్రజిత్తూ (మేఘనాథుడు) , అతికాయ, అక్షయ కుమారులకు తల్లి.

పతివ్రత:

మండోదరిని పంచకన్యాలలో ఒకరిగా కీర్తిస్తున్నారు. ఆమె భర్తకే అంకితమైన పతివ్రతులలో ఒకరిగా గౌరవింపబడుతుంది. ముఖ్యంగా ఆమె అనేక దురదృష్టకర తప్పిదాలు, చెడు ధోరణులను అనుసరించే వ్యక్తి రాక్షస రాజు అయిన రావణాసురుని భార్య. అయినా ఆమెకు అతని పట్ల ఉన్న అంకితభావం వల్ల భార్యగా, పతివ్రతామ తల్లిగా కీర్తింప బడుతుంది.

సౌందర్యవతి:

మండోదరి అంటే మండనం యస్య ఉదరం అంటే సన్నని నడుము కలది అని అర్థం. మొట్టమొదటగా మండోదరి మనకు రామాయణంలోని సుందరకాండలో కనిపిస్తుంది. రామాజ్ఞ ననుసరించి హనుమంతుడు సీతను వెతుకుతూ లంకకు వెళతాడు. అక్కడ అంతఃపురంలో నిద్రపోతున్న ఒక స్త్రీని చూసి సీతగా భావించాడు. కానీ పరిశీలించగా ఆమె రావణుని భార్య మండోదరి అని తెలిసింది. ఇక్కడ మనకు తెలుస్తుందేమిటంటే మండోదరి సీత అంత అందగత్తె , వారిలో అభేదకత్వం ఉంది అని.

ధర్మబద్ధత:

రావణుడు సీతను అపహరించుకొని తెచ్చి ఆమెను అశోకవనంలో బంధించి నప్పుడు ఆమెను వెంటనే రాముని దగ్గరకు పంపమని ప్రాధేయపడింది. రావణా! నీ పాలిట కాళరాత్రి తెలుసుకో అని హెచ్చరించింది. రాముడు ఏదో ఒక రోజు లంకను నాశనం చేస్తాడని తెలుసు. రాముడికి సీతను శాంతియుతంగా తిరిగి అప్పగించాలని మండోదరి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి.

కర్తవ్యబోధ:

రాముడు లంకపై యుద్ధం ప్రకటించాడు. రాముడితో యుద్ధం జరగబోయే ముందు రోజు, మండోదరి రావణాసురునితో తన ఆలోచన మానుకోమని హితబోధ చేసింది. కానీ విఫలమైంది. రాముని పరాక్రమానికి ఒక్కొక్కరూ పుత్ర, మిత్ర, పరివారం దూరం అవుతుండడం చూసి రావణాసురుడు కుమిలి పోతున్నాడు. అది చూసిన మండోదరి అతనిని వారడిస్తూ, అతని శౌర్య ప్రతాపాలను , అతనికి గల చతురంగ బలాలను గుర్తు చేసింది. ఇంత వరకూ అతను పొందిన విజయాలను తెలిపి కర్తవ్య బోధ చేసింది.

హితబోధ:

రావణుడు రాముణ్ణి ఎదుర్కోవాలని అనుకుంటున్నప్పుడు రాముని గొప్పతనాన్ని తెలియ జేసింది మండోదరి. తాటకి సంహారం, వాలిని చంపడం, వారధి నిర్మాణం వంటివి సామాన్యులు చేయగలిగే పనులు కావు. అటువంటివి చాలా సులభంగా చేసిన రాముణ్ణి నువ్వు ఎలా ఎదిరించగలవు అంది. రామాయణంలో రాముని గుణగణాలను కీర్తించిన పాత్ర మండోదరి మాత్రమే.

పతిభక్తి:

రాముని బాణం తగిలి తన భర్త కుప్పకూలాడని తెలుసుకుని మండోదరి పరుగు పరుగున యుద్ధ రంగానికి వెళ్ళింది. తన భర్త విగత శరీరాన్ని చూసి దుఃఖించింది. ఇక్కడ మండోదరి ఒక గొప్ప మాట చెప్పింది. రాముడు నిన్ను చంపాడని అందరూ అనుకుంటున్నారు. కానీ నీ ఇంద్రియాలు నిన్ను పాముగా మారి కాటేశాయి అన్నది.రాముడు విష్ణు అవతారమని గ్రహించి మనస్సులోనే నమస్కరించింది. తన భర్త శరీరానికి అంతిమ సంస్కారాలు చేయడానికి అనుమతినిమ్మంది. ఆమె మాటను మన్నించి విభీషణుని పిలిపించి, రావణుని శరీరానికి అంతక్రియలు చేయమని చెప్పాడు. మండోదరి నీతి, శిల్ప, సంగీతం వంటి వాటిలో నిష్ణాతులు. ఆమె రావణుడికి పట్టమహిషి గా ఉంటూ అతడి దుర్మార్గాలను ఎప్పుడూ వ్యతిరేకించింది.రావణుడు ధర్మమార్గాలలో నడవాలని, సీతను విడిచి పెట్టాలని పదే పదే చెప్పిన ఏకైక స్త్రీ మండోదరి.

ఆధార గ్రంథాలు:

1. వాల్మీకి రామాయణం తెలుగు.
2. సుందరకాండం రామాయణం

9848261522

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 40-44
https://doi.org/10.5281/zenodo.20187050

ఆంధ్ర మహాభాగవతం - సమగ్ర జీవన దర్శనం

డా. కే. యమ్. లక్ష్మి దారపురెడ్డి

తెలుగు అధ్యాపకురాలు,

యస్. సి. ఐ. యమ్. ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర.),

తణుకు, 8639251531

సంక్షిప్తి:

బమ్మెర పోతన గారు రచించిన శ్రీమదాంధ్ర మహాభాగవతం తెలుగు సాహిత్యంలో ఒక అద్భుత రచన. ఇది కేవలం భక్తి గ్రంథం మాత్రమే కాకుండా, మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దే సంస్కార పాఠశాల. సమాజంలో నైతిక విలువలను, ధర్మాధర్మాలను, ధైర్యాన్ని, సత్యాన్వేషకులకు జ్ఞానాన్ని అందించే అద్భుత పద్యాల సమ్మేళనమే ఆంధ్ర మహాభాగవతం.

కీలక పదాలు:

విద్యావివేకం, మానసిక స్థైర్యం, నైతిక విలువలు, సామాజిక దృక్పథం, ఆత్మస్థైర్యం, త్యాగశీలత, పరోపకారం.

పరిశోధన పత్ర నేపథ్యం :

పోతన గారి భాగవతం ధర్మాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టరాదనే జీవన సూత్రాన్ని స్పష్టంగా బోధిస్తుంది. విద్య మనిషిని సంస్కారవంతుడిగా తీర్చిదిద్దుతుందని, అహంకారం మరియు అధర్మాన్ని ప్రశ్నిస్తూ మానవత్వపు విలువలను ప్రతిష్ఠిస్తుందని ఈ కావ్యం తెలియజేస్తుంది. వాస్తవిక జీవన దృష్టితో పాటు సరళమైన భాషలో కళాత్మక భావవ్యక్తీకరణను సమన్వయపరచిన గ్రంథంగా, నైతిక మరియు వ్యక్తిత్వ వికాసానికి ఇది ముఖ్యమైన పరిశోధనార్హ కావ్యంగా నిలుస్తుంది.

కవి పరిచయం:

బమ్మెర పోతన గారు జనగామ జిల్లాలోని బమ్మెర గ్రామంలో జన్మించారు. పోతన గారు ఎక్కడా శాస్త్రాలు చదవలేదు. 'సహజ పాండిత్యం' ఆయన సొత్తు. "పలికెడిది భాగవతమట, పలికించెడివాడు రామభద్రుండట" అని తన ప్రతిభను భగవంతునికే అంకితం చేసిన నిగర్వి ఆయన. తన కావ్యాన్ని ఏ రాజుకు అంకితం చేయకుండా, ఆ శ్రీరామచంద్రునికే అంకితం ఇచ్చి తన ఆత్మగౌరవాన్ని చాటుకున్నారు. ఆయన సహజ పండితుడు, శబ్దాలంకార బ్రహ్మ. క్లిష్టమైన భక్తి తత్వాన్ని కూడా

తేటతెలుగులో సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్పిన మహాకవి. ఆయన చేతిలో కలం, భుజాన నాగలి పట్టి వ్యవసాయం చేస్తూనే అమరకావ్యాన్ని సృజించిన హాలికుడు. అందుకే పోతన గారి భాగవతం తెలుగు వారి ఇంటి దీపంగా మన సంస్కృతికి ఒక నిత్య నూతన పాఠంగా నేటికి విరాజిల్లుతోంది.

ఆంధ్ర మహాభాగవతం: జీవన వేదం

పోతన గారు రచించిన ఆంధ్ర మహాభాగవతం కేవలం ఒక భక్తి గ్రంథం మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ 'జీవన వేదం'. భాగవతంలోని కొన్ని పద్యాలు మరియు వాటి అంతరార్థాలు నేటి ఆధునిక కాలానికి, ముఖ్యంగా నేటి తరం ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక సవాళ్లకు అద్భుతమైన పరిష్కారాలను చూపుతున్నాయి.

విద్య - వివేకం (ప్రహ్లాద చరిత్ర)

"చదివించిరి నను గురువులు, చదివితి ధర్మార్థ ..... చదివిన చదువందు గొంత సారంబున్నన్!"

* నేటి విద్యావ్యవస్థలో మనం సమాచారాన్ని పొందుతున్నాం కానీ, జ్ఞానాన్ని పొందలేకపోతున్నాం. ప్రహ్లాదుడు చెప్పినట్లు చదువుకు 'సారం' ఉండాలి. నేడు ర్యాంకులు, గ్రేడ్ల కోసం పరుగు తీస్తున్న విద్యార్థులకు, ఐటి నిపుణులకు ఈ పద్యం ఒక హెచ్చరిక. ఎంత చదివినా సత్ప్రవర్తన, సామాజిక స్పృహ లేకపోతే ఆ చదువు వ్యర్థం. 'సదసద్వివేకం' అంటే ఏది శాశ్వతమో, ఏది అశాశ్వతమో గుర్తించడం. యంత్రాల లాగా పని చేయడం కాదు, మనిషిగా మారడమే నిజమైన విద్య.

సంక్షోభ నిర్వహణ (గజేంద్ర మోక్షం)

"లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, ...రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా!"

* అన్న పద్యం తీవ్రమైన మానసిక ఒత్తిడి లేదా ఓటమి అంచున ఉన్న వ్యక్తికి గొప్ప ఊరటనిస్తుంది. అహంకారాన్ని వదిలి 'శరణాగతి' వేడడం అంటే చేతకానితనం కాదు, మన పరిమితులను మనం గుర్తించడం. ఆధునిక కార్పొరేట్ ప్రపంచంలో ప్రతిదీ 'నేనే సాధించాను' అనే అహంకారం ఎక్కువైంది. విపత్తు వచ్చినప్పుడు మనిషి కుంగిపోతున్నాడు. గజేంద్రుడి లాగా "నా వల్ల కావట్లేదు" అని ఒప్పుకుని, ఉన్నతమైన శక్తిని (అది దైవం కావచ్చు లేదా తోటి మనిషి కావచ్చు) సహాయం కోరడం వల్ల మనోబలం పెరుగుతుంది. అలాగే, విష్ణువు పరుగున రావడం అనేది - "సహాయం అవసరమైనప్పుడు నిబంధనల కంటే స్పందన ముఖ్యం" అనే సూత్రాన్ని నేర్పుతుంది.

త్యాగం - సత్యం (వామన చరిత్ర)

"కారే రాజులు? రాజ్యముల్ గలుగవే?..... మరతురే యిక్కాలమున్ భార్గవా!"

* ఈ పద్యం ప్రపంచ చరిత్రలోనే అత్యున్నతమైన 'ఫిలాసఫీ'ని బోధిస్తుంది. మనిషి సంపాదన వెనుక పరుగెత్తుతూ తన ఉనికిని మర్చిపోతున్నాడు. ఈ రోజుల్లో అవినీతి, స్వార్థం పెరిగిపోతున్నాయి. కానీ బలి చక్రవర్తి మాటలు గుర్తుచేసుకుంటే -

మనం చనిపోయాక పట్టుకెళ్లేది ఏమీ లేదు, మనం చేసిన దానం, నిలబెట్టుకున్న మాట మాత్రమే మనల్ని చరిత్రలో నిలబెడతాయి. "ఇచ్చే వాడు నేనై ఉండడం నా భాగ్యం" అనుకోవడం నేటి 'ఫిలాంత్రోపీ' (దాతృత్వం) కి పునాది. సంపద అనేది ఒక బాధ్యత, అది కేవలం అనుభవించడానికి మాత్రమే కాదు, పంచుకోవడానికి కూడా అని గ్రహించాలి.

సంకల్ప బలం (ధ్రువ చరిత్ర)

"పరమ పూరుషఁ గానని బతుకు కంటె.....నడవిలో నున్న మేలని యరిగె ధ్రువుఁడు."

* ధ్రువుని కథ 'సెల్ఫ్ మోటివేషన్' (స్వీయ ప్రేరణ) కు నిదర్శనం. ఒక చిన్న పిల్లోడు అడవికి వెళ్లి తపస్సు చేయడం అంటే – తన లక్ష్యం పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసం. నేటి యువత చిన్న విమర్శలకే కుంగిపోతున్నారు. ధ్రువుడు తనను తక్కువ చేసిన పినతల్లి మాటలనే ఇంధనంగా మార్చుకుని గొప్ప స్థాయికి చేరాడు. వయసుతో నిమిత్తం లేకుండా, ఇంద్రియ నిగ్రహం ఉంటే స్టార్టప్స్ అయినా, సివిల్ సర్వీసెస్ అయినా ఏదైనా సాధించవచ్చని ధ్రువుడు నిరూపించాడు. అవమానాన్ని ఆయుధంగా మార్చుకోవడమే ధ్రువ చరిత్ర పాఠం.

స్నేహం - వినయం (కుచేలోపాఖ్యానం)

“కమల దళాక్షుడున్ దనదు గద్దియపై నిడి, ... రమ్య సుగంధ విలేపనంబులన్...”

* కృష్ణ-కుచేలుల మైత్రి నేటి 'నెట్‌వర్కింగ్' కాలంలో ఒక కనువిప్పు. పేదవాడైన కుచేలుడిని కృష్ణుడు గౌరవించడం ఉన్నతమైన సంస్కారం. పదవులు, హోదాలు చూసి చేసేవి స్నేహాలు కావు. నువ్వు ఎంతటి పెద్ద స్థాయిలో ఉన్నప్పటికీ, నీ పాత మిత్రుడిని గౌరవించడంలోనే నీ వ్యక్తిత్వం ఉంటుంది. అలాగే కుచేలుడికి ఉన్న 'సంతృప్తి' - నేటి వినియోగదారి ప్రపంచంలో మనకు చాలా అవసరం. ఉన్నదానితో తృప్తి చెందడం, ఆడంబరాల కంటే అనుబంధాలకు విలువ ఇవ్వడం ఈ కథ సారాంశం.

నిలకడైన సత్యం (బలి చక్రవర్తి - వామన చరిత్ర)

"బ్రతికినన్ని నాళ్లు ఫలమేమున్నది? ..... నర్థి కోర్కెలు దీర్చుట యంతె చాలు!"

* మనిషి ఎన్ని ఏళ్లు బతికాడన్నది ముఖ్యం కాదు. ఇచ్చిన మాట తప్పకుండా, తనను అడిగి వచ్చిన వారి కోరికను తీర్చి, సత్యం మీద నిలబడటమే జీవితానికి సార్థకత. నేటి కాలంలో మాట ఇచ్చి తప్పడం సర్వసాధారణమైపోయింది. కానీ, ఒక వ్యక్తి యొక్క విశ్వసనీయతే అతని అసలైన వ్యక్తిత్వం అని ఈ పద్యం చెబుతుంది.

ధర్మం - సామాజిక బాధ్యత (నృసింహావతారం - ప్రహ్లాద చరిత్ర)

"దుష్ట శిక్షణమును శిష్ట రక్షణమును.....నపుడు వచ్చుదు నేను ధరాతలమున."

* లోకంలో అధర్మం పెరిగి, మంచి వారు కష్టాల్లో ఉన్నప్పుడు, చెడ్డవారిని శిక్షించి ధర్మాన్ని నిలబెట్టడానికి నేను వస్తాను.

సమాజంలో అన్యాయం జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండటం కూడా తప్పే. బాధ్యతాయుతమైన పౌరుడిగా ధర్మం వైపు నిలబడటం మన కర్తవ్యం.

దురాశ వల్ల కలిగే నష్టం (వామన చరిత్ర - లోభత్వము)

"లోభత్వము కంటె దోషము లేదు..... లోభికి దక్కదు కీర్తియు ఎన్నడూ.

* లోభత్వం అంటే కేవలం ఖర్చు పెట్టకపోవడం మాత్రమే కాదు, అది ఒక మానసిక వ్యాధి. "లోభత్వము కంటె దోషము లేదు" అని పోతన గారు హెచ్చరించారు. సంపద అనేది ప్రవహించే నది లాంటిది, అది నిల్వ ఉంటే పాడవుతుంది, పంచుతుంటేనే పెరుగుతుంది. నేటి సమాజంలో ఎంత సంపాదించినా ఇంకా కావాలనే తపన పెరిగిపోయింది. దీనివల్ల మనిషి ఒత్తిడికి లోనవుతున్నాడు. సంపాదనలో కొంత భాగం సమాజం కోసం ఖర్చు చేయని పక్షంలో, ఆ సంపద మనిషికి గౌరవాన్ని ఇవ్వదు. ఈ రోజు మనం చూస్తున్న 'కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' కి మూలం ఈ పద్యంలోని త్యాగ గుణమే. లోభికి డబ్బు ఉండవచ్చు కానీ 'కీర్తి' ఉండదు. చరిత్ర త్యాగం చేసిన వారినే గుర్తుంచుకుంటుంది కానీ, దాచుకున్న వారిని కాదు.

నిరంతర పట్టుదల (గజేంద్ర మోక్షం - వేయి సంవత్సరాల పోరాటం)

"వెయ్యేండ్లు గడచె మకరియు..... లయ్యెను దివసములు నింగి నటు నిటు దిరుగన్."

* గజేంద్రుడు-మొసలి మధ్య పోరాటం వెయ్యేళ్లు సాగింది అంటే, అది కేవలం కాలం గురించి కాదు, ఆ పోరాట పటిమ గురించి. కష్టం ఎదురైనప్పుడు చాలా మంది మధ్యలోనే వదిలేస్తారు. కానీ గజేంద్రుడు చివరి వరకు పోరాడాడు. ఆధునిక ప్రపంచంలో మనకు 'ఇన్‌స్టంట్' ఫలితాలు కావాలి. ఒక పని మొదలుపెట్టగానే విజయం రాకపోతే నిరాశ చెందుతున్నాం. కానీ గొప్ప లక్ష్యాలు సాధించడానికి దీర్ఘకాలిక దృష్టి అవసరమని ఈ ఘట్టం నేర్పుతుంది. ఒక స్టార్టప్ పెట్టినా, ఒక పరిశోధన చేసినా ఏళ్ల తరబడి పట్టుదలతో ఉంటేనే విజయం వరిస్తుంది. ఓటమి అంచున ఉన్నా సరే, పట్టుదల వీడకపోవడమే గెలుపుకు ప్రాథమిక సూత్రం.

ఏకాగ్రత - దీక్ష (ధ్రువ చరిత్ర - నిశ్చలత్వం)

"ఏకాగ్రతతో తపము చేయుము.....నిశ్చలత్వమే నీకు తోడు."

* ధ్రువుడు అడవిలో చేసిన తపస్సులో ముఖ్యమైనది 'నిశ్చలత్వం'. చుట్టూ క్రూర మృగాలు ఉన్నా, మనస్సును మాత్రం పరమాత్మపైనే లగ్నం చేశాడు. నేటి యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య పరధ్యానం. సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల యుగంలో ఒక నిమిషం పాటు కూడా ఏకాగ్రత నిలపడం కష్టమవుతోంది. "ఏకాగ్రతే శక్తి". ఒక విద్యార్థి చదువులో కానీ, ఒక ఉద్యోగి తన పనిలో కానీ ధ్రువుడి లాంటి ఏకాగ్రత అలవరుచుకుంటే అసాధారణ ఫలితాలు సాధించవచ్చు. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా తన లక్ష్యంపైనే దృష్టి పెట్టడమే ధ్రువుడు మనకు నేర్పిన పాఠం.

ధర్మ రక్షణ (బలి చక్రవర్తి - धर्मो रक्षति रक्षितः)

"ధర్మమును రక్షించిన ధర్మమే రక్షించు.....ధర్మమే లోకమునకు పునాది."

* బలి చక్రవర్తి తన గురువు హెచ్చరించినా, తన సర్వస్వం పోతుందని తెలిసినా 'ధర్మాన్ని' (ఇచ్చిన మాటను) వదులుకోలేదు. "ధర్మమును రక్షించిన ధర్మమే రక్షించు" అనేది సనాతన సత్యం. మనం చేసే పనిలో నీతి ఉండాలి. వృత్తి ధర్మం కావచ్చు, సామాజిక ధర్మం కావచ్చు - వాటిని మనం పాటిస్తే, అవే మనకు రక్షణ కవచాలుగా నిలుస్తాయి. ఉదాహరణకు, మనం ట్రాఫిక్ నియమాలను (ధర్మాన్ని) పాటిస్తే, ఆ నియమాలు మన ప్రాణాలను రక్షిస్తాయి. అలాగే వ్యాపారంలో నైతికత పాటిస్తే, ఆ నమ్మకమే మన వ్యాపారాన్ని నిలబెడుతుంది. స్వార్థం కోసం ధర్మాన్ని వదిలేస్తే, తాత్కాలిక లాభం రావచ్చు కానీ, దీర్ఘకాలంలో పతనం తప్పదని బలి చక్రవర్తి చరిత్ర చెబుతోంది.

ముగింపు:

పోతన భాగవతం కేవలం పద్యాల సంకలనం కాదు, అది మనిషి అంతర్ముఖ వికాసానికి దారి చూపే సంపూర్ణ వ్యక్తిత్వ వికాస మార్గదర్శిని. సరళమైన భాషలో గంభీరమైన భావాన్ని అందిస్తూ, చదవడానికే కాక ఆచరించాల్సిన జీవన విధానాన్ని బోధించే కాలాతీత గ్రంథమే పోతన భాగవతం. భక్తిని ఆధారంగా చేసుకొని నైతికత, సహనం, ఆత్మనియంత్రణ, కర్తవ్యనిబద్ధత వంటి గుణాలను సహజంగా పెంపొందించే గ్రంథం ఇది. భాగవతంలోని ప్రతి ఉపాఖ్యానం ఒక జీవన పాఠం, ప్రతి పాత్ర ఒక మానవ స్వభావానికి ప్రతిబింబం. ధ్రువుని పట్టుదల లక్ష్యసాధనకు ప్రేరణగా నిలిస్తే, ప్రహ్లాదుని సహనం ధర్మస్థైర్యానికి ఆదర్శంగా నిలుస్తుంది. కష్టాల్లో ఉన్నవారు గజేంద్రుని మనోధైర్యాన్ని, సంపద అశాశ్వతమని, మనం చేసే త్యాగమే మనల్ని చిరంజీవులుగా నిలబెడుతుందని బలి చక్రవర్తి గాథ మనకు దిశానిర్దేశం చేసింది. హోదాలతో సంబంధం లేని ఆత్మీయ అనురాగమే నిజమైన స్నేహమని కుచేలోపాఖ్యానం నిరూపించింది. నేటి యాంత్రిక జీవనంలో మానసిక ప్రశాంతతను పొందడానికి, సరైన విలువలతో జీవించడానికి, పోతన గారి ఆంధ్ర మహాభాగవతం ప్రతి మనిషికి ఒక నైతిక దిక్సూచి లాంటిది. "భాగవతం అంటే కేవలం ఒక గ్రంథం కాదు, అది మన జీవితాలను దిద్దుకునే ఒక దర్పణం"

ఆధార గ్రంథాలు:

* శ్రీమదాంధ్ర మహాభాగవతం - బమ్మెర పోతన.

* శ్రీమద్భాగవత మహాపురాణము – గీతా ప్రెస్, గోరఖ్‌పూర్

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 45–50
https://doi.org/10.5281/zenodo.20187050

ఆంధ్రమహాభారతంలోని మూషిక మార్జాల వృత్తాంతం-నైతిక విలువలు

డాక్టర్ కాళిశెట్టి సంధ్య, తెలుగు మెంటర్,
రాజీవ్ గాంధీ విజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం,
నూజివీడు, ఏలూరుజిల్లా 521202.
చరవాణి : 9396628878
మెయిల్ ఐడి:k.sandhya54@gmail.com

ఉపోద్ఘాతం:మన భారతీయ సాహిత్య చరిత్రలో మొదటికావ్యం కాకపోయినా మొదట అధ్యయనం చేయవలసిన గ్రంథం మాత్రం మహాభారతమే. ఎందుకంటే అది మన జాతీయకావ్యం. భరతుని చరిత్ర కలిగి ఉండటం వల్లనే ఈ కావ్యానికి అంతటి గౌరవం లభించింది. భరతుడు మన దేశాన్ని పరిపాలించాడు. అందువల్ల మనదేశానికి భారతదేశమనే పేరు వచ్చింది. అలాగే భరతుని చరిత్ర కలిగింది భారతం అయింది.

మహాభారతాన్ని వ్యాసుడు సంస్కృతంలో 18 పర్వాలలో రచించాడు. ఇందులో చతుర్విధ పురుషార్థాలు చక్కగా పొందుపరచబడ్డాయి. అందుకే శౌనకాది మునులకు సూతమహర్షి భారత కథను చెప్పి "యదిహాస్తి తదన్యత్ర యన్నే హాస్తి నతత్ క్వచిత్" అని అన్నాడు. అంటే 'భారతంలో ఉండేదే ఎక్కడైనా ఉంటుంది, భారతంలో లేనిది ఎక్కడా ఉండద'ని పై వాక్యానికి అర్థం. వ్యాసుని సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి నన్నయ, తిక్కన, ఎఱ్ఱన అనే ముగ్గురు కవులు అనువదించారు. 'తింటే గారెలు తినాలి,వింటే భారతం వినాలి' అనే సామెత ఈ కవిత్రయం వారి తెలుగు మహాభారత రచనకే ఏర్పడింది.

కవి పరిచయం:11వ శతాబ్దంలో నన్నయ భారత ఆంధ్రీకరణకు పూనుకున్నా, ఆ రచన రెండున్నర పర్వాలతో ఆగిపోయింది. రెండు శతాబ్దాల తర్వాత 13వ శతాబ్దానికి చెందిన తిక్కన భారతాన్ని పూర్తి చేయడానికి పూనుకొని మిగిలిన 15 పర్వాల భారతాన్ని రచించాడు.

విక్రమ సింహపురి పాలకుడైన మనుమసిద్ధి ఆస్థానంలో తిక్కన మహామంత్రిగా, దండనాథుడుగా, ఆస్థానకవిగా ప్రశస్తి పొందాడు. కొట్టరువు కొమ్మనామాత్యుని పుత్రుడైన తిక్కన కవిబ్రహ్మగా, ఉభయ కవిమిత్రుడుగా బుధవర్గంలో కీర్తి గడించాడు. తిక్కన తన నిర్వచనోత్తర రామాయణాన్ని మనుమసిద్ధికి, 15 పర్వాల ఆంధ్రమహాభారతాన్ని హరిహరనాథునికి అంకితమిచ్చాడు. "తన కావించిన సృష్టి తక్కొరుల చేతం గాదు...." అని ఎఱ్ఱనచే కీర్తింపబడిన తిక్కన 'మహాకవిత్వదీక్షావిది'నొంది 'ఆంధ్రావళి మోదం' పొందేట్టుగా

మహాభారతరచన చేశాడు. తిక్కన రచించిన 15 పర్వాలలో ప్రముఖమైనది శాంతిపర్వం. భీష్ముడు కురుక్షేత్ర యుద్ధంలో క్షతగాత్రుడై అంపశయ్యపై ఉండగా, ధర్మరాజు ఆయనను దర్శించి బంధుమిత్రుల నాశనంతో తనకు కలిగిన దు:ఖాన్ని వెల్లడించాడు. అప్పుడు భీష్ముడు ధర్మరాజుకు, శత్రునిర్మూలనం క్షాత్రధర్మం కనుక ధర్మనిర్వహణ వల్ల ఎటువంటి పాపమూ అంటదని చెప్పాడు. అప్పుడు ధర్మరాజు "ఎంతోమంది శత్రువులచే చిక్కి బలం కోల్పోయిన రాజు ఆ ఆపదనుండి ఎట్లా గట్టెక్కుతాడు?" అని ప్రశ్నించగా, దానికి ఉదాహరణగా భీష్ముడు 'పలిత రోమశుల'నే మూషిక మార్జాల వృత్తాంతాన్ని చెప్పాడు.

<u>మూషిక మార్జాల వృత్తాంతం</u>:పూర్వం ఒక అడవిలో మర్రిచెట్టు కింద ఉన్న కలుగులో 'పలితుడ'నే ఎలుక ఉండేది. అదే చెట్టుపైన 'రోమశుడ'నే పిల్లి కూడా నివసిస్తోంది. ఒక బోయవాడు ఆ చెట్టు దగ్గరలోనే ప్రతిరోజూ సాయంత్రం వేళ జంతువులకు ఉచ్చు పన్ని, ఆ ఉచ్చులో చిక్కుకొన్న వాటిని తెల్లవారగానే వచ్చి తీసికెళు తుండేవాడు.

ఒకరోజు పిల్లి ఆహారం కోసం చెట్టుకిందికి వచ్చి ఆ ఉచ్చులో చిక్కుకొంది. అది చూసిన ఎలుక నిర్భయంగా తన ఆహారం కోసం అక్కడే తిరుగాడసాగింది. అంతలో చంద్రకుడనే గుడ్లగూబా, హలికుడనే ముంగిసా ఎలుక కంటబడ్డాయి. తిండికోసం వచ్చిన ఎలుక వాటి బారినుండి తప్పించుకునే వీలులేదని గ్రహించింది. మొదట భయపడినా నెమ్మదిగా ధైర్యం కూడదీసుకుని వెంటనే ఉపాయాన్ని ఆలోచించింది. మెల్లగా ఉచ్చులో ఉన్న పిల్లిని సమీపించి "నీ ఉరులను తెగకొరికి నిన్ను విముక్తుడిని చేస్తాను. మనస్సులోపలి పగను మానుకో. స్నేహభావాన్ని అలవరచుకో. ముంగిసా, గుడ్లగూబా కంటబడ్డ దగ్గరనుండి నా శరీరం అంతా వణుకుతున్నది. నీవు నాతో జట్టు కడితే నీ ఒళ్ళో ఉండి భయం పోగొట్టుకుంటాను" అని అన్నది. అందుకు పిల్లి "దేవుడి సాక్షిగా నిన్ను కాపాడాలనుకుంటున్నాను. భయపడకుండా నా దగ్గరకు రా. గుడ్లగూబా, ముంగిసా నన్ను చూస్తే భయపడి దూరంగా పారిపోతాయి" అనగానే ఎలుక ఏ మాత్రం సందేహించకుండా పిల్లి పొదిగిట చేరింది. అది చూసి ఆ గుడ్లగూబా, ముంగిసా అక్కడినుండి తమ తోవన వెళ్లిపోయాయి. దాంతో ఎలుక ఎంతో సంతోషించింది. అనుకున్నట్లుగా పిల్లి ఉచ్చులను గబగబా కొరకకుండా మెల్లమెల్లగా కొరుకుతూ జాప్యం చేస్తూ ఉంది ఎలుక. అది గమనించిన పిల్లి త్వరగా బంధ విముక్తి చేయమని ఎలుకను కోరింది. అందుకు ఎలుక "నా భయం కొద్దీ నేను నిన్ను నమ్మలేక ఉరులు తెంపలేకపోతున్నాను. నీవు ఉచ్చులనుండి బయట పడి, పగ వలన ఏం ఆలోచిస్తావో నాకు తెలియదు కదా.. బోయవాడిని చూడగానే తాళ్ళను తెగ గొరుకుతాను. అప్పుడు ఇద్దరం ఒకేసారి తప్పించుకోవచ్చు" అని అన్నది.

అలా వారిరువురి మధ్య సంవాదం కొనసాగుతుండగానే తెల్లవారింది. వేటగాడు కొంతమంది

వేటగాళ్లతో, వేటకుక్కలతో తొందర తొందరగా ఆ చెట్టు దగ్గరకు రావటం చూసి పిల్లి భయపడుతూ ఉండగా, ఎలుక చకచకా ఆ ఉచ్చులు కొరికి తెంపేసింది. కలవరపడ్డ మనసుతో పిల్లి వేగంగా చెట్టుమీదకు ఎక్కితే, ఎలుక వెంటనే తన కలుగులోని దూరి తమ తమ ప్రాణాలను కాపాడుకున్నాయి. ఇంతలో వేటగాడు అక్కడికి వచ్చి నుగ్గునుగ్గయిన ఉచ్చులను చూసి ఫలం దక్కలేదని బాధపడి వెనుతిరిగి వెళ్ళాడు.

అప్పుడు పిల్లి ఎలుకతో "ఉపకారం చేసి మంచి మిత్రుడ్ని సంపాదించుకొని అతడి నడతలవల్ల కలిగే సౌఖ్యాలను అనుభవించకుండా వేరువేరుగా ఉండటం నీతివేత్తల పద్ధతికాదు. సంతోషంగా నన్ను నమ్మి భయాన్ని పోగొట్టుకొని నాకు మేలు చేశావు, ఇప్పుడు నన్ను నమ్మకపోవడం సరైనదేనా? బలవంతులైన చుట్టాలూ, నేనూ నీకు మంచి చేస్తాం. నాతో కలిసి మెలసి ఉండు. చక్కగా బ్రతుకుదాం" అని అన్నది. అందుకు ఎలుక "నేను నీకు ఆహారాన్ని. నిన్ను నమ్ముకొని నీతో చేరితే ఎప్పుడో ఒకప్పుడైనా నీ మనసు మారవచ్చు. నాపై హింసాభావం కలగవచ్చు. నీ కొడుకులూ, నీ స్నేహితులూ నన్ను చూసి ఓర్చుకోలేక పోవచ్చు. కాబట్టి నన్నుమన్నించు. నేనిట్లాగే ఉంటాను. నీవు ఎప్పుడు కోరితే అప్పుడు నీ పక్కనే ఉండి నీకు మేలు చేస్తాను" అన్నది. అందుకు పిల్లి "ఓ పాపరహితుడా! ఈ విధంగా ఆలోచించటం తగదు. చేసిన మేలును మరిచిపోయేవాడిని కాను నేను. పౌరుషం, కృతజ్ఞతా కలిగిన వాడిని. నా ప్రాణాన్ని కాపాడిన నిన్ను విరోధిగా భావిస్తానా? భయపడకు" అనగానే అందుకు ఎలుక "నీ వలన నేనూ బ్రతికాను. నా వలన నీవూ వేటగాడి కంటపడకుండా తప్పించుకున్నావు. ఈ పాటి స్నేహం చాలు. ఇక వెళ్ళు" అనగానే పిల్లి చాలా సిగ్గుపడి, ఎలుక అనుమతి తీసుకొని తన చోటుకు తాను వెళ్లిపోయింది. ఈ విధంగా బలంగల శత్రువుల వలన కలిగే ఆపదలను తొలగించుకోవడానికి అల్పుడైన శత్రువునైనా తనతో కలుపుకొని జీవించటానికి తగిన ఉపాయాన్ని ఎలుకా పిల్లీ తెలిపాయి అని భీష్ముడు ధర్మరాజుకు చెప్పాడు.

మూషిక మార్జాల వృత్తాంతం-నైతికవిలువలు: మూషిక మార్జాల వృత్తాంతంలో మూషిక మార్జాలాలు రెండూకూడా **పరోపకారం** కోసమే తాపత్రయపడ్డాయి. ఎలుకకు ఆపద వచ్చినప్పుడు పిల్లి, పిల్లికి ఆపద కలిగినప్పుడు ఎలుక రెండూకూడా పరస్పరం సహాయం చేసుకున్నాయి. "పరోపకారాయ పుణ్యం, పరాప కారాయ పాపం" అని మన పూర్వీకులు వ్యక్తీకరించిన విలువలు మనం తప్పనిసరిగా అందిపుచ్చుకోవాలి. శత్రువైనా మన దగ్గరకు వచ్చి సహాయమర్థిస్తే కీడు చేయకుండా మంచిచేసి పంపడమే భారతీయుల సిద్ధాంతం. అదే తిక్కన ఈ రెండు పాత్రలద్వారా నిరూపించిన సత్యం. "అరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్"(ఆంధ్ర మహాభారతం,శాంతిపర్వం-1,205వపద్యం,పుట-408)అని ఎలుక తన స్నేహహస్తాన్ని అందిస్తే "జగత్ప్రతిసాక్షిగాగ నిప్పని దగ బూనితిన్, వెఱపు బాచి ననుం గదియంగ రమ్ము"(ఆంధ్ర మహాభారతం,శాంతిపర్వం-

1,207వపద్యం,పుట-409)అని ఆ స్నేహాన్ని అందుకున్న పిల్లి ఎలుకకు సహాయం చేసింది.

అయితే గుడ్లగూబా, ముంగిసల బారినుండి రక్షింపబడిన ఎలుక, పిల్లి చుట్టూ బిగిసిన ఉచ్చులను మెల్లమెల్లగా కొరుకుతుంటే అందుకు పిల్లి "నా వలన ప్రయోజనం పొందిన నీవు ఇంత జాప్యం చేయడం తగునా? చేసిన మేలు మరచిపోవడం న్యాయమా?"(ఆంధ్ర మహాభారతం,శాంతిపర్వం-1,212వ పద్యం,పుట-410)అని ప్రశ్నిస్తుంది. అందుకు ఎలుక "ఆశ్రయించిన వాళ్ళను కాదనకుండా కాపాడే స్వభావం నీది. అట్లాంటి నీకు ఆపదను కలిగిస్తానా? నా భయంకొద్దీ నిన్ను నమ్మలేక ఉరులు తెంపలేకపోతున్నాను. బోయవాడు వచ్చే సమయానికి నిన్ను ఆపద నుంచి గట్టెక్కిస్తాను"(ఆంధ్ర మహాభారతం,శాంతిపర్వం-1, 213వ పద్యం, పుట-410)అని మాట ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారంగానే బోయవాడు వచ్చే సమయానికి పిల్లిని తప్పించింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, సత్యాన్ని ఆచరించి చూపటంలో పిల్లి, ఎలుకలు రెండూ కూడా సఫలీకృతమయ్యాయి. జీవితంలో ఎప్పుడైనా ఆలోచన లేని పని చేయకూడదు. చక్కగా ఆలోచించి చేసే పనివల్ల ఎప్పటికీ హాని కలగదు. ముఖ్యంగా ఆపద సంభవిస్తే, తప్పించుకునే మార్గం వెదకడం, సమయస్ఫూర్తితో ఆపదల నుంచి బయటపడడం సజ్జనుల లక్షణం.

వేటగాడి బారినుంచి తప్పించుకున్న పిల్లి ఎలుకతో స్నేహం చేయడానికే ఇష్టపడింది. కానీ ఎలుక తనను నమ్మకపోయేసరికి "ఉపకారం చేసి మంచి మిత్రుడ్ని సంపాదించుకొని అతడి నడతలవల్ల కలిగే సౌఖ్యాలను అనుభవించకుండా వేరువేరుగా ఉండటం నీతివేత్తల పద్ధతికాదు. సంతోషంగా నన్ను నమ్మి భయాన్ని పోగొట్టుకొని నాకు మేలు చేశావు, ఇప్పుడు నన్ను నమ్మకపోవడం సరైనదేనా? బలవంతులైన చుట్టాలూ, నేనూ నీకు మంచి చేస్తాం. నాతో కలిసి మెలసి ఉండు. చక్కగా బ్రతుకుదాం" (ఆంధ్ర మహాభారతం, శాంతిపర్వం-1,223వపద్యం,పుట-413)అని పలికింది. అందుకు ఎలుక "**అరులను మిత్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మ కృత్యమ/వ్వెర వతి దుర్లభం; బరులు వీరన నుండియు మిత్రభావముం/బొరయుటయుస్ సుహృజ్జనుల పోలికి గల్గియు శత్రుతాగుణ/స్ఫురణ యొకప్డు సూపుటయు జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్**" (ఆంధ్ర మహాభారతం, శాంతిపర్వం-1, 227వ పద్యం, పుట-414) అని అన్నది.

శత్రువులనుకున్నవారు మిత్రులుగా మారటం, మిత్రులనుకున్నవారు శత్రువులవటం లోకంలో చూస్తూనే ఉంటాం. అందుకే ఏది ఎవ్వరితో తగునో వారితో బుద్ధిమంతుడు అదే చేయాలి కానీ తగని కార్యం ఎప్పుడూ చేయకూడదు. లోకంలో పిల్లికి ఎలుక ఆహారం. అలాంటప్పుడు వారిరువురి మధ్య స్నేహం ఎలుక ప్రాణాలకే ప్రమాదం కావచ్చు. వైరుధ్య భావాలు కల ఇరువురి మధ్య స్నేహం ఎప్పటికైనా హాని కలిగించవచ్చు. అందుకే సజ్జన సాంగత్యం చేయాలన్నారు పెద్దలు. అలా అని మన స్నేహంకోరి వచ్చిన వారందరినీ సజ్జనులకోవటం

కూడా చాలా ప్రమాదకరం. అందుకే ఎలుక తన తెలివితేటలతో పిల్లి స్నేహాన్ని సున్నితంగా తిరస్కరించింది.

"వినుఁ! నీ కామిష మేను; నీ యెడ గడుస్ విశ్వాసముం బూని చే/రిన నీ చిత్త మొకప్పు డుద్ధత వికారీ భూతమై దుర్వినో/దన హింసారుచినొందు; నీ సుతసుహృద్బంధువ్రజంబేని ముస్/నను గన్నస్ వహియింప దాత్మ గరుణ; న్మన్నింపు మిట్లుండెదస్"(ఆంధ్ర మహాభారతం,శాంతిపర్వం-1,231వపద్యం,పుట-416)."నేను నీకు ఆహారాన్ని, నిన్ను నమ్ముకొని నీతో చేరితే, ఎప్పుడో ఒకప్పుడు నీ మనసు మారవచ్చు. నాపై హింసాభావం కలగవచ్చు. నీ కొడుకులూ, నీ స్నేహితులూ నన్ను చూసి ఓర్చుకోలేకపోవచ్చు. కాబట్టి నా మీద కరుణ చూపి ఆత్మలో మన్నించు. నేనిట్లాగే ఉంటాను. నీవు ఎప్పుడు కోరితే అప్పుడు నీ ప్రక్కనే ఉండి నీకు మేలు చేస్తాను" అని ఎలుక తానూ బాధపడకుండా, పిల్లి మనసూ నొచ్చుకోకుండా మాట్లాడింది. "సభలలో మనసుకు ప్రీతి కలిగించేదీ, మేలైనదీ, ఉచితమైనదీ, సత్యమైనదీ, తీయనిదీ, విస్తృతం కానిదీ, అయినమాట ధర్మంతో కూడుకొని ఉండేటట్లుగా పలకాలి"(ఆంధ్రమహాభారతం,ఆదిపర్వం-1,205వ పద్యం,పుట-320)అన్నాడు తన కొడుకైన పూరునితో యయాతి. సభలలోనే కాదు మనం మాట్లాడే ప్రతీ మాటకు పై లక్షణాలు తప్పనిసరిగా ఉండాలి. స్నేహానికైనా, శత్రుత్వానికైనా మాటే కారణం. పరులను బాధించకుండా, తానూ బాధపడకుండా నేర్పరితనంతో మాట్లాడే వారినే లోకం ఆదరిస్తుంది. అందుకే "పూరుషుని భూషితుజేయు పవిత్రవాణి, వాగ్భూషణమే సుభూషణము" అన్నాడు భర్తృహరి. ఈ కథలో మూషిక మార్జాలాలు రెండూ కూడాపరులను బాధించని మాటల్నే మాట్లాడాయి.

"పరులకు నేను కీడు చేయను. వారు కూడా నాకు కీడు చేయరు" అని మనతో స్నేహం చేయాలను కునే వారందరినీ గుడ్డిగా నమ్మకూడదు. చెడ్డవారివల్ల మంచివారికి సైతం హాని కలుగుతుంది. చెడ్డవాడు ఆలోచన ఒకటి చేస్తాడు, చెప్పేది మరొకటి, చేసేది ఇంకొకటి ఉంటుంది. కానీ సజ్జనుడి ఆలోచన, మాట, చేత అన్నీ ఒకేలా ఉంటాయి. మన ఎదుట మంచిగా ఉండి, మన వెనుక హాని తలపెట్టాలని భావించే వారితో స్నేహాన్ని కచ్చితంగా మానుకోవాలి. ఇక్కడ ఎలుక పిల్లితో చెప్పిన విషయం కూడా అదే. ఒకవేళ పిల్లి మంచిదైనా, పిల్లి సంతానం కానీ, బంధువులు కానీ వారిరువురి స్నేహాన్ని చూసి ఓర్చుకోలేకపోవచ్చు. దానివల్ల భవిష్యత్తులో వీరిరువురి మధ్య సమస్యలు రావడానికి అవకాశముంది. అందుకే ఎలుక తన తెలివి తేటలతో వినయంగానే పిల్లి స్నేహాన్ని తిరస్కరించింది. "నీ వల్ల నేనూ బ్రతికాను, నా వల్ల నీవు కూడా వేటగాడి బారి నుంచి తప్పించుకున్నావు. ఈ పాటి స్నేహం చాలు. ఇక ముందు నీ దగ్గరకు రాకూడదు" అంటూ ఈ విషయమై రాక్షసుల గురువైన శుక్రాచార్యుని సూక్తులను పిల్లికి వినిపించింది ఎలుక.

"బలవంతుడైన శత్రుని/వలన ప్రయోజనము గలిగి వలను కలిమి దా/గలిసియు నది గడచనగా/దొలగ వలయు;

నమ్మెనేని దుది గీడొలయుస్" (ఆంధ్రమహాభారతం,శాంతిపర్వం-1, 238, పుట-417).

"నమ్మ దగనివారి నమ్మక యున్నది,/తగిన వారినైన దద్ద నమ్మి/యుండ దగదు, తన్ను నొరులు నమ్మెడు నట్ల/యుండి యొరుల నమ్మకునికి నీతి" (ఆంధ్రమహాభారతం,శాంతిపర్వం-1, 239, పుట-417).

మానవులకు ఉండాల్సిన అత్యంత యోగ్యమైన గుణాలలో **ఆత్మగౌరవం** ఒకటి. ఎన్ని ఇబ్బందులె దురైనా ఆత్మగౌరవానికి, స్వీయస్వతంత్రతకు భంగం వాటిల్లకుండా చూసుకోవడం ఉత్తముల లక్షణం. అందుకే మనకన్నా బలవంతుడైన శత్రువుతో అవసరం కొద్దీ స్నేహం చేసినా, ఆ అవసరం తీరగానే అతడి స్నేహాన్ని వదులుకొనాలి. ఒకవేళ నమ్మితే చివరకు ఆపదల పాలవక తప్పదు. అంతేకాదు నమ్మతగని వాళ్ళను నమ్మనేకూడదు. నమ్మదగ్గ వాళ్ళనైనా తగినంతగానే నమ్మాలి. ఇతరులు తనను నమ్మేటట్లు నడుచు కొంటూనే తాను వాళ్ళను నమ్మకపోవటమే శుక్రాచార్యుడు చెప్పిన నీతి, ఇదే లోకరీతి కూడా.

ముగింపు: తల్లిదండ్రులు తమ పిల్లలకివ్వాల్సిన అత్యంత విలువైన సంపద జ్ఞానం. అటువంటి జ్ఞానసంపద మన ప్రాచీన భారతీయ సాహిత్యంలో పుష్కలంగా ఉంది. అటువంటి జ్ఞాన సంపదను తర్వాతి తరాల వారికి అందించడం, వారిలో ఆధ్యాత్మికతను, నైతికతను మరియు మానవీయ విలువలను పెంపొందించి వారిని ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం, మనందరి బాధ్యత.

ఆధార గ్రంథాలు

1. శ్రీమదాంధ్ర మహాభారతం, సంపుటము-12, శాంతిపర్వం మొదటిభాగం, తిక్కన సోమయాజి, తి.తి.దే ప్రచురణ, తిరుపతి, 2013.
2. శ్రీమదాంధ్ర మహాభారతం, సంపుటము-1, ఆదిపర్వం మొదటిభాగం, నన్నయభట్టారకుడు, తి.తి.దే ప్రచురణ, తిరుపతి,2013.
3. తెలుగు సాహిత్య చరిత్ర, డాక్టర్ ద్వానాశాస్త్రి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ:అక్టోబర్ 1998.
4. సంపూర్ణ నీతి చంద్రిక, శ్రీ పరవస్తు చిన్నయసూరి, శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, పంచమ ముద్రణ మార్చి 2007.
5. అంతర్జాలం

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 51–55
https://doi.org/10.5281/zenodo.20187050

పాల్కురికి సోమనాథుని 'రుద్రపశుపతి' కథ – వ్యక్తిత్వ వికాసం

డా. ఉడుము ఝాన్సీ, తెలుగు అధ్యాపకురాలు,
రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం,
నూజివీడు ప్రాంగణం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
చరవాణి: 8096 405070
Email: Jhansi.hcu@rguktn.ac.in

ఉపోద్ఘాతం:

భక్తి అనగా దేవుడిపై లేదా పరమాత్మపై మనస్ఫూర్తిగా ఉండే ప్రేమ, విశ్వాసం, ఆరాధన భావం. ఇది కేవలం ఆచారాలకు పరిమితం కాకుండా, హృదయపూర్వకంగా దేవునితో ఏర్పడే ఆత్మీయ సంబంధం.

భక్తి యొక్క ముఖ్య లక్షణాలు:

శ్రద్ధ – దేవునిపై అచంచలమైన విశ్వాసం, **సమర్పణ** – అహంకారాన్ని విడిచి, తనను తాను దేవునికి అర్పించడం, **ప్రేమ** – పలాపేక్ష లేకుండా దేవునిని ప్రేమించడం, **సేవ** – మానవసేవను దేవసేవగా భావించడం,**శాంతి** – భక్తి ద్వారా అంతరంగ శాంతి లభించడం మొదలైనవి భక్తి ముఖ్యలక్షణాలు.

భక్తి మార్గాలు:

నామస్మరణ (దేవుని నామాన్ని జపించడం), కీర్తన, భజన, పూజ, వ్రతాలు, ధ్యానం, సత్సంగం

భక్తి ప్రాముఖ్యత:

భక్తి మన మనసును శుద్ధి చేసి, మంచి ఆలోచనలు, నీతి, సహనం, దయ వంటి గుణాలను పెంపొందిస్తుంది. భక్తి ద్వారా వ్యక్తి ఆధ్యాత్మికంగా ఎదిగి, జీవితానికి అర్థాన్ని పొందుతాడు.

సంక్షేపంగా చెప్పాలంటే, భక్తి అనేది దేవునితో మనసు కలిసిపోయే మార్గం, ఇది మన జీవితాన్ని సత్మార్గంలో నడిపిస్తుంది.

భక్తి రకాలు:

భక్తిని సాధారణంగా భక్తుడి భావన, దేవునితో ఉన్న సంబంధం ఆధారంగా వివిధ రకాలుగా వర్గీకరిస్తారు. ముఖ్యమైన భక్తి రకాలు ఇవి:

1. శాంత భక్తి

దేవునిపై ప్రశాంతమైన విశ్వాసం కలిగి ఉండడం. భయం లేకుండా, ఆశలు లేకుండా దేవునిని స్మరించడం.
ఉదాహరణ: ఋషులు, మునులు.

2. దాస్య భక్తి

భక్తుడు తనను దేవుని సేవకుడిగా భావించి, సేవ చేయడం.
ఉదాహరణ: హనుమంతుడు (శ్రీరామ భక్తి).

3. సఖ్య భక్తి

దేవునిని స్నేహితుడిగా భావించి, హృదయపూర్వకంగా మాట్లాడడం.
ఉదాహరణ: అర్జునుడు – శ్రీకృష్ణుడితో స్నేహభావం.

4. వాత్సల్య భక్తి

దేవునిని తన బిడ్డలా భావించి ప్రేమించడం.
ఉదాహరణ: యశోద – బాలకృష్ణుడు.

5. మాధుర్య భక్తి

దేవునిని ప్రియుడిగా భావించి అత్యున్నత ప్రేమతో ఆరాధించడం.
ఉదాహరణ: గోపికలు – శ్రీకృష్ణుడు.

6. నవవిధ భక్తి (9 విధాల భక్తి)

భాగవత పురాణంలో చెప్పబడిన తొమ్మిది భక్తి మార్గాలు:

1. శ్రవణం – దేవుని కథలు వినడం
2. కీర్తనం – నామస్మరణ, భజన
3. స్మరణం – దేవుని స్మరించడం
4. పాదసేవనం – పాదసేవ
5. అర్చనం – పూజ
6. వందనం – నమస్కారం
7. దాస్యం – సేవ
8. సఖ్యం – స్నేహభావం
9. ఆత్మనివేదనం – తనను తాను సమర్పించడం

భక్తి ఏ రూపంలో ఉన్నా, భగవంతుడిపై ఉన్న నిస్వార్థ ప్రేమే ముఖ్యము. ప్రతి భక్తి రకం భక్తుడిని ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. భక్తి అనగా భగవంతుడిపై భక్తుడికి కలిగే నిస్వార్థ ప్రేమ, అచంచల విశ్వాసం మరియు సంపూర్ణ సమర్పణ భావం. వివిధ ఆచార్యులు, గ్రంథాలు భక్తిని ఇలా నిర్వచించాయి:

1. **నారద మహర్షి ప్రకారం**

   "సా త్వస్మిన్ పరమ ప్రేమ రూపా"

   → భక్తి అనేది పరమాత్మపై కలిగే అత్యున్నత ప్రేమ.

   శ్రీకృష్ణుడు (భగవద్గీత)

   "భక్త్యా మాం అభిజానాతి"

   → భక్తి ద్వారానే నన్ను నిజంగా తెలుసుకోవచ్చు.

2. **తెలుగు భక్తి కవుల దృష్టిలో**

   → హృదయపూర్వకంగా దేవుని నామస్మరణ, కీర్తన, సేవ చేయడమే భక్తి.

ఒక్కమాటలో చెప్పాలంటే:
భక్తి అనేది కేవలం పూజా విధానం కాదు; అది దేవునితో మనసు కలిసిపోయే ఆధ్యాత్మిక అనుభూతి.

సోమన 12వ శతాబ్దానికి చెందిన తెలుగు కవి. శివకవులలో ఒకడైన పాల్కురికి సోమన రచించిన 'బసవపురాణం' అనేది ద్విపద కావ్యం. బసవ పురాణం ప్రథమాంధ్ర దేశీ పురాణం. తెలుగులో తొలిసారి

వెలసిన స్వతంత్ర పురాణం. బసవపురాణం ఏడు ఆశ్వాసాల గ్రంథం. దీనిలో బసవేశ్వరుని కథ ప్రధానం. బసవేశ్వరుని కంటే పురాతన శివభక్తుల కథలు, బసవని సమకాలీన శివ భక్తుల కథలు ఇందులో వర్ణితమయ్యాయి.

రుద్రపశుపతిది ముగ్ధభక్తి. స్వచ్ఛమైన వాత్సల్యం, పారవశ్యంతో కూడిన భక్తి భావం, వెన్నవంటి హృదయం కలవాడు. శివుని చూసినంతనే ఆవునిలా సేవించి, లాలించి, ప్రాణాలనైనా ఇవ్వడానికి వెనుదీయని భక్తుడు. ఈ కథను చెన్నబసవన్నకు బసవన్న చెప్పాడు.

పురాణ కాలక్షేపానికి వెళ్ళిన రుద్రపశుపతి, క్షీరసాగర మథనంలో పుట్టిన హాలాహలం అనే లోకనాశక విషానికి సమస్త జీవరాశులు, దేవతలు తట్టుకోలేక మహాదేవుడిని ప్రార్థించగా శివుడు వచ్చి ఆ విషాన్నంతా ఒక ఉండలా చేసి కంఠంలో ఉంచుకున్నాడని పౌరాణికుడు చెప్పగా బెంబేలెత్తిపోయిన రుద్రపశుపతి తట్టుకోలేక దుఃఖంతో....

'పరమేశ్వరా! నిన్నెలా విషం తాగనిచ్చారయ్యా!/ నీవు ఏ మాత్రం ఆలోచించక ఎందుకు తాగావయ్యా! నీ అర్ధాంగి పార్వతీదేవి ఎలా అంగీకరించిందయ్యా!' అంటూ రోధిస్తూ మూర్ఛిల్లాడు.

కొంతసేపటికి తెప్పరిల్లి నా దిక్కు నీవేనయ్యా, నీవు విషం తాగితే నాకు దిక్కెవరు అంటూ శివుణ్ణి కాపాడమని అందరినీ ప్రార్థించాడు. అంతేగాక ఈ బాధ తట్టుకోలేక ప్రాణత్యాగం చేయబోయిన శివభక్తుడు ఆయన. రుద్రపశుపతికి పరమశివుడు ప్రమథగణ సహితంగా ప్రత్యక్షమై ఏదైనా వరం కోరుకోమన్నాడు. మహేశా! నా వరం తరువాత, ముందా విషాన్ని బయటకు ఉమ్మివేయమని శివుడిని కోరాడు. తనకేమీ కాదని శివుడు చెప్పినా వినకపోవడంతో, నీవు ఎప్పటికీ నా తొడమీద కూర్చుని నా మెడలోని విషాన్ని క్రిందకు జారకుండా చూస్తూ ఉండమన్నాడు. నేటికీ రుద్రపశుపతి శివుని కంటికి రెప్పలా కాపలా కాస్తూ ఉంటాడని భక్తుల విశ్వాసం. శివభక్తులకున్న ముగ్ధభక్తి ఇటువంటిది. వరం తరువాత, ముందా విషాన్ని బయటకు ఉమ్మివేయమని శివుడిని కోరాడు. తనకేమీ కాదని శివుడు చెప్పినా వినకపోవడంతో, నీవు ఎప్పటికీ నా తొడమీద కూర్చుని నా మెడలోని విషాన్ని క్రిందకు జారకుండా చూస్తూ ఉండమన్నాడు. నేటికీ రుద్రపశుపతి శివుని కంటికి రెప్పలా కాపలా కాస్తూ ఉంటాడని భక్తుల విశ్వాసం. శివభక్తులకున్న ముగ్ధభక్తి ఇటువంటిది.

ముగింపు:

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి భక్తితత్వమనేది ఎంతగానో తోడ్పడుతుంది. భగవంతుడు ఇచ్చిన నియమనిబంధనలు పాఠిస్తూ జీవితంలో ముందుకు వెళితే ప్రతి ఒక్కరు తమ భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు. నీతినియమాలతో కూడిన జీవితం మనిషికి ఎంతో ఆత్మతృప్తిని ఇస్తుంది. అయితే, ఈ కాలంలో యువత భక్తి విషయంలో తగు జాగ్రత్త వహించాలి. ఎందుకు అంటే... నేటి కాలంలో భక్తి వెర్రితలలు వేస్తోందని చెప్పడంలో ఏమాత్రం సందేహం పడనక్కరలేదు. భక్తి ముసుగులో వ్యాపారం పేట్రేగిపోతోంది. ఈ వ్యాపారకాంక్షలో ప్రజల మానప్రాణాలు బలైపోతున్న పరిస్థితులు చూస్తున్నాము. యువత ఈ విషయంలో అప్రమత్తంగా వుండాలి. తాము అనుసరించేటటువంటి భక్తి మార్గాలు ఎంత వరకు తమ ఆత్మక్షేమాభివృద్ధికి ఉపయోగపడతాయనే విషయాన్ని ఒకింత విచక్షణతో ఆలోచించాలి. సర్వయుగాలలో, సర్వ అవస్థలలో అంగీకార యోగ్యమైనది ప్రేమ, క్షమ, శాంతి, త్యాగం ఎప్పటికైనా ఆచరణీయమైన మార్గాలు. వీటికి భిన్నమైనది ఏమాత్రం అనుసరణీయం కాదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. యువత సద్భక్తిని అలవరచుకోవాలి.

ఆధార గ్రంథాలు:

1. పాల్కూరికి సోమన 'రుద్రపశుపతి కథ'
2. https://blog.bhaktimarga.org/bhakti-yoga-for-beginners#:~:text=The%20nine%20forms%20of%20bhakti%20are%20shravana%2C%20kirtana%2C%20smarana%2C,to%20practice%20them%20as%20well.
3. https://te.quora.com/%E0%B0%8E%E0%B0%A8%E0%B1%8D%E0%B0%A8%E0%B0%BF-%E0%B0%B0%E0%B0%95%E0%B0%BE%E0%B0%B2-%E0%B0%AD%E0%B0%95%E0%B1%8D%E0%B0%A4%E0%B1%81%E0%B0%B2%E0%B1%81-%E0%B0%89%E0%B0%82%E0%B0%9F%E0%B0%BE%E0%B0%B0%E0%B1%81

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 56-66
https://doi.org/10.5281/zenodo.20187050

"రామాయణము మహాభారతం నుండి నైతిక విలువలు మరియు వ్యక్తిత్వ నిర్మాణం."

డాక్టర్. బి. రమేష్
ఎం.ఏ. బీ.ఈడీ. సెట్. పీహెచ్డీ చరిత్ర సహాయ ఆచార్యులు
కాకతీయ గవర్నమెంట్ కాలేజీ (అటానమస్),హనుమకొండ, తెలంగాణ.

పరిచయం :- ఇతిహాసాలు రెండు రామాయణము, మహాభారతం ఇతిహాసం అనగా ఇది ఇలా జరిగింది అని అర్థం. ఇతిహాసాలు మానవ కల్పితాలు కావు యదార్థంగా జరిగిన మహా గాథలు ఇవి సామాన్య మానవ జీవితాలకు అనుసరించవలసిన ధర్మాలకు దిక్సూచి వంటివి. ఈ మహా గాథలు భారతదేశ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని, ధర్మాన్ని సమస్త విశ్వానికి తెలియజేస్తుంది. రామాయణం:- ఒక ఉత్తమ రాజు, ఉత్తమ పాలన, ఉత్తమ కుమారుడు, ఉత్తమ సోదరుడు, ఉత్తమ పౌరుడు, ఉత్తమ భర్త, ఉత్తమ నడవడికను మానవుల జీవితంలో అనుసరించవలసిన అనేక విషయాలను తెలియజేస్తుంది. ఈరోజు వరకు భారతదేశ కుటుంబ వ్యవస్థ పటిష్టవంతంగా నిలబడుతుంది అనడానికి రామాయణాన్ని ఆదర్శంగా తీసుకుంటారు. సమాజాన్ని, కుటుంబ వ్యవస్థను కలిసి ఉంచడంలో రామాయణం చాలా ప్రభావితం చేస్తుంది.

మహాభారతం:- తింటే గారెలు తినాలి వింటే మహాభారతం వినాలి అనే నానుడి ఉంటుంది. మహాభారతంలో జరిగే ప్రతి పాత్ర నేడు మన సమాజంలో మన చుట్టూ ఉండే వ్యక్తుల రూపంలో సంఘటనల రూపంలో దర్శనం ఇస్తుంది, అనేక రకాల వ్యక్తిత్వాలు రాజకీయాలు అన్ని మహాభారతంలో దర్శనం ఇస్తాయి. ఒక వ్యక్తి ఏం చేయాలో ఏం చేయకూడదో ఎలా ఉండాలో మనకు భగవద్గీత రూపంలో శ్రీకృష్ణుడు సమస్త మానవళికి ఉపదేశిస్తాడు.

లక్ష్యాలు:- రామాయణంలోని నైతిక విలువలు, కుటుంబము అందులోని వ్యక్తుల వ్యక్తిత్వము దశరథ మహారాజు, కైకేయి, శ్రీరామచంద్రుడు, లక్ష్మణుడు, సీతాదేవి, ఆంజనేయుడు, లంకేశ్వరుడు మొదలైన వారి గురించి మనం తెలుసుకోవడంలో మనకు ఎంతో ఉపయోగపడుతుంది.

మహాభారతం:- మహాభారతంలోని గొప్పతనాన్ని మరియు చింతన మహారాజు, భీష్మ పిత, గంగాదేవి, అంబాదేవి, ధృతరాష్టుడు, పాండురాజు, విదరుడు, కౌరవులు, పాండవులు, శ్రీకృష్ణుడు, ధర్మరాజు, భీముడు, అర్జునుడు, దుర్యోధనుడు, ద్రౌపది, కర్ణుడు, ఏకలవ్యుడు,

మొదలైన వారి గురించి తెలుసుకోవడం వాళ్ళ యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవడంలో మనకు మహాభారతము ఎంతో ఉపయోగపడుతుంది.

రామాయణంలోని పాత్రలు వ్యక్తిత్వాలు:-

దశరథ మహారాజు:- ప్రజలను తన బిడ్డల వలె ధర్మాన్ని ఆచరిస్తూ పరిపాలించిన ఉత్తమమైన రాజు, తన వ్యక్తిత్వం ద్వారా మెప్పించి సాక్షాత్తు శ్రీహరిని కుమారుడిగా పొందిన మహోన్నత వ్యక్తి.

కైకేయి:- దశరథ మహారాజు భార్యగా శ్రీరామచంద్రుని అడవికి పంపిన వ్యక్తిగా సుపరిచితురాలు, కానీ ఆమె ఉత్తమమైన వ్యక్తిత్వం గల స్త్రీ శ్రీ రామచంద్రునికి మార్గ నిర్దేశం చేసి ఆయన అవతార లక్ష్యం నెరవేరడానికి మార్గ నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల ఉన్నత మహిళా మూర్తి.

శ్రీ రామచంద్ర ప్రభు:- సాక్షాత్తు శ్రీహరి, శ్రీమహావిష్ణువు, లోక పాలకుడు, రాక్షస సంహరణ లోకొద్ధారణ కోసం అవతరించిన అవతార పురుషుడు, మర్యాద పురుషోత్తముడు. సమస్త మానవాళి అనుసరించవలసిన ధర్మమును బోధించిన వాడు. ఒక కుమారుడిగా, అన్నగా, భర్తగా, మంచి రాజుగా, మంచి పౌరుడిగా, గొప్ప విద్య వీరుడిగా, నీతి నియమాలు, ధర్మమును, నడవడికను అందించిన మహోన్నత వ్యక్తి శ్రీరామచంద్ర ప్రభు.

లక్ష్మణుడు:- లక్షణుడు తన జీవితాంతం తన అన్నతో ఉండి తన అన్నకు చేదోడు వాదోడుగా ఉండి చిన్నప్పటినుండి దాదాపుగా 12 సంవత్సరాలు తల్లిదండ్రులను వదిలి అన్నతో వెళ్లి విద్యాభ్యాసాన్ని నేర్చుకుని తిరిగి ఇంటికి వస్తాడు, మళ్ళీ తన అన్న వనవాసం వెళ్ళినప్పుడు కూడా తన భార్యను వదిలి తన అన్న వదినలతో వనవాసాన్ని చేసిన మహాపురుషుడు లక్ష్మణుడు. అన్న మాటను జవదాటగా వదినని తల్లి వలె చూసి అన్న వదినలను తల్లితండ్రులుగా భావించి తన జీవితాంతం తన అన్నకు సేవ చేసిన గొప్ప వ్యక్తి లక్ష్మణుడు.

భరతుడు:- శ్రీరాముడికి ప్రీతి పాత్రుడు అయిన మరో సోదరుడు, రాజ్యపాలన, రాజుగా అవకాశాలు వచ్చినప్పటికీ రాజధర్మం, సోదర ధర్మం, తండ్రి ఆజ్ఞను కాదనక కేవలం

నిమిత్తమాత్రుడిగా శ్రీరాముని అనుచరుడిగా మాత్రమే 14 సంవత్సరాలు రాజ్యపాలన బాధ్యతలను ఒక అరణ్యవాసి వలె మాత్రమే పాలించిన గొప్ప వ్యక్తి.

సీత మాత:- పరమ పావనమూర్తి, ప్రతివ్రత మాత, సీతాదేవి మహిళలు అందరికీ ఆదర్శనీయులైన మహోన్నత వ్యక్తిత్వం గల స్త్రీ మూర్తి, పుట్టినిల్లు, మెట్టినిల్లు, భర్త గౌరవం కాపాడిన మాతృమూర్తి సమస్త విశ్వంలోని స్త్రీలకు ఆదర్శవంతమైన నడవడికను ఆచరించి ఉత్తమ ఇల్లాలుగా నిలిచిన పరమ పావన మూర్తి సీతాదేవి.

శూర్పనక:- రావణాసురుడు ముద్దుల చెల్లెలు దురదృష్టవశాత్తు తన భర్తను కోల్పోవాల్సి వస్తుంది. అన్నగారు ఇచ్చిన స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని తనకు నచ్చినట్టు ప్రవర్తిస్తూ పర పురుషుడి వ్యామోహంలో పడి ఒక మహా యుద్ధానికి ఆమె ప్రవర్తన నడవడిక దారితీస్తుంది, దానివల్లనే ఆ రావణాసురుడు తన వ్యక్తిత్వాన్ని కోల్పోయి చివరికి మరణం పొందాల్సి వస్తుంది.

రావణాసురుడు:- బ్రాహ్మణుడు, గొప్ప వ్యక్తి.రావణుడు, హిందూ ఇతిహాసమైన రామాయణములో ప్రధాన ప్రతినాయకుడు. రామాయణం ప్రకారం రావణుడు లంకకు అధిపతి. పౌలస్త్య బ్రహ్మ వారసుడు శివుని అవతారం .రావణుడు శివుని అంశచే పుట్టాడు, ఒక గొప్ప రాజనీతి కలవాడు. ఒక రాజుకు ఉండాల్సిన లక్షణాలు కలవాడు కనుకనే ఇప్పటికీ శ్రీలంక దేశంలో అతనిని పూజిస్తున్నారు. మహా శివ భక్తుడు. ఎంత గొప్ప మేధావి అయినా ధర్మాన్ని పాటించక పోతే అన్ని వ్యర్థమే అనేదానికి రావణుడు ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు.

విభీషణుడు:- విభీషణుడు హిందూ పవిత్ర గ్రంథమైన రామాయణంలో ఒక ముఖ్య పాత్ర. రావణాసురునికి తమ్ముడు. విశ్రవసు కైకసియందు పుట్టిన మూడవ కుమారుడు. సీతను రావణాసురుడు అపహరించిన తర్వాత ఆమెను మళ్ళీ రామునికి అప్పగించమని అన్న రావణునికి పలు విధాల చెప్పిచూశాడు. రావణుడు అతని సలహాను పాటించకపోగా అవమానిస్తాడు. విభీషణుడు వెళ్ళి రాముని శరణు వేడుతాడు. రామ రావణ యుద్ధంలో రాముడికి రావణుడి ఆయువు పట్టు చెప్పి అన్న మరణానికి కారణం అయ్యాడు. రావణుడి తర్వాత లంకా సామ్రాజ్యానికి రాజు అయ్యాడు. ఈయన చిరంజీవి.

ఆంజనేయుడు:- ఆంజనేయుడు మహాబలవంతుడు, స్వామి భక్తుడు తను నమ్మిన శ్రీరామచంద్రుడికి వెన్ను దండుగా ఉండి శ్రీరాముడి లక్ష్యం నెరవేరడానికి సహకరించిన నిస్వార్థమైన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగి ఎక్కడ కూడా తన గర్వాన్ని

ప్రదర్శించకుండా తన బలాన్ని ఉందని అహంకారంతో ఉండకుండా తన స్వామి భక్తితో మెప్పించిన పరమ పురుషుడు అందుకే సాక్షాత్ శ్రీరామచంద్రుడు తనను సొంత సోదరుడిగా పలకరించి హృదయానికి అద్దుకొని సముచిత స్థానాన్ని కల్పించాడు. ఎంతోమంది రాక్షసులను తన బలంతో వధించి అవసరానికి అనుగుణంగా తను తన యొక్క రూపాన్ని మార్చుకునే గుణవంతుడు అయినప్పటికీని ఎక్కడా కూడా తను నమ్మిన వారి పట్ల అవిధేయతతో లేకుండా మంచి విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని కలిగిన వాయు పుత్రుడు, పవనపుత్రుడు హనుమంతుడు.

ఇంద్రజిత్తు:- ఇంద్రజిత్తు రావణాసురుడి పెద్ద కుమారుడు, మొత్తం రామాయణంలో అత్యంత బలవంతులైన వ్యక్తులు ఇద్దరు మాత్రమే ఒకరు హనుమంతుడు, ఇంకొకరు ఇంద్రజిత్తు కానీ కేవలం తండ్రిగారి ఆజ్ఞను అనుసరించి ఏది మంచో ఏది ఇచ్చాడో తండ్రికి తన యొక్క నిరసనను వ్యక్తం చేయకుండా తండ్రి చెప్పిన మాటలే విని చివరికి ఎంతో బలవంతుడైనప్పటికిని మరణం పొందాల్సి వస్తుంది.

మహాభారతంలోని పాత్రలు వ్యక్తిత్వాలు:-

శాంతనుడు:- మహాభారతంలో పురాణ పురుషులు ఎందరో ఉన్నప్పటికీని మహాభారతము నుండి మనం వింటూ ఉంటాం శంతన మహారాజు తన ప్రజలను పూర్తి ధర్మంతో తన పిల్లల వలె న్యాయబద్ధంగా పరిపాలించిన ఒక ఉన్నతమైన వ్యక్తి.

గంగాదేవి:- మాత గంగాదేవి సమస్త మానవాళి పాపాలను కడిగేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన మాతృమూర్తి అష్టవశువులకు జన్మనివ్వడానికి మరియు ఒక మహా గాధ నడవడానికి కారకురాలై శంతనుని భార్యగా భీష్ముని తల్లిగా తన పాత్రను సమర్థవంతంగా పోషించిన మాతృమూర్తి పరమ పావన మూర్తి.

సత్యవతి:- సత్యవతికి మరో పేరు మచ్చగాంది శాంతన మహారాజు గంగాదేవి తర్వాత సత్యవతిని వివాహమాడతాడు, సత్యవతికి జన్మించిన పుత్రుల వల్లనే మహాభారత గాధ మనకు ముందుకు నడుస్తుంది. సాక్షాత్ ఆ శ్రీమహావిష్ణువు అవతారమైన కృష్ణ ద్వైపాయనుడు అనగా వేద వ్యాసుడు జన్మించింది సత్యవతి మాతకి.

దేవ వ్రతుడు(భీష్ముడు):- దేవ వ్రతుడు మరొక పేరు భీష్ముడు మల్లెపువ్వు వంటి పరమ పవిత్రుడైన భీష్ముడు తన రాజ్యంలోని ప్రజలకు న్యాయాన్ని ధర్మాన్ని అందించడంలో తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తండ్రి కోరిక మేరకు తండ్రికి సహకరించడంలో తను ఒక గొప్ప ప్రతిజ్ఞను చేసి భీష్ముడుగా చరిత్రలో నిలిచిపోతాడు హస్తినాపురం యొక్క సింహాసనాన్ని పరిరక్షించుటకు తన జీవితాన్ని త్యాగం చేసి చివరికి ధర్మాన్ని నిలబెట్టి ఆధర్మం సింహాసనాన్ని అధిష్టించిన తర్వాత తన యొక్క శరీరాన్ని వదిలిపెట్టిన మహనీయుడు భీష్ముడు.

ధృతరాష్ట్రుడు:- ధృతరాష్ట్రుడు పుట్టుకతో ఆంధుడు కాని ఎప్పుడూ తన అందత్వాన్ని అతడు లోపల దాచుకొని అభద్రతాభావంతో మెలిగి పుత్ర వ్యామోహాని ప్రదర్శించి తన సొంత సోదరుడి యొక్క పుత్రుల పట్ల మమకారాన్ని కొంత వదిలి తన స్వార్థాన్ని చూసుకొని హస్తినాపురం విభజనకు పుత్ర వ్యామోహం పట్ల మోహితుడై కారకుడు అవుతాడు తద్వారా చివరికి ఒక మహోన్నత యుద్ధం చరిత్రలో కనివిని మహాభారత యుద్ధం జరుగుతుంది.

పాండురాజు:- పాండురాజు మహాబలశాలి హస్తినాపురం సామ్రాజ్యాన్ని విస్తరించడంలో నిరంతర యుద్ధాలు చేసి తన వంతు పాత్రను పోషిస్తాడు రాజధర్మం లో భాగమైన మృగయ వేటలో భాగంగా అరణ్యంలోని ఒక జింకను వేటాడి శాపం పొంది అదే తప్పుగా భావించి సామ్రాట్ పదవికి రాజీనామా చేసి అరణ్యంలో వానపత్ ఆశ్రమాన్ని గడిపి చివరికి అరణ్యంలోనే మరణిస్తాడు. తను ధర్మం పట్ల ఎంత విధేయతతో ఉంటాడో ఆ ధర్మానికి మచ్చ వస్తుందని రాజ్యాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పాండురాజు.

విదురుడు:- విదురుడు హస్తినాపురానికి మహామంత్రి అనునిత్యం ధృతరాష్ట్ర మహారాజుకు మార్గదర్శనం చేయడంలో ఎన్ని అవమానాలు జరిగినా ధృతరాష్ట్ర పుత్రులైన దుర్యోధనుడు, దుశాసనుడు ఎంత అవమానించినప్పటికీని హస్తినాపూర్వ ప్రజల మేలు కోసం హస్తినాపురం రాజ్య పరిరక్షణలో భాగంగా అనేక సలహాలు సూచనలు ఇస్తూ ఉంటాడు. మంత్రి అంటే విదురుడు వలె ఉండాలని ఇప్పటికి మనకు ఉంటుంది.

గాంధారి:- ధృతరాష్ట్రుడి భార్య గాంధారి తన భర్తకు కళ్ళు లేవని తెలిసిన మరుక్షణమే తను జీవితాంతం కళ్ళకు గంతలు ధరించి భర్త మార్గంలో నడిచిన ఒక పుణ్యవంతురాలు, మహా పతివ్రత, సాధ్వి శిరోమణి గాంధారి భర్తకు చాలా మంచి సూచనలు చేస్తుంది కానీ ధృతరాష్ట్రుడు వినడు చివరికి గాంధారి కూడా ఏమరుపాటులో పుత్ర వాత్సల్యంతో పుత్రుల వైపే నిలబడి తను కూడా స్వార్థంగా ఆలోచిస్తుంది. తన పుత్రులు 100 మందిని కోల్పోయినప్పుడు ఆమె శ్రీకృష్ణునికి శాపం ఇస్తుంది. కానీ తదనంతరం తన తప్పును గ్రహించి క్షమాపణలు పెడుతుంది, అయినప్పటికీని జరగవలసిన నష్టం జరిగిపోతుంది.

కుంతీదేవి:- పాండురాజు భార్య కుంతీదేవి మహాభారత గాధలో పాండవులకు జన్మనిచ్చిన మాతృమూర్తి తన భర్త రాజ్యాన్ని తెచించినప్పుడు భర్త అడుగుజాడలో అరణ్యం వైపు వెళ్తుంది. తను ఎప్పుడూ అసహనానికి వాళ్ళు చేసే దుర్మార్గాలకు ప్రతీకారం తీర్చుకోవాలని భావన లేకుండా ఎప్పుడు రాజ్యం మంచి కోసం ఆకాంక్షిస్తూ ఓర్పుతో అనేక అవమానాలను భరించి పుత్రులకు ఎల్లప్పుడూ న్యాయాన్ని ధర్మాన్ని మంచి నడవడికను మాత్రమే ప్రదర్శిస్తుంది బోధిస్తుంది.

ధర్మరాజు:- ధర్మరాజు పేరులోనే ధర్మ ఉంటుంది తను రెప్పపాటులో కూడా అధర్మాన్ని చేయని అజాతశత్రువు ధర్మరాజు కౌరవులు ఎన్ని దుర్మార్గాలు చేసినప్పటికిని తన పెద్ద తండ్రి తన పట్ల ఎంత అన్యాయం చేసినప్పటికీని తనను ఎంతో విసిగించినప్పటికిని

ఎన్నోసార్లు రెచ్చగొట్టినప్పటికిని జీవితాంతం ధర్మాన్ని అనుసరించిన మహోన్నతమైన వ్యక్తి ధర్మంజు తనను మాయ జూదంలో ఓడిస్తారని తెలిసినప్పటికీని తన ంజ ధంమ్మాన్ని నిర్వర్తించడం కోసం జూదాన్ని ఆడి తన రాజ్యాన్ని, తృణప్రాయంలో ఓడిపోయి, అరణ్యవాసాన్ని అనుభవించి, చివరికి ధర్మం వైపు నిలబడడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి యుద్ధాన్ని ఆపడానికి ఎంతో శ్రమించినప్పటికీని యుద్ధాన్ని చేయవలసి వస్తుంది. అంతిమంగా ధర్మం గెలుస్తుంది ధర్మరాజు సింహాసనాన్ని అదృష్టంచి రాజ్యాన్ని ధర్మం నాలుగు పాదాల వైపు ఉండేలా పరిపాలించడం జరుగుతుంది.

భీముడు:- మహాబలశాలి బీముడు ఎంత బలం ఉన్నప్పటికీని తన సోదరుడైన ధర్మరాజు మాటను ఎల్లప్పుడూ పాటించే మంచి సోదరునిగా మహాభారతంలో మనకు కనిపిస్తాడు సత్యసంధుడు, ధర్మనిష్టావృతుడు తన పట్ల దుర్యోధనుడు ఎన్నోసార్లు అనుచితంగా ప్రవర్తించి తన ప్రాణం తీయడానికి ప్రయత్నించినప్పటికీని తన సోదరుడు పెద్దలు చెప్పిన విధంగా ఓర్పు వహించి వాటన్నిటిని పక్కకు పెడతాడు. అరణ్యవాసంలో లక్ష గృహంలో అనేకసార్లు పాండవులకు ఒక కోటలాగా రక్షణ లాగ నిలబడి వారందరి ప్రాణాలను కాపాడడంలో మరియు ఎంతో శ్రమకు ఓర్చి ఓపికతో భరిస్తాడు, కానీ చివరికి దుర్యోధనాది కౌరవాదులు వారి వారి మార్గాన్ని అనుసరించడం వల్ల వారు కోరుకున్నట్లే యుద్ధం జరుగుతుంది 100 మంది కౌరవులు భీముని చేతిలో మరణించడం జరుగుతుంది.

అర్జునుడు:- దేవతల్లో ఇంద్రుడు ఏ విధంగానో మానవులలో అర్జునుడు అదేవిధంగా ధర్మం, న్యాయం, ఓర్పు స్థిరత్వం మొదలగు అనేక మంచి గుణాలను కలిగి మహాభారత యుద్ధంలో ధర్మరాజు పెద్దవాడైనప్పటికిని తన హీరోగా నిలిచి మొత్తం మహాభారత యుద్ధాన్ని తన భుజస్కందాలపై మోస్తూ శ్రీకృష్ణుడు ఎంచుకున్న ధర్మాన్ని నిలబెట్టడంలో అర్జునుని పాత్ర ఎంతో ఉంటుంది. అర్జునుడు వ్యామోహం చెంది యుద్ధం చేయనన్నప్పుడు శ్రీకృష్ణ భగవానుడు ఆయనకు యోగ మాయ ద్వారా భగవద్గీతను బోధిస్తాడు. తన యొక్క విశ్వరూపాన్ని చూపిస్తాడు. అప్పుడు అర్జునుడు వ్యామోహాని వదిలి గాండీవాని చేత చేతబట్టి ధర్మ రక్షణ, ధర్మసంస్థాపన అప్పుడు ఉన్న దుర్మార్గులు అందర్నీ వధించి ధర్మాన్ని నిలబెట్టి ధర్మాన్ని సింహాసనంపై కూర్చుండ పెట్టిన మహోన్నతమైన వ్యక్తి అర్జునుడు.

నకుల సహదేవులు:- నకుల సహదేవులు మాద్రి పుత్రులు పాండవుల సోదరులు సోదరులు అంటే ఏ విధంగారో ఉండాలో నడిచి చూపించిన వ్యక్తులు కేవలం ధర్మరాజు మాత్రమే తన తండ్రి మాటల వల్ల భావించి ఎల్లప్పుడూ ధర్మరాజు చూపెట్టిన మార్గంలో నడుస్తూ సోదరుల యొక్క అడుగుజాడల్లో మెదులుతూ వారు సూచించిన విధంగా నడిచి తమ వంతు పాత్రను మహాభారతంలో పోషించిన మహనీయులు అదేవిధంగా గొప్ప వైద్యులు, గొప్ప పశుపోషకులు అని చెప్పవచ్చు.

ద్రౌపది:- మాత ద్రౌపది సాక్షాత్ యజ్ఞం నుండి జన్మించిన యాగ్ని శైలి, మహా పతివ్రత శిరోమణి, పరమ భావన మూర్తి నేడు అనేక మంది స్త్రీలు ఆదర్శంగా తీసుకోవలసిన ఒక మహనీయురాలు, మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన శ్రీమూర్తులలో ముందు వరుసలో ద్రౌపదిమాత ఉంటారు. ఈ సమాజం ఇప్పటివరకు ఆమెను వివిధ రకాల పేర్లతో ఆమెను అవమానించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ఐదుగురు భర్తలని ఎంతో అవమానిస్తారు కానీ ఆమె అవన్నీ ఓర్పుతో భరించి, భర్తలను గౌరవించి, తండ్రి గౌరవాన్ని నిలబెట్టి, మెట్టినింటి వారి గౌరవాన్ని నిలబెట్టి అవమానాలను దిగమింగుతూ ఆమె జీవితాన్ని జీవిస్తుంది. అన్ని భరించినప్పటికిని కనీ వీని ఎరుగని ఘోరాన్ని ఆమె భరించాల్సి వస్తుంది. అప్పటివరకు సమాజంలో జరగని ఒక నిండు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణం చేసి అవమానించాలని చూస్తారు. అప్పుడు ఆమె యొక్క పతివ్రత ధర్మం ఆమెను నిలబెడుతుంది, అప్పుడే సమస్త విషయంలోని జనులు కళ్ళు తెరుచుకుంటారు, ద్రౌపది అంటే పతివ్రత అని అప్పుడే అందరికీ అర్థం అవుతుంది. ఆమె బట్టలన కాదు కదా ఆమె కాలిగోటిని కూడా ముట్టుకోలేరనే విషయం అందరికీ అర్థమవుతుంది ఆమెకు స్వయంగా ఎంతో బలం ఉన్నప్పటికీని భర్తలను గౌరవించి జీవితంలో ఓడిపోయిన వారి గౌరవాన్ని నిలబెడుతూ అరణ్యవాసం వెళ్లి చివరికి రాజధార్మం ఏదైతే ఉంటుందో ఆ యుద్ధం ద్వారానే సంక్రమించిన రాజ్యంలోకి మళ్లీ ఆమె అడుగుపెట్టిన మహోన్నతమైన వ్యక్తి సమస్త స్త్రీలు గౌరవించాల్సిన వ్యక్తి ఆ మాత ద్రౌపది మాత.

శ్రీకృష్ణుడు,:- సాక్షాత్ ఆ శ్రీమహావిష్ణువు యొక్క అవతార మూర్తి శ్రీకృష్ణుడు ధర్మం న్యాయం ఈ విశ్వంలో ఏ విధంగా ఉండాలో ఏ విధంగా ఒక పాలకుడు ఉండాలో మానవులు ఏ విధంగా నడుచుకోవాలి అన్ని విధాల ధర్మసూత్రాలను నీతి నియమావళిని మానవాళికి బోధించిన మహనీయుడు పరమ పురుషుడు శ్రీకృష్ణుడు జీవితం మొత్తం ఒక ఉన్నతమైన రాజుగా ధర్మ పరిపాలన చేస్తూ చూపిస్తాడు. అదేవిధంగా పుట్టినప్పుడే పుట్టిన నాటినుండి చిన్నపిల్లవాడిగా పెరిగే వరకే సుమారు 56 మంది రాక్షసులను వధించాల్సి వస్తుంది. అనుక్షణం జీవితాన్ని నరకప్రాయంలో గడపవలసి వస్తుంది ఆయన పుట్టుకే చెరసాలలో ఉంటుంది జీవితాంతం కూడా ఆయనే ఎప్పుడు సుఖపడ్డది లేదు ఆయనకు చుట్టూ ఎంతోమంది ఉన్నప్పటికీని ఆయనే అస్కలిత బ్రహ్మచారిగా తన జీవితాన్ని గడిపిన మహోన్నతమైన వ్యక్తి నేడు జనాలు శ్రీకృష్ణుడు అంటే అలా ఇలా అనుకుంటారు, కానీ శ్రీకృష్ణుని వాస్తవ చరిత్రను తెలుసుకుంటే ఆయన ఎంత గొప్ప ఉన్నతమైన వ్యక్తి మనకు అర్థమవుతుంది. ఆ దశ అవతారాలలో పేరు పొందిన అవతారాలలో రాముడు, శ్రీకృష్ణుడు పాత్ర చాలా గొప్పదని మనం చెప్పుకోవచ్చు, ఆనాడు ఆ రాజులు చేసే అధర్మాన్ని ఏ విధంగా అరికట్టాలు ఆయన నిర్ణయించుకుంటాడు కేవలం ద్వారకలోనే కాకుండా ఆర్యవర్తనంలో జరిగే అనేక ఆకృత్యాలను అడ్డుకోవడానికి దుర్మార్గపు రాజులను అణిచివేయడానికి సంకల్పం తీసుకొని

ఆయనే ప్రయత్నిస్తాడు. మహాభారత యుద్ధంలో మొత్తం మహాభారత గాధలో మనకు నాయకుడు అంటే శ్రీకృష్ణుడే కనబడుతాడు ఆయుధం చేపట్టనని కేవలం తన యొక్క సలహా సూచనలు మాత్రమే ఇస్తానని మొత్తం కథను నడిపించిన మహనీయుడు శ్రీకృష్ణ పరమాత్ముడు మహాభారత కాలంలో మహావీరులైన భీష్ముడు, ద్రోణుడు, కృపాచార్యుడు, అశ్వద్ధామ, కర్ణుడు, లాంటి అతిరథ మహారథులను తన యొక్క మాటలతో తన యొక్క ఎక్కాతుర్యంతో మెప్పించి పాండవులకు విజయాన్ని చేపట్టిన మహోన్నతమైన వ్యక్తి శ్రీకృష్ణుడు. దురదృష్ట వర్షాత్తు తను మహాభారతంలో అనేక విజయాలు సాధించినప్పటికిని ఆయనే శాపానికి గురికావాల్సి వస్తుంది అయినప్పటికీని ఆ శాపాన్ని ప్రేమగా స్వీకరించి అంతిమంగా తన యొక్క ద్వారకను సముద్రంలో కోల్పోవాల్సి వస్తుంది. అంతిమంగా అతడు ధర్మాన్ని నాలుగు పాదాల మీద నిలబెట్టి ధర్మరాజును రాజాభిషేకాన్ని కావించి ఏక చక్రాధిపత్యాన్ని ధర్మరాజు కిందికి తీసుకువచ్చి ఆనాటి ఆర్య వర్తనానికి పరిపాలించడానికి మార్గదర్శనం చేసిన గొప్ప వ్యక్తి భగవద్గీతను బోధించి ప్రస్తుత భారతదేశం భగవద్గీతను అనుసరించే విధంగా చేసిన గొప్ప వ్యక్తి శ్రీకృష్ణ పరమాత్ముడు.

దుర్యోధనుడు:- దుర్యోధనుడు ధృతరాష్ట్రుడి పెద్ద కుమారుడు ఒక చెట్టుకు చెదలు పడితే ఏ విధంగా ఉంటుందో ఒక దుర్మార్గుడు కుమారుడు అయితే ఆ వంశం ఎలా నశిస్తుందో మనకు తెలియజేయడానికి మనకు దుర్యోధనుని పాత్రను మనం తీసుకోవచ్చు, అదే విధంగా మొత్తం మహాభారత యుద్ధం జరగడానికి మూర కారకుడు దుర్యోధనుడే, దుర్యోధనుడు తన ప్రవర్తన వల్ల ఆనాటి ఆర్య వర్తనంలో రాజులందరూ మరణించే విధంగా అతడు ముఖ్యపాత్రుడు అవుతాడు. ఎంతో ధర్మాత్ముడైన కర్ణుడు కేవలం దుర్యోధనుని చేత స్నేహం చేసినందుకు తన వ్యక్తిత్వాన్ని కోల్పోయి తను కూడా మరణించడం జరుగుతుంది. ఒక మనిషికి అ త్యాశ ఉంటే దురాశ ఉంటే పరుల ఆస్తిపట్ల వ్యామోహం ఉంటే ఎంత నష్టమో ఎంత మనకు దుర్యోధనుని ప్రవర్తన తెలియజేస్తుంది. తను ఒక గొప్ప రాజ్యానికి కుమారుడైనప్పటికిని తన వ్యక్తిత్వం వల్ల తన వందమంది సోదరుల చావుకు మరియు ఆనాటి రాజుల అందరి చావుకు కారకుడై చివరికి తను కూడా మరణిస్తాడు.

కర్ణుడు:- మహాభారతం మొత్తంలో కర్ణుడు దురదృష్టవంతుడని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఒక ధర్మాత్ముడైన వ్యక్తి కేవలం తన అస్తిత్వం కోసం తనకు పేరు దక్కడం లేదని తనను అవమానిస్తున్నారని ఒక దుర్మార్గుడితో స్నేహం చేసినందుకు అనేక అవమానాలను ఎదుర్కొని చివరికి చరిత్రలో తనకంటూ ఒక మంచి అవకాశాన్ని కోల్పోయి ఒక దుర్మార్గుల పట్ల స్నేహభావాన్ని ప్రదర్శించి తనకు మాలిన ధర్మాన్ని ఆచరించి చరిత్రహీనుడు అవుతాడు, కౌరవులు అధర్మాన్ని అనుసరిస్తారని తలిసినప్పటికీ వారు చేసే పనులను అడ్డుకోకుండా ఎప్పుడూ దుర్యోధనుడిని ప్రోత్సహిస్తూ ప్రతి అధర్మం లో ఒక ఉచిత సలహాలు ఇస్తూ ఉంటాడు, తద్వారా ఒక మంచి మిత్రునికి మంచి సలహాలను ఇవ్వాల్సింది పోయి పాండవుల పట్ల అనుచితంగా ప్రవర్తించి మహాభారత యుద్ధానికి కారకుడు అవుతారు.

కర్ణుని చూసుకొని దుర్యోధనుడు యుద్ధానికి వెళ్తున్నానని సభలో ప్రకటిస్తాడు, అప్పుడు శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను కుడిచేవిన పెట్టి కర్ణుడు దుర్యోధనుని వైపు నిలబడతానని యుద్ధాన్ని జరగనివ్వమని దుర్యోధనుడికి సలహా ఇస్తాడు, తద్వారా మహాభారత యుద్ధం జరుగుతుంది చివరికి తన ప్రాణాన్ని కోల్పోవాల్సి వస్తుంది.

శకుని:- మహాభారత కథలో ప్రతి నాయకుడు శకుని శ్రీకృష్ణ పరమాత్మలంతా జ్ఞానం ఉన్నప్పటికీని కేవలం తను తన కుయుక్తులతో కుటిల నీతి మాయా జూదాన్ని ప్రదర్శించి రాజ్యాన్ని తన మేనల్లులకు ఇవ్వాలని చూస్తుంటాడు కానీ అంతిమంగా తన యొక్క ఏ ధర్మానైతే అనుసరిస్తాడో ఆ ధర్మమే కొంప ముంచి చివరికి కౌరవులందరికీ శకునితో సహా అందరి మరణానికి కారణం అవుతుంది.

ద్రోణాచార్యుడు:- ద్రోణాచార్యుడు కౌరవ పాండవులకు గురువు ఒక మహోన్నతమైన వ్యక్తి ఉన్నత విలువలతో జీవితాన్ని జీవించిన ఒక సద్గురు మూర్తి నేటికి గురువు అంటే మనకు ముందుగా గుర్తుకొచ్చేది ద్రోణాచార్యుడే, శిష్యుడు అంటే గుర్తుకొచ్చేది అర్జునుడే అంతటి గొప్ప సంబంధం గురుశిష్యుల సంబంధం అంటే మనం చెప్పుకునే వ్యక్తులు ద్రోణాచార్యుడు అర్జునుడే అందువల్ల ఇప్పటికి ద్రోణాచార్య అవార్డును భారత ప్రభుత్వం ఇస్తూనే ఉంటుంది. ద్రోణాచార్యుడు తన పుత్ర వాత్సల్యం ద్వారా కౌరవుల వైపు యుద్ధంలో నిలబడతాడు కానీ అతడు తన ధర్మాన్ని విస్మరించి అంత మహోన్నతమైన గురువు అయినప్పటికీని కేవలం పుత్ర వాత్సల్యం ద్వారా అధర్మం వైపు నిలబడి మహాభారత యుద్ధం జరగడానికి పరోక్ష కారకుడు అవుతాడు. శ్రీకృష్ణుడు ఎంత చెప్పినప్పటికిని తను పుత్ర వ్యామోహాన్ని వదలలేక అంతిమంగా అదే పుత్ర వ్యామోహం వల్ల తను మరణాన్ని పొందుతాడు, ఏది ఏమైనా అప్పటికిని మనకు అర్జునుని లాంటి గొప్ప యోధున్ని తయారు చేసిన మహోన్నతమైన వ్యక్తి ద్రోణాచార్యుడు అందుకే ద్రోణాచార్యుడు అనగా ఒక ఉన్నతమైన గురు అని మనం గుర్తించుకోవాలి.

ఏకలవ్యుడు:- ఏకలవ్యుడు మగధ సామ్రాజ్యానికి చెందిన వాడు. గురు ద్రోణుని ఫోటోను తన ఎదుట పెట్టుకొని తను శిక్షణ పొందుతాడు అర్జునుని కంటే గొప్ప విలువిద్యకారుడుగా కీర్తి గడిస్తాడు. ఏకలవిని యొక్క విలువిద్య నైపుణ్యం చూసి గురు ద్రోణుడే ఆశ్చర్యపోతాడు. కానీ ఏకలవ్యుడు శత్రు రాజ్యానికి చెందిన వ్యక్తి కావడంతో గురుదక్షిణంగా ఏకలవ్య యొక్క బొటన వేలును గురుదక్షిణగా తీసుకుంటాడు.

అభిమన్యుడు:- సాక్షాత్ శ్రీకృష్ణ పరమాత్ముడి చెల్లెలు సుభద్ర అర్జునుల సుపుత్రుడు అభిమన్యుడు. మహాభారత యుద్ధం అనగా గుర్తుకు వచ్చే అందరి వీరులలో ముందు వరుసలో ఉండే వ్యక్తి అభిమన్యుడు కేవలం 14సంవత్సరాల వయసులో అతడు ప్రపంచంలోని హేమా హేమీలైన ద్రోణాచార్యుడు, కర్ణుడు, కృపాచార్యుడు, శల్యుడు, అశ్వద్ధామ, దుర్యోధనుడు, దుశ్శాసననుడు అనేకమంది మహారధులను ఒంటిచేత భీష్మాది

ద్రోణాది వీరులను ఎదుర్కొన్న గొప్ప యోధుడు పోరాటపటిమా పట్టుదలకు నిదర్శనం అభిమన్యుడు. కొన్ని లక్షలమంది ఒక్కడిని చేసి యుద్ధంలో ఓడించడానికి ప్రయత్నం చేసినప్పటికీని అతడు విరవకుండా తన ధైర్యాన్ని తన పట్టుదలను తన శౌర్యాన్ని ప్రదర్శించిన మహనీయుడు అభిమన్యుడు చరిత్రలో చరిత్ర నిలిచి ఉన్నంతకాలం అభిమన్యుడు అనే పేరు చెప్పగానే మనకు వీరత్వం సూరత్వమే గుర్తుకు వస్తుంది అంతటి మహనీయుడు అభిమన్యుడు.

గీతా సారము :-

అర్జునుడు శిష్యునిగా శ్రీకృష్ణ భగవానునికి శరణగతుడౌతాడు. తాత్కాలికమైన భౌతిక దేహానికి, నిత్యమైన ఆత్మకు ఉన్నటి మూల భేదాన్ని వివరిస్తూ శ్రీకృష్ణుడు అతనికి ఉపదేశమును ప్రారంభిస్తాడు. పునర్జన్మ విధానమును నిస్వార్థమైన భగవతేసవా స్వభావమును, ఆత్మ దర్శనమైన వ్యక్తి యొక్క లక్షణములను భగవంతుడు వివరిస్తాడు.

ముగింపు:-

సన్యాసము యొక్క అర్థమును మానవచైతన్య కర్మలపై ప్రకృతి గుణ ప్రభావమును శ్రీకృష్ణుడు వివరిస్తాడు బ్రహ్మానుభూతిని భగవద్గీత మహిమలను గీత యొక్క సమర సారాంశమును అంటే తనెడ పూర్ణమైన నిబంధన హితమైన ప్రేమయుత శరణాగతే మహోన్నతమైన ధర్మపదమని అతడు వివరిస్తాడు ఆ శరణాగతి మనిషిని సర్వపాప విముక్తిని చేస్తుంది పరిపూర్ణ జ్ఞాన సితికి అతనిని తీసుకొని శ్రీకృష్ణుని నిత్యమైన ధమానికి అతడు తిరిగి చేరుకునేటట్టు చేస్తుంది.

ధర్మ, అధర్మాల గురించి శ్రేష్టుడు,ఉన్నతుడు గురించి ప్రేమ, వ్యామోహం గురించి శ్రీకృష్ణుడు వివరించడం జరిగింది.

రామాయణంలో శ్రీరాముడు రాజ్యానికి, కుటుంబానికి, సోదరులకు ఏ విధమైన సంబంధాలు కలిగి ఉండే విధంగా తను వివరించడం జరిగింది.

ప్రస్తుతం భారతదేశంలో రామాయణం మహాభారతం వాటి యొక్క పద్ధతులను అనుసరించి భారత ప్రజలు తమ యొక్క జీవితాలను కొనసాగిస్తున్నారు.

ఆధారాలు / బయటి లింకులు:-

కవిత్రయ మహాభారతం ఆన్‌లైన్

ఆంధ్రమహాభారతం ప్రాజెక్టు

http://larryavisbrown.homestead.com/files/xeno.mahabsynop.htm

http://www.ece.lsu.edu/kak/MahabharataII.pdf

http://www.itcsra.org/sra_hcm/sra_hcm_chrono/sra_hcm_chrono_500bc.html Archived 2015-01-06 at the Wayback Machine

మహాభారతంలోని 18 విభాగాలు

శ్రీమదాంధ్ర మహాభారతం -18 పర్వాల PDF దిగుమతి - ఆన్ లైన్ పఠనము.

శ్రీమద్రామాయణము లోని నీతికథలు

"Module 9:Translating ReligiousLecture 34: Rewritings / Retellings of Indian Epics II: Ramayana" (PDF). NPTEL. Archived from the original (PDF) on 2015-10-29. Retrieved 2015-03-30.

http://books.google.co.in/books?id=cWmsQQ2smXIC&pg=PA38&redir_esc=y#v=onepage&q&f=false

https://web.archive.org/web/20160428014933/http://www.indologica.com/volumes/vol31/09_Saklani.pdf

ఒక్కొక్క శ్లోకానికీ ఆంగ్లానువాదము; శ్రీ దేశిరాజు హనుమంతరావు, శ్రీ కె. ఎమ్. కె. మూర్తి, శ్రీమతి దుర్గా నాగ దేవి, శ్రీ వాసుదేవ కిషోర్, శ్రీమతి దేశిరాజు కుమారి, శ్రీమతి కె. రాజేశ్వరి గార్ల సమర్పణ Archived 2007-01-13 at the Wayback Machine

సంపూర్ణ వాల్మీకి రామాయణం

ఆంధ్ర శ్రీమద్రామాయణం రెండవ భాగం మూడవ భాగం

Lecture 34: Rewritings / Retellings of Indian Epics II: Ramayana

History of Ancient India: Earliest Times to 1000 A. D., Radhey Shyam Chaurasiya p. 38: "the Kernel of the Ramayana was composed before 500 B.C. while the more recent portion were not probably added till the 2nd century B.C. and la ter."

Fukami, Tadashi (2010-10-22). "CORRECTING DARWIN'S OTHER MISTAKE". Evolution. 64 (11): 3336–3338. doi:10.1111/j.1558-5646.2010.01080.x. ISSN 0014-3820.

"లంక". EENADU. Retrieved 2024-07-18.

Internet Archive (https://archive.org/details/in.ernet.dli.2015.491632), Scribd (https://www.scribd.com/document/782429441

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 67-74
https://doi.org/10.5281/zenodo.20187050

తెలుగు 'భగవద్గీత'- వ్యక్తిత్వ వికాసం

-డా.జరుపుల రమేష్
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం,
కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండ.
చరవాణి: 9618944654, E Mail- ramesh.jarupla@gmail.com

వ్యాస సంగ్రహం:

'నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్" (పుట: 01)

ఆంధ్ర వాఙ్మయంలో పరమప్రామాణికమైన ఆది గ్రంథము మహాభారతము.అందులో అత్యుత్తమ పర్వంగా భీష్మపర్వం పరిగణించబడుతుంది. అందుకు కారణం దీనిలో 'భగవద్గీత' ఉండటమే. భారతానికి భగవద్గీత 'ఆత్మవంటిది'. భగవంతుడే స్వయంగా చెప్పారనే నానుడి. అటువంటి గ్రంథంలో ఎన్నో విషయాలు, మరెన్నో పరిష్కారాలు చూపింది. అనాది కాలం నుండి నేటి వరకు కూడా దాని యొక్క ఔన్నత్యం ఎక్కడ కూడా తగ్గకుండా, రోజురోజుకి మరింత ఆదారణ పొందుతున్న రచన. ఒక సాహిత్య విద్యార్థికి కావల్సిన జ్ఞానం దొరుకుతుంది. అలాగే ఒక నాయకుడికి ఉండాల్సిన లక్షణాలను వివరిస్తుంది. ఒక మెంటర్‌కి చెప్పాల్సిన వ్యక్తిత్వ వికాసం అందిస్తుంది. దీనావస్థలో ఉన్న వ్యక్తికి జీవితంలో ఏదీ శాశ్వతం కాదు, మనకున్న సమస్యలు కూడా అలాంటివే అని వివరించి మరింత ముందుకు నడిపిస్తుంది. ధైర్యం కోల్పోయిన వ్యక్తికి, జీవితంలో ఓడిపోయిన వ్యక్తికి...ఇలా ప్రతి దానికి పరిష్కారం చూపే గొప్ప రచన 'భగవద్గీత'. ఈ రచనలో వ్యక్తిత్వ వికాసాన్ని చెప్పడానికి ప్రయత్నం చేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం. **కీలకపదాలు:**

భగవద్గీత, శ్రీకృష్ణుడు, అర్జునుడు, వ్యక్తిత్వ వికాసం, మనోనిగ్రహం, భావోద్వేగ స్థిరత్వం

పరిచయం:

"గీతా మె హృదయం పార్థ | గీతా మె సార ముత్తమమ|
గీతా మే జ్ఞానమత్యగ్రం| గీతా మే జ్ఞాన మవ్యయమ్
గీతా మే చోత్తమం స్థానం| గీతా మే పరమం పదమ్
గీతా మే పరమం గుహ్యం| గీతా మే పరమో గురు:" (భీష్మ పర్వము.పుట:02)

మానవ జీవనంలో అత్యంత ఆధరణ, గొప్ప వ్యక్తిత్వ వికాసం మరియు నైతిక విలువలతో కూడిన గ్రంథం 'భగవద్గీత'. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం కాదు, అది మానవ జీవిత సమస్యలకు పరిష్కారం చూపే ఒక శాశ్వత

మార్గదర్శకం. సుమారు ఐదువేల ఏళ్ల క్రితం కురుక్షేత్ర సంగ్రామంలో కర్తవ్య నిరసక్తుడైన అర్జునుడికి శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన ఈ దివ్య సందేశం, నేటి ఆధునిక కాలంలో కూడా అత్యంత ప్రాసంగికతను కలిగి ఉంది.మహాభారతంలోని 'భీష్మపర్వం'లో అంతర్భాగమైన ఈ 700 శ్లోకాల సంహిత, మనిషిని అజ్ఞానం నుండి జ్ఞానం వైపుకు, విషాదం నుండి విజయం వైపుకు నడిపించే ఒక మనస్తత్వశాస్త్రం 'భగవద్గీత'. గీతను 'సకల ఉపనిషత్తుల సారం'గా పరిగణిస్తారు. ఇది కేవలం యుద్ధం గురించి కాకుండా, మన అంతరంగంలో నిరంతరం జరిగే ద్వంద్వాల పోరాటం గురించి దిశానిర్దేశం చేస్తుంది. అంతేకాకుండా భయం, అశాంతి, సందేహం వంటి శత్రువులను జయించి, ఒక వ్యక్తి తన అత్యున్నత స్థితిని ఎలా చేరుకోవాలో మార్గం చూపిస్తుంది. ఇందులో శ్రీకృష్ణుడు ఒక పాత్రగానే, అర్జునుడికి రథసారథిగానే మరియు దేవుడుగానే కాకుండా ఒక ఆత్మబంధువుగా, ఒక గురువుగా, ఒక తత్వవేత్తగా, ఒక నిష్ణాతుడైన కౌన్సిలర్‌గా కనిపిస్తాడు.

'భగవద్గీత' ఏ ఒక్క కులానికో, మతానికో లేదా ప్రాంతానికో పరిమితమైనది కాదు, ఇది మానవాళి మొత్తానికి సంబంధించిన గ్రంథం. అందుకే దీనిని 'Universal Song' అని పిలుస్తారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ ప్రపంచంలో గొప్పగొప్ప వాళ్ళందరూ తమ జీవితంలోని క్లిష్ట సమయాల్లో గీత నుండి ప్రేరణ పొంది, తద్వారా శక్తిని కూడగట్టుకొని గొప్ప పనులను పూర్తి చేసుకున్నారు."నాకు ఆశలు అడుగంటినప్పుడు, నేను గీతను ఆశ్రయిస్తాను. అది నన్ను ఓదార్చి కొత్త మార్గాన్ని చూపిస్తుంది"(పుట:06) అని గాంధీ తన ఆత్మకథలో పేర్కొన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులు దీనిని అనుసరించారు, అనుసరిస్తూనే ఉంటారు.

'భగవద్గీత' - వ్యక్తిత్వ వికాసం:

వేదవ్యాసులవారి లక్షశ్లోకాల మహాభారత గ్రంథం 'భీష్మపర్వం'లో 24 నుంచి 41 వరకు 18 అధ్యాయాలుగా ఉన్న భాగం 'భగవద్గీత'. వీటికి 'గీత, గంగ, గాయత్రి, సీత, సత్య, వేదత్రయ, పర, అనంత, త్రిసంధ్య, సరస్వతి, బ్రహ్మవిద్య, బ్రహ్మవల్లి, ముక్తిగేహిని, అర్ధమాత్ర, చిదానంద, భవఘ్ని, భయనాశిని, తత్త్వార్థ జ్ఞానమంజరి' అనే 18 పేర్లు ఉన్నాయి.

'భగవద్గీత' లోని ఒక్కొక్క శ్లోకభావాన్ని అర్థం చేసుకొంటూ ఆచరలో పెట్టేవారు జన్మరాహిత్యం పొందుతారు. ఒక్క శ్లోకాన్నైనా గురుముఖత: అధ్యయనం చేసినవారు ధన్యులు' అని తొలతగా గీతా భాష్యం రాసిన శంకర భగవత్పాదులు ప్రవచించారు. నిరాశా నిస్పృహలు, నిస్తేజం, నిస్సత్తువ లాంటివి ఆవరించినప్పుడు గీతా సందేశం మార్గదర్శిగా నిలుస్తుందని అందరి అభిప్రాయం. ఉత్తమ లక్ష్యాన్ని తీర్చిదిద్దే 'ధర్మసింధు' గీత అని స్వామి వివేకానంద, 'కర్తవ్యబోధ చేసే గ్రంథం'గా బంకించంద్ర చటర్జీ అభివర్ణించారు.పంజాబ్ కేసరి లాలా లజపతిరారు 'మాండలే' జైలు జీవితంలో దీనిని లోతుగా అధ్యయనం చేసి 'గీతా సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. 'గీత' లోని కర్మయోగం అధ్యాయనంతో ప్రభావితులైన బాలగంగాధర తిలక్ 'గీతా రహస్యం' అనే గ్రంథం రాశారు. 'భగవద్గీత లేకపోతే ప్రపంచ వాఙ్మయం పరిపూర్ణమైనట్లు కాదని' ఇంగ్లండ్ కవి ఎడ్విన్ ఆర్నాల్డ్ అన్నారు.

భగవద్గీత, బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులను పూర్వికులు ప్రస్థానత్రయంగా చెప్పారు. గమ్యంవైపు నిరంతరం సాగడమే ప్రస్థానం. అదే శ్రేష్ఠమైన ప్రయాణం. ఆ గమ్యమే భగవత్ సన్నిధి. ఆయనను చేరుకునే ప్రయత్నమే ప్రస్థానం.

వృత్తిని లేదా లక్ష్యాన్ని భగవత్ స్వరూపంగా భావిస్తే, దానిని సాధించేందుకు సాగించే నిరంతర ప్రయత్నమే ప్రస్థానం. ఆ గమ్యం 'అగమ్యం' కాకుండా ఉండేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులు 'గీత'ను ఒక సాధనగా పరిగణిస్తుంటారు. వ్యక్తిత్వ వికాసం ఆధారంగా గీతలోని కొన్ని అంశాలను పరిశీలిద్దాం.

మనోనిగ్రహం (Mind Management):

వ్యక్తిత్వ వికాసం అంటే మన ఆలోచనలు, ప్రవర్తన, నైపుణ్యాలు మరియు మానసిక స్థితిని మెరుగుపరుచుకొని, మన జీవితంలో మరింత సమర్థవంతంగా, ఆత్మవిశ్వాసంతో జీవించడం. అంతేకాకుండా ఇది బాహ్యసౌందర్యం మాత్రమే కాకుండా, అంతర్గత గుణాలను పెంపొందించుకోవడం ద్వారా సంపూర్ణ వ్యక్తిగా మారుతాడు. తద్వారా జీవితంలో ఒక దశ నుండి మరొక ఉన్నత దశకు చేరుకోవడానికి ఉపయోగపడుతుంది.

మనిషి మనసు సహజంగా చంచలంగా ఉంటుంది. కోపం, భయం, లోభం, ఆశ, అసూయ వంటి భావాలు మన ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. వాటికి లోబడి కాకుండా వివేకంతో నిర్ణయాలు తీసుకునే స్థితినే 'మనో నిగ్రహం' అని అంటారు. ఒక్క మాటల్లో చెప్పాలంటే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, కోపాన్ని అదుపులో ఉంచుకోవడానికి, సామాజిక సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి, చివరికి లక్ష్యసాధనలో విజయం సాధించడానికి మనో నిగ్రహం ఉపయోగపడుతుంది. అందుకు ధ్యానం, యోగం, ప్రాణాయాయం, ఆత్మపరిశీలన, సానుకూల ఆలోచనలు, నిత్యాచరణలో క్రమశిక్షణ ద్వారా సాధ్యమౌతుంది. వాటిని 'భగవద్గీత' లో చూస్తే...

శ్లో|| ''ఉద్ధరేదాత్మనా త్మానం నాత్మాననమవసాధయేత|

ఆత్మైవ హ్యాత్మనో బంధురాత్మైవ రిపురాత్మన: (పుట: 127)

ఏ శ్లోకంలో అర్జునుడికి శ్రీకృష్ణ పరమాత్మ 'అర్జునా! మనుషులకు కావలసిందేమిటంటే తన వల్లనే తనను ఉద్ధరించుకోవాలి.తన ఆత్మను అధోగతిలో పడకుండా చూసుకోవాలి. ఎందుకంటే యీ జీవాత్మ స్వయంగా తనకు మిత్రుడు మరియు అదే తనకు శత్రువు కూడాను.

శ్లో|| ''బంధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జిత:|

అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్''|| (పుట:127)

ఎవరి జీవాత్మ ద్వారా మనస్సు మరియు ఇంద్రియ సహితంగా శరీరం గెలవబడిందో, అతనికి తన జీవాత్మ మిత్రుడు. అలాగే ఎవరి ద్వారా మనస్సు మరియు ఇంద్రియ సంహితంగా శరీరం గెలవలేకపోయిందో అతని పట్ల అది శత్రువుగా వ్యవహరిస్తుంది. అందుకే మనస్సును నిగ్రహించుకుంటూ ముందుకు వెళ్ళాలి. మరో సందర్భంలో అర్జునుడితో...

శ్లో|| '' అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్|

అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే'' (పుట: 136)

చంచలమైన మనస్సును అదుపుచేయడం చాలా కష్టమన్నమాట నిజమే. కానీ, దానిని అభ్యాసం ద్వారా మరియు వైరాగ్యం ద్వారా ఖచ్చితంగా వశం చేసుకోవచ్చు.

శ్లో|| ''అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతి: |

వశ్యాత్మనా తు యతతా శక్యవాప్తుముపాయత:'' (పుట:136)

మనస్సుమీద అదుపులేని వాడికి ఈ యోగం లభించడం అసాధ్యం. కానీ, మనస్సును జయించి, సరైన పద్ధతిలో నిరంతరం ప్రయత్నించే వాడికి ఇది ఖచ్చితంగా సాధ్యమౌతుంది. కాబట్టి ఆధునిక కాలంలో ఉరుకల పరుగల జీవితంలో ఇది సాధ్యం కావడం లేదు. వాటిని సాధించడానికి 'గీత' ఏకైకమార్గం. అందుకు నిరంతరం అభ్యాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ, సరైన పద్ధతి ద్వారా అనుకున్న మార్గాన్ని సాధించవచ్చు.

కార్య దక్షత మరియు పనితీరు (Efficiency & Work ethics):

మనిషి చేసె ప్రతి పని విజయవంతంగా ఫలించాలంటె ''కార్యదక్షత'' మరియు 'పనితీరు' అత్యంత కీలకం. 'కార్యదక్షత' అనేది ఒక పని చేయడంలో వ్యక్తి చూపించే నైపుణ్యం, వేగం, సరిగ్గా ఆలోచించే సామర్థ్యం. పనితీరు అంటే ఆ దక్షత ఫలితంగా కనిపించే పనిలో నాణ్యత, సమయపాలన, లక్ష్యసాధన. కేవలం శ్రమ మాత్రమే సరిపోదు, శ్రమను సరైన దిశలో వినియోగించడమే 'కార్యదక్షత'.

శ్లో|| ''కర్మణ్యేవాధి కారస్తే మా ఫలేషు కదాచన|

మా కర్మ ఫల హేతుర్భూర్మాతే సంఙ్గోస్త్వ కర్మణి''|| (పుట: 46)

'భగవద్గీత'లో చాలా గొప్ప శ్లోకం ఇది. ఏ విషయంలోనైనా ఉదాహరణగా చూపించే శ్లోకం.ఈ శ్లోకం ద్వారా శ్రీకృష్ణుడు అర్జునుడితో నీకు పనిచేయడం మీదే అధికారం ఉంది. కానీ, దాని ఫలితం మీద మాత్రం లేదు. ఫలితాన్ని ఆశించకూడదు. పనిచేయడంలో అశ్రద్ధ కూడా ఉండకూడదు అని అంటాడు. నిజానికి ఈ ఆధునిక కాలంలో మనుషులు దీనికి భిన్నంగా ఉన్నారు. చేసే పని కొంచమే అయినా, నిత్యం వాటి ఫలితాల మీద ధ్యాస ఉంటుంది. అంటే పని తక్కువ, ఫలితం మీద ధ్యాస ఎక్కువ. ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉంటుంది. ఏ సందర్భంలోనైనా ఈ శ్లోకాన్ని ఎక్కువగా చూపిస్తుంటారు. కారణం ఒక్కటే. మనం పని మాత్రమే చేయాలి. మిగతాది ఆ దేవుడే ఇస్తాడు అనే సానుకూల ధోరణితో, వ్యక్తిత్వ నైపుణ్యంతో ఉండాలి. అప్పుడే అనుకున్నది సాధ్యపడుతుంది.

శ్లో|| ''యోగస్థ: కురు కర్మాణి సంఙ్గం త్యక్త్వా ధనంజయ|

సిద్ధ్య సిద్ధ్యో: సమోభూత్వా సమత్వం యోగ ఉచ్యతే'' (పుట: 47)

ఓ అర్జునా! యోగస్థితిలో స్థిరంగా ఉండి, ఫలితాల పట్ల ఆసక్తిని, మమకారాన్ని వదిలిపెట్టు, విజయం, అపజయాలతో సమభావంతో నీ కర్తవ్య కర్మలను నిర్వర్తించు. సమత్వ భావమే యోగా అనబడుతుంది. అర్జునుడి లాంటి వారికే హితబోధన అవసరమైంది. మనుషులమైన మనం ఎంతటి వాళ్ళము. కాబట్టి పనిపట్ల దక్షత కలిగి ఉండాలి. అప్పుడే అనుకున్న వాటిని సాధించడానికి అవకాశం ఉంటుంది. మనం ఏదైనా పనిని ప్రారంభించినప్పుడు మన మనస్సు సహజంగానే దాని ఫలితం గురించి ఆలోచిస్తుంది. ఇది కొన్నిసార్లు మన పనితీరును ప్రభావితం చేస్తుంది. ఒత్తిడిని పెంచుతుంది లేదా నిరాశకు గురిచేస్తుంది. మనం ఫలితం గురించి ఆందోళన చెందకుండా, మన పనిపైనే దృష్టి పట్టాలి. ఈ దృక్పథం మన ఒత్తిడిని తగ్గిస్తుంది. మన పనిని మరింత ఆనందించడానికి సహాయపడుతుంది.

శ్లో॥ ''బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృత దుష్కృతే।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగ: కర్మసు కౌశలం''॥ (పుట:48)

బుద్ధిమంతుడైనవాడు తన పుణ్య, పాప ఫలితాలను విడిచిపడతాడు. కాబట్టి నీవు కర్మయోగాన్ని ఆచరించు. కర్మలో నైపుణ్యం కలిగి ఉండటమే నిజమైన యోగం అర్జునా అని కృష్ణుడు ఉపదేశం చేస్తాడు. ఇది మన జీవితంలో ఎలా ఉపయోగపడుతుందని ఆలోచిస్తే 1. పరిపూర్ణ నిబద్ధత 2. ఫలాపేక్ష లేకుండా పనిచేయాలి 3. సంకల్ప బలం పెంపొందించుకోవాలి 4. విజయాలు, అపజయాలను సమానంగా చూడాలి. అప్పుడే మన జీవిత ప్రయాణం సాఫీగా కొనసాగుతుంది.

శ్లో. '' యత్ర యోగేశ్వర : కృష్ణో యత్ర పార్థో ధనుర్ధర: ।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధువా నీతిర్మతిర్మమ''॥ (పుట:313)

ఎక్కడైతే మనుషుల ప్రయత్నము, దైవానుగ్రహము రెండూ కలుస్తాయో అక్కడ ఐశ్వర్యము, విజయము చేకూరుతాయి. అందుకే ''యధ్యదాచరతి శ్రేష్ఠస్తత్తి దేవేతరో జన:'' పెద్దలు అనుసరించిన మార్గాన్ని అనుసరించి కార్యదక్షతను సాధించి ఇతరులకు మార్గదర్శకంగా నిలువాలి. అప్పుడే విజయం సాధించినట్లు.

నాయకత్వ లక్షణాలు (Leadership Qualities):

నాయకుడు, మంచి నాయకుడు, గొప్పనాయకుడు అనే భేదాలు ఉంటాయి. అయితే ఏ కోవకు చెందిన నాయకులైన వారికి కావలసిన నాయకత్వ లక్షణాలు చాలానే ఉన్నాయి. నాయకుడికి ఒక విషయం పట్ల సమగ్రత, స్పష్టమైన అవగాహన, జవాబుదారీతనం, ధైర్యం, ఆత్మవిశ్వాసం మొదలైనవి ఉండాలి. అప్పుడే తనతో ఉన్న వారికి సహాయం చేసే స్థాయికి చేరుకుంటాడు.

శ్లో॥ ''తస్మాదసక్త: సతతం కార్యం కర్మ సమాచర।
అసక్తో హ్యా చరన్ కర్మ పరమాప్నోతి పూరుష:'' (పుట:68)

ఏ శ్లోకం ద్వారా నాయకుడు బాధ్యతను స్వార్థం లేకుండా నిర్వర్తించాలి. చేసే పనిలో ఫలాన్ని ఆశించకుండా, ఒక కర్తవ్యాన్ని నిర్వహిస్తే అత్యున్నత స్థాయిని పొందుతారు. అంతేకాకుండా నాయకుడు ఆదర్శంగా ఉండాలి కూడాను. దీన్ని 'గీత' లో ఇలా చెప్పడం జరిగింది.

శ్లో॥ ''యద్యదాచరతి శ్రేష్ఠస్తత్త దేవేతరో జన: ।
స యత్ప్రమాణం కురుతె లోకస్తదనువర్తతే'' (పుట:69)

గొప్పవాళ్లు ఎలా ప్రవర్తిస్తారో సమాజం కూడా అలానే అనుసరిస్తుంది. తద్వారా నాయకుడు ఆదర్శంగా నిలబడతాడు. అందుకు నాయకుడికి స్వీయ నియంత్రణ కోసం ''ఉద్ధరేదాత్మనా త్మానం నాత్మానమవసాధయేత'' మనస్సుతోనే మిగిలిన వారిని పైకి తీసుకెళ్ళాలి. దానికి భయం లేకుండా ముందు నడవాలి.

శ్లో॥ ''అభయం సత్వ సంశు ద్ధిర్జ్ఞాన యోగవ్య వస్థితి: ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్'' (పుట:269)

నిత్యం అంత: కరణం యొక్క శుద్ధత్వం, తత్త్వజ్ఞానం కోసం ధ్యానంలో దృఢమైన స్థితి, లేక నిరంతర శ్రద్ధ, సర్వస్వ సమర్పణ, ఇంద్రియాల నియంత్రణ ద్వారా సాధ్యమౌతుంది.

శ్లో॥ ''సక్తా: కర్మణ్యే విద్వాంసో యథా కుర్వంతి భారత।
కుర్యాద్విద్వాంస్త థాసక్త: శ్చికీర్షుర్లోక సంగ్రహం'' (పుట:71)

అందుకే సమాజంలో జ్ఞానులు, అజ్ఞానులు ఉంటారు. కొందరూ కర్తవ్యాన్ని నిర్వర్తించలేరు. జ్ఞానవంతులు మాత్రమే సమాజ శ్రేయస్సు కోసం కర్తవ్యాన్ని నిర్వహిస్తారు. వారి మార్గం అనేకులకు ఆదర్శంగా నిలుస్తుంది.

శ్లో॥ ''యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నో ద్విజతే చయ: ।
హర్షా మర్ష భయో ద్వేగైర్ముక్తోయ: స చ మే ప్రియ:'' (పుట: 231)

వ్యవస్థలో ఎవరి వలన ఏ జీవి కూడా ఉద్వేగాన్ని పొందదో, తాను కూడా ఏ జీవి వలన ఉద్విగ్నుడు కాడో, శాంత స్వభావంతో ఉండేవాడు మంచి నాయకుడు అని 'గీత' ఉద్బోధిస్తుంది. కాబట్టి...

''అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతిరార్జవం'' (పుట:237) వినయం, అహింస, సహనం, నిజాయితీ ఉన్నవాడే జ్ఞాని అవుతాడు. అట్టివాడు బాధ్యతగా, సేవాభావంతో ఇతరులకు మార్గదర్శకుడైన 'నాయకుడు'గా మారుతాడు. ఈ కాలంలో ఇటువంటి లక్షణాలు కలిగిన నాయకులు లేకుండా పోతున్నారు. అన్నింటికి డబ్బే ప్రధానం. డబ్బు లేకుంటే ఏ పని కూడా చేయలేని వ్యవస్థగా మారింది. ఇప్పుడున్న యువతలోనైనా మార్పు రావాలి. మార్పు అంటే కేవలం పేపర్ వరకు ఉంటేనో లేదా మాట్లాడడం వల్లనో సాధ్యం కాదు. వారి వారి ఆలోచనల్లో, ప్రవర్తనల్లో మార్పు రావాలి. అప్పుడే కొంతైనా సాధ్యపడుతుంది. మనదేశంలో కూడా చాలా మంది ఉన్నారు. కానీ వారిని వ్యవస్థలో ఉన్న అంతర్గత పోరు భయటికి రానివ్వడం లేదు. చాలా మంది ఎటువంటి ఆడంబరాలు లేకుండానే సమాజ సేవ చేస్తుంటారు. కానీ వాళ్ళు నాయకులు కాదు. ఈ రోజుల్లో నాయకుడు అంటే కేవలం రాజకీయ నాయకులే అనే అర్థంగా మారిపోయింది. మంచి సలహా ఇచ్చేవాళ్ళు, మంచి ఆలోచన చేసేవారు కూడా నాయకులే. మంచి నాయకులను ఎదగనిద్దాం. మార్పును ఆహ్వానిద్దాం. అందరి ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉంది. తద్వారా గీతలో చెప్పబడిని నాయకుడ్ని తయారు చేయడానికి ఈ వ్యవస్థ పునుకోవాలి.

భావోద్వేగ స్థిరత్వం (Emotional Intelligence):

భావోద్వేగ స్థిరత్వం అనెది ఆనందం, దు:ఖం, కోపం, భయం వంటి భావాలను పరిస్థితులకు లోనుకాకుండా సమతుల్యంగా నియంత్రించుకోగలడు. వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వానికి కావలసిన అవసరమైన లక్షణం.పరిస్థితులు ఎలా ఉన్నా ఆత్మ నియంత్రణను కోల్పోకుండా ఆలోచనలు, పరిస్థితుల మధ్య సమన్వయం పాటించగల సామర్థ్యమే 'భావోద్వేగ స్థిరత్వం'. 'భగవద్గీత'లో భావోద్వేగ స్థిరత్వాన్ని 'సమత్వంగా, స్థితప్రజ్ఞులు'గా నిర్వచించారు.

శ్లో॥ ''దు:ఖేష్వను ద్విగమనా: సుఖేషు విగత స్పృహ: ।
వీతరాగ భయక్రోధ: స్థిత ధీర్మునిరుచ్యతే'' (పుట:50)

దు:ఖంలో కలత చెందని, సుఖంలో అతిగా ఆనందించని వ్యక్తి, అలాగే రాగ, భయ, కోపాలను జయించగలడో

అతడే స్థితప్రజ్ఞుడు అవుతాడు. తద్వారా నాయకుడు తన బృందానికి భద్రత భావన కలిగించగలడు. దాంతో వారి పై గౌరవం, విశ్వాసం పెరుగుతుంది.

శ్లో॥ "న ప్రహృష్యే త్ప్రియం ప్రాప్య నో ద్విజేత్ప్రాప్య చా ప్రియమ్।
స్థిర బుద్ధి రస మ్మూఢో బ్రహ్మావిద్బ్రహ్మణి స్థిత:" (పుట:120)

అందుకే నాయకుడికి ప్రియం, అప్రియమైనవి ఉండకూడదు. లోకం దేనినైతే ఇష్టపడుతుందో నాయకుడు దానినే ఇష్టపడతాడు. లోకం దేనినైతే ఇష్టపడదో నాయకుడు వాటిని వదిలేస్తాడు. అటువంటి స్థిరమైన 'భావోద్వేగ' బుద్ధి కలిగిన వ్యక్తి మంచి నాయకుడు అవుతాడు. గీత ఆ విషయాలే చెప్పింది. వాటిని అనుసరించాల్సిన అవసరం ఈ తరం వాళ్ళకు ఎంతైనా ఉంది.

క్రమశిక్షణ మరియు జీవన శైలి (Self- Discipline):

మనిషి జీవితం అందరికి మార్గదర్శకంగా ఉండాలంటే ముందు కావలసింది క్రమశిక్షణ మరియు వారు అనుసరిస్తున్న జీవనశైలీలు. ప్రపంచంలో గొప్పగొప్ప వాళ్ళు మనకు ఆదర్శంగా ఉన్నారంటే వారి యొక్క క్రమశిక్షణే ముఖ్యమైనది. జీవితంలో ఏ విషయంలోనైనా కానీ, మనిషికి ఉండాల్సిందీ క్రమశిక్షణ. తద్వారా వారి యొక్క జీవనశైలిలో కూడా మార్పు వస్తుంది. మనిషి తన ఆలోచనలకు, మాటలక, పనులకు లోబడి నడుచుకోవడమే ప్రధానం. అప్పుడు బాహ్య నియంత్రణ కంటే ఆత్మ నియంత్రణ కలిగి ఉంటాడు. దీని వల్ల వారి జీవన విధానంలో (ఆహారం, నిద్ర, పని, ఆలోచనలు, సంబంధాలు) మార్పు వస్తుంది. 'భగవద్గీత'లో సమతుల్య జీవనానికి స్పష్టమైన మార్గాన్ని దిశానిర్దేశం చేశారు.

శ్లో॥ "నాత్యశ్నతస్తు యోగోస్తి న చై కాంతమనశ్నత: ।
నచాతి స్వప్న శీలస్య జాగ్రతోనైవ చార్జున" (పుట:131)

ఈ శ్లోకం జీవిత సత్యాన్ని గొప్పగా ఆవిష్కరింపజేసింది. యోగాన్ని అతిగా తినే వారు, తినని వారు ఏమీ చేయలేరు. అతిగా నిద్రపోయేవారు, ఎక్కువ సేపు మేల్కొని ఉండేవారు కూడా ఏమీ చేయలేరు. అందువల్ల సమతుల్యతను పాటిస్తూ, నిరంతరం క్రమశిక్షణతోనే సరైన జీవనశైలి అలవాటు చేసుకోవాలి.

నైతిక విలువలు (Moral values):

నైతిక విలువలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించబడతాయి. నైతిక విలువలు ఒకరి స్వభావం, ప్రవర్తన మరియు జీవితం, ఇతర వ్యక్తుల పట్ల వారికున్న వైఖరిని నిర్ణయిస్తాయి. మన జీవితాల్లో మన నిర్ణయాలు మన విలువల పై ఆధారపడి ఉంటాయి. ఒక వ్యక్తిని మెరుగైన మానవుడిగా ఎదగడానికి మరియు సహజ శ్రేయస్సు కోసం పనిచేయడానికి శక్తినిస్తాయి. అంతేకాకుండా అతడిని నడిపిస్తాయి. అంకితభావం, నిజాయితీ, ఆశావాదం, నిబద్ధత, ఓర్పు, మార్యద, క్షమ, కరుణ, గౌరవం, ఐక్యత, స్వీయ నియంత్రణ, సహకారం, శ్రద్ధ మరియు ప్రేమ మొ.నవి తనతో తాను పెంపొందించుకునేలా చేసేది నైతిక విలువలే. 'గీత' లో నైతిక విలువలను 'దైవీ సంపద'గా పేర్కొన్నారు.

శ్లో।। ''అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞాన యోగవ్య వస్థితి: ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్।।
అహింసా సత్యమక్రోధస్త్యాగ: శాంతిరపై శునమ్।
తేజ: క్షమా ధృతి: శాచ మద్రోహా నాతి మానితా''। (పుట: 269)

జీవితంలో శాశ్వతమైనదంటూ ఏమీ లేదు. శరీరం, వస్తువులు, సంపదలు అన్ని నశించిపోతాయి. ఒక్క ఆత్మ మాత్రమే. ఆత్మ యొక్క అసలైన వర్ణం, రూపం పరమాత్మ. అది ప్రకృతిలో సంచరించడమే వర్ణ సంకరం. క్షమగుణం, ధైర్యం, శుచి, ఎవరిపట్ల కూడా శత్రుభావం లేకపోవడం, తనను తాను పొగడుకొనే భావన లేకపోవడం ఇలా కృష్ణుడు అర్జునుతో 26 లక్షణాలు చెప్పారు. ఈ లక్షణాలు మనుషులలో పెంపొందించుకోవాలి. తద్వారా నైతికంగా మొదలుకోగలరు.

ఇలా చెప్పుకుంటూ పోతే 'భగవద్గీత'లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి అనేక శ్లోకాలు ఉన్నాయి. మనిషి చేయాల్సిన పని రోజు ఒక శ్లోకం చదవడం. తద్వారా అద్భుతమైన నైపుణ్యంతో పాటు, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటూనే సంపూర్ణమైన జీవితాన్ని పొందవచ్చు. విలువలతో జీవించిన జీవితమే నిజమైన విజయంగా, జీవితంగా గుర్తింపబడుతుంది.

ముగింపు:

శ్లో।। 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।
అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ:''।। (పుట:309)

సంపూర్ణ ధర్మాలను త్యాగం చేసి (అనగా కులాలు, మతాలు) కేవలం నన్ను శరణుపొందవలెను. నేను నిన్ను అన్ని పాపముల నుండి విముక్తుడిని చేస్తాను అని సూచించారు శ్రీకృష్ణుడు. అందుకే మనిషి కేవలం 'కర్తవ్యాన్ని మాత్రమే నిర్వర్తించాలి, ఫలాన్ని ఆశించకూడదు,అంతేకాకుండా 'నీవు చేసిన తప్పలకు పశ్చాత్తాపపడకు, భవిష్యత్తు గురించి చింతించకు, నిన్ను నీవు సంస్కరించుకో, ధర్మ మార్గంలో నడువు' అన్న వాక్యాలు సమతుల్యతను, సానుకూల దృక్పథాన్ని పెంపొందింపజేస్తుంది.

ఒక మాటల్లో చెప్పాలంటే 'భగవద్గీత' జీవితం ఏలా గడపాలో నేర్పే ఒక మ్యాన్యువల్ (Manual of life). ఇది మనల్ని బాధ్యత నుండి పారిపోమని చెప్పదు, బాధ్యతను ధైర్యంగా ఎలా ఎదుర్కొవాలో నేర్పుతుంది. భూమి ఉన్నంత వరకు నిర్వర్తించే ఏకైక బోధన 'గీత'. తద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకొని వాటి ద్వారా తనలో ఉన్న అంతర్గత స్పందనలు మేల్కొల్పి వెలుగు బాట వైపు 'భగవద్గీత' మనల్ని నడిపిస్తుంది. 'సంభవామి యుగేయుగే'.

ఉపయుక్త గ్రంథాలు:

1. కరమ్‌చంద్ గాంధీ, మోహన్‌దాస్. సత్యశోధన లేక ఆత్మకథ. అహ్మదాబాద్: నవజీవన్ పబ్లిషింగ్ హౌస్,1993
2. చటోపాధ్యాయ, దేవీప్రసాద్. తాత్విక భావనలు. హైదరాబాద్: ప్రజాశక్తి బుకహౌస్, 2007
3. వివేకానంద, స్వామి. ధీయ యువతకు. హైదరాబాదు: రామకృష్ణ మఠం ప్రచురణలు, 2009.
4. శ్రీ పరమహంస స్వామి శ్రీ అడగడానంత మహారాజ్. శ్రీమద్ భగవద్గీత. యధార్థగీత. హర్యాణా: శ్రీ పరమహంస ఆశ్రయం,2025
5. సుబ్రహ్మణ్యం, జి.వి. (సంపా). కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము. తిరుపతి: తిరుపతి దేవస్థానము ప్రచురణలు, 2000.

* * *

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 75–77
https://doi.org/10.5281/zenodo.20187050

శ్రీమద్రామాయణము – వ్యక్తిత్వ నిర్మాణము

డా . అయినవోలు మంజుల

శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశా

విజయవాడ.

ప్రతి మానవుడూ పుట్టినప్పటినుంచీ దేనికో ఒకదానికి పరుగులు తీస్తూనే ఉంటాడు. అది చదువుల కోసమే కావచ్చు. సంపాదన కోసమే కావచ్చు, అటు వ్యవసాయం కోసమో, ఇటు వ్యాపారం కోసమో కావచ్చు. కారణం ఏదైనా ప్రతినిత్యం మనిషి పరుగెత్తుతూనే ఉంటాడు. ఉండాలి కూడా.

మనిషిగా పుట్టినందుకు ఏదో ఒకటి మంచిని సాధించి తీరాలి గదా! సాధించేదేదో అది నలుగురికి ఉపయోగించేదైతే మరీ సంతోషం.

ఏమి సాధించాలో ఎలా సాధించాలో తెలుసుకొని అడుగు ముందుకు వేయాలి. ఆ వేయడంలో తొట్రుబాటు ఉండకూడదు. ఒకసారి ఒక అడుగు ముందుకు వేశామా అంటే మరి వెనక్కు తగ్గకూడదు. అందుకే ఏపని చేసినా ఆలోచించి చేయాలి. "సహసా విదధీత న క్రియాం అవివేకः పరమాపదాం పదమ్"- అంటారు కవి. ఆలోచన లేకుండా ఏ పనీ చేయరాదు. ఆపదల పాలవుతాము.

ఒకవేళ తాననుకున్నది నెరవేరకపోయినా నిరుత్సాహ పడరాదు. ఒక్కసారి మనల్ని నిరుత్సాహం ఆవహించిందంటే ఏ పనినీ చేయనీయదు. అడుగు ముందుకు వేయనీయదు, ఆలోచనలు రానీయదు, ప్రాణత్యాగాడికైనా ఉసిగొల్పుతుంది. అందుకే నిరుత్సాహం పనికిరాదు. ఉత్సాహం తెచ్చుకోవాలి. ప్రయత్నం కొనసాగించాలి. అప్పుడే విజయం మనల్ని వరిస్తుంది. అది మన చేతిలోనే ఉంది. దీనికి శ్రీమద్రామాయణంలో హనుమే చక్కని నిదర్శనం.

శ్రీమద్రామాయణం ఒక సుభాషితరత్న భాండాగారము. నిశితంగా పరిశీలిస్తే ఎన్నో సుభాషితరత్నాలు మనకు కన్పిస్తాయి. వాల్మీకిమహర్షి సుందరకాండలో హనుమంతుని ద్వారా జీవితంలో దేనికీ కూడా నిరుత్సాహపడరాదని ఒక మహోపదేశాన్ని అందించారు.

సీతాన్వేషణకై దక్షిణ దిక్కుకు బయలుదేరిన హనుమ బృందం ఎన్నో ఆటంకాలను దాటుకొని దక్షిణ సముద్రతీరం చేరారు. సీతజాడ కనిపించక, సుగ్రీవ దండనకు భయపడి ప్రాయోపవేశానికి సిద్ధపడ్డారు.

బుద్ధిమంతుడైన హనుమ ఆ దశలో వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశాడు. దైవవశాత్తూ సంపాతి, సీత లంకలో ఉన్నదని సమాచారం అందించాడు. అందరికీ తిరిగి జీవితం మీద ఆశ చిగురించింది.

కానీ, నూరుయోజనాల సాగరాన్ని దాటాలి అనగానే తిరిగి అందరినీ నిరుత్సాహం ఆవహించింది. జాంబవంతుని ప్రేరణతో మరల హనుమంతుడే సాగరలంఘనానికి సాహసం చేశాడు.

అనితర సాధ్యమైన ఈ కార్యాన్ని సంకల్పించిన హనుమంతుని ధైర్యాన్ని దేవతలు ప్రశంసించారు. ఆదిలఇక అయోధ్యలోనివారి సంగతి చెప్పనే అక్కర్లేదు. రాముని రాక 14 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భరతుడు ఈ వార్త వినగానే ప్రాణాలు కోల్పోతాడు. అతన్ని అనుసరించి శత్రుఘ్నుడు, ముగ్గురు తల్లులు, అయోధ్యావాసులు ఒకరి వెనుక ఒకరుగా ప్రాణాలు వదిలిపెడతారు.

నిర్వేదం ఆవరించటంతో ఎంతో బుద్ధిశాలి అయిన హనుమకు ఆలోచనా పరంపర ఇలా సాగింది. దానితో మనస్సు అంతా నిర్వీర్యమైనది. ఇందరి ప్రాణాలను రక్షించటం కోసం రాముడు తిరిగి వెళ్ళకపోవటమే మంచిది అనుకున్నాడు. సముద్రతీరంలోనే అన్నపానాలు మాని ప్రాయోపవేశము చేయాలనుకున్నాడు.

ఇదే పరిస్థితి సామాన్యులకెదురైతే అదే పని చేసేవారు. కానీ హనుమంతుడు తనను స్మరించిన వాళ్ళకి కూడా చక్కటి బుద్ధిని, బలాన్ని, కీర్తిని, ధైర్యాన్ని, తేజస్సుని, వాక్చాతుర్యాన్ని ప్రసాదించ గలిగే దివ్యశక్తి సంపన్నుడు కనుక ఒక్కసారి నిర్వేదాన్ని విడనాడక పోయే ప్రయత్నం చేశాడు.

తనకు తానే "చనిపోతే ఏమొస్తుంది. బ్రతికుంటే ఎప్పటికైనా సీతమ్మను చూడొచ్చు కదా!" అనుకుని నిరుత్సాహాన్ని పక్కకు నెట్టి ఉత్సాహాన్ని తెచ్చుకుని ఇలా తలిచాడు.

అనిర్వేదः శ్రియోమూలం అనిర్వేదः పరం సుఖమ్ |

అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకः ॥

'నిర్వేదం' అంటే నిరుత్సాహం అని అర్థం. దానికి "అ" కలిపితే "అనిర్వేదం" అయింది. అంటే నిరుత్సాహం లేకపోవుట, ఉత్సాహంగా ఉండటం అని అర్థం.

“ఉత్సాహమే శ్రేయస్సులకు మూలం. ఆ ఉత్సాహమే ఇష్టమైన సుఖాలకు కారణం. అంతేకాదు, అన్ని కార్యాలలో ముందుకు నడిపించేది, ఆ కార్యాన్ని సాధించేలా చేసేది ఆ ఉత్సాహమే!

భాష చాలా గొప్పది. అందమైంది కూడా. ఒక్కొక్క అక్షరంలో ఎంతో అర్థాన్ని దాచిపెట్టుకుంటుంది. అది ఆ సంస్కృత భాషకే సొంతం. నిర్వేదానికి, అనిర్వేదానికి ఒక్క “అ” అనే అక్షరమే తేడా. కానీ, అది కలిగించే ప్రభావంలో పూర్తి విపరీత ఫలితాన్ని మనం పొందుతాం. నిర్వేదం, అనిర్వేదాలలో ఒకటి మనిషి పతనానికి కారణమౌతుంది. మరియొకటి మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి కారణమౌతుంది. ఇది గ్రహించి మనం జీవనయానంలో ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఉత్సాహంగా ముందుకు సాగాలి.

జీవితం సమస్యల తోరణం. అయినా జీవితమొక హరివిల్లు. అందులో సుఖ-దుఃఖ, లాభ-నష్ట, గెలుపు-ఓటమి, వేడుక-వేదనలు ఉంటాయి. వీటన్నింటి కలయికే జీవితం. సుఖం కలిగినప్పుడు పొంగిపోకుండా, దుఃఖం వచ్చినపుడు కృంగి పోకుండా జీవితంలో ముందుకు నడిచే ప్రతిమనిషి ఆదర్శప్రాయుడే.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 78–82
https://doi.org/10.5281/zenodo.20187050

బలిచక్రవర్తి – వ్యక్తిత్వ వికాసము

డా.. జూరెడ్డి నిర్మల
తెలుగు అధ్యాపకురాలు
సెయింట్ జోసఫ్ మహిళా కళాశాల
విశాఖపట్నం –4.
చరవాణి – 7095072353

అష్టాదశ పురాణాల్లో ప్రశస్తి వహించిన శ్రీమద్భాగవతాన్ని సంస్కృతంలో వ్యాసుడు వ్రాయగా , బమ్మెర పోతనామాత్యులు తెలుగులోనికి అనువదించారు. " పురాపి నవ పురాణం " అంటారు. ఎంత పాతదైనా పురాణం ఎప్పటికి సరికొత్తగా ఉంటుంది . ఇంకా పురాణాలు మిత్ర సమ్మితాలు. అంటే మిత్రునిలాగా వెంట నుంటూ మంచిని బోధిస్తాయి . తెలుగు సాహిత్యంలో అత్యంత పవిత్ర గ్రంథంగా భావించి తెలుగువారు గుండెలకు హత్తుకున్నారు . ఊపిరిగా నిలుపుకున్నారు. సంస్కృతిగా నిలబెట్టుకున్నారు భాగవత పురాణమును .

తెలుగునాట ప్రజల నోట నిత్యమూ నాట్యమాడే పద్యసుమాలన్నీ భాగవత పద్యాలే. భక్తి, త్యాగం, సత్యసంధత, ప్రేమ, నవవిధ భక్తులు భాగవతం ద్వారా తెలియచెప్పారు పోతనామాత్యులు . భగవద్భక్తుల యొక్క చరిత్ర భాగవతము. భక్తి , వేదాంత, తత్వ ప్రచారానికి సాధనంగా కవిత్వంతో జనరంకంగా భవిష్యత్తరాల వారికి అందించిన అమృతమే భాగవత రసామృతం .

విష్ణువు అవతారమైన వామనుడు దుష్ట శిక్షణ – శిష్ట రక్షణార్థం జన్మించి , ఒక మరుగుజ్జు వటువు త్రివిక్రముడై మూడు లోకాలు అతిక్రమించి ఎదిగి పోవడం వామన చరిత్ర. బలిచక్రవర్తి దాన గుణములలో శిబి చక్రవర్తి అంతటివాడు . శ్రీ మహావిష్ణువు ఐదవ అవతారంగా వామనుడై మూడడుగుల నేల దానం అడుగగా బలి దానమివ్వగా హరి త్రివిక్రమ రూపాన్ని ఎత్తి రెండు పాదాలతో భూమ్యాకాశాలను నింపగా మూడో అడుగు ఎక్కడ వెయ్యాలని బలిచక్రవర్తిని అడుగగా తన శిరస్సు చూపుతాడు బలి . ఆ విధంగా పాతాళానికి వెళ్తాడు . పోతనచేత రాయబడిన ఒక అపూర్వ ఘట్టం . భాగవతం అష్టమ స్కంధంలో వామన రచించారు పోతన . అందు బలిచక్రవర్తి పాత్రను రూపొందించిన విధానం చూచినట్లైతే రాక్షస కులానికి చెందిన రాక్షస రాజైన బలిచక్రవర్తి పాత్ర అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

బలిచక్రవర్తి ఎవరంటే ప్రహ్లాదుని కొడుకు అయిన విరోచనుని కొడుకు. మహాశూరుడు. తన శక్తిసామర్థ్యాలతో స్వర్గలోకాన్ని జయిస్తాడు. ఈయన రాక్షస కులానికి చెందిన వాడు కావున స్వర్గ లోకములోని దేవతలు వివక్షతకు గురి అవుతారు . వివక్షతకు గురైన దేవతలు , తమ యొక్క కష్టాలు తీర్చమని మహావిష్ణువు వద్ద మొర పెట్టుకుంటే విష్ణుమూర్తి వామన రూపంలో మీ యొక్క కష్టాలు తీరుస్తానని అభయమిస్తాడు .రాక్షస కులానికి చెందినవాడు అయినప్పటికీ స్వర్గలోకాన్ని జయించాడు. కులానికి , మతానికి సంబంధం లేకుండా శక్తి సామర్థ్యాలు , ప్రతిభ, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చనే విషయం అర్థమవుతుంది.

శ్రీ మహావిష్ణువు ఒక చిన్న బాలుడిగా అదితి గర్భమున జన్మించి . ఒక మరుగుజ్జు రూపముగా , వటువుగా బలిని పరీక్షించడానికి అతని యజ్ఞశాలకు విచ్చేయగా, అ కపటవటువుని బలిచక్రవర్తి సాదరంగా స్వాగతం పలికి అర్ఘ్య పాద్యాదులు సమర్పించి ఏమి కావాలో కోరుకొమ్మన్నాడు . వామనుడు బ్రహ్మచారియైన తనకు రాజ్య సంపదలు గాని , కాంతా గణం గాని వద్దని మూడడుగుల నేలను దానమివ్వని కోరాడు. బలి చక్రవర్తి మహాదానగుణం కలిగినవాడు. ఆడినమాట తప్పనివాడు . అభిమానమే ధనముగా కలవాడు . ధనము కన్నా కీర్తి ప్రధానమని నమ్మినవాడు . సత్యవాక్కు కలిగినవాడు . తాను పాతాళానికి త్రొక్కబడతానని తెలిసినా అహంకారాన్ని త్యాగం చేసి దానం ఇవ్వడానికి సిద్ధపడతాడు . ఆ సమయంలో అక్కడే ఉన్న కులగురువు శుక్రాచార్యుడు వామనుని మాటలలో మోసం ఉందని గ్రహించి దానం ఇవ్వొద్దని బలిచక్రవర్తిని వారిస్తూ ఉంటాడు . శుక్రాచార్యుడు బలిచక్రవర్తితో .....

" కులమున్ రాజ్యమున్ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలతి బోడు ; త్రివిక్రమస్ఫురణ వాడై నిండు బ్రహ్మాండముం
గలడే మాన్ప నొకండు? నా పలుకు లాకర్ణింపు కర్తంబులన్
వలదీ దానము గీనముం ; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా ! "

ఓ బలిచక్రవర్తి నీ కులాన్ని , రాజ్యాన్ని , నీ యొక్క తేజమును నిలుపుకో . ఈ పొట్టివాడు కొంచెము మాత్రమే తీసుకొని పోయేవాడు కాదు . మూడు అడుగులతో ముల్లోకాలను కొటిచే త్రివిక్రమ రూపాన్ని పొందుతాడు ఈ బ్రహ్మాండమంతా నిండిపోతాడు . ఇతనిని ఎపరు ఆపలేరు . దాసం పద్దు . ఏమి పద్దు . ఈ బ్రహ్మచారిని పంపించు అని రాక్షస గురువైన శుక్రాచార్యుడు హెచ్చరించాడు . దానికి బలిచక్రవర్తి శుక్రాచార్యునితో ఓ మహాత్మా ! నీవు చెప్పింది నిజమే కానీఏమి అడిగినా ఇస్తాననే మాటను , ఇప్పుడు ధన ప్రాణ నష్టము జరుగుతుందని ఇచ్చిన మాటను తప్పలేనని అంటాడు .

ఈ మాటలో గ్రహించవలసిన విషయం ఏమిటంటే ఒకసారి మాట ఇస్తే ప్రాణం పోయినా , ధనం పోయినా కూడా మాట తప్పకూడదు. మాటకు కట్టుబడి ఉండాలనే విషయం బలిచక్రవర్తిని చూసి నేర్చుకోవాలి .వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమైంది మాట మీద నిలబడటం . ఇంకా పూర్వం భూదేవి ఎటువంటి చెడ్డ పని చేసిన ఎవరినైనా భరిస్తాను గాని ఆడిన మాటను తప్పిన వారిని మాత్రం

మోయలేనని భూదేవి చెప్పిన మాటను గుర్తు చేశాడు . యుద్ధంలో ప్రాణాలు పోతాయని తెలిసీ కూడా వెనుతిరగ కుండా పోరాడటం చేసేవారు . అలాగే ప్రాణాలు పోయినా సరేనని ఇచ్చిన మాట తప్పని వారే మహాత్ములు అని అంటాడు .

" ధాత్రిని హలికునకును సుక్షేత్రము బీజములు నొకట జేకుఱు భంగిం
బిత్రముగ దాత కీవియు, బాత్రము సమకూరునట్టి భాగ్యము గలదే? "

రైతులకు మంచి నేల , మంచి విత్తనాలు దొరకటం అరుదు . అట్లే దాతకు తగినంత ధనము , దానిని గ్రహించడానికి ఉత్తముడైన వ్యక్తి దొరికే అదృష్టం అరుదు కదా అంటారు . అంటే గొప్ప దానం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా దానిని గ్రహించడానికి గొప్ప ఉత్తముడు దొరకడం కూడా చాలా సంతోషం అయినా విషయం అంటాడు . అంటే ఆ శ్రీమహావిష్ణువు తన దానాన్ని స్వీకరిస్తాడని సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాడు తప్ప తన ప్రాణం , రాజ్యం నశించిపోతుందని ఏ మాత్రం బాధపడటం లేదు .

ఇది ఉత్తమ వ్యక్తిత్వానికి ఉన్న మరో లక్షణం .

ప్రాణము కంటే కీర్తిని సంపాదించడమే గొప్పని చెబుతూ .....

" కారే రాజులు ? రాజ్యముల్ గలుగవే ? గర్వోన్నతిం బొందరే ?
వారేరీ సిరి మూట గట్టుకొని పోవం జాలిరే ? భూమి పై
బేరైనం గలదే ? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశ:కాములై
యీరే కోర్కులు ? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా ? "

అంటూ ఎంతో మంది రాజులు కాల గర్భంలో కలిసిపోయారు .వారు సిరి మూట గట్టుకొని పోయారా ! కనీసం వారి పేరైనా భూమిపై నిలిచిందా ? శిబి చక్రవర్తి వంటి వారు కీర్తి కోసం ఆనందంగా అడిగిన వారి కోర్కెలు తీర్చారు .కావున ఈనాటికీ వారిని గుర్తు పెట్టుకుంది . రాజ్యాలు, సంనదలు , ఆస్తులు మొదలైనవి ఎప్పటికీ గొప్ప కీర్తిని తేలేవు . ఏదొక రోజు అవి మొత్తం నశించి పోతాయి . కాని కీర్తి కోసం ఇచ్చిన మాట తప్పని వారిని మిత్రమే ఈ తమాజం నేటికీ కూడా గుర్తు పెట్టుకుంది . అలాంటి కీర్తి సంపాదించడం ఉత్తమమని ,బలి చక్రవర్తి కీర్తి సంపాదించడం గొప్ప లక్షణంగా చెప్తున్నాడు .డబ్బు సంపాదించడం వల్ల , ఆస్తులు సంపాదించడం వల్ల ఎలాంటి కీర్తి రాదు . కేవలం నలుగురికి సహాయం చేసినప్పుడు మాత్రమే కీర్తి వస్తుందని అర్థం . ఇది ఉత్తమ వ్యక్తిత్వానికి ఉండవలసిన మరో లక్షణం . దీని ద్వారా ప్రతి మనిషి ఆపదలలో ఉన్నా , మన సహాయం కోరి వచ్చిన వారికి కాదనకుండా వీలైతే సహాయం చేయాలనే నీతి తెలుస్తుంది జఅదే ప్రధానమని తన నిర్ణయాన్ని సహేతుకంగా శుక్రాచార్యునికి విన్నవించాడు .

" ఆదిన్ శ్రీపతి కొప్పుపై దనుపుపై , సంసోత్తరీయంబుపై

బాదాబ్జంబులపై కపోల తటిపై బాటింప్లపై నూత్న మ
ర్యాదం జెందు కరంబు గ్రిం దగుట మీదై నా కరంబుంట మేల్
గాదే ?రాజ్యము గీజ్యమున్ సతతమే ? కాయంబు నాపాయమే ? ”

ఇంకా తన గురువు శుక్రాచార్యునితో ఆ విధంగా అంటున్నాడు . ఎడతెగని యజ్ఞాలు, పుణ్య కార్యాలు ఎన్ని చేసినా విష్ణువుని చూడటం సాధ్యం కాదు. అటువంటి గొప్పవాడు నన్ను అడుగుతున్నాడు . అతనికి అడిగింది ఇవ్వడం కంలే ఇంక ఏమి కావాలి ఈ జన్మకు అంటాడు . ఇక్కడ గ్రహించవలసినది ఏమిటంటే ఆ మహావిష్ణువు తన ప్రాణాలు తీయడానికి వచ్చాడనే విషయం తెలిసి కూడా , అంత గొప్పవాడు తన ప్రాణాల కోసం మచ్చాడని అంతకంటే ఇంకేమి కావాలి ? అంతకంటె గొప్ప విషయం మరొకటి ఉంటుందా ? అని సంతోషం వ్యక్తం చేశాడు . ప్రాణాలు పోతాయని తెలిసి కూడా సంతోషంగా ఉండడం అనేది శరీరంపై మమకారం లేకుండా ఉండటం .

“ నిరయంబైన నిబద్ధమైన ధరణీ నిర్మూలనంబైన దు
ర్మరణంబైన కులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో
హరుడైనన్ హరియైన నీరజభవుం డభ్యాగతుండైన నౌ
దిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా !ధీవర్య ! వేయేటికిన్ ? ”

బలిచక్రవర్తి యొక్క గుణాలను , వ్యక్తిత్వాన్ని తెలుసడానికి ఈ ఒక్క పద్యం చాలంటే అతిశయోక్తి కాదేమో ఎందుకంటే తన గురువు వచ్చినవాడు విష్ణువు , మొత్తం నిన్ను , నీ రాజ్యాన్ని అంతం చేయడానికే వచ్చాడని చెప్తున్నా కూడా తన గురువుతో ఈ విధంగా అంటాడు . నాకు నరకం దాపురించిన సరే , బంధనం ప్రాప్తించిన మంచిదే. ఈ భూమండలం అదృశ్యమైన , నాకు దుర్మరణం వచ్చినా సరే. నా వంశం అంతా నశించానా సరే నా నాలుక వెనుదిరుగదు అంటాడు . ఈ మాటల్లో గ్రహించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. తాను ఇచ్చిన మాట వల్ల , దానం వల్ల తాను నరకానికి వెళ్లడానికి సిద్ధమయ్యాడు . దుర్మరణం వచ్చినా సరే అన్నాడు . తన వంశంలో ఎవరు లేకుండా నామరూపాలు లేకుండా పోయినా దానం ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. కేవలం ఇచ్చిన మాట కోసం ప్రపంచంలోని కఠినమయిన కష్టాలను ఎదుర్కోవడానికి సిద్ధపడటం అనేది మామూలు విషయం కాదు . బహుశా ఈ మాటలే బలి చక్రవర్తి యొక్క కీర్తి ప్రతిష్ఠలు ఇప్పటికీ ఈ సమాజం గుర్తు పెట్టుకోంది .

తాను ఇచ్చిన మాట ప్రకారం బలిచక్రవర్తి చేతులు చాచి వామనుని పూజించాడు .

“ అమరారాతి కరాక్షతోజ్ఝిత పవిత్రాంభ: కణశ్రేణికిం
గమలాధీశ్వరు డొడ్డె ఖండిత దివౌకస్వామి జిన్మస్తముం
గమలాకర్షణ సుప్రశస్తము రమాకాంతా కచో పాస్తమున్
విమలశ్రీ కుచశాత చూచుక తటీ విన్యస్తమున్ హస్తమున్ ”

వామనుడిగిన మూడడుగుల భూమిని ధారపోయడానికి పవిత్ర జలాక్షతములతో బలి చక్రవర్తి సిద్ధంగా ఉన్నాడు . విష్ణువు యొక్క హస్తం సామాన్యమైనది కాదు. రాక్షస వీరులను అంతమొందించినది . లక్ష్మీదేవి కుచములచే ఆకర్షింపబడి వాటిని లాలించేది . ఆమె శిరోజములచే సేవింపబడినది . అట్టి హస్తాన్ని వామనుడు సాచగా బలి చక్రవర్తి పవిత్ర జలాక్షతలను విడచి మూడడుగుల సేలను దానం చేస్తున్నానని పలికాడు . ఈ మాటలు విని పంచ భూతాలు భళీ .....భళీ.....అని ఆ బలిచక్రవర్తిని పొగిడాయి .

" ఇంతింతై వటుడింతయై మఱియు దానింతై నభోవీధిపై
నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువుని పైనంతై మహర్వాటి పై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై "

వామన రూపంలో ఉన్న శ్రీ మహావిష్ణువు తన విశ్వరూపాన్ని దాల్చి బలి చక్రవర్తిని పాతాళానికి తొక్కుతాడు. ఈ విధంగా బలి చక్రవర్తి ముక్తి పొందుతాడు .

లోక కళ్యాణం కోసం మరణించినప్పటికీ నేటికీ కూడా ఈ సమాజం బలి చక్రవర్తిని గుర్తు పెట్టుకుంది . ఎందుకంటే సంపద కోసం, రాజ్యం కోసం కాకుండా ఇచ్చిన మాట కోసం ప్రాణాలర్పించిన గొప్పవాడుగా చరిత్ర పుటలలో తన పేరును నిలుపుకున్నాడు . తాను ఎంతో గర్వంగా ఉన్నా దానం వరకు వచ్చే సరికి అహంకార పరిత్యాగిగా మారడం . సత్యం, ధర్మం , కీర్తి సంపాదన , అహంకార త్యాగము , భక్తి వేదాంత ధోరణి అలవరచుకోవడం . ఇలాంటివన్నీ బలి చక్రవర్తి వ్యక్తిత్వము నుండి అంశాలు .

ఆధార గ్రంథాలు ;-

1. పోతన - భాగవతము

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 83–88
https://doi.org/10.5281/zenodo.20187050

బౌద్ధంలోని క్రమశిక్షణ అంశాలు -నేటి యువతకు ఆదర్శనీయం -ఒక పరిశీలన

డా.కె.రామ్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర విభాగం
కాకతీయ ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి)హనుమకొండ.
Mobile-8522069116, Email-reddykuncharapu@gmail.com

వ్యాస సంగ్రహం:

నేటి ఆధునిక కాలంలో యువత తమ విద్యా మరియు వృత్తి ధర్మాలలో నిత్యం ఎదుర్కొంటున్న ఒత్తిడి, సంఘర్షణల మూలంగా సంతృప్తి లేని జీవితాన్ని గడుపుతున్నారు. సామాజిక మాధ్యమాల(ఫేస్బుక్ ,వాట్సప్,యూట్యూబ్) వలన కలిగే డిజిటల్ డిస్ట్రక్షన్ వల్ల ఏకాగ్రత దెబ్బతినడం తద్వారా యువత తాము చేస్తున్న కార్యక్రమాల్లో సమర్థనీయంగా పనిచేయకపోవడం చూస్తున్నాం. యువత ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలకు క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్ద కాలం నాటి బుద్ధుని బోధనలు ముఖ్యంగా అహింస, కరుణ, అశాశ్వతమైన మరియు పరిమిత కాలానికి సంబంధించిన అంశాల్ని సరైన రీతిలో అర్థం చేసుకోవడం తద్వారా కోరికలను తగ్గించుకోవడం ద్వారా నేటి జీవితాన్ని ఆనందమయంగా గడపడం సాధ్యమవుతుంది అనే విషయాన్ని ఈ రచన ద్వారా వివరించే ప్రయత్నం చేశాను.

బుద్ధుడు జ్ఞానోదయం పొందిన తర్వాత తన శిష్యులకు నాలుగు 'ఆర్య సత్యాల'ను బోధించాడు. దుఃఖానికి కారణమైన కోరికల్ని నివారించడానికి 'అష్టాంగ మార్గా'న్ని ప్రవచించాడు. బుద్ధుని బోధనలలో 'శీల' గురించి వివరించాడు. బుద్ధుని బోధనల లో 'మైండ్ ఫుల్ నెస్' అనగా వర్తమానంలో జీవించే విధానం. ఆశాశ్వతమైన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండడం వాటితో అనుబంధాన్ని ఏర్పరచుకోకపోవడం వలన ఆనందంగా జీవించవచ్చని తెలియజేసాడు. ఇతర జీవుల పట్ల ప్రేమ, కరుణ మరియు సహానుభూతిని కలిగి ఉండాలని తెలియజేశాడు. ప్రతి ఒక్కరూ స్వయం క్రమశిక్షణ, ఆత్మ శుద్ధీకరణ ద్వారా తమ లోపాల్ని సవరించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. బుద్ధుని బోధనలు నేటి యువతకు సర్వదా

అనుసరణీయమే అన్న అంశాలను వివరించే ప్రయత్నం చేశాను. ఈ పరిశోధనా పత్రం ద్వారా బుద్ధుని బోధనల్లోని నైతిక, క్రమశిక్షణ నియమాలు నేటి యువతకు, వారి సరైన జీవనానికి ఏ విధంగా ఉపయోగపడుతాయో వివరించే ప్రయత్నం చేయడం జరిగింది.

కీలక పదాలు: ఆర్య సత్యాలు, అష్టాంగ మార్గం, 'శీల'' మైండ్ ఫుల్ నెస్' సహానుభూతి.

పరిచయం: భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారు 'ధర్మచక్ర ప్రవర్తన' దినోత్సవం సందర్భంగా జులై మూడు 2023న బుద్ధుని బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని యువతను కోరారు. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దం నాటి బుద్ధుని బోధనలు నేటి ఆధునిక కాలంలో కూడా యువతకు అనుసరణీయమేనని తెలియజేశారు. బుద్ధుని బోధనలు అనుసరించడం ద్వారా యువతలో సరైన నడవడికకు మరియు సరైన జీవనానికి ఉపయోగపడతాయని తద్వారా సమాజం మరియు దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.

"బౌద్ధమతంలోని క్రమశిక్షణ అంశాలు నేటి యువతకు అనుసరణీయం" అనే పరిశోధక పత్రంలో బుద్ధుని బోధనలు వాటిలోని క్రమశిక్షణ అంశాలు నేటి యువత నిత్యం ఎదుర్కొంటున్న ఒత్తిడి, సంఘర్షణ, అసంతృప్తులను పరిష్కరించుకోవడానికి ఎలా ఉపయోగపడతాయో వివరించే ప్రయత్నం చేశాను. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో వచ్చిన అనూహ్య మార్పుల వల్ల తాత్వికుల ఆలోచనలు ఆధ్యాత్మిక స్థాయి నుంచి భౌతిక స్థాయి వరకు కొనసాగాయి. యజ్ఞయాగాదులు పూజాది కార్యక్రమాల నుంచి భౌతిక వాదానికి మారుతున్న దశలో బౌద్ధమతం ఆవిర్భవించింది. ఈ దశలో గౌతమ బుద్ధుడి బోధనలు ఆదర్శవంతంగా కనిపించాయి. వీరి బోధనలు వాస్తవాలకు దగ్గరగా ఉండడం ఆచరణ యోగ్యంగా ఉండడం ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉండడం వల్ల ఆనాటి సమాజంలోని ప్రజలు కొత్త మతాల పట్ల ఆకర్షితులై సమాజంలో ఒక బలమైన వర్గంగా తయారయ్యారు.

నాటి ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలకు బుద్ధుని బోధనలు పరిష్కారంగా మారాయి. ప్రజలలో అనేక రకమైన అసమానతలు నెలకొని ఉన్నాయి. రాజకీయ మరియు ఆర్థిక రంగాల్లో నెలకొని ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను తన బోధనల ద్వారా మార్గాన్ని చూపించిన బుద్ధుడి బోధనలు నేటి యువతకు అనుసరణీయంగా ఉన్నాయి.

హిమాలయ పాద సీమలో నివసించిన శాక్య తెగలో గౌతమబుద్ధుడు జన్మించాడు. తండ్రి శుద్ధోదనుడు 'కపిలవస్తు' అధిపతి. తల్లి మాయాదేవి. జీవిత సుఖాలన్నీ అమరినా సిద్ధార్థునిలో ఏదో మానసిక అశాంతి ఉండేది. సమాజములోని వివిధ దృశ్యాలను చూసి చలించిన సిద్ధార్థుడు సత్యాన్వేషణలో బాగంగా అనేక

మంది గురువులను ప్రాంతాలను సందర్శించి చివరకు 'గయ' లోని భోధి' వృక్షం క్రింద జ్ఞానోదయం పొందాడు. "బుద్ధ" అనే పదం ఒక పేరు కాదు, కానీ అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి చేరుకున్న మనస్సు యొక్క స్థితిని సూచిస్తుంది.దీని అర్థం "జ్ఞానోదయం పొందినవాడు" లేదా పరిపూర్ణ జ్ఞానం మరియు జ్ఞానం కలిగి ఉన్నవాడు.

గౌతమబుద్ధుని జీవితానికి సంబంధించిన వివరాలన్ని బుద్ధుని అనంతరం వివిధ కాలాల్లో వచ్చిన బౌద్ధ గ్రంధాల ద్వారానే తెలుస్తున్నాయి. ఖచ్చితమైన చారిత్రకాధారాలు లేకున్నా బౌద్ధ గ్రంధాల్లో లభించే కొన్ని వివరాలు విశ్వసనీయమైనవనే చరిత్రకారులు భావిస్తున్నారు. బుద్ధుని భోధనలు నేడు ప్రధానంగా "త్రిపీటకాల" రూపంలో లభ్యమవుతున్నాయి. వీటిని బుద్ధుని ప్రధాన శిష్యులైనవారు బుద్ధుని ఆలోచన విధానాలను,భోధనలను వివరించారు. వినయపీఠక,స్తుతాపీఠక మరియుఅభిద్దమ్మ పీఠకలు బౌద్దంలో ప్రధాన రచనలుగా ఉన్నాయి.

బౌద్ధధర్మానికి మూలమైనవి నాలుగు ఆర్యసత్యాలు. 1. ప్రపంచము దుఃఖమయమయింది.2. సర్వవిధ దుఃఖాలకు కారణము కోరికలు 3.కోరికలను నిరోధించగలిగితే దుఃఖం నివారింపబడుతుంది.4.కోరికలను నివారించడానికి మార్గముంది ఇవే ఆర్యసత్యాలు, ప్రపంచము అసత్యము; అస్థిరమయింది. అందులోని ప్రతి సంఘటన ఏదో కారణంవల్ల జరుగుతుంది. కార్యకారణసంబంధంమీద ఆధారపడి ప్రపంచం నడుస్తూ ఉంది. బుద్ధుడు ధర్మచక్ర ప్రవర్తన సూత్రంలో సూచించినదే నాల్గవ ఆర్యసత్యమైన అష్టాంగమార్గము.

అష్టాంగమార్గము: బుద్ధుని అష్టాంగమార్గము మానవాళికి ఆచరణీయమైన జీవిత చట్రాన్ని అందిస్తుంది.

1. సమ్యక్ వాక్కు (సరైన మాట): వ్యక్తులు అసత్యపు మరియు అసంబద్ధమైన వార్తలను మాట్లాడరాదు ప్రచారములో తీసుకురావద్దు. 2. సమ్యక్ క్రియ: వ్యక్తులు చేసే పనులు నైతిక నియమాలకు లోబడి ఉండాలి.3. సమ్యక్ జీవనము: యువత నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని ఎంచుకోవాలి. 4. సమ్యక్ శ్రమ: యువత కష్టపడి పనిచేయాలి మరియు పనులను సమన్వయం చేసుకోవాలి.5. సమ్యక్ ఆలోచన: యువత సానుకూల ఆలోచన ధోరణి కలిగి ఉండాలి.ఇతరుల పట్ల ప్రేమ మరియు కరుణ కలిగి ఉండాలి. 6. సమ్యక్ ధ్యానము: యువత సరైన ధ్యానంతో ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి కృషి చేయాలి. 7. సమ్యక్ నిశ్చయము: యువత తాము చేసే పని పట్ల స్వీయ అవగాహనతో ఉండాలి. 8. సమ్యక్ దృష్టి: తాము చేసే చర్యలకు రాబోయే పర్యవసనాలను అర్థం చేసుకొని ప్రవర్తించాలి. యువత ఈ నియమాలను శ్రద్ధగా పాటించడంద్వారా శీల, సమాధి, ప్రజ్ఞలు అలవడతాయి. దుఃఖ నివారణకు బుద్ధుడు ఉపదేశించిన ఎనిమిది

నియమాలను విధిగా పాటించడం ద్వారా దుఃఖాన్ని నివారించవచ్చని బుద్ధుని ప్రతిపాదన. .

బౌద్ధమతంలోని క్రమశిక్షణకు సంబంధించిన మూల అంశాలు : నైతిక పరమైన క్రమశిక్షణ (శీల) 'శీల' అనగా నైతిక ప్రవర్తన. ఇవి ప్రధానంగా 1. చంపకపోవడం (జీవితాన్ని గౌరవించడం) 2. దొంగతనం చేయకపోవడం (నిజాయితీ)3. లైంగిక దుష్ప్రవర్తనను నివారించడం 4. అబద్ధం చెప్పకపోవడం (నిజాయితీ) 5. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం (స్వీయ నియంత్రణ)

నేటి యువతకు అనుసరణీయమైన అంశాలు:విద్యార్థులకు వారి చదువులో మరియు వ్యక్తులు వారు చేసే పనిలో సమగ్రతను ప్రోత్సహిస్తుంది.యువతలో హింసను, లంచగొండితనాన్ని, వ్యసనపరులు కావడానికి తగ్గిస్తుంది.యువతలో హింస, అవినీతి మరియు వ్యసనాన్ని తగ్గిస్తుంది.నమ్మకం మరియు సామాజిక బాధ్యతను పెంచుతుంది.యువతలో నిజాయితీని సామాజిక బాధ్యతను పెంపొందిస్తుంది.

బుద్ధుని బోధనలు నేటి కాలానికి కూడా అనుసరణీయమే. బుద్ధుని బోధనలు నేటికీ చాలా సందర్భోచితంగా ఉన్నాయి ఎందుకంటే అవి ఒత్తిడి, సంఘర్షణ మరియు అసంతృప్తి వంటి ఆధునిక సమస్యలను బుద్ధి (Mindfulness), కరుణ (Compassion) మరియు అశాశ్వతతలను (Impermanence) అర్థం చేసుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చు.బుద్ధుని అష్టాంగ మార్గం మానవాళి నైతిక జీవనానికి కావాల్సిన ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.

ఆధునిక సమస్యలకు పరిష్కారం: బౌద్ధమతం కేవలం మతం కాదు, అదొక జీవన విధానం. బుద్ధుని బోధనలు, ముఖ్యంగా కరుణ, అహింస మరియు సహనం, నేటి ప్రపంచంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, సంఘర్షణలు, మరియు అసంతృప్తిని తగ్గించడానికి సహాయపడతాయి.ప్రపంచములో అన్నీ అంశాలు మార్పుకు లోనవుతాయని మరియు అశాశ్వతమైనవని తెలుసుకోవడం ద్వారా, మనిషి కోరికలను తగ్గించుకుని, దురాశను అధిగమించి, సుఖశాంతులను పొందవచ్చు. అత్యంత వేగంగా మారుతున్న నేటి సమాజంలోని యువత ఎదుర్కొంటున్న విద్యా సంబంధమైన ఒత్తిడిలు మరియు సంఘర్షణలు, డిజిటల్ డిస్ట్రాక్షన్స్ తగ్గించుకోవడానికి ఉపయోగపడతాయి.

బుద్ధుని బోధనలు కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా నిలుస్తూ, సమానత్వం మరియు స్వేచ్ఛను ప్రబోధిస్తాయి. సమాజంలోని భిన్నత్వాన్ని గౌరవించే విధంగా వ్యవహరిస్తారు.నేటి సమాజంలోని కుల, మత, లింగ వివక్షతలను మరియు ఆర్థిక అసమానతలు తొలగించి సమసమాజ నిర్మాణానికి యువత దోహదం చేయాలి.యువతలో వస్తు వినిమయ సంస్కృతి రోజురోజుకు

పెరుగుతున్నది. బౌద్ధ బోధనల ద్వారా కోరికల్ని నియంత్రించుకోవడం ద్వారా ప్రతి నెల చెల్లింపుల ఊబిలో చిక్కుకోకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించవచ్చు.బుద్ధుని బోధనల ద్వారా యువతలో అహింసా భావన పెరుగుతుంది.అంతర-ఆధారిత స్వభావం (Interdependence): అన్ని జీవులు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయనే అవగాహన, సామాజిక సామరస్యాన్ని మరియు పర్యావరణ స్పృహను పెంచుతుంది.

బుద్ధుని బోధనలలోని కేంద్ర సూత్రాలలో ఒకటి మైండ్‌ఫుల్‌నెస్ సాధన. మైండ్‌ఫుల్‌నెస్ వ్యక్తులు వర్తమాన క్షణం గురించి లోతైన అవగాహనను పెంపొందించుకోవడానికి ప్రోత్సహిస్తుంది, వారి ఆలోచనలు, భావోద్వేగాలు మరియు చర్యలపై మెరుగైన అవగాహనను పెంపొందిస్తుంది.మైండ్‌ఫుల్‌నెస్ (Mindfulness) అంటే సాధారణ మాటల్లో చెప్పాలంటే వర్తమాన క్షణంలో ఉండడం,మన చుట్టూ ఉన్న పరిసరాల మీద దృష్టి ఉంచి మనమున్న ఆ క్షణము గురించే ఆలోచించడాన్ని మైండఫుల్నెస్ అనవచ్చు. గతం గురించి కానీ రాబోయే భవిష్యత్ గురించి అతిగా ఆలోచించకుండా మనమున్నా ఈ వర్తమానం గురించి ఆలోచించడమే అతి ముఖ్యం. దైనందిన కార్యక్రమాలలో మెలకువ నేటి ఔచిత్యం: విద్యార్థులకు జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. ఆందోళన, నిరాశ, కోపం తగ్గిస్తుంది. మైండ్‌ఫుల్‌నెస్ స్మార్ట్ ఫోను మరియు సోషల్ మీడియకు బంది కాకుండా ఉండటంలో తోడ్పడుతుంది.

మైండ్‌ఫుల్‌నెస్ యొక్క ప్రయోజనాలు: ఒత్తిడి తగ్గుదల: ఇది ఒత్తిడి మరియు ఆందోళనలను తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్యం: మానసిక దృఢత్వాన్ని పెంచి, సంతోషాన్ని కలిగిస్తుంది.మెరుగైన ఏకాగ్రత: ప్రస్తుత క్షణంపై దృష్టి పెట్టడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. మైండ్‌ఫుల్‌నెస్ సాధన చేయడం ద్వారా, యువత ఒత్తిడిని నిర్వహించడం, దృష్టి మరియు ఏకాగ్రతను మెరుగుపరచడం మరియు స్వీయ-అవగాహన యొక్క గొప్ప భావాన్ని పెంపొందించుకోవడం నేర్చుకోవచ్చు.

అశాశ్వతం మరియు అనుబంధం లేకపోవడం:బుద్ధుని బోధనల ప్రకారం అశాశ్వతతను అర్థం చేసుకోవాలి. ఆన్నియు పరిమిత కాలానికే కానీ శాశ్వతం కాదని మరియు వాటితో అనుబంధం అనవసరమని అర్థం చేసుకోవాలి . తక్షణ తృప్తితో నడిచే భౌతికవాద సమాజంలో, యువత ప్రతిదీ అశాశ్వతమని అర్థం చేసుకోవడంలో ఓదార్పు మరియు ప్రేరణను పొందవచ్చు. ఆనందం మరియు బాధ రెండింటి యొక్క అశాశ్వతతను గుర్తించడం ద్వారా, యువకులు ఓర్పు మరియు మార్పును అంగీకరించే మనస్తత్వాన్ని పెంపొందించుకోవచ్చు.కరుణ మరియు సానుభూతి: నేడు మన సమాజములో అనేక రకమైన అసమానతలు నెలకొని ఉన్నాయి. ఇలాంటి ప్రపంచంలో, యువత ప్రేమపూర్వక దయ మరియు

కరుణపై బుద్ధుని బోధనలలో ప్రేరణ పొందవచ్చు.

బౌద్ధ బోధనల ద్వారా యువతలో స్వీయ క్రమశిక్షణ మరియు స్వీయ నియంత్రణ అలవడుతాయి. యువతలో భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యం పెరుగుతుంది. యువతలో అంతర్గత శాంతి మరియు సర్దుబాటును పెంపొందించుకుంటారు. ఓర్పు, కష్టాలను తట్టుకొని నిలబడే శక్తిని పొందుతారు.

బౌద్ధమతములోని క్రమశిక్షణకు సంబందించిన అంశాలు కేవలం మతపరమైన ఆలోచనలు మాత్రమే కాదు, ఆచరణాత్మక జీవిత నైపుణ్యాలు. భారతదేశంలోని నేటి యువతకు అవి మానసిక ఆరోగ్యం అందించేవిగా, సరైన నైతిక జీవితాన్ని గడిపేందుకు , విద్యా సంబందమైన విషయాలలో ఎదుగుదలకు మరియు యువతలో సామాజిక బాధ్యతతలను పెంపొందించి వారిని సత్పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయి. నేటి కాలములో యువత ఎదుర్కొంటున్న ఒత్తిడి మరియు పోటీ తత్వాలను పరిష్కరించి,బౌద్ధమతం సమతుల్య, అర్థవంతమైన మరియు ప్రశాంతమైన జీవనానికి ఒక మార్గాన్ని అందిస్తుంది.

ఉపయుక్త గ్రంధాలు:

1.భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి -తెలుగు అకాడెమీ,హైదరాబాద్

2.హెలెనా రోరిచ్ -ఫౌండేషన్స్ ఆఫ్ బుద్ధిజమ్ -అగ్ని యోగా సొసైటి ప్రచురణలు 2017

3. సర్ ఎడ్విన్ ఆర్నాల్డ్ -ద లైట్ ఆఫ్ ఆసియా

4. భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి -అంబేద్కర్ యూనివర్సిటీ ప్రచురణలు హైదరాబాద్

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 89-92
https://doi.org/10.5281/zenodo.20187050

ప్రాచీన భారతీయ గురుకుల విద్య విధానంలో వ్యక్తిత్వ వికాసం – ఒక పరిశీలన

డా. యల్.ఇందిరా దేవి
అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ ,
కాకతీయ కళాశాల, హనుమకొండ .
l.i.devi72@ gmail.com
9959715228

పరిచయం

ప్రాచీన భారతీయ నాగరికత ప్రపంచానికి అందించిన గొప్ప సంపద విద్యా వ్యవస్థ. ఈ విద్య కేవలం వృత్తిపరమైన శిక్షణకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ నిర్మాణాన్ని కేంద్రంగా చేసుకుని వికసించింది. వేదకాల గురుకులాల నుంచి బౌద్ధ విశ్వవిద్యాలయాల వరకు — ఈ విద్యా విధానం వ్యక్తిని ధర్మనిష్ఠుడిగా, మేధావిగా, నాయకుడిగా తీర్చిదిద్దింది.

వేద కాలం నుండి భారతదేశంలో గల గురుకుల విద్య నైతిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు శాస్త్రీయ వికాసానికి పునాదిగా నిలిచింది. భారతీయ నాగరికతలో విద్య కేవలం జీవనోపాధికి సంబంధించిన సాధనంగా కాకుండా, వ్యక్తిత్వ వికాసం, నైతికత, ఆధ్యాత్మిక అవగాహన మరియు సామాజిక బాధ్యతల ను పెంపొందించే సాధనంగా భావించబడింది. ఈ దృష్టికోణానికి మూలం గురుకుల విద్యా విధానం. గురుకులం అనేది గురువు ఆశ్రమంలో నివసిస్తూ విద్యను ఆచరణతో, అనుభవంతో నేర్చుకునే సమగ్ర విద్యా వ్యవస్థ. విద్యార్థికి సత్యనిష్ఠ, నియమశీలత, ఆత్మ నియంత్రణ వంటి విలువలు నేర్పడం గురుకుల విద్య ప్రధాన లక్ష్యం.

వేదాలలో గురుకుల విద్యా భావన

వేదాలలో విద్యను కేవలం జ్ఞాన సాధనగా కాకుండా ధర్మబద్ధ జీవనానికి మార్గదర్శకంగా భావించారు. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వవేదాలలో గురువు శిష్యునికి మంత్రోచ్చారణ, యజ్ఞ విధానం, సామాజిక కర్తవ్యాలు నేర్పే బాధ్యత వహించేవాడు. విద్య అనేది శ్రవణం, మననం, నిధిధ్యాసనం అనే మూడు దశలుగా సాగేది. వేదకాల గురుకులాల్లో విద్యార్థులు గురువుతో కలిసి నివసిస్తూ శ్రమ, సేవ, క్రమశిక్షణ ద్వారా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునేవారు. ఈ విధానం ద్వారా విద్యార్థిలో సత్యనిష్ఠ, నియమశీలత, సహనం, ఏకాగ్రత వంటి గుణాలు పెరిగేవి.

ఉపనిషత్తులు – ఆత్మజ్ఞానం మరియు మేధస్సు వికాసం

ఉపనిషత్తులలో గురుకుల విద్యా విధానం మరింత లోతైన తాత్విక రూపం దాల్చింది. ఇక్కడ విద్య అనేది కేవలం బాహ్య జ్ఞానం కాకుండా ఆత్మజ్ఞానానికి దారి తీసే సాధనగా వివరించబడింది. గురువు–శిష్య సంవాద రూపంలో బోధన జరగడం ఉపనిషత్తుల ప్రత్యేకత. ప్రశ్నించడం, సందేహాలను వ్యక్తపరచడం, తర్కం చేయడం ద్వారా విద్యార్థి మేధస్సు వికసించేది. “తత్త్వమసి”, “అహం బ్రహ్మాస్మి” వంటి మహావాక్యాలు విద్య ద్వారా వ్యక్తి ఆత్మపరిశీలన చేయాలని సూచిస్తాయి. ఈ విధంగా ఉపనిషత్తులు గురుకుల విద్యను విమర్శనాత్మక ఆలోచన మరియు ఆధ్యాత్మిక పరిపక్వతకు పునాదిగా నిలిపాయి.

బ్రాహ్మణ గ్రంథాలు – ఆచరణాత్మక మరియు సామాజిక విద్య

బ్రాహ్మణ గ్రంథాలు వేద మంత్రాల ప్రయోగాత్మక అర్థాన్ని వివరిస్తూ విద్యను ఆచరణతో కూడిన ప్రక్రియగా చూపిస్తాయి. యజ్ఞాలు, కర్మకాండ, సామాజిక విధులు ఎలా నిర్వహించాలో గురుకుల విద్యలో నేర్పేవారు. విద్యార్థి కేవలం మంత్రాలను కంఠస్థం చేయడం కాకుండా, వాటి ప్రయోజనాన్ని ఆచరణలో గ్రహించాల్సి ఉండేది. ఈ విధానం ద్వారా విద్యార్థిలో బాధ్యత భావం, సామాజిక అవగాహన, కార్యనైపుణ్యం అభివృద్ధి చెందేవి.

ధర్మసూత్రాలు – నైతిక విద్య మరియు క్రమశిక్షణ

గౌతమ, ఆపస్తంబ, బౌధాయన ధర్మసూత్రాలలో గురుకుల విద్యార్థి జీవితం గురించి స్పష్టమైన నియమాలు ఉన్నాయి. బ్రహ్మచర్య ఆశ్రమం విద్యకు పునాది కాగా, గురువు సేవ, సాదాసీదా జీవనం, స్వీయ నియంత్రణ ప్రధాన లక్షణాలుగా పేర్కొనబడ్డాయి. ధర్మసూత్రాల ప్రకారం విద్య వ్యక్తిని ధర్మబద్ధుడిగా, బాధ్యతాయుత పౌరుడిగా తీర్చిదిద్దాలి. ఈ గ్రంథాలు గురుకుల విద్యను వ్యక్తిత్వ నిర్మాణము కు కేంద్రంగా నిలిపాయి.

ఇతిహాసాలు – ఆదర్శ వ్యక్తిత్వ వికాసానికి ఉదాహరణలు

రామాయణం మరియు మహాభారతం గురుకుల విద్యా ప్రభావాన్ని ఉదాహరణలతో చూపిస్తాయి. రాముడు, లక్ష్మణుడు, భరతుడు వశిష్ఠుడి ఆశ్రమంలో విద్యనభ్యసించి ఆదర్శ పాలకులుగా ఎదిగారు. మహాభారతంలో ద్రోణాచార్యుల గురుకులంలో శిక్షణ పొందిన అర్జునుడు క్రమశిక్షణ, ఏకాగ్రత, గురుభక్తికి ప్రతీకగా నిలుస్తాడు. ఇతిహాసాలు గురుకుల విద్య వ్యక్తిలో నాయకత్వం, ధైర్యం, నైతిక నిర్ణయ సామర్థ్యం ఎలా వికసిస్తుందో వివరిస్తాయి.

పాణిని – భాషా విద్య మరియు విశ్లేషణాత్మక మేధస్సు

పాణిని విరచిత అష్టాధ్యాయి గురుకుల విద్యలో ఉన్న శాస్త్రీయ దృష్టిని ప్రతిబింబిస్తుంది. సూత్ర పద్ధతిలో సంక్లిష్టమైన వ్యాకరణ నియమాలను చిన్న సూత్రాలుగా బోధించడం ద్వారా విద్యార్థిలో తర్కశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన పెరిగేది. ఈ గ్రంథం మౌఖిక సంప్రదాయం, కంఠస్థ విధానం మరియు అర్థవంతమైన అభ్యాసాన్ని సమన్వయపరిచింది. పాణిని వ్యాకరణం గురుకుల విద్యను సాధారణ అభ్యాస నమూనా గా నిలిపింది.

కౌటిల్య (చాణక్య) – ప్రాయోగిక మరియు రాజ్యాంగ విద్య

కౌటిల్యుని అర్థశాస్త్రం గురుకుల విద్య యొక్క ప్రయోగాత్మక కోణాన్ని చూపిస్తుంది. ఇందులో రాజకుమారుల విద్య, పరిపాలన, ఆర్థిక వ్యవస్థ, నైతికత, శాసన విధానాలపై స్పష్టమైన సూచనలు ఉన్నాయి. విద్యార్థి కేవలం శాస్త్రజ్ఞుడిగా కాకుండా సమాజానికి ఉపయోగపడే నాయకుడిగా ఎదగాలన్నదే కౌటిల్య భావన. ఈ గ్రంథం గురుకుల విద్య ద్వారా పాలనా నైపుణ్యాలు, రాజకీయ చతురత, బాధ్యతాయుత నాయకత్వం ఎలా వికసిస్తాయో వివరిస్తుంది.

భారత దేశం లో వేద కాలం నుండి అమలులో ఉన్న గురుకుల విద్య విధానం గురించి పై సాహిత్య ఆధారాల్లో లభిస్తున్న సమాచారం ప్రకారం నాటి గురుకుల విద్యా విధానం – మౌలిక లక్షణాలు:

1. గురు–శిష్య సంబంధం
   గురుకుల విద్యా విధానంలో గురువు కేవలం పాఠ్యాంశాలను బోధించే వ్యక్తి మాత్రమే కాదు, శిష్యుడి వ్యక్తిత్వ నిర్మాణానికి మార్గదర్శకుడుగా భావించబడేవాడు. శిష్యుడు గురువు ఆశ్రమంలో నివసిస్తూ, ఆయన జీవన విధానాన్ని, ఆచారాలను, నైతిక విలువలను ప్రత్యక్షంగా అనుసరించేవాడు. ఈ సన్నిహిత సంబంధం ద్వారా విద్యార్థిలో వినయం, క్రమశిక్షణ, గౌరవ భావం, సేవా దృక్పథం వంటి గుణాలు సహజంగా అభివృద్ధి చెందేవి. గురు–శిష్య పరస్పర విశ్వాసం గురుకుల విద్యకు ప్రధాన బలం.
2. మౌఖిక సంప్రదాయం
   గురుకుల విద్యలో గ్రంథాల వినియోగం పరిమితంగా ఉండేది; విద్య ప్రధానంగా శ్రవణం (వినడం), మననం (ఆలోచించడం), నిధిధ్యాసనం (లోతైన అవగాహన) అనే మూడు దశల ద్వారా సాగేది. వేదాలు, సూత్రాలు, శ్లోకాలు గురువు ఉచ్చరించగా శిష్యుడు కంఠస్థం చేయడం విద్యలో ముఖ్య భాగం. ఈ మౌఖిక సంప్రదాయం ద్వారా విద్యార్థిలో స్మరణశక్తి, శబ్దోచ్చారణ స్పష్టత, ఏకాగ్రత గణనీయంగా పెరుగుతాయి. అంతేకాక, జ్ఞానం తరతరాలకు నిర్బంధం లేకుండా చేరడంలో ఈ విధానం కీలక పాత్ర పోషించింది.
3. ఆచరణాత్మక విద్య
   గురుకుల విద్య కేవలం సిద్ధాంతానికి పరిమితం కాకుండా, ఆచరణతో కూడిన అభ్యాసంపై దృష్టి పెట్టింది. విద్యార్థులు ఆశ్రమ పనులు చేయడం, ప్రకృతి పరిశీలన, యజ్ఞక్రియలు, వైద్య లేదా శస్త్రచికిత్సా సాధనలను ప్రత్యక్షంగా నేర్చుకోవడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారు. ఈ విధానం ద్వారా విద్యార్థికి జ్ఞానం–అనుభవం మధ్య సమన్వయం ఏర్పడేది. ఆర్యభట్ట, సుశ్రుత, చరకుల శాస్త్రీయ గ్రంథాలు ఈ ఆచరణాత్మక విద్య ప్రాముఖ్యతను స్పష్టంగా చూపిస్తాయి.
4. నైతిక మరియు ఆధ్యాత్మిక శిక్షణ
   గురుకుల విద్యా విధానం వ్యక్తిని కేవలం మేధావిగా కాకుండా నైతికంగా ఉన్నతుడిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగేది. ఉపనిషత్తులలో పేర్కొన్నట్లుగా విద్య అనేది ఆత్మజ్ఞానానికి దారి తీసే ప్రక్రియ. బ్రహ్మచర్యం, స్వీయ నియంత్రణ, సత్యవ్రతం

వంటి విలువలు విద్యార్థి దినచర్యలో భాగంగా ఉండేవి. ఈ నైతిక–ఆధ్యాత్మిక శిక్షణ ద్వారా విద్యార్థిలో ఆత్మవిశ్వాసం, అంతర్ముఖత, మానవీయ విలువలు వికసించేవి.

5. సమాజోపయోగ విద్య
   గురుకుల విద్య వ్యక్తిని సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు రాజధర్మం, సామాజిక బాధ్యతలు, వృత్తి నైపుణ్యాలు నేర్చుకునేవారు. ఇతిహాసాలలోని పాత్రలు – రాముడు, యుధిష్ఠిరుడు, అర్జునుడు – గురుకుల విద్య ద్వారా సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకున్న నాయకులుగా ఎదిగారు. ఈ విధంగా గురుకుల విద్య వ్యక్తిగత వికాసంతో పాటు సామాజిక సమతుల్యతను కూడా సాధించేది.
6. సమగ్ర వ్యక్తిత్వ వికాసం
   గురుకుల విద్యా విధానం మానవుని శారీరక, మానసిక, మేధస్సు మరియు ఆధ్యాత్మిక కోణాలన్నింటినీ సమానంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నించింది. విద్యార్థిలో క్రమశిక్షణ, ధైర్యం, సహనం, తర్కశక్తి, సృజనాత్మకత వంటి గుణాలు సహజంగా వికసించేవి. అందువల్ల గురుకుల విద్యను ఒక సమగ్ర వ్యక్తిత్వ వికాసం కలిగించే విద్య వ్యవస్థ గా భావించవచ్చు.

ఈ విధంగా భారతీయ గురుకుల విద్యా విధానం జ్ఞాన బోధనకే పరిమితం కావకుండా, వ్యక్తిత్వ వికాసం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయపరిచిన సమగ్ర విద్యా వ్యవస్థగా నిలిచిందిసమగ్రంగా . చూస్తే భారతీయ గ్రంథాలలో గురుకుల విద్యను శరీర–మనసు–మేధస్సు–ఆత్మ అన్న నాలుగు కోణాలలో వ్యక్తిని తీర్చిదిద్దే సమగ్ర విద్యా విధానంగా వివరించారుఈ విధానం వ్యక్తిత్వ వికాసానికి . పునాదిగా నిలిచి, ఆత్మనిర్భర వ్యక్తిత్వాలను నిర్మించింది. ప్రాచీన భారత గురుకుల విద్య మనిషిని నాయకుడిగా, మహానుభావుడిగా, ధర్మపురుషుడిగా తీర్చిదిద్దింది. ఇది ప్రపంచానికి అందించిన అత్యుత్తమ విద్యా నమూనా. ఈ విలువలు నేటి విద్యలో ప్రవేశపెడితే సమాజం మరింత సుస్థిరంగా మారుతుంది.

గ్రంథ సూచిక:

1. భారతీయ తత్త్వ శాస్త్ర పరిశీలన (వేదాల నుండి శంకరుని వరకు), త్రిపురనేని వెంకటేశ్వర్ రావు, నవోదయ పబ్లికేషన్స్, 1956.
2. భారతీయ తత్త్వ శాస్త్రము , మొదటి బాగం , సర్వేపల్లి రాధాకృష్ణ , అనువాదం బులుసు వేంకటేశ్వర రావు ,1953.
3. కౌటిల్యుని అర్థశాస్త్రం, మామిడిపూడి వెంకట రంగయ్య, ఆంధ్ర యూనివర్సిటీ ప్రెస్, వాల్తేరు ,విశాఖపట్టణం, 1981.
4. పాణిని ప్రణీత ఆష్టాధ్యాయి,వాడిబోయిన వెంకట రమణ, దివ్య ప్రచురణలు, అనకాపల్లి, 2024.
5. అల్టేకర్.A.S., ఎడ్యుకేషన్ ఇన్ ఆన్షియంట్ ఇండియా, మోతీలాల్ బనార్సీదాస్ ప్రచురణ, న్యూ ఢిల్లీ.
6. బాషమ్ , ది వండర్ దట్ వాజ్ ఇండియా , రూప పబ్లికేషన్స్.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 93-96
https://doi.org/10.5281/zenodo.20187050

రామాయణంలో అహల్య పాత్ర విశిష్టత



డా॥ రొబ్బి శశికళ
అసిస్టెంట్ ప్రొఫెసర్ - తెలుగు శాఖ
ఎం.ఆర్. డిగ్రీ కళాశాల (అటానమస్), విజయనగరం

మానిషాద ప్రతిష్టాత్వ మగమశ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిథునాదేక మవధీః కామమోహితమ్

వాల్మీకి నోటి వెంట వచ్చిన తిట్టు (శోకం) అద్భుతమైన ఛందస్సుగా మారి శ్లోక రూపంలో వెలువడింది. (అందుకే) వాల్మీకి ఆదికవి అయినాడు. రామాయణం ఆదికావ్యం అయింది. లోక కళ్యాణార్థం వాల్మీకి రచించిన రామాయణం ఎప్పుడూ నిత్య నూతనంగా ప్రకాశిస్తూనే వుంటుంది.

అన్ని కాలాల వారికీ, జీవితాలకీ అన్వయించే ఒక అద్వితీయమైన సనాతన కథ. ఒక విధంగా రామాయణాన్ని ఎక్కువగా స్త్రీ పాత్రలే నడపించాయి అనడంలో సందేహం లేదు. ప్రధాన కథలో ఎక్కడ ఎటువంటి సందర్భం చోటు చేసుకున్నా అక్కడ తప్పక స్త్రీ పాత్రతో ముడిపడి వుంటుంది. నాయిక సీతే అయినప్పటికీ కథనంతా మిగిలిన స్త్రీ పాత్రలే పోషించాయి. రామ + ఆయనం = రామల = స్త్రీల అయనం కనుక రామాయణం అయింది.

న హల్య అహల్య, హల్యము కానిది. సాక్షాత్తు బ్రహ్మ మానస పుత్రిక. గౌతముని భార్య. పంచకన్యల్లో ప్రథమురాలు.

అహల్యా ద్రౌపదీ సీతా తారా మండోదరీ తథా
పంచ కనాయః స్మరేన్నిత్యం మహాపాతక నాశనమ్

అను శ్లోకం ద్వారా అహల్య పంచకన్యల్లో మొదటిదిగా తెలుస్తుంది.

వాల్మీకి రామాయణంలో బాలకాండలో 48, 49 సర్గలలో అహల్య కథను విశ్వామిత్రుడు రామలక్ష్మణులను వెంట పెట్టుకొని మిథిలానగరానికి వెళ్ళే మార్గంలో గౌతముని ఆశ్రమాన్ని చూసి రాముడు ప్రశ్నించగా చెప్పినట్లు తెలుస్తుంది.

అహల్య కథ వల్ల రామునికి ప్రఖ్యాతి కల్గిందో లేక రాముని వల్ల ఈ కథ పావనమైందో తేల్చి చెప్పడం కష్టమైన పనే. గౌతముడు అహల్యతో కలసి అనేక సంవత్సరాలు తపస్సు చేసి దేవతలచే మెప్పు పొందాడు. ఒక రోజు ముని వేషంలో ఇంద్రుడు రాగా ఇంద్రుడని తెలిసియే కోరికతో సంగమించటానికి ఇష్టపడిన అహల్యను దుర్మేధగా చిత్రించాడు. వాల్మీకి.

మునివేషం సహస్రాక్షం విజ్ఞాయ రఘునందన
మతించకార దుర్మేధా దేవరాజకుతూహలాత్

దుర్మేధా అనగా 'దుష్ట బుద్ధి కలది' కోరి వచ్చిన ఇంద్రుని అంగీకరించి అతనిని ఆనందపరచి తాను తృప్తి నొంది కాముకురాలయ్యింది. దాని కారణంగా గౌతముని చేత అనేక వేల సంవత్సరాలు ఎవరికీ కనుపించకుండా బూడిదై పడి వుండమని శపించబడింది. రామదర్శనం చేత పవిత్రురాలై యథారూపము ధరించి శాపవిముక్తురాలైంది. తర్వాత భర్తతో కలసి ఉత్తమ సతిగా పేరు పొందింది. సచ్ఛీలము స్త్రీ పురుషులిద్దరికీ సమానమే నన్న విషయాన్ని అహల్య కథ ద్వారా బోధించాడు వాల్మీకి.

ఆధ్యాత్మ రామాయణంలో అహల్య శాప కథనం మరో విధంగా వినబడుతుంది. పరమేశ్వరుడు పార్వతికి అహల్య శాప వృత్తాంతాన్ని వినిపించడం, అందులో గౌతముడు శిలవైపొమ్మని శపించడం, రామపాద స్పర్శచే శాపవిముక్తిని అనుగ్రహించడం పేర్కొనబడింది.

శ్రీమదాంధ్ర పద్మ పురాణంలో ఇంద్రుడు కోడై తెల్లవారునట్లు కూయగా గౌతముడు ఆశ్రమం నుండి బయటకు వెళ్ళడం, ఇంద్రుడు ముని వేషంలో బలవంతంగా అహల్యను పొందడం, యోగ దృష్టితో చూసిన గౌతముడు దోషము లేక పోయినా అహల్యను శపించడం జరిగింది.

కావున నీవు మాంసము నఖంబును లేని కళేబరంబుతో
వేవురు నవ్వునట్టు లటవీ స్థలి నుండువుగాక రాఘవ
క్ష్మా విభుడేగుదెంచి నినుగన్గాని యెన్నడు నీ పవిత్రతన్
దావచియించునో యపుడు తావక రూపము నీకు గల్గెడిన్

అని శాపవిముక్తిని దెల్పి తపస్సుకు వెళ్ళిపోయాడు. చాలా కాలం తర్వాత ఆ ఆశ్రమానికి వచ్చిన శ్రీరాముడు "ఈ నారీ శిరోమణి నిర్దోషి" అని పలికిన వెంటనే నిజరూపాన్ని పొంది గౌతముని వద్దకు వెళ్ళింది.

వాత్స్యాయన కామసూత్రాల్లో అహల్య గౌతముని రాకను గమనించి ఇంద్రుని తన గర్భంలో దాచడం, భార్యతో కలసి ఋష్యా శ్రమానికి వెళ్లగా మూడు ఆసనాల్ని సిద్ధం చేయగా సందేహించిన గౌతముడు నిజాన్ని తెలిసికొని ఇంద్రుని, అహల్యను శపించడం తెలుస్తుంది.

కథా సరిత్సాగరంలో ఇంద్రుడు గౌతముని చిలాసి పిల్లి రూపం ధరించి ఉడాయించడం, గౌతముడు అహల్యను ప్రశ్నించగా వక్రరీతిలో "ఏ సోరి ఓఖం మజ్జారో" అని నిజమైన సమాధానమివ్వడం కనిపిస్తుంది. మజ్జార అనే ప్రాకృత శబ్దానికి పిల్లి అనే అర్థం వుంది. మత్ + జార + నా యొక్క ప్రియుడు అనే అర్థం కూడా వుంది. తర్వాతి కథ యథాతథం/

ఆనంద రామాయణంలో అహల్య నదీరూపంలో శాపగ్రస్తయై వుండగా రాముడు శాపవిమోచనం చేసినట్లు కనపడుతుంది. రంగనాథ రామాయణం, భాస్కర రామాయణం, మొల్ల రామాయణం, కట్టావరద రాజరామాయణాల్లో పాషాణమై పడి వుండుమని శపించినట్లు చిత్రించారు.

వెంకటకృష్ణప్ప నాయకుడు రచించిన 'అహల్యా సంక్రదనం' లో కూడా ఇంద్రుని కోడికూతతో గౌతముడు వెడలుట, ఇంద్రప్రవేశం, గౌతమ ఆగమనం శాపం, శాప విమోచనాలతో కథ వున్నప్పటికీ కథా కథన సంవిధానం కొత్తరూపులు దిద్దుకొంది. యోగిని సంక్రందనుని హృదయవేదనను వినిపించి ఆమెలో కోరికలను ప్రజ్వరిల్ల జేయడం 'కాంతకు సమ్మితంబయిన కాంతుని బొందుటె నేరమా' అని ప్రశ్నించి ఆలోచింపజేసేటట్లుగా పలికింది.

ఆధునిక సాహిత్యంలో గోపీనాథ రామాయణం, శ్రీకృష్ణ రామాయణం, రామాయణ కల్పవృక్షాలలో కథ అదే అయినప్పటికీ వర్ణించిన తీరు తెన్నులు కావ్యాలకు అందాన్నిచ్చాయి.

విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షంలో అహల్యను శాపవిముక్తురాలిని చేసిన వైనం ఎంతో రమ్యంగా వర్ణించబడింది

ప్రభుమేనిపై గాలిపై వచ్చినంతనే
పాషాణ మొకటికి స్పర్శ పచ్చె
ప్రభుకాలిసవ్వడి ప్రాంతమైసంతనే
శిలకొక్కదానికి చెవులు గలిగె
ప్రభుమేని నెత్తావి పరిమళించిన తోన
యశ్శంబు ఘ్రాణేంద్రియంబు జెందె
ప్రభు నీలరత్న తోరణ మంజులాంగంబు
గన వచ్చి జాతికి కనులు గలిగి
ఆ ప్రభుండు వచ్చి యాతిథ్యమును స్వీక
రించినంత సుపల హృదయ వీధి
నువనిషద్వీత మొలికి శ్రీరామ భ'
ద్రాభిరామమూర్తి యగుచు దోచె

విధంగా ప్రసిద్ధమైన కావ్యాల్లోనే కాక ఖండకావ్యాల్లో కూడా అహల్య చరిత్ర రచించబడింది. స్ఫూర్తి శ్రీగారి 'అహల్య' ప్రాచుర్యాన్ని పొందింది. ఇందులో అహల్య అందాలరాణి, పవిత్రురాలు, స్వయంవరం, భూప్రదక్షిణ పోటీ, శచీదేవి ప్రవేశం మొదలైన అవాస్తవికమైన కల్పనలతో వర్ణించబడింది. బులుసు వెంకటేశ్వర్లు గారి 'అహల్యా గీతమము' అనే పదకావ్యంలో అహల్య సృష్టి, విద్యాభ్యాసం, సౌందర్యం, వివాహ వృత్తాంతం, క్షామం, విఘ్నేశ్వర నారద మాయావేషములు, గౌతముని పరీక్షించడం, గౌతముడు తపస్సుకై వెళ్ళడం, అహల్య(కు) శతానందుడనే కుమారుడు అంజన అనే కూతురు జన్మించడం. అహల్య అమరత్వాన్ని పొందటం మొదలైన అంశాలతో సర్వాంగ సుందరంగా వర్ణించబడి కొత్త పుంతలు తొక్కింది (ఇందులో శాపవృత్తాంతం లేదు).

'అహల్యాగౌతమం'లో అహల్య సౌందర్యాన్ని-

చిలుకల కొల్కియో మరునిచేతికటారి యొ సానదీయగా
వెలసిన రత్నమో మెఱుగు పెట్టిన బంగరు తీగ యో వలం
తులకును భూషణం అయిన ముత్తియమో విరికల్వ దందయో

ఇవి వర్ణించిన తీరు ఎంతో రమ్యంగా వుంది..

ముప్పాళ్ళ రంగనాయకమ్మ గారు రచించిన రామాయణ విషవృక్షంలో స్త్రీవాద దృక్పథం నుండి అహల్య పాత్రను సమాజానికి పరిచయం చేశారు. ఇంద్రుడు, అహల్య ఇద్దరూ సామాజిక కట్టుబాట్లను అతిక్రమించి తప్పు చేశారు. తప్పులు చేసిన ఇరువురికి శిక్షపడాలి కానీ ఇంద్రునికి గౌతముడు ఇచ్చిన శాపాన్ని దేవతలు

పశమింపజేశారు. అహల్య మాత్రం శ్రీరాముని రాక వరకు పాషాణంగా పడి వుండే శాపానికి గురైంది. ఈ సంఘటనను కవయిత్రి పురుషాధిక్యతకు నిదర్శనమని సామాజిక విశ్లేషణ చేశారు.

అహల్యా వృత్తాంతాన్ని కావ్యాలుగా, ఖండకావ్యాలుగా వచన కావ్యాల్లోనే గాక నాటకాల్లో కూడా రచింపబడింది. **'కావ్యేషు నాటకం రమ్యం'** అన్నట్లుగా ఊటుకూరు సత్యనారాయణ గారు పాషాణి అనే నాటకాన్ని రచించారు.

ఆదర్శ మానవ ధర్మావిష్కరణనే లక్ష్యంగా సాగిన రామాయణ కావ్యాలలో స్త్రీ పురుష ఏ పాత్రనైనా నైతిక విలువల ప్రతిష్ఠాపన దృష్టితోనే అధ్యయనం చేసి ఆవిష్కరించాలి. అహల్య పాత్రను కూడా ఆ కోణం నుండే అర్థం చేసుకోవాలి. ఉన్నత విలువలు, ఉత్తమ ధర్మం స్త్రీ పురుషులిద్దరికీ అవసరమనే ఆలోచనను కలిగించడం కోసమే అహల్య పాత్ర సృష్టి జరిగింది. సామాజిక విలువల అతిక్రమణ ఏదో ఒక సందర్భంలో ఊహ్యంగానో అనూహ్యంగానో దొర్లినా దాన్ని సవరించుకొని ఆదర్శమైన మార్గానికి పయనం సాగించాలనే నైతిక విలువలను ఈ పాత్ర ద్వారా ప్రాచీనం నుండి ఆధునికం వరకు కవులు సమాజానికి అందించారనేది తేటతెల్లమవుతుంది.

ఉపయుక్త గ్రంథములు

. **వాల్మీకి రామాయణం** - **రెంటాల గోపాలక్రిష్ణ**

. **రామాయణ విశిష్ట స్త్రీలు-ఆధునిక దృక్పథాలు** - **డా. శ్రీమతి అద్దేపల్లి సుగుణ**

. **శ్రీమద్రామాయణ కల్పవృక్షం** - **డా. విశ్వనాథ సత్యనారాయణ**

. **రామాయణ విషవృక్షం** - **ముప్పాళ్ళ రంగనాయకమ్మ**

. **శ్రీమదాంధ్ర పద్మ పురాణం** - **పీసపాటి చిదంబరశాస్త్రి**

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 97-101
https://doi.org/10.5281/zenodo.20187050

"వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలు"

Dr.R.Aruna Devi.
Sanskrit faculty
ASD women's Degree College,kkd.

రామాయణం మరియు మహాభారతం భారతీయ సంస్కృతికి ప్రాణభూతాలైన మహత్తర ఇతిహాసాలు. ఇవి కేవలం పురాణ కథలుగా కాకుండా, హిందూ దేశ ప్రజల ఆలోచనా విధానానికి, నైతిక-ధార్మిక విలువలకు పునాదిగా నిలిచాయి. ఆర్యుల సనాతన జీవన విధానాన్ని, విజ్ఞానాన్ని, జీవన తత్వాన్ని సమగ్రంగా ప్రతిబింబించిన విజ్ఞాన సర్వస్వాలుగా ఇవి భావించబడతాయి. ఈ ఇతిహాసాలలో వ్యక్తమయ్యే జీవన ఆదర్శాలు మన వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

రామాయణం, మహాభారతాలలోని పాత్రలు మనకు జీవన పాఠాలను నేర్పిస్తాయి. రాముడు సత్యం, ధర్మం, త్యాగం వంటి విలువలతో ఆదర్శ పురుషుడిగా నిలుస్తాడు. కృష్ణుడు కర్తవ్యబోధను, సమయానుసారమైన నిర్ణయాలను ఎలా తీసుకోవాలో బోధిస్తాడు. భీష్ముడు తన ప్రతిజ్ఞకు కట్టుబడి జీవించిన విధానం, కర్ణుడు ఎదురైన అవమానాల మధ్య కూడా తన దానగుణాన్ని విడిచిపెట్టకపోవడం వంటి సందర్భాలు మనలో ఉన్నత వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఈ పాత్రల జీవితం మనకు ఎలా ఉండాలో సూచించే అద్దంలాంటిది.

వ్యక్తిత్వ వికాసానికి ప్రధానమైన అంశం ఒక ఉన్నత ఆదర్శాన్ని ఎంచుకోవడం. మనం ఎంచుకునే ఆదర్శం మన ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. మహనీయుల ఆదర్శాలను మనం మనస్ఫూర్తిగా స్వీకరించినప్పుడు, అవి మన గుండెల్లో నిండుగా స్థిరపడతాయి. గుండెల్లో నిండిన ఆలోచనలే మాటల రూపంలో బయటకు వస్తాయి; అదే విధంగా అవే మన చర్యలలో కూడా వ్యక్తమవుతాయి. ఈ ఆలోచనలే క్రమంగా మన వ్యక్తిత్వాన్ని మలుస్తాయి.

ఈ ఇతిహాసాలను కేవలం చదవడం మాత్రమే కాకుండా, వాటిని వినడం, ఆలోచించడం, చర్చించడం ద్వారా మనకు జీవన విలువలు బాగా అర్థమవుతాయి. కథల రూపంలో చెప్పబడిన నీతి విషయాలు మనకు సులభంగా హృదయంలో నిలిచిపోతాయి. అందుకే విద్యార్థులు, యువత ఈ ఇతిహాసాలను అధ్యయనం చేయడం అత్యంత అవసరం. వీటిలోని ఆదర్శాలను రోజువారీ జీవితంలో

ఆచరణలో పెట్టినప్పుడు, మన ప్రవర్తనలో స్థిరత్వం, ఆత్మనియంత్రణ, బాధ్యతాభావం పెరుగుతాయి.ఈ విధంగా ఒక గొప్ప ఆదర్శం మన నరనరాలలో నిండినప్పుడు, మన జీవితానికి ఒక దిశ లభిస్తుంది. మనం చేసే ప్రతి పని, చెప్పే ప్రతి మాట, ఆలోచించే ప్రతి భావన ఉన్నత స్థాయిని సంతరించుకుంటాయి.

వ్యక్తిత్వ వికాసం అనేది ఒక్కరోజులో సాధ్యమయ్యే ప్రక్రియ కాదు; అది నిరంతర సాధన. ఇతిహాసాలు ఈ సాధనకు శాశ్వత మార్గదర్శకాలుగా నిలుస్తాయి. వ్యక్తిత్వ వికాసం అనేది కేవలం బాహ్య విద్యా ప్రావీణ్యంతో సాధ్యమయ్యేది కాదు; అది మనస్సు, ఆలోచనలు, ప్రవర్తనల సమన్వయంతో ఏర్పడే అంతర్గత పరివర్తన. ఒక వ్యక్తి ఎలా ఆలోచిస్తాడో, ఎలా మాట్లాడతాడో, ఎలా ఆచరిస్తాడో అదే అతని వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అందుకే శాస్త్రాలు వ్యక్తిత్వ వికాసానికి ముందుగా మానసిక శుద్ధి అవసరమని బోధించాయి.

ఈ విషయాన్ని తైత్తిరీయ ఉపనిషత్ శిక్షావల్లి స్పష్టంగా ప్రతిపాదిస్తుంది. విద్యాభ్యాసం ముగిసిన తరువాత శిష్యునికి గురువు ఉపదేశించే సమావర్తన ఉపదేశంలో

“సత్యం వద । ధర్మం చర । స్వాధ్యాయాన్మా ప్రమదః”

అని చెప్పబడింది.

సత్యంగా మాట్లాడటం, ధర్మమార్గంలో నడవటం, స్వాధ్యాయాన్ని నిర్లక్ష్యం చేయకపోవడం–ఈ మూడు వ్యక్తిత్వ వికాసానికి మూల స్తంభాలుగా నిలుస్తాయి. సత్యం మాటల్లో ప్రతిఫలిస్తే, ధర్మం కార్యాచరణలో ప్రతిఫలిస్తుంది. ఈ రెండూ కలిసినప్పుడే వ్యక్తి వ్యక్తిత్వం పరిపక్వతను సంతరించుకుంటుంది.వ్యక్తిత్వ వికాసానికి మానసిక నియంత్రణ అత్యంత అవసరం. ఆలోచనలు శుద్ధిగా ఉన్నప్పుడే మాటలు వినయంతో ఉంటాయి, పనులు నిష్కల్మషంగా సాగుతాయి. ఉపనిషత్తులు బోధించిన శిక్షావల్లి ఆచరణాత్మక జీవన మార్గదర్శకంగా నిలుస్తుంది. వ్యక్తి తన జీవితంలో ఈ బోధనలను ఆచరణలో పెట్టినప్పుడే అతనిలో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం, సామాజిక స్పృహ వికసిస్తాయి.

ఈ వ్యక్తిత్వ వికాసానికి రామాయణం జీవంతమైన ఉదాహరణను అందిస్తుంది. శ్రీరాముడు తన జీవనమంతా సత్యం, ధర్మం అనే ఉపనిషత్తుల బోధనలను ఆచరణలో పెట్టి చూపించాడు. తండ్రి ఆజ్ఞను శిరసావహించి రాజ్యత్యాగం చేసిన సందర్భంలో అతని మాటలు, చర్యలు శిక్షావల్లి బోధనలకు ప్రతిరూపంగా నిలుస్తాయి. అందువల్లే శ్రీరాముడు కేవలం ఒక కథానాయకుడిగా కాక, అదర్శ వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచాడు.

వ్యక్తిత్వ వికాసం లేకుండా మేధస్సు మాత్రమే ఉంటే అది వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లదు. తైత్తిరీయ ఉపనిషత్ బోధించినట్లుగా, విద్య అనేది జీవన శుద్ధికి దోహదపడాలి. సత్యం, ధర్మం, నియమం, స్వాధ్యాయం కలిసినప్పుడే వ్యక్తి మాటల్లో వినయం, ప్రవర్తనలో స్థిరత్వం, నిర్ణయాల్లో ధైర్యం కనిపిస్తాయి. ఇవే సమాజం గౌరవించే వ్యక్తిత్వ లక్షణాలు.

అందువల్ల తైత్తిరీయ ఉపనిషత్ శిక్షావల్లి సూచించిన జీవన సూత్రాలు వ్యక్తిత్వ వికాసానికి శాశ్వత మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

సాహిత్యం ద్వారా వ్యక్తిత్వ వికాసం:

"హితేన సహితం సాహిత్యం" అని మహాకవి కాళిదాసు చెప్పినట్లుగా, సాహిత్యం యొక్క ప్రధాన లక్ష్యం వ్యక్తి మరియు సమాజ హితాన్ని సాధించడమే. అటువంటి హితకరమైన సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా మన ఆలోచనా విధానం మారి, సత్ప్రవర్తన అలవడుతుంది. ఈ సత్ప్రవర్తనే వ్యక్తిత్వ వికాసానికి మూలాధారంగా నిలుస్తుంది. .కావ్యాలు, శతకాలలో కవులు మంచి ప్రవర్తన వల్ల కలిగే మేలును, దుష్ప్రవర్తన వల్ల వచ్చే కీడును స్పష్టంగా వివరించారు. ఈ బోధనలు మనిషిలో ఆత్మనియంత్రణను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి ఇది ఎంతో అవసరం. ఎందుకంటే తన మాటల ద్వారా గానీ, చేతల ద్వారా గానీ ఇతరులను బాధపెట్టకుండా ఉండగలగడం ఒక పరిపక్వ వ్యక్తిత్వానికి గుర్తు.మనము ఇతరులకు మేలు చేయలేకపోయినా పరవాలేదు; కానీ స్వప్రయోజనాల కోసం తోటివారిని బాధపెట్టకుండా ఉండటం అత్యున్నత సత్ప్రవర్తన. ఈ భావన వ్యక్తిలో సహనం, వినయం, కరుణ

వంటి గుణాలను పెంచుతుంది. ఇవే వ్యక్తిత్వ వికాసంలో కీలకమైన లక్షణాలు. సాహిత్యం ఈ గుణాలను మన మనస్సులో స్థిరపరచి, మన ప్రవర్తనను సంస్కరిస్తుంది.

అందువల్ల హితకరమైన సాహిత్య పఠనం ద్వారా మనలో సత్ప్రవర్తన అలవడుతుంది; ఆ సత్ప్రవర్తన ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది. కవులు తమ రచనల ద్వారా మనకు కేవలం వినోదం కాదు, జీవన మార్గదర్శకాన్ని అందించారు. ఈ మార్గాన్ని అనుసరించినప్పుడే మన వ్యక్తిత్వం ఉన్నతంగా వికసించి, సమాజంలో గౌరవనీయులమవుతాము.

నేటి పోటీతో నిండిన సమాజంలో విద్యార్థులు చదువు, మార్కులు, ర్యాంకులపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. అయితే కేవలం విద్యా ప్రతిభతో మాత్రమే జీవన విజయం సాధ్యమయ్యేది కాదు. వ్యక్తిత్వ వికాసం లేకుండా చదువు పూర్తి ఫలితాన్ని ఇవ్వదు. ఈ సందర్భంలో భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన బోధన నేటి విద్యార్థులకు ఎంతో ప్రాసంగికంగా ఉంటుంది.
"క్లేశోఽధిక తరస్తేషాం అవ్యక్తాసక్త చేతసాం..." అనే శ్లోకంలో, రూపంలేని విషయాలపై మాత్రమే దృష్టి పెట్టడం కష్టమని, రూపంతో కనిపించే ఆదర్శాలను ఆశ్రయించడం సులభమని భగవాన్ స్పష్టం చేశాడు.

నేటి విద్యార్థులకు "మంచి విలువలు కలిగి ఉండాలి", "ఆదర్శంగా జీవించాలి" అని భావాల రూపంలో చెప్పడం చాలదు. ఈ మాటలు వారికి స్పష్టంగా అర్థం కావు. కానీ ఒక ఆదర్శ వ్యక్తిని చూపించి, అతని జీవితం ఎలా ఉందో వివరించినప్పుడు వారు త్వరగా ప్రభావితమవుతారు. రూపంతో కనిపించే ఆదర్శమే విద్యార్థుల ఆలోచనలను సులభంగా మార్చగలదు. ఇదే వ్యక్తిత్వ వికాసానికి సరైన మార్గం.

శ్రీరాముడు కష్టకాలంలో కూడా ధర్మాన్ని విడిచిపెట్టలేదు. శ్రీకృష్ణుడు కర్తవ్యబోధను ఆచరణలో చూపించాడు. ఈ మహనీయులు చెప్పిన మాటలకంటే, వారు జీవించిన విధానమే విద్యార్థులకు గొప్ప పాఠం. ఈ సాకార ఆదర్శాలను అనుసరించినప్పుడు విద్యార్థుల్లో సత్యనిష్ఠ, బాధ్యతాభావం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం

సరిపోదు. మహాపురుషుల జీవితం, వారి ఆచరణ, వారి విలువలు విద్యార్థుల ముందు ఆదర్శాలుగా నిలవాలి. వాటిని అనుసరించినప్పుడే విద్యార్థులు చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగగలరు. అదే నేటి విద్యార్థులకు అవసరమైన నిజమైన వ్యక్తిత్వ వికాసం..వీటిని అనుసరించినప్పుడు మన జీవితానికి దిశ లభిస్తుంది, మన వ్యక్తిత్వం పరిపక్వమవుతుంది, మరియు మనం సమాజానికి ఆదర్శంగా నిలవగలము. ఇదే నిజమైన వ్యక్తిత్వ వికాసం.

****

Reference books:

1.Ramayanam

2.Mahabharatam

3.Upanishad theytriyam

4.Samskruta vagmayam

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 102–104
https://doi.org/10.5281/zenodo.20187050

భక్తి సాహిత్యం- ఆత్మ వికాసం

డా. కె. సరళ.

శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల

విజయవాడ.

"భజ సేవాయా"- అనుదాతువు నుండి నిష్పన్నమైనది "భక్తి" అను శబ్దము. భగవానుని యందు నిరతిశయ ప్రీతియే భక్తి. భగవత్ప్రాప్తికై జన్మాంతర సుకృత పరిపాకం చేత లభించిన మానవ జన్మకు ఆవశ్యకమైనది భక్తి. భక్తి లేని జీవితము నిరర్థకము. భక్తియే ముక్తికి సాధనము. భక్తియే పరమపురుషార్థము. ప్రేమతో నిరంతరము భగవదనుశీలనము చేయుటయే భక్తి. తపోజ్ఞాన సమాధులచే పొందజాలని భగవానుని మనకు వశపరచునది భక్తి.

"భక్త్యామాభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వత:"-

"భక్త్యాత్వనన్యయా శక్య:" అని భగవద్గీతలో అనన్య భక్తియే భగవత్ప్రాప్తిని కల్గించునని ఉపదేశించిరి.

ఉపనిషత్తులలో, శ్రీమద్రామాయణ, భాగవతాదులలో పరమాత్మ కేవలం శ్రవణం చేతగాని, మననము చేతగాని, ధ్యానము చేతగాని, లభించువాడుగాడు, పరమాత్మ ఎవరిని వరించునో వారికే లభించును అని చెప్పబడినది. అట్లు పరమాత్మ చేత వరింపబడుటకు ఏమి కావలెను ? కర్మయా? కాదు. జ్ఞానమా? కాదు ఇంకేంటి? ఆ పరమాత్మను వదిలి నేనుండలేను, దానిని చేరియుండి వానికి సేవలు చేయుట తప్ప నాకు మరొకటి అక్కరలేదని వేరొక ప్రయోజనమును కాంక్షించని ప్రేమ కావలెను. అట్టి ప్రేమ కలవారిని పరమాత్మ వదలలేడు. వారికి పరమాత్మను తలంచుటయే ఆనందము. అలా తలంచుటకు వేరొక ప్రయోజనముండదు. దీనినే 'పరమభక్తి' 'పరమజ్ఞాని అనన్యభక్తి" అందురు. అట్టి భక్తికి అంగములు తొమ్మిదిగా పెద్దలు సెలవిచ్చిరి.

"శ్రవణం కీర్తనం (విష్ణోః) స్మరణం పాదసేవనం అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్" ఇందు ఒక్కొక్క భక్తి అంగమునకు ఒక్కొక్క రామాయణ పాత్రలను పరిశీలిద్దాం.

ధన్యో రామకథాశ్రుతానహనుమాన్, వాల్మీకదూ, కీర్తనే, సీతా సంస్మరణి, తద్దైన భరత శ్రీపాదసేవనే, పూజాయాం శబరీ, ప్రణామ కరతే లక్ష్మాధిపో, లక్ష్మణో రాషీ్క, సఖ్యకృతేరణ, స్తను పరిత్యాగే జటాయుర్నవ ॥ శ్రవణ భక్తుడు హనుమ - శ్రవణ భక్తుడు హనుమంతుడు, శ్రీరామచంద్రుడు, అవతారమును చాలించి వైకుంఠమునకు పయనించునపుడు హనుమంతుని రప్పించి తనతో వైకుంఠమునకు రమ్మని పిలవగా

"స్నేహామే పరమోరాజన్! త్వయి నిత్యం ప్రతిష్ఠతః" అని చెప్పాను.

ఈ శ్లోకమున "రాజన్" అను సంభోధనతో "రాజా ప్రకృతి రఞ్జానాత్" అను నటులు శ్రీరాముని మహారాజుగా భావించి అతని యందు తనకు స్నేహభావము కలదని తెలిపెను. "వీర" అను సంబోధనముతో గరుడ వాహనారూడుడగు నారాయణుడుగా భావించి అతనియందు భక్తి కలదని తెలిపాను. అతని భక్తి ఈ శ్రవణభక్తియే.

"మత్కరాః ప్రచలిష్యన్తియావల్లోకి హరీశ్వర!

తావద్రమస్వ సుప్రీతి మర్వాక్య మనుపాలయన్"

అంజనేయా! లోకమున వారథ ప్రచారములో నుండి వినిపించుచున్నంత వరకు ప్రసన్నుడవై నివసించుమని వరమునిచ్చెను. కావుననే "యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్రి కృతమస్తకాఞ్జలిం

భాష్పవారి పరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకం" అను శ్లోకమిప్పటికిని వినిపించుచున్నది.

కీర్తన భక్తుడు - వాల్మీకి మహర్షి:

నారదుల వారి ఉపదేశము వలన, బ్రహ్మ ఆజ్ఞనలన **24,000** శ్లోకాలలో శ్రీరామాయణ మహాకావ్యాన్ని రచించి, కుశలవులచే కంఠస్థం చేయించి, శ్రీరాముని అశ్వమేధయాగమున జగదేకసుందరులు, గాయక సార్వభౌములగు కుశలవులచే పాడించి లోకమున అంతటను యణమును వ్యాపించజేసిన మహర్షులు వాల్మీకి. ఈ కీర్తనమే వాల్మీకి భక్తికి ముఖ్య లంబనము.

స్మరణ భక్తురాలు - సీతమ్మ

సీతమ్మను విడిచి శ్రీరాముడు, శ్రీరాముడిన్ని విడిచి సీతమ్మయూ క్షణకాలం కూడా జీవించలేదు. వాల్మీకి మహర్షి వీరిరువురి పరస్పర భావనను ఒక ఘట్టమున చమత్కరించెను. ఇట్లొకరినొకరు విడిచి ఒక క్షణమైనను బ్రతుకథలని వారు పదిమాసములు వియోగముతో ఎట్లు జీవించిరి?

సీతాయాశ్చ మనస్తస్మిన్, తస్య దాస్యాం ప్రతిష్ఠితం।

తేనేయం సదధర్మాత్మా! ముహూర్తమపి జీవతః॥

ఇచట ఒక అందమైన భావం ధ్వనించుచున్నది. భగవద్గీత 15వ అధ్యాయములో భగవానుడు జీవుని తయుగాంతిని వర్ణించనూ.....

"శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత, మతీశ్వరః।

గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్ "

తత్వదారక జీవమును విడిచి పరమాత్మపారముగ మనించుట కదరములో ప్రవేశించుననుడు గాని, పద్యము నుండిపరిమళముగొనిపోవు నప్పుడు ఆ పరిమళమునకు ఆశ్రయములగు

అతిసూక్ష్ములగుటచే దుర్దర్భములగా పుష్పరేణువులను గూడ తీసికొని పోవుట, పంచజ్ఞానేంద్రియలను, మనస్సును గూడ తీసిపోవు చుండునని సెలవిచ్చెను.

"ఇంద్రియాణాం మనశ్చాస్మి" అనునటుల జ్ఞానేంద్రియములలో మనస్సీ ప్రధానము. మిగిలిన
ఇంద్రియములన్నియు దాని ననుసరించి వర్తించుచునే యుండును. శ్రీరాముని శరీరమునుండి జీవుడు లేచిపోవుటకు ఆయన మనస్కాయన శరీరములో లేదు గదా! అది సీతయందున్నది. అందుచే జీవుని ప్రయాణమాగిపోవుచున్నది. సీతమ్మ నుండి జీవుడు లేచిపోవలెనన్న ఆమె మనస్సు ఆమె శరీరములో లేదు గాదా! అందనే ఆమె జీవుని ప్రయాణమాగిపోవుచున్నది. ఈ కారణము వలననే ఇరువురూ జీవించియున్నారు. అందుచే సీతమ్మ నిరంతర స్మరణము గావించు చుండెనని ధ్వనించుచున్నది.

అలాగే పాదుకా భక్తుడు భరతుడు, పూజా భక్తురాలు- 8బరి, ప్రణామ భక్తుడు-విభీషణుడు, దాస్య భక్తుడు - లక్ష్మణుడు, సఖ్య భక్తుడు సుగ్రీవుడు, తను పరిత్యాగ భక్తుడు జటాయువు. ఇట్లు శ్రీమద్రామాయణమున నవవిధ భక్తులను గమనించ వచ్చును. ఇందు ఏ ఒక్కటి యున్నను ముక్తిని పొందుదుము. అనుటలో సందేహోము లేదు..

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 105–109
https://doi.org/10.5281/zenodo.20187050

నన్నయ పద్యాలు - వ్యక్తిత్వ వికాస సూత్రాలు

డా.ఎం.టి.జ్యోత్స్న,
తెలుగు ఉపన్యాసకులు,
ఎస్.వి.జి.ఎం.ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కళ్యాణ దుర్గం.

భారతావనికి ప్రపంచ పటంలోనే ఒక ప్రత్యేక స్థానం ఏర్పడటానికి కారణం భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు. వాటితో పాటు భారతీయులు కుటుంబ జీవనానికి ఇచ్చే ప్రాధాన్యత. ఈ కుటుంబ జీవనం, ఈ భారతీయత తరతరాలుగా మనకు మన పూర్వీకుల నుండి సంక్రమించినదే. కుటుంబ జీవనం బాల్యం నుండే వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తే, మనకు లభించిన మరొక వరం మన మహోత్కృష్టమైన ప్రాచీన గ్రంథాలు రామాయణం, భారతం, భాగవతం వంటి గ్రంథాలు. ఈ గ్రంథాలను రచించిన ప్రాచీన కవులు తాము నేర్చుకున్న జ్ఞానాన్ని, అనుభవ సారాన్ని మనకు సులభంగా అర్థమయ్యేలా గ్రంథాలలో అందించి మన జీవన గమనాన్ని నిర్దేశిస్తూ, మన వ్యక్తిత్వాలను తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించారు.

అట్టి ప్రాచీన కవులలలో ముందు వరసలో వుండే కవి ఆది కవి నన్నయ. ఆయన పద్యాలలో వెలయించిన సూక్తులు జగద్విఖ్యాతాలుగా ప్రసిద్ధికెక్కాయి. సూక్తి అనగా మంచి మాట.

నన్నయ రచనలో అమృత మధురమైన అర్థ సూక్తులు కలవు. నన్నయ సూక్తులకు ఒక ప్రత్యేకత ఉన్నది. కథలో ఒక నీతిని కానీ ధర్మమును కానీ బోధించవలసి వచ్చినప్పుడు నన్నయ దానిని ఒక ప్రత్యేక పద్యమున చెప్పుచున్నను, కథతో సంబంధించి ఉన్నను, దానిని ప్రత్యేకించి చూసినప్పుడు అది సర్వసామాన్యమైన సూక్తిగా అన్వయ యోగ్యతను కలిగి ఉండును. అందుకే నన్నయ పద్యాల్లో నానా రుచిరార్థ సూక్తి నిధిత్వం అన్నది ప్రధాన లక్షణంగా మనకు కనిపిస్తున్నది. నన్నయ సూక్తులు నీతి బోధకాలై, ప్రీతిదాయకాలై, బహుళార్థ భావితాలై వుంటాయి. అవి మానవులు పాటించవలసిన వాటిని, పాటించ కూడని వాటిని తెలియజేస్తాయి.

సత్య వాక్యంతో మొదలుకొని, పురుషార్థాల సాధన వరకూ, పాదుపు మార్గంతో మొదలుకొని, చుట్టూ వున్న ప్రపంచం పై అవగాహన వరకూ పాటించవలసిన విషయాలను, అదే విధంగా మద్య పానము మొదలుకొని, స్త్రీలపై వ్యామోహము వంటి పాటించ కూడని విషయాల వరకు నన్నయ పద్యాలలో మెండుగా మనకు గోచరిస్తాయి. అందుకే నన్నయ పద్యాలు వ్యక్తిత్వ వికాస సూత్రాలు.

సత్య వాక్యం విలువ :

నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత
వ్రత! యొక బావి మేలు, మటి బావులు నూటికంటె యొక్క స
త్ర్కతు వది మేలు, తత్ర్కతు శతంబున కంటె సుతుండు మేలు, త
త్సుతశతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడఁగన్

వాస్తవానికి ఈ పద్యం కథలో శకుంతల దుష్యంతునితో అతడు మరచి పోయిన గతాన్ని గుర్తు చేసుకోమని అబద్ధము ఆడరాదనీ, సత్య వాక్యానికి వున్న ప్రాధాన్యత వివరిస్తూ చెప్పే పద్యం. నూరు మంచి నీటి నుతుల కన్నా మంచి యజ్ఞం మేలు. నూరు యజ్ఞాల కన్నా ఒక కుమారుడు మేలు. నూర్గురు కుమారుల కన్నా ఒక సత్య వాక్యం మేలైనది. ప్రపంచంలో ఎన్నో విలువైన విషయాలున్నా సత్య వాక్యం సర్వోత్కృష్టం. దాని ఔన్నత్యం స్థిరీకరించడమే ఈ పద్యం పరమార్థం. మనిషిని నిలిపేది నీరు. పుణ్యాన్ని నిలిపేది యజ్ఞం. వంశాన్ని నిలిపేది కుమారుడు, లోకాన్ని నిలిపేది సత్యం.

పురుషార్థ సాధన:

ధర్మవిదుండవై ధర్మార్థకామంబు
లొండొంటి బాధింపకుండ నుచిత
కాలవిభక్తముల్ గా వీల సేవింతె

ధర్మాన్ని ఎరిగిన వాడివై, పురుషార్థాలైన ధర్మమూ,అర్థం,కామము,మోక్ష మార్గాలకు వీలుగా నీ సమయాన్ని విభజించుకొని సమయ పాలన పాటిస్తున్నావా? అని నారదుడు ధర్మ రాజును అడిగిన విధంగా పై పద్యంలో ఉన్నప్పటికీ ఈ ప్రశ్న నన్నయ ఈనాటి యువతను సూటిగా ప్రశ్నిస్తున్నాడు .

ఏదో ధర్మాన్ని పాటిస్తే అర్థం రాదు అనీ, అర్థం వెంటపడితే ధర్మాన్ని పాటించలేమని, కామం మోక్షానికి వ్యతిరేకమని, మోక్షం మరణించాక వచ్చేదని భ్రమసే మానవాళికి తగిన సమయ పాలనతో పురుషార్థ సాధన సాధ్యమేనని నన్నయ ఈ పద్యంలో వివరించారు. సార్వ కాలీనమైన సత్య బోధినిగా నన్నయ మహాభారతాన్ని రచించారు.

మానసిక ఆరోగ్యం :

సారమతిఁజేసి మానస

శారీరరుజావళులకు సతతంబుఁ బ్రతీ

కారములు సేయుచుండుదె

యారఁగ వృద్ధోపసేవ నౌషధసేవన్.

ఈనాటి సమాజంలో పిల్లలు మొదలు పెద్దల వరకూ అందరూ ఎదుర్కొంటున్న సమస్య మానసిక అనారోగ్యం. సరియైన ఆలోచనా విధానం లేకపోవడం. శారీరక అనారోగ్యానికి ఔషధం వుంది , కానీ మానసిక అనారోగ్యానికి మందు లేదు అని పెద్ద పెద్ద వైద్యులు సైతం సెలవిస్తున్నారు. కానీ మహాకవి నన్నయ ఆ కాలం లోనే మానసిక అనారోగ్యానికి మందు వృద్ధులకు సేవ చేయడం అనే పరిష్కార మార్గాన్ని సూచించారు. ఔషధం సేవిస్తే శారీరక అనారోగ్యానికి ఉపశమనం ఎలా లభిస్తుందో అదే విధంగా మంచి బుద్ధిని కలిగి వృద్ధులకు సేవ చేస్తే మనసుకు శాంతి లభిస్తుంది అని నన్నయ తెలియజేసారు. కవి కాలం కంటే ముందు ఆలోచిస్తాడు అన్నదానికి నిదర్శనం ఈ పద్యం.

ఆదాయం – పాదుపు :

ఆయంబునందు నాలవభాగమొండె మూఁ

డవభాగమొండె నం దర్ధమొండె

గాని మిక్కిలి సేయఁ గాదు వ్యయం బని

యవధరించితె బుద్ధి నవనినాథ !

ఆదాయం నందు నాలుగవ భాగం కానీ , లేదా మూడవ భాగం కానీ ఇంకా చెప్పాలంటే అర్ధ భాగమే కానీ అంతకు మిక్కిలి ఖర్చు చేయరాదు అని నన్నయ తెలియజేశారు. గొర్రె తోకంత జీతంతో విలాస వంతమైన జీవితం జీవించాలనే ఈనాటి యువతకు చెంపపెట్టు లాంటిది ఈపద్యం. ఆన్లైన్ అప్పుల తోనూ, ఈ.ఎం.ఐ లతోనూ సతమతమయ్యే ఈనాటి యువతకు, పాటిస్తే నన్నయ సూచించిన సూత్రం తారక మంత్రమవుతుంది. అదాయంలో అర్ధ భాగము మాత్రమే వినియోగించి మిగిలిన అర్ధ భాగాన్ని పాదుపు చేయమన్న నన్నయను మించిన అర్థ శాస్త్ర నిపుణుడు ఉంటాడా. మహా భారతాన్ని మించిన వ్యక్తిత్వ వికాసగ్రంథం ఉంటుందా ?

వార్త ప్రాధాన్యత :

వార్తయంద జగము వర్తిల్లుచున్నది

యదియు లేని నాఁడ యఖిల జనులు

నంధకారమగ్ను లగుదురు గావున

వార్త నిర్వహింప వలయుఁ బతికి.

వార్త ప్రాధాన్యతను గురించి నన్నయ రచించిన పద్యమిది. వాస్తవానికి ఇది రాజు నిర్వర్తించవలసిన కార్యం అని పద్యంలో ఉన్నప్పటికీ ప్రతి వ్యక్తీ తన చుట్టూ జరుగుచున్న విషయాల గురించి అవగాహన కలిగి వుండాలి. వార్త లేనినాడు ప్రజలందరూ పెను చీకటిలో కూరుకుపోయినట్లే. వార్త మీదనే ప్రపంచం నడుస్తున్నది. కావున ప్రజలందరూ జాగురూకులై వుండాలని నన్నయ ఆనాడే హెచ్చరించాడు.

సంతృప్తి :

మతిఁదలఁపఁగ సంసారం

బతి చంచల; మెండ మావులట్టుల సంప

త్ప్రతతు లతి క్షణికంబులు;

గతకాలము మేలు వచ్చు కాలముకంటెన్"

ఆలోచించి చూస్తే, ఈ సంసార జీవితం చాలా చంచలమైనది. సంపదలు ఎండమావుల వంటివి, నిజం కావు. ఎండమావి లాగా కనిపించి మాయమై పోతాయి. కాబట్టి లభించిన సంపదలు క్షణికమైనవి. లభించిన వాటితో మానవుడు సంతృప్తిని కలిగి ఉండవలెను. కానీ మనిషి లేనిపోని ఆడంబరాలకు పోయి వున్న మనశ్శాంతిని కూడా కోల్పోతున్నాడు. అందుకే నన్నయ కలిగిన దానితో తృప్తిగా జీవించమని బోధించాడు.

మద్య పానం చేసే కీడు :

మొదలి పెక్కు జన్మముల బుణ్యకర్మముల్

పరగ బెక్కుసేసి పడయబడిన

యట్టి ఎరుక జనుల కాక్షణ మాత్రాన

చేరుచు మద్య సేవ సేయనగునే

ఎన్నో జన్మల పుణ్యఫలం , ఎంతగానో శ్రమించి పొందిన జ్ఞానం క్షణ కాలంలోనే పోగొట్టే మద్యాన్ని మానవులు సేవించ వచ్చా అంటూ నన్నయ మద్యపానం ఎంత అపాయకరమైనదో తెలియజేస్తారు. మద్య పానం మనిషిని పశువును చేస్తుంది. ఆలోచనా శక్తిని కోల్పోయేలా చేస్తుంది. తాగిన మత్తులో తనను తాను మరచి, తన వాళ్లకే తాను శత్రువుగా, బరువుగా మనిషి మారతాడు. అందుకే ఎన్నో జన్మలుగా ఎన్నో పుణ్యకార్యాలు చేసి పొందిన ఫలం, శ్రమలకోర్చి పొందిన జ్ఞానం మద్యపానం వల్ల మనిషి కోల్పోతాడని అటువంటి మద్యాన్ని సేవించరాదనీ నన్నయ అంటారు.

స్త్రీ వ్యామోహం :

ఎంత శాంతులయ్యు నెంత జితేంద్రియు

లయ్యుఁ గదు వివిక్తమయిన చోట,

సతుల గోష్ఠిఁజిత్త చలనమొందుదు రెందుఁ

గాము శక్తి నోర్వఁగలరెజనులు".

పరాశరుడు మత్స్యగంధి సౌందర్యాన్ని చూసి మోహితుడైన సందర్భంలో నన్నయ తెలిపిన వ్యక్తిత్వ వికాస సూత్రమిది. ఎంతటి వారైనా స్త్రీ కంటబడినపుడు చిత్త చాంచల్యమును పొందుతాడు. కావున స్త్రీ విషయములో జాగ్రత్త వహించినపుడే అతను సాధించవలసిన కార్యమును సాధించగలడు. లేకపోతే కాముని చేతిలో చిక్కి చిత్తు చిత్తుగా ఓడిపోతారు అని నన్నయ స్త్రీ వ్యామోహం మంచిది కాదని తెలియజేశాడు.

మోసము,జూదము :

క్షత్ర నీతి క్రమంబులు గావు సూవె

నికృతియును జూదమును

ధర్మనిత్యులైనవారికీ రెండు వర్జింపవలయు నెందు

బాపవృత్తంబు జూదంబు పార్థివులకు.

మోసము, జూదము క్షత్రియ ధర్మానికి తగినవి కావు. ఎప్పుడూ ధర్మాన్ని ఆచరించే వాళ్ళు ఈ రెండింటిని వదలి వేయాలి అని ధర్మరాజు దుర్యోధనుడితో చెప్పినట్లు ఈపద్యంలో వున్నా మోసము, జూదము ఎవరికైనా నాశనాన్నే కలగజేస్తాయి కావున వీటిని పరిత్యజించాలి అని నన్నయ ఉపదేశించారు.

ఈ విధంగా నన్నయ పద్యాలలోని సార్వ కాలీనమైన వ్యక్తిత్వ వికాస సూత్రాలను అందిపుచ్చుకొని సరైన నడవడికను అలవరచుకొని ప్రపంచ పటంలో భారతభూమికి వున్న ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా యువత తమ జీవన నైపుణ్యాలను పెంపొందించుకుంటారని ఆశిద్దాం.

******సర్వేజనా సుఖినోభవంతు******

ఆధార గ్రంథాలు:

1. కవిత్రయ విరచిత శ్రీ మదాంధ్ర మహా భారతము, 2005, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2. ప్రా.వెలమల సిమ్మన్న, తెలుగు సాహిత్య చరిత్ర,2012, దళిత సాహిత్య పీఠం, విశాఖ పట్నం.
3. ఆచార్య జి.నాగయ్య,తెలు సాహిత్య సమీక్ష, మొదటి సంపుటము,1983, నవ్య పరిశోధక ప్రచురణలు,తిరుపతి.
4. అంతర్జాల వ్యాసములు.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 110–121
https://doi.org/10.5281/zenodo.20187050

జాతకమాల – ఉత్తమ గుణాలు

డా.ఎం.సమత,
సహ ఆచార్యులు,
కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి),
హనుమకొండ.

వ్యాస సంగ్రహం

ఆర్యశూరుడు సంస్కృతంలో రచించిన జాతకమాల కథలను శ్రీ బోధ చైతన్య తెలుగులోకి అనువదించారు. భారతీయ బౌద్ధ సాహిత్యంలో జాతకకథలకు విశిష్టమైన స్థానం ఉంది. జాతక కథలు బుద్ధుని పూర్వ జన్మల గురించిన జానపద కథల సమాహారం.బుద్ధుడు గతజన్మల్లో అనుసరించిన ధర్మమార్గం, కరుణ, త్యాగం, సత్యం వంటి గుణాలను కథారూపంలో వివరించేవే జాతకకథలు. ఈ కథలు మానవులు పాటించవలసిన ధర్మాలు, నీతి నిజాయితీలు,త్యాగం,నైతిక విలువలలాంటి ఉత్తమ గుణాలను గురించి తెలియజేస్తాయి.ఈ సంప్రదాయాన్ని ఆధునిక తెలుగు సాహిత్యంలో సృజనాత్మకంగా పునర్నిర్మించిన రచయిత బోధ చైతన్య. ఆయన రచించిన "జాతకమాల" సమకాలీన సమాజానికి నైతిక విలువలు, మానవీయ స్పృహ, సామాజిక చైతన్యాన్ని అందించే విశిష్ట రచనగా నిలుస్తుంది .ఈ కథలన్ని పాళీ భాషలో లభ్యమయ్యాయి. తరువాత అనేక భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయి. బుద్ధుడు తన పూర్వజన్మల్లో వివిధ జాతులకు చెందిన మానవుడిగా, జంతువుగా,పక్షులుగా జన్మిస్తారు. ఈ జాతక మాల లో 34 కథలున్నాయి.కథా నిర్మాణాన్ని పరిశీలిస్తే జాతకమాలలోని ప్రతి కథ స్వతంత్రంగా ఉంటుంది.ఈ కథలన్నింటిలో అంతర్గతంగా ఒకే ధర్మసూత్రంతో అనుసంధానమై ఉంది.భాషసరళంగా అందరికి అర్థమయ్యే విధంగా ఉంది. పశువులు, పక్షులు, రాజులు, సామాన్య ప్రజలు పాత్రలుగా కనిపించినా, వాటి ద్వారా మానవ స్వభావమే ముఖ్యం.నేటి ఆధునిక సమాజం లో నైతిక విలువలు పతనమై, మానవతా విలువలు నశించాయి.అందుకే ఈ జాతకమాల కథల ఆవశ్యకత ఎంతో ఉంది.ఈ కథల ద్వారా ఉత్తమ గుణాలు అలవడితే వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది.

కీలక పదాలు : జాతకమాల, బుద్ధుడి గత జన్మ కథలు,కరుణ,త్యాగం,నైతిక విలువలు,ఉత్తమ గుణాలు.

ఉపోద్ఘాతం :జాతకమంటే జన్మ అనే అర్థం .బుద్ధుడి గతజన్మలోని గుణాలు త్యాగం,దాన గుణం,ధర్మ మార్గం,సత్యం కథారూపంలో జాతక కథలు వివరిస్తాయి.బోధచైతన్య 1998 లో ఈ జాతకమాల గ్రంథాన్ని ప్రచురించారు.బుద్ధుడి బోధిసత్వుడిగా ఉన్న పూర్వజన్మలలో అనుసరించిన ధర్మాచరణను కథలుగా చెప్పడమే జాతక సంప్రదాయం.ఈ గ్రంథం నేటి సమాజానికి అవసరమైన నైతిక మార్గాన్ని బోధిస్తుంది.ఉత్తమ గుణాల వల్ల వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది.

రచయిత పరిచయం:

బౌద్ధ సాహితీవేత్త శ్రీ బోధ చైతన్య తమిళనాడులోని పాన్నేరి సమీప గ్రామం వేలూరులో 1946 లో జన్మించారు.చెన్నై విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగులో ఉత్తీర్ణులయ్యారు.11 సంవత్సరాలు రామకృష్ణ మఠములో ఆశ్రమవాసిగా ఉంటూ రామకృష్ణ ప్రభకు పనిచేశారు.8 సంవత్సరాలు చిత్తూరు జిల్లాలోని వ్యాసాశ్రమంలో,శుక్ర బ్రహ్మాశ్రమంలో వేదంతాచార్యులుగా పనిచేశారు.తర్వాత బౌద్ధ ధర్మాన్ని అనుసరిస్తూ బౌద్ధ సాహిత్యాన్ని తెలుగులో అనువదించారు.26,డిసెంబర్,2020 లో మహాపరినిర్వాణం చెందారు.జాతకమాల కథలను తెలుగులో అనువదించారు.

విషయం :

సమాజంలో రకరకాల మనుష్యులుంటారు.ఒక్కొక్కరి వ్యక్తిత్వం ఒక్కొక్కలా ఉంటుంది. కొందరు సంస్కారవంతులుగా ఉంటారు.కారణం వారు పెరిగిన వాతావరణం,కుటుంబ వాతావరణం,ఉపాధ్యాయుల ప్రభావం ఉంటుంది.వ్యక్తిత్వ వికాసానికి గురువులు .మంచి పుస్తకాలు,మంచి మాటలు ఉపకరిస్తాయి.ప్రతి మనిషికి మానవీయ విలువలుండాలి.కేవలం మనుష్యులకే కాదు జంతువులు,పక్షులు,జలచరాలుగా జన్మించిన బోధిసత్వుడు ప్రతి జన్మలో ఉత్తమ గుణాలను కలిగిఉన్నాడని ఈ కథలు నిరూపిస్తున్నాయి.ఈ జాతకమాలలో 34 కథలున్నాయి."జాతకమంటే జన్మమని అర్థం.మనిషి సంబుద్ధుడు కావాలంటే ఒక జన్మ సరిపోదు.చాలా జన్మలు పడతాయి.547 జన్మలకు బుద్ధుడయ్యాడు.సంబుద్ధి కలగడానికి పూర్వం తథాగతుడని,బోధిసత్వుడని పిలిచేవారు.బోధి అంటే బుద్ధత్వమని,సత్వ శబ్దం సంబుద్ధికై ప్రయత్నించేవాడని అర్థం."-స్వామి శివశంకర శాస్త్రి .

బోధిసత్వుడు గతజన్మలలో మనిషిగా,జంతువుగా,పక్షులుగా,జలచరాలుగా,ఇంద్రుడిగా,బ్రహ్మలోక వాసిగా ఈ కథలలో జన్మమెత్తాడు.ప్రతి కథలోనూ సత్యం,ధర్మం,నీతినిజాయితీ,త్యాగం,నైతిక విలువలు లాంటి ఉత్తమ గుణాలను వదలలేదు.

జాతకమాల కథలను 5 భాగాలుగా విభజించడమైనది.

1.మానవ రూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు.

2. జంతురూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు

3.పక్షుల రూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు

4.జలచరాల రూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు

5.దేవతల రూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు

1.మానవ రూపంలో బోధిసత్వుడి ఉత్తమ గుణాలు.

1.వ్యాఘ్రీ జాతకమ్ : త్యాగ గుణం ,మేధా సంపద,జ్ఞాన వాంఛ,సోమరితనం లేకపోవడం ఈ జన్మలో ప్రత్యేక గుణాలు.

ఈ కథలో బోధిసత్వుడి పేరు లేదు.సహజమైన మేధస్సుతో త్వరగానే ఆచార్య పదవికి అర్హుడయ్యారు.పూర్వజన్మ సుకృతం వల్ల అతడి మనస్సు నిర్వాణ ధర్మాల వైపు వెళ్ళింది.ఒంటరిగా ఉండడానికి ఇష్ట పడేవాడు.అందుకోసం ఒక వన ప్రదేశానికి వెళ్ళిపోయాడు.

ఇతడిలో చతుస్సంగ్రహాలు దానం,ప్రియవాదిత్వం,అర్థ విద్య,సమానార్థతలుండటం వలన అతని దగ్గర ఉంటే నిర్వాణానికి దగ్గర కావచ్చని అతడిని వెతుకుతూ వెళ్ళి శిష్యులుగా మారేవారు.వారికి శీల,సమాధి,ప్రజ్ఞల్లో ప్రతిష్ఠితులను చేసేవాడు.

ఒకరోజు తన శిష్యుడు అజితుడితో కలిసి కొండ పై ప్రాంతానికి వెళ్ళాడు.అక్కడి నుండి కిందికి చూస్తే ఒక పులి ప్రసవించి కదలక పడి ఉంది.ఆకలి బాధతో తన పిల్లలను తానే తినాలనే దుర్మార్గపు ఆలోచనలో ఉంది.అమాయకమైన పిల్లలు పాల కోసం తల్లి వైపు వెకుతున్నాయి.ఈ దృశ్యాన్ని బోధిసత్వుడు చూశాడు.పులి బారి నుండి పిల్లలను కాపాడమని శిష్యుడిని పంపాడు.తర్వాత అతడికేమనిపించిందంటే తల్లి ఆకలికి తన దేహాన్ని ఇస్తే తన జన్మ సఫలమవుతుందని భావించాడు.అంతే కొండ పై నుండి దూకి పులి ముందు పడ్డాడు.అతడి దేహాన్ని చూసిన పులి అతని వైపు మెల్లగా కదిలింది.పులి క్రూర జంతువు.పులి ఎదురైతే మనిషి తనను తాను రక్షించుకోవాలనుకుంటాడు.పులిని చంపడానికి కూడా వెనుకాడడు.అలాంటిది పులి ఆకలిని తీర్చడానికి,పులి కూనలను రక్షించడానికి తన దేహాన్ని త్యాగం చేసిన మహనీయుడు.సాటి మనుష్యుల పట్ల జాలి దయ, చూపించడానికి వెనుకాడే మనుష్యులున్న ఈ లోకంలో జంతువు కోసం ఆత్మత్యాగమనే గొప్ప లక్షణం బోధిసత్వుడిలో కలదు.

ప్రత్యేకత : యశోభిలాష లేదు,స్వర్గ వాంఛ లేదు,చీకటిని పోగొట్టడం,వెలుగును నింపడం,

2.శిబి జాతకమ్ :దాన గుణం :ధర్మార్థ,కామానికి సంబంధించిన పరస్పర విరుద్ధ గుణాలు సమన్వయము చెంది ఉండడం.

ధర్మార్థ,కామానికి సంబంధించిన పరస్పర విరుద్ధ గుణాలు ఒకరినే ఆశ్రయించి ఉండటం అరుదు.ఇవన్నీ శిబిలో కలిసివుండేవి.

ఈకథలో దానం గురించి చెప్పిన మాటలు అక్షరసత్యాలు.అక్రమమార్గంలో ధనం సంపాదిస్తే ఆ సంపద అవహేళనకు గురవుతుంది.మూర్ఖుల చేతిలో ఉంటే అపాయాన్ని కలిగిస్తుంది.ఆధ్యాత్మ బలం లేకుంటే ఆ సంపద మత్తును కలిగిస్తుంది.అక్రమమార్గంలో సంపాదన అంటేనే నైతిక విలువలు వదిలేసి సంపాదించటం.అక్రమార్జితులకు సమాజంలో

డబ్బున్నవారిగా గుర్తింపు ఉండవచ్చు కాని గౌరవం ఉండదు.

ఈ కథలో శిబి బోధిసత్వుడికి దానం తీసుకున్నవారి ముఖంలో కనిపించే ఆనందమంటే ఇష్టం.ఎన్ని దానాలు చేసినా అవన్నీ చిన్నవిగా అనిపించేవి. ఇంతకు మించి చేయాలనుకునేవాడు.ఈయన దానగుణానికి దానశీలత చలించిపోయింది.ఇంద్రుడు పరీక్షించడానికి ఇంద్రుడు ముసలివాడిలా వచ్చాడు.తనకు కళ్ళు కనిపించటం లేదని ఒక కన్ను దానమివ్వమన్నాడు.ఇలాంటి దానం కోసమే ఎదురు చేస్తున్న శిబి ఒక కన్ను కాదు రెండు కళ్లిస్తానన్నాడు.పరివారం అడ్డుకున్నా,దాని బదులు వేరేది ఇవ్వమన్నా అది పాపం అవుతుంది నేను చేసేది కీర్తి కోసం,మోక్షం కోసం కాదు.సమస్త జనులను తరింపజేసే బోధి సంపాదన కోసం అని దానమిచ్చాడు.ఇంద్రుడు వెంటనే కళ్ళు ఇవ్వలేదు.కొంత సమయం వేచి ఉండాలనుకున్నాడు.రాజు కంటి గాయాలు మానుతున్నాయి కాని దానం తీసుకున్నవారి ముఖంలో ఆనందం చూడలేకపోతున్నాడుకావున మరణం ఇమ్మని ప్రార్థించాడు.ఇంద్రుడు శిబి వద్దకు వచ్చి యాచకుల వల్లనే నీకు ఈ పరిస్థితి వచ్చింది కదా!యాచకులపై నీ అభిప్రాయమేమిటని అడిగాడు.నా బాధ యాచకుల ముఖంలో ఆనందం చూడలేకపోతున్నాననే తప్ప వారి వాళ్ళ ఇలా అయ్యానని భావించటం లేదు.యాచకుల ఆశీర్వాదాలు ఇంతకు పూర్వం ఎలా ఆనందాన్ని ఇచ్చాయో అలానే వినిపిస్తున్నాయి అనడానికి నా కన్ను తిరిగి వస్తుంది అని అనగానే ఒక కన్ను వచ్చించి.ఒక కన్ను అడిగినవాడికి రెండు కళ్ళు ఇచ్చిన నాకు రెండో కన్ను వస్తుంది అనగానే రెండో కన్ను వచ్చింది.ఇచ్చిన దానం గురించి బాధ పడకూడదు.చేసిన దానాన్ని మరిచిపోవాలి.తీసుకున్నవాళ్లు మరచిపోకూడదు.దానగుణాన్ని మించినది లేదు.సత్యవాదుల వాక్కుకు శక్తి ఉంటుంది.అందుకే శిబి మాటల వల్ల పోయిన కళ్ళు వచాయి.

3. కల్మాషపిండీ జాతకమ్:ఉత్సాహ శక్తి,జ్ఞాన శక్తి,ప్రభు శక్తి,సద్గుణ సంపత్తి కలిగిన రాజుగా బోధిసత్వుడు జన్మించాడు.రాజు ఎప్పుడూ, ఏ సమావేశంలోనైనా దానప్రసక్తి అనగా దానం గురించి పాత్రుడి గురించి తప్పక మాట్లాడేవాడు. అందరికి ఈ విషయం లేనిదే ఎందుకు మాట్లాడటం లేదని అనిపించినా అడిగే ధైర్యం చేయలేదు.ఒకరోజు రాణి అడిగింది.అప్పుడు రాజు ఒక శ్రమనుడి వాళ్ళ చిత్తసంస్కారం,ధ్యానం చేసే పద్ధతి తెలిసిందని,ధ్యానం వల్ల నాకు పూర్వ జన్మ సంస్కారం కలిగిందని చెప్పాడు.గత జన్మలో తాను పేదవాడిగా జన్మించానని.ఒకరోజు తనకు కలిగిన దాన్ని తినడానికి కూర్చున్నప్పుడు ఒక పేదవాడు ఆకలితో దానమడిగాడు.తనకోసమని ఉంచుకున్న ఉలవగంజిని అతడికి ఇవ్వటం వల్లఈ జన్మ లో రాజుగా జన్మించానని తెలిపాడు.అందుకే ఎంత చిన్న దానమైనా దాని ఫలితం పెద్దదని తెలిపాడు.అలాగే ఎవరు పాత్రులో వారికి మాత్రమే దానం ఇవ్వాలి.సోమరికి,దుర్వసనాలు ఉన్నవాడికి దానం చేస్తే అది నిరుపయోగమవుతుంది.అర్హులకు చేసిన చిన్న పరిచర్య అయినా పుణ్యఫలితాన్ని ఇస్తుంది.దానం చేసే ముందు పాత్రుడు అవునో కాదో చూడాలి.సాధారణ విషయమేమిటంటే విలువైన కానుకలు ధనవంతులకే ఇస్తారు.పేదవాడికి వాడి స్థాయిని చూసి ఇస్తారు తప్ప ఎవరికీ అవసరమో వారికి ఇవ్వరు.ఇది లోక సహజం.

4.శ్రేష్టి జాతకమ్: ఈ పేరుతో రెండు కథలున్నాయి.మొదటి కథలో శ్రేష్టి సంపన్నుడు,విద్యావంతుడు,వివిధ కళాకుశలుడు,సమభావం కలిగినవాడు.ఆధ్యాతిక జ్ఞానం లేకపోతే ప్రాపంచిక విషయాల పట్ల ఆసక్తి కలిగిఉంటాడు.ఇలాంటి లక్షణాలుశ్రేష్టిలో లేవు.దానశీలత కలిగినవాడు. అందరిని సమానంగా చూసేవాడు.ఒక బుద్ధుడుభిక్ష అడిగాడు.శ్రేష్టి భార్య భిక్ష తీసుకోస్తున్నప్పుడు ఇంద్రుడు భయంకర నరకాన్ని సృష్టించాడు.భార్య భయపడగా శ్రేష్టి భిక్ష తీసుకొచ్చాడు.నరకాన్ని చూసి భయపడలేదు.ఇంద్రుడు ఈ నరకం నుండి నేను రక్షిస్తాను.దానం మానుకోమన్నాడు.రోగం ముదిరిన తర్వాత వైద్యం చేస్తానంటున్నావు.మీరు మందు ముందే ఇచ్చి ఉంటే బాగుండేది.ఇప్పుడు దానాన్ని ఆపలేను.నేను సౌఖ్యం కోసం చేయడం లేదు.లోకహితం కోసం చేస్తున్నానని తెలిపాడు.దానం ఇవ్వాలని నిర్ణయించుకుంటే ఎలాంటి వాటికి భయపడకూడదు.ప్రాపంచిక విషయాలపై ఎవరు ఎంత భయపెట్టినా ,దృష్టి మళ్ళించాలని ప్రయత్నించినా బోధిసత్వుడిలో మార్పు రాదు.దానానికి వెనుకాడడు.

మరొక శ్రేష్టి జాతకమ్ :బోధిసత్వుడు వైశ్య కుటుంబంలో జన్మించాడు.యవ్వనంలోనే రాజుగారి కోశాధికారిగా నియమింపబడ్డాడు.ఒకసారి భార్య తల్లి కూతురిని చూడడానికి వచ్చి నిన్ను భర్త ఎలా చూసుకుంటున్నాడు అని అడుగగా ఆమె నా భర్త చాలా మంచివాడు.పరివ్రాజకులలో కూడా ఈయన లాంటి వారు లేరని చిన్నగా చెప్పింది.అది సరిగా వినపడని తల్లి పరివ్రాజకుడయ్యాడా అని ఏడవటం మొదలు పెట్టింది.తల్లి తన భర్త పరివ్రాజకుడయ్యాడని చెప్పడానికే వచ్చిందని తాను కూడా

ఏడ్వటం మొదలుపెట్టింది.ఇది విన్న చుట్టుపక్కల వారంతా వచ్చారు.రాజభవనం నుండి వస్తున్న శ్రేష్టికి తెలిసి ఇంతమంది నేను సన్యసించాననుకొని అదే సత్యమనుకొని వచ్చారు.వారికి నా మీద ఎంత గొప్పభావం.వారి మనసులలో పరివ్రాజకుడిగా భావిస్తున్నప్పుడు నేను ఇంటికి వెళ్ళటం తగదు.అని రాజు అనుమతి పొందాలని అడుగగా రాజు అనేక విధాలుగా నచ్చచెప్పాడు.అయినా వినకుండా సన్యసించాడు.ఇతరుల మనసులో తనపట్ల కలిగిన భావానికే కట్టుబడే గుణం,లోకహితం ముఖ్యమనుకునే తత్వం అతనిది.పరివ్రాజకుడు కావాలనే కోరిక ఏ మూలనో ఉన్నా ఫలితం ఇలానే ఉంటుంది.తల్లి గట్టిగా చెప్పమని అడిగితే కూతురు చెప్పెదేమో.కాని ఎలా జరగాలని ఉందో అలానే జరుగుతుంది.

5.మైత్రీబల జాతకమ్: ఈ జన్మలో బోధిసత్వుడికి కోపం అనేది లేదు.ఎప్పుడూ ధర్మప్రవర్తన కలిగిఉండేవాడు. ఇంద్రునిచే బహిష్కరించబడిన యక్షులు ఈయన రాజ్యానికి వచ్చారు.ప్రజల సంతోషంగా ఉండటం చూశారు.వీరి సంతోషానికి కారణమెవరని ఒక గోపాలకుడిని అడిగితే తమ రాజు వల్లనే ఎలాంటి కష్టాలు లేకుండా ఉన్నామని చెప్పగా .ఆ రాజు వద్దకు వెళ్ళారు.వీరిని చూడగానే అతిథులొచ్చారని సంతోషంగా ఆహ్వానించి వారికి కావలసిన అనేక పదార్థాలను ఏర్పాటు చేయగా అవి నచ్చని వారు పిశాచులుగామారి నరమాంసం,రక్తం కావాలని కోరారు.వారిని చూడగానే వారికి ఏమి కావాలో అర్థమైంది.హింస ఇష్టం లేదు.ఇతరులను హింసించటం పాపం కాబట్టి తన శరీరాన్ని ఇవ్వడానికి సిద్ధపడ్డాడు.తన శరీర భాగాలను ఆహారంగా అందించడానికి వైద్యులను పిలిపించాడు.వారంతా ఎంత నచ్చచెప్పినా వినకుండా శరీరాన్ని బాధించటం చూసి యక్షులే మారిపోయారు. వారికి ఈ విధంగా ధర్మబోధ చేశాడు.హింసాప్రవృత్తిని విషంలా వదిలివేయాలి,పరద్రవ్యాన్ని విడిచిపెట్టాలి.లైంగిక దురాచారాలకు దూరంగా ఉండాలి.అసత్య భాషణం. కలహమాడరాదు. గర్వంతో మాట్లాడకూడదు.సజ్జనులుగా ఉండటం చాలా కష్టమైన పని.హింస మంచిది కాదు.ఇతరుల ధనాన్ని ఆశించటం దాన్ని కాపాడుకునే క్రమంలో దానివల్ల కలిగే అనర్థాలు.అధికారం.ధనగర్వం ఉండకూడదు.

6.విశ్వంతర జాతకమ్:ఈ జన్మలో బోధిసత్వుడు ఉపశమన శోభితుడు,బలశాలి అయినా శాంత స్వభావం కలవాడు. సంజయుడు శిబి గణతంత్రానికి రాజు.అతడి కుమారుడు విశ్వంతరుడు.అతడికి ఇతరుల కష్టాలు చూస్తే అసహనం.రోజూ తన పట్టపుటేనుగుపై తాను కట్టిన సత్రాలు,వాటిలో ఏర్పాట్లు చూసేవాడు.అతడి హస్తి చాలా ప్రసిద్ధి చెందినది.ఈ హస్తి పై కన్ను వేసిన పక్క రాజు అతడికి ఎదురుగా వచ్చి హస్తిని దానమడిగాడు.వెంటనే ఇచ్చేశాడు.అందరూ సంజయుడి వద్దకు వెళ్ళి విశ్వంతరుడి గురించి చెప్పారు.అతడికి దేశబహిష్కరణ విధించమన్నారు.విశ్వంతరుడు దేశం వదిలి వెళుతుంటే అతడి భార్యాపిల్లలు కూడా వెంట వెళ్ళారు.అతడిలో దానగుణం ఎంత ఉందంటే చివరకు కన్నబిడ్డలను,భార్యను కూడా దానం చేసేంతగా ఉంది.పిల్లలు తల్లిదండ్రులనుండి వేరవుతున్నప్పుడు బాధ పడ్డారు.కాని భార్య కూడా అతడు చేసే దానాలకు సంతోషించటం విశేషం.బోధిసత్వుడని పరీక్షించడానికి ప్రతిసారి ఇంద్రుడు వస్తుంటాడు.

7.యజ్ఞ జాతకమ్ :బోధిసత్వుడు దేశాధిపతిగా ఉండేవాడు.ప్రజాహితమే లక్ష్యం.తనను చూసి ప్రజలు నేర్చుకుంటారు కాబట్టి నేను ఆదర్శంగా ఉండాలి అని తన ప్రవర్తనలో ఏ లోపంలేకుండా ఉండేవాడు.అలాంటి రాజు పరిపాలనలో ప్రకృతి వైపరీత్యాలు కలిగి అనావృష్టి వచ్చింది.పురోహితులు యజ్ఞం చేయవలసినదిగా కోరారు.యజ్ఞంలో నోరులేని జీవాల బలి అంటే రాజుకిష్టం లేదు.పశుహింసకు.ధర్మానికి సంబంధం ఏమిటి ? పశువులను హింసిస్తే దేవతలు సంతోషపడటం ఏమిటి ? స్వర్గసుఖాలు కావాలనుకునే వాళ్ళే బలిపశువులు కావచ్చు కదా! అనుకొని పురోహితులు మాట వింటున్నట్లే చిన్న సవరణ అన్నాడు ఒకటి కాదు వేయి నరమేధ యాగాలు చేస్తాను.బలి పురుషులను సమీకరిస్తానన్నాడు.రాజ్యంలో ప్రముఖుల అందరిని పిలిచి సహస్రనరమేధ యాగం గురించి చెప్పాడు.నా గూఢచారులను దేశమంతా పంపుతాను. సంఘవిద్రోహులు, దుశ్శీలురు, పరమస్వార్థపరులు, వంచకులు, దేశద్రోహులు అయిన వారిని కనిపెట్టి నరమేధానికి బలిపశువులుగా చేయమన్నాను. మంచి వారెవ్వరు బలి పశువులు కావడం ఇష్టం లేదు. ఈవిషయం దండోరా వేయండి అని అన్నాను అనగా ప్రముఖులు మీరేది చెప్పితే అదే మాకుఇష్టం అన్నారు.చెడ్డవారిని బలి ఇస్తారని తెలిసిన వారంతా తమ ప్రవర్తనన మార్చుకొని మంచివారుగా మారిపోయారు. ప్రజలలో మార్పు, కాలంలో కూడా మార్పు తెచ్చింది.ఋతువులు యథా ప్రకారం పని చేశాయ.కరువు తొలగిపోయింది.కట్టె విరగకూడదు పాము

చావకూడదు.హింస జరగకూడదు.ప్రజలలో మార్పు రావాలి.ప్రజలను భయపెట్టేదిగా ఉండాలి.యజ్ఞాలు యాగాలలో జరిగే హింస వల్ల ప్రాణహాని జరుగుతుంది.అందుకే రాజు బాగా ఆలోచించుకొని ప్రజలే తమ ప్రవర్తన మార్చుకునే విధంగా ఉండడం కోసం రాజు అలా చాటింపు వేయించారు.ప్రాణభయంతో ప్రజలు తమలోని చెడు గుణాలకు స్వస్తి చెప్పారు.మంచివారిగా మారిపోయారు.ఎప్పుడైతే ప్రకృతికి హాని జరగదో సమతుల్యం ఏర్పడి వర్షాలు కురిసి అనావృష్టి తొలగిపోయింది.రాజు అనుకున్నది జరిగింది.

8.బ్రాహ్మణ జాతకమ్: ఈ జాతకంలో బోధిసత్వునికి గ్రహణశక్తి. ధారణ శక్తి.గురుభక్తి. శమ సంపత్తి ఉన్నాయి. ఇతడిలోని గొప్పదనం ఏమిటంటే ద్వేషించేవాళ్లను కూడా తన వైపు తిప్పుకోగల శక్తి ఉంది. గురువు తన శిష్యులను పరీక్షిద్దామని తాను పేదరికంలో బతకలేకపోతున్నానని ఈ దారిద్ర్యమును పోగొట్టండి. అనిచెప్పగా శిష్యులంతా ఆహార అన్వేషణకు వెళ్లారు. ఆహారం వల్ల తన దారిద్రం పోదని ధనం కావాలని కోరాడు. ఆ శక్తి తమకు లేదని శిష్యులుఉపాయము చెప్పమనగా అపద్ధర్మంగా స్తేయాన్ని ధర్మశాస్త్రాలు బ్రాహ్మణులకుఅనుమతించాయి. కాబట్టి ఎవరికి తెలియకుండా ఆ పని చేయండి. అని చెప్పగా అందరూ తలూపారు. కాని బోధిసత్వుడు తలూపలేదు.గురువు కారణమడగగా మీరు రహస్యంగా చేయమన్నారు. కానీ ఈ లోకంలో రహస్యమైన కర్మ అంటూ ఏమీ ఉండదు. ఎవరూ లేని ప్రదేశం లేదు. ఎలా చేయగలనని అన్నాడు గురువు సంతోషంతో ఆలింగనం చేసుకున్నాడు.గురువు ఏది చెప్పితే అది చేయటం విద్యార్థి లక్షణం.కాని గురువు తప్పు పని చేయమన్నప్పుడు గుడ్డిగా చేయకూడదు.ధర్మాధర్మ విచక్షణ ఉండాలి. ఎవరూ చూడని రహస్య ప్రదేశం ఈ లోకంలో ఏది లేదు.ప్రకృతి లో 18 పదార్థాలుంటాయని అంటుంటారు.అందుకే బోధిసత్వుడు ఎవరూ చూడని ప్రదేశం లేదని, కావున మీరు చెప్పే పని నేను చేయలేనని నిజమే తెలిపారు.

9. సుపారగ జాతకమ్: ఈ కథలో బోధిసత్వుడు నావికుడుగా జన్మించాడు.తనకున్న శక్తి వల్ల సముద్రంలో ఎప్పుడు ప్రయాణం చేయవచ్చు? ఏది సరైన కాలము అని చెప్పగలరు. సముద్రంలోకి వెళ్లిన పడవ క్షేమంగా ఒడ్డు చేరేలా చేసేవాడు.కాలం గడిచిపోతున్నది. నావికుడు ముసలివాడు అయ్యాడు. కళ్ళు సరిగ్గాకనిపించడం లేదు. పడవ నడపడం కూడా లేదు. అలాంటి సమయంలో కొందరువ్యాపారులు పడవ పై వెళ్తున్నామని తమకు సహాయం చేయమని ,మీరు మా వెంట ఉంటే దైవ బలం తోడు ఉంటుందని ఒప్పించారు. పడవ ప్రయాణం మొదలై చాలా దూరం వెళ్ళింద సముద్ర భాగాలలో ఖరమాలి, దధమాలి, అగ్నిమాలి, కుశమాలి, నలమాలి,బడబాముఖం అన్ని ఎదురయ్యాయి చివరికి బడబాముఖం వచ్చినప్పుడు ఇక తప్పించుకోలేమని చెప్పినప్పుడు వ్యాపారులు మీరే రక్షించండి అని ప్రార్థించారు. సుపారగుడు ఉత్తరీయాన్ని భుజం మీద వేసుకొని పడవ మీదికి పోయి నిండు హృదయంతో తథాగతులందరినీ తలచుకున్నాడు. ఇప్పటివరకునేను ఎలాంటి హింస చేయలేదని నా సత్య వాక్య బలము చేత ,పుణ్య బలం చేత పడవ బడబాముఖము చేరకుండా పడవను మరల్చమని వేడుకున్నాడు. పడవ తన గతిని మార్చుకొని ఒడ్డు వైపు క్షేమంగాచేర్చింది.బోధిసత్వుడు ఏ జన్మ ఎత్తినా ఎప్పుడు అసత్యం చెప్పలేదు.ఏ జన్మలోనైనా ఇతరులకు సహాయపడే గుణం కలవాడు.అన్ని విషయాలు తెలిసినవాడు.అందుకే వ్యాపారులు ధర్మం తోడుంటే తమకు ఏ అపకారం జరగదు అని అనుకున్నట్లే సముద్రంలో వచ్చే సముద్రభాగాల గురించి వివరించాడు,వారి కష్టాన్ని తొలగించాడు,సత్యవంతుడు తోడు ఉండటం వలన వ్యాపారులు ప్రాణాలు రక్షించుకున్నారు.

10. బిస జాతకమ్:ఈ కథలో బోధిసత్వుడు తల్లిదండ్రులను దైవంగా చూసుకునే పెద్ద కుమారుడు గా జన్మించాడు. తల్లిదండ్రులు చనిపోయాక వారి వియోగాన్ని భరించలేక పరివ్రాజకుడిగా వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు తన సోదర సోదరీమణులు అందరూ మేము కూడా వస్తామని వెంట బయలుదేరి వెళ్లారు. వారితో పాటు పరిచారకుడు, పరిచారిక కూడా సన్యసించి వెళ్లారు. వీరంతా ఒక ప్రాంతంలో పర్ణశాలలను నిర్మించుకొని ప్రతి ఐదు రోజులకు ఒకసారి సమావేశమయ్యేవారు .ఆ రోజు బోధిసత్వుడు బోధ చేసేవాడు. పరిచారిక అందరి మీద ఉన్న అభిమానంతో తామరతుడులను తెచ్చి పది ముక్కలు చేసి ఒక్కొక్క తామరాకులో పెట్టి వెళ్ళేది. ఒక్కొక్కరు వచ్చి తమ ఆకును తీసుకెళ్లి బిసభోజనాన్ని చేసేవారు. ఈ ఐదు రోజుల్లో ఒకరితో ఒకరు మాట్లాడుకునేవారు కాదు. బోధిసత్వుడిని పరీక్షించడానికి ఇంద్రుడు అతని బిసభోజనాన్ని మాయం చేశాడు .అతడు వచ్చి తన తామరాకు లేకపోవటం చూసి ఎవరైనా తన భాగం తిని ఉంటారని భావించి వెళ్ళిపోయేవాడు. ఐదు రోజుల తర్వాత అందరూ సమావేశమైనప్పుడు బక్క చిక్కి ఉన్న బోధిసత్వుడిని చూసి కారణమడిగారు. అప్పుడు మాయమవుతున్న తామరాకుల

గురించి చెప్పాడు.అది తామెవ్వరూ తినలేదని ఎవరైతే తామర తూడులను తిన్నారో వారికి అన్నిశుభాలు కలుగుతాయి అని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు. ఇది చూసి ఇంద్రుడు ఆశ్చర్యపోయి ప్రత్యక్షమై ఎందుకలా చేస్తున్నారని అడగగా వీటి కోసమే ప్రజలు బంధనాన్ని ,అకాల మృత్యువును, అనేక దుఃఖాలను పొందుతున్నారు. రాజులుగా ఉన్నప్పుడు కూడా ధర్మోల్లంఘనం చేసి నరకంలో పడుతున్నారని చెప్పినప్పుడు ఇంద్రుడు క్షమించమని వేడుకొని తామరతూడులను తిరిగి ఇచ్చాడు.అకారణంగా మాపై ఎందుకు పిల్ల చేష్టలు చేసావని మందలించి పంపాడు. ఇలా బోధిసత్వులు మనుషులుగా జన్మించిన ఏనాడుఇతరులను పీడించలేదు, క్రూరకర్మలు చేయలేదు, దానశీలతను విడిచిపెట్టలేదు.

2.జంతు రూపంలో బోధిసత్వులు

1.శశ జాతకమ్ కథలో తన ఇంటికి వచ్చిన అతిథులకు తాను ఎలా సహాయ పడగలను ,గడ్డి పోచలను ఎలా పెట్టగలనని ఆలోచించి వారి కడుపు నింపటం కోసం తన శరీరాన్నిఅతిథి పూజ కోసం వాడడానికి సిద్ధపడింది.చిన్న జీవి అయినా ఇతరులకు ఆహారాన్ని ఇవ్వటం కోసం అతిథిని గౌరవించటం సంప్రదాయం కనుక ప్రాణాలను తృణప్రాయంగా భావించింది.బోధిసత్త్వుడు ఏ జన్మ ఎత్తినా ఇతరుల కోసం ప్రాణాలను సైతం దానం ఇవ్వడానికి వెనుకాడడు.

2.మహాకపి జాతకమ్ :ఈ కథలో మహాకపి బోధిసత్వ అవగాహన బుద్ధి, ఉదారత్వం,ధృతి వదల్లేదు. ఒక వ్యక్తి ఒకరోజు సమీప ఊరి నుండి అడవికి వచ్చి ప్రమాదవశాత్తున జారి గోతిలో పడ్డాడు. మూడు రోజుల వరకు ఎవరూ చూడలేదు మూడో రోజు అటువైపు వెళుతున్న మహాకపి చూసి అతడిని రక్షించాలని గోతిలో దిగి తన వీపున కట్టుకొని అతి కష్టం మీద బయటికి తీసుకొచ్చాడు. తాను అలసిపోయి ఉన్నానని.కొద్దసేపు పడుకుంటానని. తనను కాపలా కాయమని కోరుకున్నాడు. మానవుడిలోని దుర్బుద్ధ మేల్కొంది. నేను అడవిని దాటాలంటే నాకు శక్తి లేదు. ఈ కపి ఆరోగ్యంగా ఉంది దీన్ని చంపితింటే బలమొస్తుంది. అప్పుడు ఈ అడవిని సులభంగా దాటి వెళ్ళగలను. అని భావించి అక్కడనే ఉన్న బండరాయిని కపి పైకి ఎత్తాడు. చేతులు వణికి రాయి గురి తప్పింది. రాయి అంచు తగిలి కపి మేల్కొని వణికిపోతున్న అతడిని చూశాడు. అయినా ఆవేశపడలేదు. మృత్యువు నుండి నిన్ను నేను రక్షిస్తే నీవు నన్ను చంపాలని కోరుకుంటున్నావు. ఈ అగాధపతనము నుండి నిన్ను నేను రక్షించినట్లే ని పాపాన్ని రక్షించే శక్తి లేదని బాధపడుతున్నాను. నీవు ముందు నడుస్తుంటే నేను వెనక నడిచి ఈ అడవి నుండి నిన్ను బయటకు పంపిస్తానని అడవిని దాటించాడు. నీవు పాప కర్మలను వదిలిపెట్టి మంచి జీవనాన్ని చేయమని ఆశీర్వదించాడు.ఎవరు మనిషి ?ఎవరు పశువు అన్నది ఈ కథలో ప్రశ్న.కపి రూపంలో ఉన్న తాను ఇతరులకు సహాయపడే గుణం తనకు ఉన్నందువల్ల గోతిలో పడ్డ మనిషిని రక్షించింది.అదే మనిషిని నమ్మి నిద్రపోయింది.కాని మనిషిలోని స్వార్థం తనకు సహాయపడిన కపినే చంపి తినాలనే పశుప్రవృత్తి అతడిలో కలిగింది.బోధిసత్త్వుడి మంచితనంవల్ల చావును తప్పించుకున్నాడు.అయినా కోప్పడలేదు.చేసిన సహాయాన్ని గుర్తు చేయలేదు కాని నిన్ను పతనం నుండి తప్పిస్తే మళ్ళీ అదే పాపంలోకి వెళుతున్నావు.అని అక్కడే పదిలివెళ్ళలేదు.అడవి దాటేంతవరకు మనిషిని ముందు నడపమని తాను వెనక నడిచింది.మనిషి ద్రోహం చేసినా శిక్షించలేదు.అతడిని అడవి దాటించింది.

3.శరభ జాతకమ్ లో ఒకసారి జింకలా జన్మించాడు. ఒకరోజు రాజు వేటకు వచ్చి జింకను చంపాలని వెంటపడ్డాడు. రాజు నుండి తప్పించుకోవడానికి జింక మనోవేగంతో పరిగెత్తింది. అలా జింక వెనక రాజు వెంట పడుతుండగా ఒక బిలం వచ్చింది. జింక వేగంగా దాన్ని దాటగలిగింది. కానీ రాజు ఆ బిలంలో పడ్డాడు. తన వెనక అలికిడి వినపడకపోతే జింక వెనక్కి చూసింది. రాజు కనిపించలేదు. రాజు కోసం వెతుకుతూ వెనక్కు వచ్చింది. బిలంలో పడ్డ రాజును చూసి భయపడవద్దని తాను రక్షిస్తానని చెప్పగా ఆ మాటలు విన్న రాజు సిగ్గుపడ్డాడు. ఎవరు మనిషి? ఎవరు మృగం ?చంపడానికి వచ్చిన వారిని రక్షిస్తున్న ఇతడు మహనీయుడు. రాజు మాటలను అనుమతిగా భావించి బిలంలోకి దిగి నీ ముఖంలో ఆనందాన్ని చూడాలని ఆశపడుతున్నాను. వీపు పైకెక్కి నన్ను గట్టిగా పట్టుకుంటే నిన్ను బిలం దాటిస్తానని, సురక్షితంగా దాటించింది రాజు కృతజ్ఞతతో కౌగిలించుకొని, నీవే నా యజమానివి, ఈ అడవి నీకు సురక్షితం కాదన్నాడు. తన వెంట రమ్మని ప్రాధేయపడ్డాడు. దానికి జింక మనుషుల సుఖాలు వేరు. మావి వేరు. అభద్రత ఉన్న వనాలే మాకు ఆనందం ఇస్తుంది. నేను కోరేది ఒక్కటే మీరు వేట మానండి అని రాజుకు పారలౌకిక ధర్మాలను బోధించింది.జంతువులను వేటాడటం రాజులు వినోదం కోసమో.ప్రజల రక్షణ కోసమో చేసేవారు.దుష్ట జంతువులయితే వేటాడాలి కాని సాధు జంతువులను

వేటాడటం రాజుల వినోదం కోసమే.జింక అందుకే రాజు రాజ్యానికి రమ్మని అడుగగా మనుషుల ధర్మాలు వేరు.అడవిలో జంతువుల ధర్మాలు వేరన్నాడు.తనను చంపడానికి వచ్చిన రాజును ధర్మమార్గం వైపు మళ్ళించింది.

4.రురు జాతకమ్:ఒకానొక కాలంలో బోధిసత్వులు జింకల్లో ఒక జాతికి చెందిన వాడుగా ఉన్నాడు. బంగారుకాంతి లాంటి దేహం, అందమైన మచ్చలు,స్నేహపూర్వకమైన కళ్ళు చూపర్లను ఆకర్షించేవాడిలా ఉండేవాడు. మనుషుల స్వభావం తెలిసిన వాడు కాబట్టి తన మనోహరమైన దేహం వారి కంటపడితే అపాయమని ఎవరూ లేని ప్రాంతాలలో అడవులలో తిరిగేవాడు. తీక్షణమైన దృష్టి కలవాడు కావడంతో వేటగాళ్ల ఉపాయాలనుండి తప్పించుకుంటూ ఇతర జంతువులను కూడా రక్షించేవాడు. ఒకరోజు ఇతడు నివసించే నివాస భూమికి దగ్గరలో పొంగి పొర్లుతూ మహా వేగంగా ప్రవహిస్తున్న నదిలో ఒక దీనుడు రక్షించమని వేసే కేకలు బోధిసత్వుడిని కరిగించాయి. భయపడకు అంటూ ఆ ప్రవాహంలోకి దూకి ఆ దీనుడికి అడ్డంగా తన శరీరాన్ని ఉంచి తన వీపును పట్టుకోమని రక్షించాడు. దీనుడు నన్ను కాపాడావు కాబట్టి ఈ ప్రాణాలు ఇక నీవే. నీకోసం ఏం చేయాలో ఆజ్ఞ చెయ్యమని ప్రార్థించాడు. అందుకు బదులుగా నిన్ను నేను రక్షించినట్టు ఎవరికీ చెప్పకపోవడమే నాకు చేసిన చేసే మేలన్నాడు. అలాగేనని అతడువెళ్లిపోయాడు అదే సమయంలో ఆ దేశ రాణికి కలలో బంగారు కాంతితో మెరుస్తున్న రురువు మనిషిలా ధర్మాన్ని బోధిస్తున్నట్లుగా కనపడింది.రాణి కళలు నిజమవుతాయని నమ్మే రాజు ఆ రురువు కోసం చాటింపు వేయించాడు. రురువు రక్షించిన మనిషి విన్నాడు .దరిద్రంలో మునిగితేలుతున్న తనను ఈ ప్రకటన ఆకర్షించింది. మరొక పక్క కృతజ్ఞత భావం చివరకు లోభానిదే పై చేయి అయ్యింది. ధనాన్ని సంపాదిస్తే అందరిని సరిగ్గా చూసుకుంటూ. పుణ్యకార్యాలు చేయగలుగుతాను అని బయలుదేరి రాజు వద్దకు వెళ్లి జాడ తనకు తెలుసని రాజ పరివారాన్ని తనతో తీసుకొని అడవి వైపు వెళ్ళాడు. రాజు రురువును చూసి బాణం వేయడానికి సిద్ధపడగా రాజా ఆగు నీకు నా ఉనికెలాతెలిసిందనిఅడిగింది. రాజు నరుడిని చూపెట్టాడు. నీటిలో కొట్టుకుపోతున్న అకృతజ్ఞుడిని పైకి లేవదీయడం కన్నా ఒక కొయ్యను పైకి లాగి తెచ్చుకుంటే ఎంతో మేలని లోకులు అనే మాట సత్యమైంది అని పలికాడు. విషయం తెలుసుకున్న రాజు అతడిని శిక్షించాలనుకుంటే వారించాడు.తలపెట్టిన వారిపై కూడా దయ చూపించే రురువును తన రాజ్యానికి తీసుకువెళ్లి గౌరవించాడు. ధర్మ సూత్రాలను చెప్పమనగా ధర్మం యొక్క మొత్తం సారం భూత దయలో ఉంది .దయా ధర్మమే అహింస అస్తేయము అని భేదాలను కలిగిస్తుంది. తనపై ,తన వారిపై ఉన్న దయ ఇతరుల మీద కూడా చూపగలిగితే అధర్మానికి చోటు లేదు. అని ధర్మ ప్రసంగం చేశాడు ఆ రోజు నుండి విన్నవారి అందరిలో మార్పు వచ్చింది.ఎంత మంచి సత్యం.తన వారిపై ఉన్న దయ ఇతరులపై లేకపోవటమే.ఈ కాలంలో జరుగుతున్నా అకృత్యాలకు ఇదే కారణం.నేను నా ఆనందం,నాకుటుంబం కారణం.మనిషికి స్వార్థం ఎక్కువ. మనుష్యులకు నైతిక విలువలు,ధనాన్ని పక్క పక్కన పెడితే ప కొందరిలో తప్ప మిగతా వారిలో ధనమే గెలుస్తుంది. మనుష్యుల దృష్టిలో పడితే అపాయమని తెలిసినా నీటిలో పడి కొట్టుకుపోతున్న మనిషిని రక్షించింది.మనిషి మాత్రం కృతఘ్నత చూపించాడు.

5. హస్తి జాతకమ్ :ఒకానొక కాలంలో హస్తిలా బోధిసత్వుడు జన్మించాడు.ఒక తపస్విలా ఉండేవాడు.ఒకరోజు అడవిలో సంచరిస్తుండగా జనాల శబ్దం వినిపించింది.వారంతా దుఃఖిస్తూ వస్తున్నారు.వారి బాధకు కారణమడిగాడు.తమ దేశాధిపతి తమను వెల్లగొట్టాడని,వేయి మందిలో ఇప్పటికే 300 మంది చనిపోయారని మీరు దేవుడిలా కనిపిస్తున్నారని రక్షించమని వేడుకున్నాడు.రాజు జీవితం శాశ్వతం కాదని తెలిసినా ఇలాంటి నిర్ణయం తీసుకొని పాపం చేశాడు.వీరికి ఈ అడవిలో దారి లేదు.కొండ దిగి వెళ్ళాల్సిందే అని వారితో మీరు కొండ దిగి వెళ్ళండి.అక్కడ ఒక పెద్ద ఏనుగు చచ్చి పడి ఉంది.దాన్ని తిని మీరు సురక్షిత ప్రదేశాన్ని చేరుకోండి అని పంపాడు.వారు కొండ దిగి చూస్తే నిజంగా ఏనుగు శరీరం కనిపించింది. ఆనందంగా దగ్గరకు వెళ్ళారు.అక్కడికి వెళ్లి చూస్తే పైన కనిపించిన హస్తినే ప్రాణ త్యాగం చేసిందని గుర్తించారు.అతడి త్యాగాన్ని పొగిడి అతడు కోరినట్లు చేసి ఆపద తొలగిన తర్వాత అందరూ అతడి స్మృతికి శ్రద్ధాంజలి చేద్దామని నిర్ణయించుకున్నారు.ప్రాణత్యాగానికి హస్తి వెనుకాడలేదు.వారిని కొండ దిగి వెళ్ళండి అని చెప్పవచ్చు కాని ఆకలిబాధ తీర్చడానికి తన దేహాన్ని త్యాగం చేసింది.

6. మహిష జాతకమ్ఈ జన్మలో బోధిసత్వుడు మహిషంగా జన్మించాడు.ఆధ్యాత్మ జ్ఞానం,కరుణ,క్షాంతి,ధర్మచర్య అతడిని వదిలిపెట్టలేదు.మహిషం వల్ల ప్రమాదం లేదని తెలుసుకొని ఒక వానరం మహిషాన్ని వేధించటం మొదలుపెట్టింది. దయాచిత్తులను చూసి వారి వల్ల భయం లేదనుకొని ఎవరైనా రెచ్చిపోతారు.ఎవరి వల్ల అపాయం కలుగుతుందో వారి పట్ల భయభక్తులు

కలిగిఉంటారు.ఎన్ని రకాలుగు మహిషాన్ని హింసిస్తున్నా మహిషం క్షమించి వదిలిపెట్టేది.ఇది చూసిన ఒక యక్షుడు మహిషాన్ని ఆపి వానరానికి ఎందుకు అమ్ముడుపోయావని.దాన్ని చూసి భయపడుతున్నావా ? నీవు తలచుకుంటే నీ కొమ్ములతో విసిరేస్తే ఆ కోతిఎక్కడో పడుతుంది కదా అని అడిగాడు.దుర్బలుడి అపకారాన్ని సహించడమే క్షమ అవుతుంది.హీనబలుడి అపకార సమయమే క్షమాగుణానికి పరీక్షా సమయం.యక్షుడు అడ్డుకొని అలాగయితే ఈ మర్కటం నుండి తప్పించుకోలేవని అన్నాడు.అందుకు మహిషుడు సుఖం పొందడం కోసం గాని పరపీడనం ద్వారా సంపాదించుకొనే కర్మఫలం నిత్యసుఖాన్ని ఇవ్వదు.నా సహనం వల్ల అతడిలో మార్పు తేవాలని కోరుకుంటున్నాను.అలా మారకపోతే నాతో పరాచికాలాడినట్లు ఇతరులతో ప్రవర్తిస్తే తగిన గుణపాఠం నేర్చుకుంటాడు.అని చెప్పగా ఆ యక్షుడు మహిషుడిని మెచ్చుకొని ఆ వానరాన్ని తోక పట్టి గిర గిర తిప్పి దూరంగా విసిరేశాడు.మహిషానికి శక్తి ఉంది.కాని క్షమాగుణం కలిగిఉండటం వలన అల్పజీవి అయినా వానరం చేతిలో అవమానింపబడుతున్నా ఏమి అనలేదు.సమాజం తీరును క్రీస్తు పూర్వమే తెలిపారు.ఈ లోకాంలో ఎవరు హాని చేస్తారో వారికి భయపడుతుంది.వారికి అణిగి మణిగి వుంటుంది.దయా స్వభావం కలవారిని చూస్తే వారి వల్ల భయం లేదని తెలిసినప్పుడు వారిని హింసిస్తారు.వానరం ఆకారంలో చిన్నది,చపలచిత్తం కలది.మనసు చంచలమైనది.మంచిచెడు విచక్షణ లేనిది.అందుకే స్థిర చిత్తం గల మహిషాన్ని హింసించింది.తాను సంతోషంగా ఉండడానికి ఇతరులను పీడించటం సరైనది కాదు.ఇక్కడ మహిషం ధర్మానికి ప్రతీక.వానరం చపలచిత్తానికి ప్రతీక.

3. పక్షుల రూపంలో బోధిసత్వుడు.

1.వర్తకాపోతక జాతకమ్.:ఒకసారి బోధిసత్వుడు ఒక అరణ్యంలో వర్తకా పోతక పక్షిగా జన్మించాడు.అండమును భేదించి బైటపడటం వల్ల ఇంకా ఎదుగుతున్న చిన్ని రెక్కలు కలవాడై తల్లిదండ్రులు నిర్మించిన ఒక పొదరింటిలో నివసిస్తున్నాడు.ఒకనాడు దావానలం భయంకరమైన నాలుకలు చాపుతూ ఈ అడవి వైపు వచ్చింది.అన్ని పక్షులు పారిపోయాయి.బోధిసత్వుడు భయపడలేదు.తన దగ్గరికి వస్తున్నా అగ్నిని చూసి నాకింకా రెక్కలు సరిగా రాలేదు.నా తల్లిదండ్రులు కూడా పారిపోయారు.నా గూటిలో నీకు ఆతిథ్యం ఇవ్వడానికి ఏమిలేదు.అని పలుకగా విన్న అగ్నిదేవుడు ప్రవాహం వైపు వెళ్లి చల్లబడ్డాడు.ఇప్పటికీ ఆ ప్రాంతానికి అగ్ని ప్రమాదం రావటం లేదట.కష్టం వస్తే ఎవరూ తోడునిలబడరు.చివరికి తల్లిదండ్రులు కూడా ఆపద వచ్చినప్పుడు చిన్ని పక్షి రెక్కలు రానిది అయినా అగ్నిప్రమాదం కలిగినప్పుడు వదిలివెళ్లారు.బోధిసత్వుడు ఏ రూపంలో ఉన్న భయపడే మనస్తత్వం కలవాడు కాదు.అందుకే దావానలం వస్తున్న భయపడకుండా తనను కాల్చివేయబోతున్న అగ్నికి కూడా ఆతిథ్యం ఇవ్వాలనే ఆయన ఆలోచన గొప్పది.నాలుకలు చాపుతూ వస్తున్నా అగ్నిదేవుడికి ఆతిథ్యం ఇవ్వాలనే ఆలోచన గొప్పది.

2.హంస జాతకమ్ : ఒకానొక కాలంలో బోధిసత్వుడు ధృతరాష్ట్రుడు అనే పేరుతో హంసలకు అధిపతిగా ఉండేవాడు. మంచి సుగుణాలు కలిగిన సుమ డనే హంస సేనాపతిగా ఉండేవాడు. వీరిద్దరూ హంసల భౌతిక ఆధ్యాత్మిక ఉన్నతికి చర్యలు తీసుకుంటూ చాలా ఆదర్శంగా ఉండేవారు. సిద్ధులు ఋషులు మొదలైన వారు వీరి గురించే మాట్లాడుకునేవారు. వీరి కీర్తి దక్షిణ దిక్కు వరకు పాకింది. వారణాపి పురాన్ని ఏలే బ్రహ్మదత్తుడనే రాజు చెవిలో పడింది. వారిద్దరిని చూడాలని ఉందని తన మంత్రులతో అన్నాడు.వారు పక్షులనాకర్షించే సరస్సును తవ్వించారు.ఈ విషయాన్ని బాగా ప్రచారం చేయించారు.వీరు ఉహించినట్లే మానససరోవరం నుండి రెండు హంసలు ఈ సరస్సుకు వచ్చాయి.సరస్సు సౌందర్యం చూసి మనవాళ్ళను ఇక్కడికి తీసుకురావాలని అనుకున్నాయి.ఋతువు మారిన తర్వాత వెళ్ళిపోయాయి.మానససరోవరం చేరుకొని వర్ణించిచెప్పాయి.అక్కడున్న హంసలు ఆ వర్ణన వినగానే వెళ్లి చూడాలనే ఉత్సాహపడ్డాయి.ధృతరాష్ట్రుడు సుముఖుడి వైపు చూడగా అక్కడికి వెళ్లడం మంచిది కాదనిపిస్తుంది అయినా మనకి ఇక్కడ వచ్చిన లోటు ఏమిటి ? అది ఒక కృత్రిమమైన సరస్సు. సరస్సు వెనక మానవహస్తముంది కాబట్టి ఆలోచించాలి అని తెలిపాడు.అయినా హంసల కోరికను కాదనలేక అందరూ దక్షిణదిక్కుకు బయలుదేరారు.హంసలు ఆ మానస సరోవర హంసలు రాగానే అక్కడ ఉన్న ఉద్యోగులు గుర్తించి రాజుకు తెలిపారు. పక్షులను పట్టడంలో ఆరితేరిన శాకునికిని రాజు పిలిచి ఎలాగైనా ఆ రెండు హంసలను బంధించమని తెలిపాడు. ఉచ్చులో హంసల రాజు చిక్కుకున్నాడు.ప్రమాదాన్ని గుర్తించి వెంటనే ఒక ప్రత్యేక శబ్దాన్ని చేయగా హంసలన్నీ వచ్చి ప్రమాదములో పడ్డామని ఎగిరిపోయాయి. సుముఖుడు మాత్రం కదలలేదు.హంసల రాజు సుమ డిని వెళ్లిపొమ్మని

రకరకాలుగా చెప్పిన వెళ్ళలేదు.అక్కడికి వచ్చిన శాకునికుడు బంధింపబడ్డ హంసలను చూశాడు. కానీ రెండింటిలో ఒకటే బంధింపబడి ఉంది. వేరొకటి బంధనాలు లేకున్నా అక్కడే ఉంది. సుముఖుడు వెళ్లిపొమ్మని చెప్పగా తాను ధృతరాష్ట్రుని వదిలి వెళ్లలేనని కావాలంటే నన్ను బంధించి అతడిని వదలమని ప్రార్థించింది. కఠినాత్ముడైన శాకునికుడు ఇద్దరిని వెళ్లిపొమ్మని బంధ విముక్తి చేశాడు. దానికి సుముఖుడు ఆనందించి ఇలా అన్నాడు నీ శ్రమ వృధా కారాదు మా ఇద్దరినీ నీవు కావడి పై పెట్టుకుని మీ రాజుకు చూపించు .రాజు మెచ్చుకొని మీకు పారితోషకం ఇస్తాడు అని చెప్పగా శాకునికుడు హంసలను తీసుకెళ్లి బ్రహ్మ దత్తునికి చూపించాడు. బ్రహ్మ దత్తడు రత్నాభిషేకాలతో ముంచెత్తాడు. ధృతరాష్ట్ర సుముఖులకు అపూర్వమైన రాచ మర్యాదలు చేశాడు వారి ధార్మిక ప్రసంగాలు విని తన జన్మ ధన్యమైందని భావించాడు. వారిద్దరిని సాగనంపుతూ ప్రతి సంవత్సరము ఇక్కడికి వచ్చి ఈ ఉపాసకున్ని అనుగ్రహించండి అని ప్రార్థించాడు.హంస అంటేనే సాహిత్యంలో ఉత్కృష్టమైనది.పాలను నీళ్లను వేరు చేసినట్లు మంచి చెడులను వేరు చేయగలది.

3. శతపత్ర జాతకమ్ :ఒకసారి బోధిసత్త్వుడు శతపత్రపక్షిగా జన్మించాడు. ఈ జన్మలో పరార్థచింతన వదలలేదు. తగిన సమయాలలో ధర్మ వాక్యాలు చెబుతూ బాధితులను యథా శక్తితో ఆదుకుంటూ దుర్మార్గం వైపు వెళ్తున్న వారిని సన్మార్గం వైపు మళ్లిస్తూ ఒక ఆచార్యుడిలా, ఒక వైద్యుడిలా, ఒక రాజులా ఉండేవాడు. ఒక అడవికి పరిమితం కాకుండా ఎవరొచ్చి సహాయం అడిగిన వారికి సహాయం చేసేవాడు ఒకరోజు మరో అడవికి వెళుతున్నప్పుడు విషం పూయబడిన బాణం దెబ్బ తగిలి బాధపడుతున్నట్లుగా సింహం విలవిలలాడుతూ కనిపించింది. అది చూసి నేనేమైనా సహాయం చేయగలనా అని అడిగాడు. సింహం బాధతో శ్రమ వల్ల, వ్యాధి వల్ల, బాణం వల్ల కాదు ఈ బాధ, నేను తింటున్నప్పుడు ఒక ఎముక గొంతులో తగులుకుంది, మ్రింగడానికి వీలు కావడం లేదు, కక్కడానికి సాధ్యం కావడం లేదు ,ఈ అవస్థను తొలగించమని జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపింది. శతపత్రుడు సింహము పళ్ళ మధ్య ఒక చెక్కని ఉంచి తన వాడి ముక్కుతో ఎముకను పెగిలించి సింహానికి విముక్తి కలిగించాడు. కొంతకాలం గడిచిన తర్వాత శతపత్రుడికి ఆహారము లభించక అన్నార్తి యై తిరుగుతుండగా సింహము భోజనం చేస్తూ కనిపించింది. సింహాన్ని అడగడానికి తాను ఇష్టపడక యాచించడము నచ్చక అక్కడక్కడే తిరిగాడు. శతపత్రుడిని తినడానికి ఆహ్వానించలేదు. శిలా తలం మీద చల్లిన విత్తనం తోను, నిప్ప లేని బూడిదలో చేసిన హోమం తోనూ సమానము కదా కృతఘ్నులకు చేసిన మేలు. పిలవకపోయినా ఆకలి బాధతో సిగ్గు విడిచి భోజనం అర్థించాడు. అర్థి ని గౌరవించడమనేది కీర్తికి పుణ్యానికి సాధనమవుతుందన్నాడు. ఎంత మధురంగా పలికినా దుర్మార్గమైన సింహం ఆపు నీ సోది అంటూ ఆ రోజు నా నోట్లో నుండి నీవు బయటపడడమే పదివేలు. ఇంకా నన్ను యాచిస్తూ అవమానిస్తున్నావు బ్రతికి ఉండడం నీకు ఇష్టం లేనట్టుంది అని అన్నది. ఆ పరుష వాక్యాలు విన్న శతపత్రుడు ఆకాశంలోకి బాధగా ఎగిరిపోయాడు. ఒక వనదేవత ఇదంతా చూసి శతపత్రున్ని పరీక్షించడానికి పక్షి రూపంలో వచ్చి చేసిన మేలు మరచి ఆ దుర్మార్గుడు నిన్ను అవమానించాడు ప్రతీకారం చేసే శక్తి నీలో ఉన్నప్పటికీ అతడిని ఎందుకు క్షమిస్తున్నావు? ఈ క్షణంలో దానిమీదకు దాడి చేసి కన్నులను పొడిచి గుడ్డిదాన్ని చేసి ఎందుకు పనికి రాకుండా చేయగల శక్తి ఉంది. ఇలాంటి రెచ్చగొట్టే మాటలు చెప్పినా శతపత్రుడు ఇలాంటి మాటలు నాకు సరిపడవు. బాధితులైన వారికి సాధువులు కృపతో సహాయం చేస్తారు ప్రతిఫలాన్ని ఆశించరు. సహాయం పొందిన వారు తనను గుర్తిస్తున్నారా లేదా అన్న ప్రశ్న సాధువులకు లేదు. కోపం లేదు, కృతజ్ఞత అనేది ఉన్నవాడికే చెరుపు చేస్తుంది. ప్రతీకారం ఆశించే వాళ్ళు ఎవ్వరూ అతనికి సహాయపడరు దూరం ఉంచుతారు ప్రతి ఫలాపేక్ష లేకుండా సహాయపడిన వాడే ధర్మాన్ని ఆర్జించి ఉత్తమ లోకాలు పొందుతాడు. ప్రత్యుపకారం ఆపేక్షించి సహాయం చేస్తే అధి ధర్మం అనబడదు. తిరిగి వస్తుందని భావించిన అప్ప లాంటిది. ఆ మాటలకు మనదేవత సంతోషించి ఆధ్యాత్మిక గుణాల వల్లనే మునిత్యము సిద్ధిస్తుందన్నది.

4.జలచరాలుగా బోధిసత్త్వులు

మత్స్య జాతకమ్: ఒకానొక కాలంలో బోధిసత్త్వుడు మత్స్యాలకు అధిపతిగా జన్మించాడు. ఇతరులకు హితాన్ని, సుఖాన్ని సంపాదించే పనులలో తత్పరత కలిగి ఉన్నాడు.ఇతర చేపలను తన పిల్లలుగా భావిస్తూ దానము, ప్రియ వచనం, అర్థ చర్య లాంటివి బోధిస్తూ మంచి మార్గంలో నడిచేలా కృషి చేసేవాడు, ఒకసారి వర్షాలు లేక తటకం లోని నీరు క్రమంగా తగ్గుతూ చిన్నమడుగులా

అయిపోయింది. ఎండిపోతున్న ఆ తటాకాన్ని చూచి కాకులు, ఇతర పక్షులు పెద్ద పండుగ వచ్చినట్టు ఆనందం పొందాయి, ఈ దుస్థితి తలచుకొని బోధిసత్త్వులు తన వాళ్లను ఎలా రక్షించుకోవాలి అని ఆలోచిస్తున్నాడు.అప్పుడు ఒక నిర్ణయానికి వచ్చి ఎంత కష్టం వచ్చినా నేను ఎప్పుడు ప్రాణులను చంపలేదు నా సత్య వాక్య బలము చేత ఈ సరస్సు నిండుగాక అని పలికాడు. మత్స్యరాజు సత్య బలముతో ఉన్నట్టుండి ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకొని వర్షం కురిసింది. కాకులన్నీ గోల చేసుకుంటూ వెళ్లిపోయాయి.

5. దేవతలుగా బోధిసత్త్వులు

1. శక్ర జాతకమ్ :సంపదలు ఉన్నా లేకున్నా మహాత్ముల భూతదయ మారదు.ఒకసారి బోధిసత్త్వుడు ఇంద్ర పదవిని పొందాడు.ఆ సమయంలో రాక్షసులు వృత్రాసురుని నాయకత్వంలో దేవతలపైకి యుద్ధానికి వచ్చారు.యుద్ధప్రీతి లేకపోయినా పదవీ బాధ్యత కోసం యుద్ధానికి సిద్ధపడ్డాడు.రాక్షసుల ధాటికి దేవతలు చెల్లాచెదురయ్యారు.శత్రు పక్షంలో పారిపోకుండా నిలబడ్డది ఒక్క బోధిసత్త్వుడు మాత్రమే.రథసారథి మాతలి యుద్ధభూమి నుండి రథాన్ని మరలించాడు.రాక్షసులు రథం వెంట బడ్డారు.కొద్ది దూరం వెళ్ళిన తర్వాత రథాన్ని ఆపమన్నాడు.వెనక్కు వెళితే రాక్షసుల చేతిలో పరాభవం కలుగుతుందన్నా .పరాభవం కలిగినా,పదవి పోయినా సహిస్తాను.కాని మన రథం ముందుకు వెళితే ఈ శాల్మలీ వృక్షాల కొమ్మలకు వ్రేలాడుతున్న పక్షి గూళ్ళకు అపాయం కలుగుతుంది.ఆ గూళ్ళలో ఎన్ని పక్షి కూనలున్నాయో ,నేను ప్రాణహింసను ఒప్పుకోను.వెనక్కు మళ్లించమన్నాడు. రథాన్ని ఉన్నట్టుండి రథం వెనక్కు తిరగటం తో రాక్షసుల వ్యూహం దెబ్బతిన్నది.వారు అయోమయంలో పడ్డారు. ఇది గమనించిన దైత్యులు వచ్చి వారితో యుద్ధం చేసి ఓడించారు. చిన్న పక్షుల జీవితం కోసం శత్రువుల ముందుకు వెళ్ళాలని నిర్ణయించుకునే గుణం గొప్పది.

2.కుంభ జాతకమ్:మద్యపానము వల్ల అనేక అనర్థాలు జరుగుతుతాయి. సాధుజనులు దానికి దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా మద్యపాన విముఖులను చేస్తుంటారు అని చెప్పడానికి ఉదాహరణ కథ. ఒకసారి బోధిసత్త్వుడు ఇంద్ర పదవి పొందాడు. మామూలు సంపదతోనే జనాలు హితాన్ని మరచి ప్రవర్తిస్తుంటారు. కానీ అతడు అలా ప్రవర్తించలేదు. ఒకసారి భూలోకం వైపు తన దివ్య దృష్టిని ప్రసరించాడు. సర్వమిత్రుడు అనే రాజు పాలిస్తున్న దేశము సర్వనాశనమవుతుందని అతనికి అనిపించింది. కళ్యాణ మిత్రులు లేకపోవడం వల్ల రాజు మద్యపాన లోలుడయ్యాడు. రాజే అలా ఉండడం వల్ల ప్రజలంతా అలానే ఉన్నారు. ఇది చూసి ఇంద్రుడు వీరిని రక్షించటం ఎలా అని ఆలోచించాడు. రాజుకు చికిత్స చేస్తేనే ప్రజలు బాగుపడతారు అనిపించింది వెంటనే మానవ రూపంలో రాజసభలోకి ప్రవేశించాడు. అక్కడికి వెళ్ళేటప్పటికి సభలో ఉన్న వారందరూ మద్యపానం గురించి మాట్లాడుకుంటూ ఉన్నారు. వారితో ఇంద్రుడు తన చేతిలో చక్కగా అలంకరింపబడిన పూర్ణకుంభాన్ని చూపిస్తూ దీన్ని ఎవరు క్రయం చేస్తారు ముందుకు రమ్మని ఆహ్వానించాడు. ఎవరు పలకలేదు రాజు మీరు చూస్తే మునీశ్వరుడిలా ఉన్నారు. మీరు ఎవరో తెలపండి అని కోరుకున్నాడు. నా సంగతి తరువాత ముందు ఈ కుంభం సంగతి ఆలోచించండి. దీన్ని కొంటావా అని అడిగాడు వస్తువులను అమ్మేవాళ్లు వస్తువుల లోపాలను కప్పిపెట్టి మంచి గుణాలే చెప్తారు. మీరు దానికి విరుద్ధంగా ఉన్నారు ఆ కుంభంలో ఏముందో చెప్తే మేము చెల్లించాల్సిన ధర కూడా సెలవు ఇవ్వండి అని అన్నాడు. మేఘాల నుండి జారిన పవిత్ర జలంతో నిండిన కుంభం కాదు ,ఇది పుణ్య తీర్థ బలముతో నిండిన కుంభం కాదు, తేనె ఇందులో లేదు, ఆయుష్షును పెంచే నెయ్యి కూడా లేదు, పాలు ఇందులో లేవు. పాపమయమైన ద్రవముతో నిండిన కుంభమేది దీన్ని తాగటం వలన స్వాధీనం తప్పి కింద పడిపోయి ఏది తినొచ్చు ఏది తినకూడదు అనే వివేకాన్ని కోల్పోయి ఏది చేతికి అందితే దాన్ని తినవచ్చు అంత మహిమగల ద్రవంతో నిండిన కుంభం ఇది. బేరానికి పెట్టాను వచ్చి కొనండి అన్నాడు మీ స్వీయ చిత్తం మీద అదుపుతప్పి అదుపుతప్పి పశువుల్లాగా ప్రవర్తిస్తుంటే ,మీ ప్రత్యర్థులు పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతారు, దీన్ని సేవించడం వలన పదిమంది ఏమనుకుంటారు అనే సిగ్గు ఉండదు. జనసంచారం ఉండే వీధుల్లో నగ్న సన్యాసుల తిరగవచ్చు అట్టి దౌర్భాగ్యద్రవముతో నిండిన కుంభమిది దీని బారిన పడి లక్ష్మీ నివాసాలను స్మశానాలుగా మార్చుకున్న వారు ఎంతమందో ఉన్నారు. భార్య పిల్లలను తల్లిదండ్రులను అందరినీ కొట్టదలుచుకుంటే ఆ మతిని పోగొట్టే మందిది వచ్చి కొనండి. శీలాన్ని పోగొడుతుంది. కీర్తిని పిడిచిపెడు ంద .సిగ్గు లజ్జ లేకుండా చేస్తుంద ప్రతి మంచి గుణాన్ని పాడు చేస్తుంద. ఈ మాటల వలన రాజుకు తాను ప తప్పు చేస్తున్నాను తెలిసిపోయింది. వెంటనే భక్తితో మీరు నన్ను అనుగ్రహించండి. మీకు ఐదు మంచి గ్రామాలను నూరు పాడిగోవులను ఇస్తాను రథాలను పదింటిని ఇస్తాను మీకు ఏం కావాలన్నా ఇస్తాను అని అనగా దానికి ఇంద్రుడు నేను సురలోక రాజును నీ ఇచ్చే

దానాలు నాకు ఎందుకు నేను చెప్పేది కోరేది ఒక్కటే మద్యపానాన్ని మానుకొని కీర్తికి సంపదకు సౌభాగ్యానికి ఉన్నతికి బాట వేసుకుమ్మని పలికాడు ఆ క్షణం నుండి అందరూ మద్యపాన విముక్తులయ్యారు.ఇప్పటికీ మద్యపానం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. మద్యపానం వల్ల ఎన్ని అనర్థాలు కలుగుతాయో చక్కగా వివరించారు.

3. బ్రహ్మ జాతకమ్ :బ్రహ్మ జాతకం ఒకసారి బోధిసత్త్వుడు బ్రహ్మలోకవాసిగా ఉండేవాడు. మంచి స్నేహితుడు లేకపోవడం వల్ల మిథ్యాదృష్టి లేకపోవడం వల్ల చీకటి గుహలో పడి పరిభ్రమిస్తున్న అంగదిన్నుడు అనే విదేహ రాజు కనిపించాడు. దానశీలాది సుగుణాల పట్ల ఆసక్తి లేదు ధార్మికులను అవమానించేవాడు. పరిపాలకుడు ఇలా తయారవడం వల్ల ప్రజలకు కలిగే నష్టాలను తలచుకొని బోధిసత్త్వుడు అతడిని సంస్కరించాలని అతడి ముందు ప్రత్యక్షమయ్యాడు. అతన్ని చూసి రాజు ఆశ్చర్యపోయాడు భూమి మీద నడిచినట్లు ఆకాశంలో మీరు ఎలా నడవగలుగుతున్నారు. అని అడగగా ధ్యానం సదా చరణం ఇంద్రియ సంవరం వల్లఇది కలిగింది అన్నాడు. పరలోకం ఉందా? అని రాజు అడిగితే ఉందని దేవర్షి సమాధానమిచ్చాడు. పరలోకం గురించి వివరించాడు. అయినా అంగదిన్నుడు అసహనముతో ఓ మహర్షి! మూర్ఖులను భయపెట్టడానికి పరలోక కథలు సిద్ధాంతాలు పూర్వీకులు అల్లారు. దీన్ని నన్ను నమ్మమంటావా? అయితే నాకు ఒక కంం నిష్కాలు అప్పగా ఇచ్చి వెళ్ళండి. పరలోకానికి వచ్చినప్పుడు నేను వెయ్యి నిష్కాలు చెల్లిస్తాను. దానికి సమాధానంగా బోధిసత్త్వుడు అప్పిచ్చేవాళ్లు మనిషిని చూసే ఇస్తారు దుష్టుడికి, తిండిపోతుకు, దద్దమ్మకు, సోమరికి అప్పు ఇస్తే అది తిరిగి రాదని వారికి తెలుసు. పరలోకంలో అప్పు వసూలు చేసుకునే అవకాశం బొత్తిగా లేదే నీవు నరక బాధలు అనుభవిస్తున్నప్పుడు వాటిని పచ్చి నేను అడగలేను .అప్పుడు రాజుకు జ్ఞానోదయం అయ్యింది. సద్గతినిబోధించమని దేవర్షిని ప్రార్థించాడు. దానికి అధర్మంపై విజయాన్ని సాధించమని లోభాన్ని విడిచిపెట్టమని ధనాన్ని మంచి పనులకు వాడమని ప్రజల పట్ల దయ కలిగి ఉండమని స్థిరమైన ఇంద్రియ సంబరాన్ని శీలాన్ని కలిగి ఉండమని బోధించాడు.

ముగింపు :

ప్రాచీన భారతీయ సాహిత్యమనే అపురూప సంపద మన పూర్వీకులు మనకందించారు.జాతక కథలు,వేదాలు,ఉపనిషత్తులు, రామాయణం,భారతం,భాగవతం,పురాణాలు,ప్రాచీన గ్రంథాలు వ్యక్తిత్వవికాసానికి ఉపకరిస్తాయి.అందుకే భారతదేశం విశ్వగురువయింది.క్రీస్తుపూర్వం లోని జాతకమాల కథలు చదివితే చాలా కథలు మన స్మృతిపథంలో వస్తుంటాయి.దీన్నిబట్టి చూస్తే కథలన్నింటికి మూలం జాతక కథలలో కనిపిస్తుందని అర్థమవుతుంది. ఈ కథలలో నాలుగు కథలలో మాత్రమే భార్య పాత్రధారి కనిపిస్తుంది. బోధిసత్త్వుడు ఏ రూపంలో జన్మించినా ఉత్తమగుణాలను వదిలిపెట్టలేదు. దానగుణం, సత్యం, అహింస,మంచి ప్రవర్తన,క్షమా,సహనం,ధైర్యం,సామాజిక సంబంధాలు,నాయకత్వ లక్షణాలు,కష్టం వచ్చినప్పుడు అధైర్యపడకుండా ఎలా ఎదుర్కోవాలో ,మద్యపానం వల్ల కలిగే అనర్థాలు,ఇతరుల కోసం ప్రాణాలను ఇవ్వడానికి వెనుకాడని ధైర్యం,మనిషి అయినా,జంతువైనా,పక్షియైనా ప్రాణిగా చూసే గొప్పదనం,కీర్తికాంక్ష లేకపోవడం,దానాన్ని తీసుకునే వారి ముఖంలో కనిపించే ఆనందాన్ని మాత్రమే కోరుకునే లక్షణం లాంటి ఉత్తమగుణాలు ఈ కథల ద్వారా మనకు లభిస్తున్నాయి.ఆధునిక కాల ప్రభావంతో మనుష్యుల మధ్య పెరిగిన దూరాలు,నైతిక విలువలు నశించటం,మానవత్వం లోపించటం,ఒకరినొకరిని చంపుకోవటాలు,అసూయా ద్వేషాలు పెరిగిపోవడం మనం చూస్తూనేవున్నాము.ఈ కథలను చదివితే తప్పనిసరిగా జీవితాలలో మార్పు వస్తుంది.ఉత్తమగుణాల ద్వారా వ్యక్తిత్వ వికాసం కలుగుతుందనడానికి సందేహం లేదు.తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్ల బదులు వ్యక్తిత్వ వికాసం కలిగించే కథలను వినిపించటం ద్వారా కాని లేదా చదివించటం ద్వారా కాని మంచి వ్యక్తులుగా ఎదగడానికి అవకాశం ఉంటుంది.చిన్నప్పటి నుండి ఉత్తమగుణాలుంటే మంచి సమాజం ఏర్పడుతుంది.

"అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మాఅమృతంగమయ"

ఉపయుక్త గ్రంథాలు

1.బోధచైతన్య,ఆర్య శూరకవి విరచిత జాతకమాల,ఆనంద బుద్ధ విహార ట్రస్ట్,సికింద్రాబాద్,మే 2000.

2. స్వామి శివ శంకర శాస్త్రి , ,జాతక కథలు, ప్రథమ సంపుటి,సాహితీ సమితి, రేపల్లె,1960.

3.బోధచైతన్య పరిచయం,విమలకీర్తి నిర్దేశ సూత్రం,లోగిలి.

4.బోధచైతన్య మహాపరినిర్వాణం,ఆంధ్రజ్యోతి వార్త,29.12.2020 .

5.ఉపాసక అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మహా బౌద్ధ విజ్ఞాన సర్వస్వ నిఘంటువు,మిసిమి ప్రచురణలు,హైదరాబాద్,మే,2008.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 122–127
https://doi.org/10.5281/zenodo.20187050

ప్రాచీన భారతీయ సాహిత్యం – వ్యక్తిత్వ వికాసం

Dr. Indla Sandhya
Assistant Professor of Telugu, Tara Degree College (A) Sangareddy.

1. పరిచయం

ప్రాచీన భారతీయ సాహిత్యం భారతీయ సంస్కృతి మరియు నాగరికతకు మూలాధారం. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, స్మృతులు, బౌద్ధ–జైన సాహిత్యం, సుభాషితాలు వంటి గ్రంథాలు కేవలం ధార్మిక ఆచారాలకు మాత్రమే పరిమితం కాకుండా మానవ వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలుగా నిలిచాయి. ఈ సాహిత్యం వ్యక్తి శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా సమగ్రంగా ఎదగాలని బోధిస్తుంది.

వ్యక్తిత్వ వికాసం అంటే వ్యక్తిలో ఉన్న అంతర్గత శక్తులను వెలికితీసి, అతడిని ఒక ఉత్తమ పౌరుడిగా, నైతిక విలువలతో కూడిన మానవుడిగా తీర్చిదిద్దడం. ఈ దృష్టిలో ప్రాచీన భారతీయ సాహిత్యం విశిష్ట స్థానం పొందింది.

2. వ్యక్తిత్వ వికాసం – భావన

వ్యక్తిత్వ వికాసం అనగా: సద్గుణాల అభివృద్ధి, ఆత్మనియంత్రణ, ధైర్యం మరియు సహనం, కర్తవ్యబద్ధత, సామాజిక బాధ్యత, ఆధ్యాత్మిక చైతన్యం.

ప్రాచీన భారతీయ సాహిత్యం వ్యక్తిత్వాన్ని ధర్మం – అర్థం – కామం – మోక్షం అనే నాలుగు పురుషార్థాల ఆధారంగా నిర్మించింది.

3. వేద సాహిత్యం – వ్యక్తిత్వ వికాసం

వేదాలు (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం) వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేశాయి.

3.1 ఋగ్వేదం

సమైక్యత: "సంగచ్ఛధ్వం సంవదధ్వం",

పరస్పర సహకారం,

ప్రకృతి పట్ల గౌరవం.

3.2 యజుర్వేదం

కర్తవ్య నిర్వహణ,

యజ్ఞ భావన ద్వారా త్యాగ గుణం.

3.3 సామవేదం

సంగీతం ద్వారా మానసిక ప్రశాంతత,

భావసామ్య వికాసం.

3.4 అథర్వణవేదం

సామాజిక సమస్యల పరిష్కారం,

కుటుంబ మరియు సమాజ శాంతి.

వేదాలు వ్యక్తిని కర్తవ్యపరుడిగా, సామాజిక స్పృహ కలిగినవాడిగా తీర్చిదిద్దాయి.

4. ఉపనిషత్తులు – ఆత్మవికాసం

ఉపనిషత్తులు ఆత్మజ్ఞానాన్ని, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రబిందువుగా ప్రతిపాదించాయి.

"తత్త్వమసి" – నీవే ఆ పరబ్రహ్మ,

"అహం బ్రహ్మాస్మి" – ఆత్మగౌరవం,

ఆత్మనియంత్రణ,

కోరికల నియంత్రణ.

ఉపనిషత్తులు వ్యక్తిని భయరహితుడిగా, ధ్యానశీలిగా, ఆత్మవిశ్వాసంతో కూడినవాడిగా తీర్చిదిద్దాయి.

5. ఇతిహాసాలు – ఆదర్శ వ్యక్తిత్వ నిర్మాణం

5.1 రామాయణం

రామాయణం ఆదర్శ వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి మార్గదర్శకం.

రాముడు – ధర్మపాలన, తండ్రి మాటకు విలువ, సహనం, క్షమ.

సీత – సహనం, ఆత్మగౌరవం.

లక్ష్మణుడు – సేవాభావం.

భరతుడు – త్యాగం.

5.2 మహాభారతం

కృష్ణుడు – ధర్మసారథి.

అర్జునుడు – కర్తవ్యబోధ.

యుధిష్ఠిరుడు – సత్యనిష్ఠ.

భగవద్గీత

కర్మయోగం (అధ్యాయం 2, శ్లోకం 47)

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।

మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోఽస్త్వకర్మణి ॥

భావం:

మనిషికి కేవలం కర్మ చేయడానికే అధికారం ఉంది, ఫలాలపై కాదు. ఫలాపేక్ష లేకుండా కర్తవ్యాన్ని నిష్కామంగా చేయాలని ఈ శ్లోకం బోధిస్తుంది.

భక్తియోగం (అధ్యాయం 9, శ్లోకం 22)

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।

తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం ॥

భావం:

దైవంపై పూర్తి విశ్వాసంతో చేసే నిష్కామ భక్తి మనసుకు శాంతి, భయరాహిత్యం, ఆత్మసంతృప్తిని ఇస్తుంది.

జ్ఞానయోగం (అధ్యాయం 4, శ్లోకం 38)

న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।

తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి ॥

భావం:

జ్ఞానం ద్వారా అజ్ఞానం తొలగి, మనిషి తన నిజ స్వరూపాన్ని తెలుసుకుంటాడు.

గీత మానసిక బలాన్ని, నిర్ణయశక్తిని పెంపొందించింది.

6. పురాణ సాహిత్యం – నైతిక వికాసం

పురాణాలు కథల రూపంలో నైతిక విలువలను బోధించాయి: భక్తి, వినయం, దానం, క్షమ.

భాగవతం, విష్ణుపురాణం, శివపురాణం వ్యక్తిలో భక్తి–నైతికతల సమన్వయాన్ని పెంపొందించాయి.

7. స్మృతులు, ధర్మశాస్త్రాలు

మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి వ్యక్తికి: సామాజిక క్రమశిక్షణ, న్యాయబద్ధ జీవనం, వ్యక్తిగత బాధ్యత.

ఇవి నియమబద్ధ జీవనానికి దోహదపడ్డాయి.

8. బౌద్ధ సాహిత్యం – మానవతా వికాసం

బౌద్ధ సాహిత్యం బోధించినవి: అహింస, కరుణ, మైత్రీ, మధ్యమ మార్గం.

త్రిపిటకాలు వ్యక్తిని మానవతావాది, శాంతప్రియుడిగా తీర్చిదిద్దాయి.

9. జైన సాహిత్యం – ఆత్మనియంత్రణ

అహింస పరమో ధర్మః, త్యాగం, ఇంద్రియ నియంత్రణ.

జైన సాహిత్యం స్వీయ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చింది.

10. సుభాషితాలు, నీతిశాస్త్ర గ్రంథాలు

చాణక్య నీతి, హితోపదేశం వంటి గ్రంథాలు:

ప్రాయోగిక జ్ఞానం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు.

ఇవి వ్యక్తిని జీవితానికి సిద్ధం చేశాయి.

11. సమకాలీన ప్రాముఖ్యత

నేటి కాలంలో ఒత్తిడి, విలువల పతనం, ఆత్మవిశ్వాస లోపం వంటి సమస్యలకు ప్రాచీన భారతీయ సాహిత్యం పరిష్కారాలను సూచిస్తుంది: ధ్యానం, యోగం, నైతిక బోధ.

12. ముగింపు

ప్రాచీన భారతీయ సాహిత్యం వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర మార్గదర్శిని. ఇది వ్యక్తిని నైతికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది. ఈ సాహిత్యం కేవలం గతానికి సంబంధించినది కాదు; నేటి సమాజానికి కూడా శాశ్వత మార్గదర్శకం.

ఉపయుక్త గ్రంథ సూచి

1. వేదాలు – ఉపనిషత్తులు

ఋగ్వేదం – తెలుగు వ్యాఖ్యానం, తిరుమల తిరుపతి దేవస్థానం.

2. ఇతిహాసాలు

వాల్మీకి రామాయణం – తెలుగు అనువాదం, గీతా ప్రెస్.

మహాభారతం – సి. రాజగోపాలాచారి సంక్షిప్త రూపం.

శ్రీమద్భగవద్గీత – శ్రీ రామకృష్ణ మఠం.

3. పురాణ సాహిత్యం

విష్ణు పురాణం, శివ పురాణం, మార్కండేయ పురాణం.

4. స్మృతులు – ధర్మశాస్త్రాలు

మనుస్మృతి – తెలుగు వ్యాఖ్యానం.

5. బౌద్ధ సాహిత్యం

త్రిపిటకాలు – తెలుగు / ఇంగ్లీష్ అనువాదాలు.

6. జైన సాహిత్యం

తత్త్వార్థసూత్రం – ఉమాస్వాతి.

7. నీతి గ్రంథాలు

చాణక్య నీతి, హితోపదేశం, పంచతంత్రం, సుభాషిత రత్నభాండాగారం.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 128–130
https://doi.org/10.5281/zenodo.20187050

ధమ్మ పదంలో నైతిక విలువలు

Dr. Samudrala Prosilla
Assistant Professor, Department of Telugu,
Government College (A), Rajamahendravaam.

1. ఉపోద్ఘాతం:

ప్రపంచ తాత్విక సాహిత్యంలో బౌద్ధ వాఙ్మయంలోని ధమ్మ పదానికి మహనీయమైన స్థానం ఉన్నట్లు తెలుస్తుంది. బుద్ధుని జీవితం, అతడు నేర్పిన విలువలు ప్రాపంచిక ప్రాశస్త్యం పొందినవి.

సిద్ధార్థుడు ఈగలు ముసురుకునీ వేదనతో రోగంతో కొట్టుమిట్టాడుతున్న రోగిని చూడడం, చర్మం ముడతలు పడి నడుము వంగిపోయి కళ్ళు కనిపించక పళ్ళు ఊడిపోయిన వృద్ధుడిని చూడడం, నలుగురు వ్యక్తులు పాడెపై మోసుకెళ్తు, నిర్జీవంగా పడి ఉన్న శవాన్ని చూడడం ఈ మూడు సంఘటనలు అతన్ని ప్రసన్న చిత్రంతో దుఃఖ నివారణకి మార్గం వెతకడానికి కారణమయ్యాయి. బుద్ధుడిగా మారేందుకు ఈ మూడు ఘటనలు నేపథ్యంగా మారాయి.

2. ఆవశ్యకత:

కార్యక్రమంలో మారుతున్న సామాజిక విలువలు ఆలోచనల విధానం మార్పు చెందుతున్న జీవనశైలి పెరిగిపోతున్న హత్యలు ఆత్మహత్యలు వీటన్నింటి దృష్టియా టి సమాజానికి నేటి తరానికి విలువలను అందించి గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఈ సందర్భంలో ఈ వ్యాసం ఆవశ్యకత ప్రాముఖ్యమైనది.

3. వివరణ:

ధమ్మ పదంలో దుఃఖం గురించి చెప్పాలంటే ఆరు రకాల దుకాలను తెలియజేయబడింది. 1.జన్మ దుఃఖం
2.వ్యాధి దుఃఖం
3.వార్ధక్య దుఃఖం
4.ప్రియ వియోగ దుఃఖం
5.అప్రియ సంయోగ దుఃఖం
6.మరణ దుఃఖం

మానవ జీవితంలో ఈ దుఃఖానికి కారణమైన భవచక్రం అత్యంత ప్రాముఖ్యమైనదిగా ధమ్మపదంలో చెప్పబడింది.
1.జ్ఞానేంద్రియాలు ఐదు 2.స్పర్శ 3.వేదన 4.తృష్ణ 5. రాగం 6. ఉపాదానం 7. భవం 8.జాతి 9.జరా 10.మరణం ఈ దుఃఖాన్ని, భవచక్రాన్ని నిరోధించడానికి నాలుగు సత్యాలు తెలియజేయబడ్డాయి. అవి వరుసగా చూస్తే..
1. లోకం దుఃఖమయం అని గ్రహించాలి
2. దుఃఖానికి కారణం అవిద్య
3. ఆ విద్యను తొలగించొచ్చు

4. అష్టాంగ మార్గం పాటించడం. (సంయక్ దృష్టి, సంకల్పము, వచనము, కర్మ, జీవనం, స్మృతి, వ్యాయామం, సమాధి వీటిని అష్టాంగ మార్గంలోని అంశాలుగా గమనించవచ్చు)

అనాథ పిండకుడు, మహాఉపాసిక విశాఖదేవి, బింబిసారుడు వంటి ధనవంతులు, రాజులు, ధమ్మపద ప్రచారానికి తమ వంతు ప్రోత్సాహకం అందిస్తూ చేయూతనివ్వడమే కాకుండా ప్రజలు కూడా జ్ఞాన సాధన కోసం తగిన సమయాన్ని వెచ్చించడం కనిపిస్తుంది.

ఈ ధమ్మ పదంలో మొత్తం 26 వర్గాలు ఉన్నాయి మొదటిది యమక వర్గం.

దుఃఖం - నివారణ

శ్రావస్తిలోనే చక్షుపాలథేరుడు ప్రకారం ఏ ధర్మాన్ని అనుసరించాలన్న మనసే అన్నిటికి మూలం అని ధర్మం అనేది మనసుకు సంబంధించింది అని చెడు మనసు కలిగి ఉంటే ఎద్దు వెనక చక్రం వెంటాడినట్టు చెడు మనసును దుఃఖం వెంటాడుతుందనీ తెలుస్తుంది. ఇక్కడ చక్రాన్ని దుఃఖంతో పోలికగా, ఎద్దును చెడు మనసుకి పోలికగా పోల్చి చెప్పినా, ఆనాటి సామాజిక జీవనంగా ఎడ్ల బండి వాడిన అంశం స్పష్టంగా కనిపిస్తుంది ఇందులో దుఃఖానికి కారణం తెలియజేస్తూనే అంతరార్థంగా సంతోషం లేకపోవడానికి కారణాన్ని నీతి బోధకంగా తెలియజేయబడింది.

శాంతి కలిగి ఉండాలి

శ్రావస్తిలోని స్థూలతిస్యథేరుడు ప్రకారం తిట్టడం, కొట్టడం, ఓడించడం, ధనం దొంగిలించడం వంటి ఆలోచనలు మానుకుంటే వైరభావం ఉండదని శాంతి ఉంటుంది అని తెలుస్తుంది. ఇక్కడ శాంతియుతమైన జీవనానికి ఏం చేయాలో విలువైన సమాచారం ఇవ్వబడింది. జేతవనంలో కాలీయాక్షిణి ప్రకారం వైరంతో వైరం శాంతించాలని ప్రేమతోనే శాంతి వస్తుంది అని ఇదే సనాతన ధర్మం అని చెప్పబడింది.

"న హి వేరే న వేరాని, సమ్మంతీఘ కుదాచనం I
అవేరే న చ సమ్మంతి, ఎ స ధమ్మో సనంతనో" II (page - 4)

అయితే శాంతినీ ఎవరు కోరుకుంటారు? అంటే

జేతవనంలో కోసంబక బిక్కు ప్రకారం మానవ జీవనయానంలో మరణం తప్పదని తెలిసినవారు కలహం నుండి శాంతి కోరుకుంటారు.

ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండాలి

శ్రావస్తిలో మహాకాలుడు చురుకుగా ఉండాలని తెలియజేస్తాడు. జీవితం అన్నివేళలా మంచిదనుకొని ఇంద్రియ నిగ్రహం లేకుండా అపరిమిత భోజనప్రియత్వం కలిగి సోమరితనంతో ఉంటే గాలి చెట్టును పడగొట్టినట్టు పతనం అయిపోతారు అని ప్రస్తావించబడింది. చెట్టు మనిషికి పోలికగాను భోజనం ప్రయత్నం సూచన గాను చెప్పబడింది ఈ గాధ అంతరార్థం ఏమిటంటే చురుకుగా ఉండాలని ధ్వన్యార్థంగా ఉపదేశం కనిపిస్తుంది.

ఈ లోకం శాశ్వతం కాదని తెలుసుకుని ఇంద్రియ నిగ్రహం కలిగి పరిమితమైన భోజనం చేస్తూ శ్రద్ధగా ఉండేవాడే గాలి కదలచిన పడవట్టని పర్వతంలాగా దృఢంగా ఉంటారు.

జేతవనంలో దేవదత్తుని ప్రకారం ఇంద్రియ నిగ్రహము కలిగి ఉండే వ్యక్తి పరిశుద్ధమైన అర్హత జీవితం కలవాడు అని పేర్కొన్నాడు. కషాయ వస్త్ర ధారణ ఇంద్రియగ్రహాన్ని కలిగి ఉన్నవానరికి భౌతిక సాక్ష్యంగా పేర్కొనబడింది.

నిర్వాణ మార్గంలో జీవించాలి

వేణు వనంలో సంజయ అగ్రశ్రావకుడు చెప్పిన గాధ ప్రకారం నిర్వాణ పద్ధతి మార్గాన్ని ఆచరించాలనీ, ఈ లోకంలో గొప్పగా భావించి నిర్వాణ మార్గం గురించి ఆలోచించకపోతే జీవిత అర్థాన్ని, సారాన్ని పొందలేరని కాబట్టి నిర్వాణ మార్గాన్ని ఆలోచించి ఆ మార్గానికి ప్రాధాన్యత నివ్వాలని తెలియజేయబడింది.

చెడుపనులు చేయకూడదు

వేణు వనంలో చుందసుకోరిక ప్రకారం చెడు పనులు చేయ కూడదని గాథ లో కనిపిస్తుంది. చెడు పనులు చేసేవారు ఈ లోకంలోనే కాదు పరలోకంలో కూడా దుఃఖిస్తారని వారు చేసే దుష్ట కర్మలను బట్టి నశిస్తారని

పుణ్యకర్మలు బట్టి ప్రసన్న చిత్తలై ఈ లోకంలోనూ పరలోకంలోనూ సుఖంగా ఉంటారని జీవిస్తారని చెప్పబడింది. ఈ గాధలో పరలోకం పుణ్యకర్మ దుష్టకర్మ అనేటటువంటి విశ్వాసానికి సంబంధించిన సిద్ధాంతపరమైన పదాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

యోగ్యులుగా జీవించాలి.

జేతవనంలో ధ్యేసహాయక బిక్షు ప్రకారం యోగ్యునిగా జీవించాలని దమ్మపదంలోని యమక వర్గంలో గాధలో చెప్పబడింది. శాస్త్రాల గురించి ఎక్కువగా మాట్లాడి వాటి ప్రకారం జీవించకపోతే తన సొంత ఆవులను వదిలి ఇతరుల ఆవులను ఎన్నున్నాయో జాగ్రత్తగా లెక్క పెట్టినట్లు పోల్చి చెప్పబడింది. అయితే శాస్త్రం గురించి కొంచెం మాట్లాడిన దానిని ఆచరిస్తూ రాగద్వేషాలకు అతీతంగా ఉంటే శ్రమనుడిగా లేదా యోగ్యుడిగా ఎంచబడతాడు అని స్పష్టంగా ఆగాధలో కనిపిస్తుంది. ఇక్కడ శాస్త్రం ఆవుతో పోల్చబడింది.

ముగింపు:

ధమ్మ పదంలోని యమక వర్గంలో మనిషి నడవవలసిన ధర్మబద్ధమైన మార్గాల గురించి ప్రత్యేకంగా చెప్పబడింది. ఇది బుద్ధుని అనుయాయులు ఉపదేశించినవే తప్ప బుద్ధుడు ప్రత్యక్షంగా చెప్పినవి కాదు అని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వర్గంలో కాషాయ వస్త్ర ప్రస్తావన, ఎడ్లు, ఎడ్ల బండి, చక్రం, ఆవులు, మొదలైన వాటితో కలిసిన సామాజిక జీవన విధానంతో పాటు, పర్వతం, చెట్లు, గాలి వంటి ప్రకృతి అంశాలను ఉదాహరణలుగా తీసుకొని పోల్చి నీతి బోధకంగా విలువలను తెలియజేయడం ఆచరణీయం.

ఆధార గ్రంథాలు:

1. ధమ్మ పదము - బుద్ధ గీత: చర్ల గణపతి శాస్త్రి, 1995, డిజిటల్ లైబ్రరీ.
2. ధమ్మ పదం - రత్నాకరం బాలరాజు, 1994, డిజిటల్ లైబ్రరీ.
3. ధమ్మ పదం - మోక్షానంద స్వామి (అనువాదం) 1983, డిజిటల్ లైబ్రరీ.
4. బౌద్ధ దర్శనం - కత్తి పద్మారావు, లోకాయుత ప్రచురణలు.

priskilla.samudrala@gmail.com, 7075091195

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 131–133
https://doi.org/10.5281/zenodo.20187050

మహాభారతంలో "అసూయాపర్వం"

ఎమ్.ఎల్.ఎస్.కుమారి
తెలుగు లెక్చరర్,
ఎ.జి. & ఎస్.జి.సిద్ధార్ధ డిగ్రీ కాలేజీ, ఉయ్యూరు.
చరవాణి : 9848547022.
madalalakshmi9848@gmail.com

ధర్మే చార్థేచా కామేచ మోక్షేచ భరతర్షభా। యది హాస్తి తదన్యత్ర యన్నే హాస్తి నతత్ క్వచిత్

(సం.మ.భా.ఆది. 56–33)

ధర్మార్థ కామ మోక్షాలకు సంబంధించి భారతంలో ఉన్న అంశం మరొక చోట ఉండవచ్చు కాని, లేని అంశం మరెక్కడా ఉండదని ఘంటాపథంగా చెప్పింది. కనుకనే మహాభారతం భారతీయ విజ్ఞానానికి, సంస్కృతికి కల్పవృక్షం.

మనిషి తన పతనానికి తానే మార్గం వేసుకోగల అద్భుతమైన సాధనం – అసూయ. రామాయణ, మహాభారతాల్లో ఇందుకు సంబంధించిన ఉదాహరణలు, ఘట్టాలు ఎన్నెన్నో కనిపిస్తాయి. తను వినాశనం కోరుకుంటూనే దానిని తన వ్యక్తిత్వంగా చెప్పుకొనే మనస్తత్వం కొందరిది. దానిని 'అసూయ' అని గ్రహించకపోవటం వారి అజ్ఞానం. మనిషి తాను సుఖంగా బ్రతకటానికి తగిన మార్గాలున్నా, సంపద ఉన్నా 'అసూయ' అనే 'తాపం' అతనిలో ప్రవేశిస్తే ఇక 'అంతం' సమీపంలో ఉన్నట్టే. ధర్మసూత్రాలు, నీతులు,సమాజ ధర్మం, బంధుమిత్రుల హితవాక్యాలు 'అసూయపరుని' చెవి తాకవు. అతని మనసులోని 'అసూయ' అనే అగ్ని అతనిని దహిస్తూ ఉండేది. మహాభారతం–సభాపర్వం అసూయ వలన కలిగే ఫలితాలను సూచన ప్రాయంగా చెబుతుంది. రాజసూయ యాగం సమయంలో ధర్మజుని యొక్క సంపదను, వైభవాన్ని చూసిన దుర్యోధనుడు 'అసూయాగ్ని'తో కాగిపోయాడు. అగ్నికి ఆజ్యంతో అయిన విధంగా అతనికి మేనమామ శకుని దోహదపడ్డాడు. పర్యవసానం ఏమిటనేది అందరికి తెలుసు. 'అసూయ'కు అనుంగు అనుచరులు కామ, క్రోధ, లోభాలు. ఈ త్రివిధ గుణములు వ్యక్తి పతనానికి దారితీస్తాయని, అవి నరకానికి ద్వారాలని శ్రీకృష్ణుడు సభాపర్వంలో చెబుతాడు.

త్రివిధం నరకస్యేదం। ద్వారం నాశన మాత్మన:
కామ:క్రోధ స్తథాలోభ:। తస్మా దేతత్త్రయం త్యజేత్

వీటివలన మనుష్యుడు సర్వనాశనం చెందుతాడు. కాబట్టి వాటిని పరిత్యజించాలని మహాభారతం చెబుతుంది. పాండవ సంపదను చూసి దుర్యోధనునిలో కోరిక (అసూయ) పడగవిప్పింది. సంపదను హరించడమే కాకుండా వారికి జీవితంలో సుఖశాంతులు లేకుండా చేయ్యాలని సంకల్పించాడు. కామ(కోరిక) క్రోధం (కోపం) లోభం (స్వార్థం) వీటి కలయిక అసూయ దుర్యోధనునిలో ప్రకోపించింది. నరక ద్వారాలు తద్వారా తానే తెరుచుకొన్న జీవన విధానం దుర్యోధనుడిది. గీతలో దుర్యోధనుడి ప్రస్తావాన్ని "ధ్యాయలో విషయాన్ పుంస। సంగస్తే ఝూపజాయతే... (భ.గీ.2-62-63) అనే శ్లోకంలో వివరిస్తాడు. దుర్యోధనుడు లోని 'అసూయ ను' వ్యక్తం చేసే పద్యంలో నన్నయ్య ఎంతో చక్కని సేవారీతిని చెప్పారు.అసూయ అనేది కర్రకు అంటుకొన్న నిప్పులాంటిది. అది ఎదుటి వారిని కాల్చటం మాట ఎలా ఉన్నా మొదట ఆ కర్రను మాత్రం కాల్చేస్తుంది. దుర్యోధనుని జీవితం అలానే ముగిసిపోయింది.

"భావి పురాతనాద్య తనపార్థివలక్ష్ములు పాండవేయుల

క్ష్మీ విభవంబుతోడను పమింప సమంబులుగా వశేషరా"

ఇక్కడ ధర్మరాజు యొక్క సంపదను చూసి, ఓర్వలేక తాను కృషించి, కళావిహీనం అయినానని చెబుతాడు. మరో సందర్భంలో

"ననుభవింపగలుగుటదియేమి పురుషార్థ। మయ్య:

కష్ట పురుషనట్టు లొరుల పేర్మిజూచుచుండ చెడ్డయునే నోప"

అంటాడు. అంటే నేను హీనస్థితిలో ఉన్న మానవునిలా ఇతరుల గొప్పతనాన్ని చూచి అట్టే సహించి ఉండలేను అని దుర్యోధనుడు శకునితో తన బలహీనతను వ్యక్తం చేస్తాడు.

దుర్యోధనులోని అసూయకు ధృతరాష్ట్రుని 'పుత్రవాత్సల్యం' కూడా దోహదపడింది.శకుని, దుర్యోధనులు కలిసి చేసిన పాండవుల నాశనం పథకంను విన్న ధృతరాష్ట్రుడు విదురుని సంప్రదిద్దామని చెబుతాడు. అందుకు దుర్యోధనుడు సమ్మతించక, తనమాట వినకపోతే తాను అగ్నిలో దూకి చనిపోతానని 'మానసిక బెదిరింపు' చేస్తాడు తండ్రిని. అసూయాగ్రస్తులైన పిల్లలు తల్లిదండ్రులను బెదిరించేది ఇలానే ఉంటుంది. జూదం సమయంలో ద్రౌపది సభా ప్రవేశం చేయవలసి వచ్చింది. ఆమె అపురూప లావణ్యవతి. ఆమె లావణ్యం దుర్యోధనునిలో కామ(కోరిక) ప్రకోపానికి హేతువయ్యింది. దుర్యోధనుని లోని ఈ దుర్గుణాలకు కారణం అతని పుట్టుకయే. అతను దోషాలతోనే జన్మించాడు మరి. 'అసూయ' కూడా అందులో ఒకటి. ఈ కారణంగా ఇది వరకు ఎప్పుడూ పాపం అంటని మహాభిష, ప్రలేప, శాంతనులైన వారు కూడా ఈ 'వంశ' నాశకుని వలన 'పాపం' మూటకట్టుకున్నారని 'మహాభారతం' చెబుతుంది. 'కులములోన ఒక్క కలహీనుడుండినా' అనేది సుమతీ శతక కర్త సూత్రం.

అసూయ మనిషికి మంచిది కాదు. దీని వలన ఎన్నెన్నో అనర్థాలు కలుగుతాయి. మనిషి వ్యక్తిత్వాన్ని హీన పరుస్తుంది. దుర్యోధనుడి వంశం నిర్వంశం అయింది.అందరిని కోల్పోయి, చివరకు ధృతరాష్ట్రుడు పాండవుల పంచన తన అంత్య కాలాన్ని చూడలవలసి వచ్చింది. అసూయాగ్రస్తులైన సంతానాన్ని ముందు గానే గ్రహించాలి తల్లిదండ్రులు. గాంధారి ధృతరాష్ట్రుల వలే 'కన్న ప్రేమ' చాటున ఉపేక్షిస్తే దారుణ పర్యవసానాలు తప్పవని 'మహాభారతం లోని' దుర్యోధనుని వృత్తాంతం చెబుతుంది. దుర్యోధనుడు జన్మించిన సమయం లోనే విదుర, భీష్ములు అతనిని పారవేయమన్నారు. 'ఒక నక్కను వెచ్చించి వంద సింహాలను కొనుగోలు చేయడం తెలివిగలవాని లక్షణమని' చెప్పారు. అయినా 'అంధుడైన' ధృతరాష్ట్రుడు వారి హితవును పెడచెవిన పెట్టాడు. ఫలితం అనుభవించాడు. ప్రారంభం నుండి చివరి వరకు 'అసూయ' కారణంగా దుర్యోధనుడు తాను సంతోషపడలేదు. ఇతరులను (కనీసం తల్లిదండ్రులను కూడా) సంతోష పరచలేకపోయాడు. దు:ఖం, ఆవేదన, తాపత్రయం వంటి వాటిలోనే దహించుకుపోయాడు.

మనిషికి ఎదుగుదలనేది అతని వ్యక్తిత్వానికి గీటురాయి. కావుననే దీని ఆధారంగానే ఎదగాలి. "అసూయ" వలన కలిగే ఫలితాలును విద్య ద్వారానే గ్రహించగలగాలి. విద్యాభ్యాస సమయంలో కూడా దుర్యోధనుడి ప్రవర్తనలో 'అసూయ' నింపుకొనే సాగింది. అతని జీవితం ఆరంభం నుంచి అంతం వరకు అంతులేని, అర్ధంలేని ఆవేదనలోనే ముగిసిపోయింది. కారణం "అసూయ".

ఆధార గ్రంథాలు :-

మానవతా విలువలు	–	భాస్కర పంతులు
శ్రీమదాంధ్ర మహాభారతం	–	తి.తి.దే. ప్రచురణ
వ్యక్తిత్వ వికాసం	–	రాబిన్ ఎన్.శర్మ

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 134–138
https://doi.org/10.5281/zenodo.20187050

"ప్రాచీన భారతంలో శకుంతల వ్యక్తిత్వము - ఒక పరిశీలన"

సాదే యాకోబు
తెలుగు శాఖాధ్యక్షులు
శ్రీ వై.యన్. కళాశాల (ఎ)
నర్సాపురం
9441346888

ఉపోద్ఘాతం:-

వ్యక్తిత్వం అంటే వ్యక్తి యొక్క తనం అని అర్థము చెప్పవచ్చును. వ్యక్తి యొక్క స్వభావముగా కూడ తెలుపవచ్చును. వ్యక్తిత్వం అంటే ఎదుటి వారిపట్ల ప్రతిస్పందించే తీరు అని స్థూలంగా చెప్పవచ్చు. మన చుట్టూ ఉన్న సమాజంలో మనము వ్యవహరించే ఆరోగ్యకరమైన సంబంధమే మన వ్యక్తిత్వంగా చెప్పవచ్చు. సాటి వ్యక్తుల వట్ల మన ప్రవర్తన మన వ్యక్తిత్వం. స్త్రీ వ్యక్తిత్వమునకు గీటురాయి శకుంతల వ్యక్తిత్వము.

ప్రపంచంలో అంతా స్త్రీ వ్యక్తిత్వం గురించి పరిశీలస చేస్తే ఒక్కో ప్రాంతంలో ఒకో రీతిగా ఒకో దేశంలో ఒకోవిధంగా గౌరవింపబడుతుంది. కొన్నిచోట్ల అపమానాలు కూడ పొందుతుంది. చాలామంది దృష్టిలో ఈ ఆధునిక జగత్తులోనే స్త్రీ గౌరవించబడుతుంది. సభలలో నిలబడి పురుషునితో సమానంగా మాట్లాడగలుగుతుంది అని అనుకుంటున్నారు. కాని ఆనాటి సభలో శకుంతల ధైర్యంగా నిలబడి 'బహుకార్య భారమున రాజుల మరతురు' అని వారికి గుర్తు చేయాలి అని "రాజా! వీడు నీ కుమారుడు పురుషుడు స్త్రీయందు ప్రశేశించి కుమారుడుగా జన్మిస్తాడు" అని కుమారుని యొక్క గొప్పతనాన్ని వివరించింది. దీనిని బట్టి ఒకప్పుడు స్త్రీకి ఉన్నతమైన స్థానం ఉంది. అందుకే తనకు జరిగిన అన్యాయం "నువ్వు ఎవరో నాకు తెలియదని చెప్పిన దుష్యంత మహారాజు ఎదుట సభలో ఉన్నవారందరికి తన గురించి తన వ్యక్తిత్వం గురించి వివరించి తన తండ్రి విశ్వామిత్రుని గురించి, తన తల్లి మేనక గురించి వారి వ్యక్తిత్వం గురించి విపరించి అట్టి గొప్పవారికి పుట్టిన నేను అసత్యమాడను.

"సునృతవాక్యము మేలు చూడగన్" అని నిబ్బరంగా సత్యవాక్యమే గొప్పదని నేను సత్యమునే పలుకుతున్నానని చెప్పుటలో శకుంతల వ్యక్తిత్వం గొప్పదని తెలుస్తుంది.

"తలుకు బెలుకు రాళ్లు తట్టిడేలా మంచినీల మొక్కటి దాలు"

అన్నట్లు ఎందరో స్త్రీలను వరిశీలించినవనరం లేదు. వేదకాలంనుండి భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ఎంతో గౌరవం ఉందని తెలుస్తుంది. ఎందుకంటే

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్రదేవతా!"

అనగా స్త్రీలు పూజింపబడిన చోట దేవతలు విహరిస్తారని చెప్పినట్లు స్త్రీకి ఉన్న గొప్పస్థానం గొప్ప గౌరవములు ఉన్నాయని శకుంతల వ్యక్తిత్వంను బట్టి గ్రహించవచ్చును.

పరిచయం: క్రీస్తుశకం 11వ శతాబ్దానికి చెందిన రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవి నన్నయ. తెలుగులో మహాభారతాంధ్రీకణకు పూనుకొన్న ఆదికవి. ఆదిపర్వము, సభాపర్వము, అరణ్య పర్వములలో సగభాగము అనగా చతుర్థాశ్వాసము 142వ పద్యము వరకు ఆంధ్రీకరణ చేసినాడు. అక్షర రమ్యత, ప్రసన్న కవితార్థయుక్తి, నానారుచితార్థ సూక్తి నిధిత్వములు అను లక్షణములు తన కవిత్వంలో ఉంటాయని ముందుగా పీఠికలో చెప్పుకొన్న ఆత్మస్థైర్యంగల కవి నన్నయ. ఆదికవి, వాగనుశాసనుడు లేదా శబ్దశాసనుడు అను బిరుదులు పొంది తెలుగు సాహిత్య చరిత్రలో మార్గదర్శకుడుగా నన్నయ అందరికి అన్నయగా భారతమును పంచమ వేదముగా ఆంధ్రీకరించినాడు. మహాభారత సంహితా రచన బంధరుడుగా మూలంలో కథకు భంగం కాకుండా తెలుగు వారి ఆచార వ్యవహారంలకు తగినట్లుగా తెనిగించినాడు. అందులో ఆదిపర్వం నాల్గవ ఆశ్వాసంలో శకుంతల విజ్ఞానం శకుంతల వ్యక్తిత్వమును చాల ఉన్నతంగా తీర్చిదిద్దినాడు. ప్రాచీన భారతంలో శకుంతల వ్యక్తిత్వము ఆధునిక స్త్రీలకు కూడ ఆదర్శం. ఎందుకంటే ఆధునిక లోకంలో స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యములు కరువై బలహీనపడుతున్న సమాజాన్ని ధైర్యపరిచే సాధనం శకుంతల. నిండు సభలో రాజు రాజు పరివారం అందరి ఎదుట నిలచి గంభీరంగా ధైర్యంగా తనను గురించి, తన కుమారుడి గురించి, సత్యము గురించి ఉపదేశించి, రాజుకంటే ఉన్నతమైనవాడు దైవం అని వ్యక్తిత్వం సరిగా ఉండి సత్యమును అనుసరిస్తే ఈ లోక రాజులు ధర్మం తప్పినా భగవంతుడు ధర్మం, సత్యం వైపే ఉంటాడు అని అందరి ఎదుట ఆకాశవాణి అనగా ఆశరీరవాణి ద్వారా అందరు వింటుండగా రాజుతో మాట్లాడించగలిగిన గొప్ప వ్యక్తిత్వంగల స్త్రీమూర్తి గొప్ప సాధ్వి శకుంతల.

శకుంతల దుశాంతుల వివాహము: ఆనాటి సమాజంలో జాతి వర్ణ విభేదాలు లేవు. కన్యలే స్వయంగా నచ్చినవరుని ఎంచుకొనే స్వేచ్ఛ ఉంది.

యజ్ఞవల్క్యుని బృహదారణ్యకోపనిషత్తులోని కథ స్త్రీలకు సభాప్రవేశం ఉండేది అనడానికి నిదర్శనం. కాబట్టి ప్రాచీన భారతంలో శకుంతల వ్యక్తిత్వంను పరిశీలించగా దుష్యంత మహారాజుకి శకుంతలకు వివాహానికి ముందు మాటలను పరిశీలించిన శకుంతల ముందుచూపు రాజు అని ముందుగానే గ్రహించి తొందరపడకుండా నేర్పుగా మాట్లాడిన విధము అభినందనీయం. ఎందుకంటే దుష్యంతుని 'జగతీవల్లభ!' అని సంబోధించుటలో లోకానికి నాథుడైన రాజు అని గ్రహించి మాట్లాడగలిగిన గొప్ప వ్యక్తిత్వం. "జగతీవల్లభ! లోకపూజ్యుడైన కణ్వ మహాముసీంద్రుని కుమార్తెను నేను" అని పరిచయం చేసుకొన్నది. అంతేకాదు శకుంతల జన్మ వృత్తాంతాన్ని కూడ గౌరవప్రథముగా దుష్యంతునికి వివరించింది.

రాజర్షియైన విశ్వామిత్రుడు తపస్సు చేస్తూ ఉండగా దానిని భంగం చేయుటకు దేవేంద్రుడు మేనకను పంపించగా వారివురికి జన్మించిన ఈ బిడ్డ శకుంతల అని ఒకమునికి చెప్పగా విన్నాను అని బదులు చెప్పినది. దుష్యంతుడు 'గాంధర్వ వివాహ పద్ధతిలో పెండ్లాడటం మంచిదని' శకుంతలతో చెప్పగా అందుకు శకుంతల ఇలా అంది "కరుణానిరతులు ధర్మ స్వరూపులింతకుమదీయ జనకులుసనుదెంతురు. వారు వచ్చి నీకిచ్చిరేని పాణిగ్రహణము సేయుమునన్నున్" మా తండ్రిగారు వచ్చి కన్యాదానం చేస్తే నన్ను నీవు వివాహము చేసుకొనుము అని పలికిన శకుంతల యొక్క వ్యక్తిత్వం ప్రాచీనకాలంలో కూడ స్త్రీకి స్వాతంత్ర్యం ఉన్న నచ్చిన వాడిని వివాహం చేసుకోవచ్చు అయిన పెద్దల పట్ల ఉన్న గౌరవము స్పష్టంగా తెలియుచున్నది.

దుష్యంతుడు గాంధర్వ వివాహ స్వరూపంబు వివరించి శకుంతలను ఒప్పించినా తనకు పుట్టబోయే కుమారునికి యౌవరాజ్య పదవిలో పట్టాభిషేకం చేసే వరాన్ని ఇవ్వమని ఇస్తేనే నీకు నాకూ వివాహం అవుతుందని అనిన దుష్యంతుడు వరం ఇచ్చి వివాహం చేసుకొన్నాడు. ఇలా శకుంతల దుష్యంతుల వివాహం జరిగినది.

శకుంతల వ్యక్తిత్వానికి కణ్వ మహర్షి ప్రశంస:

శకుంతల దుష్యంతుల వివాహం గాంధర్వ పద్ధతిలో జరిగినా దానికి భూత, భవిష్యత్, వర్తమాన కాలాలను దర్శించగలిగిన కాంతదర్శి కణ్వ మహాముని శకుంతలను నిందించలేదు. ధర్మ పద్ధతిని నీవు వివాహమాడితివి. నీకుల గోత్రాలకు అందచందాలకు తగిన భర్తను నీవుపొందుకొన్నావు. నీ గర్భంలో పుట్టబోయేవాడు ఈ సమస్త భూమిని పరిపాలించే చక్రవర్తి అవుతాడని దీవించాడు.

"నీ ధర్మ చరితంబునకు మెచ్చితి. నీ కోరిన వరంబిచ్చెద వేడు" అనిన కణ్వ మహామునితో "నా మనసు ఎల్లప్పుడు ధర్మంలోను లగ్నమై ఉండాలి, నాకు పుట్టే కొడుకు దీర్ఘాయువు, ఆరోగ్యం, ఐశ్వర్యం, బలం కలిగి వంశకర్తగా ప్రసిద్ధి కావాలి" అని శకుంతల కోరుకొనుటలో కూడ ఆమె ఉన్నతమైన వ్యక్తిత్వం తేటతెల్లం అవుతుంది. ధర్మం యొక్క గొప్పతనం తెలస్తుంది.

అంతేకాదు శకుంతలకు భరతుడు పుట్టిన తరువాత అతడి బలమును చూచిన మునులందరు 'సర్వదమనుడు' అని పేరు పెట్టి ప్రశంసించి పతివ్రతయైన స్త్రీలు పుట్టిన ఇంట ఎక్కువకాలం ఉండకూడదని భర్త దగ్గరే ఉండాలని తన శిష్యులను కొందరిని ఇచ్చి శకుంతలను భరతుని దుష్యంతుని పాలికి కణ్వముని పంపించెను. తండ్రి తన కుమార్తెను పతివ్రత అన్నది కూడ శకుంతల వ్యక్తిత్వానికి ప్రశంసయే.

దుష్యంత మహారాజు సభలో శకుంతల వ్యక్తిత్వం:

దుష్యంతుడు, సామంతులు, మంత్రులు, పురోహితులు, ప్రధానులు, పౌరజనులు అందరు ఉన్న సభలో రాజును చూడగా రాజు గుర్తించలేనట్లు ఉండగా "రాజులు అనేక కార్యాలలో మునిగి ఉండుట వలన మరచిపోయి ఉంటారనుకొని 'తెలిసి కూడ తెలియని వాడిలా నటించే మోసగాడిని తెలియజేయడం బ్రహ్మతరం కూడా కాదనుకొని, ఇంత దూరం వచ్చి జరిగినదంతా జ్ఞాపకం చేయకుండా వెళ్ళకూడదని "ఓ రాజా! వేటనెపముతో కణ్వ ఆశ్రామానికి వచ్చి నాకు ఇచ్చిన వరంను జ్ఞాపకం చేసికొనుము. బాల సూర్యుని వలె ఉన్న నీ కొడుకును చూడుము యువరాజుగా అభిషేకించుము అని శకుంతల వేడుకొనగా" దుష్యంతుడు ఆమెను తిరస్కరించెను.

అప్పుడు శకుంతల ఈ క్రిందివిధముగా పలికెను. ఇద్దరి మధ్య సాక్షులు ఎవరు లేరని అబద్ధమాడుట తగదు. వేదాలు, పంచభూతాలు, ధర్మం, ఉభయ సంధ్యలు, హృదయం, యముడు, చంద్రసూర్యులు, పగలు, రాత్రి – అనే మహాపదార్థాలు నరుల ప్రవర్తనను ఎప్పుడూ గమనిస్తూనే ఉంటాయి. కాబట్టి సత్యాన్ని దాచిపెట్టలేడని గ్రహించండి. నీవు ఇచ్చిన వరాన్ని గూర్చి వేదాలు మొదలైన మహాపదార్థాలకు తెలుసు కాబట్టి నన్ను స్వీకరించుమనెను. భర్త భార్యయందు ప్రవేశించి గర్భంలోవసించి పుత్రుడై జన్మిస్తాడు. తండ్రి తానే పుత్రుడై తన ప్రకాశంలో వెలుగొందుతాడు. పుత్ అనే నరకం నుండి తల్లితండ్రులను కాపాడుతాడు.

ముత్యాలహారాలు, పచ్చ కర్పూరపు పొడి, మంచి గంధము, వెన్నెల చల్లదనాన్ని, సుఖాన్ని మనసుకు కలిగించలేవు. పుత్రుని కౌగిలించుకోవటంవలన చల్లదనం, సుఖం కలుగుతుంది. మన వివాహం నాడు నీవిచ్చిన వరమనే సత్యం నిలిచి ఉంటుంది.

నుతజల పూరితంబు లగు నూతులు నూఱికంటే సూనృత

వ్రత! యొక బావి మేలు, మరి బావులు నూఱికంటె నొక్కస

త్క్రతువది మేలు, తత్క్రతుశంబునకంటె సుతుండు మేలు

తత్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్.

– శ్రీమదాంధ్ర మహాభారతం ఆదిపర్వం – చతుర్థాశ్వాసం 94 పద్యం పుట – 348

దిగుడు బావి, మంచి యజ్ఞం, నూరు యజ్ఞంల కంటే ఒక పుత్రుడు మేలు. అట్టి పుత్రులు నూరుమంది కంటే ఒక సత్యవాక్యం మంచిది. శకుంతల వ్యక్తిత్వానికి ఈ మాట చాలు అన్నింటికంటే సత్యం గొప్పదని సత్య వాక్యమే మేలు అని ఒకప్రక్క వేయి అశ్వమేధాల ఫలాన్ని ఒకప్రక్క సత్యాన్ని ఉంచి తూచగా సత్యమే గొప్పదని నిరూపణ అవుతుంది. తీర్థాలన్నింటిని సేవించటం, వేదాలను అధ్యయనం చేయటం సత్యంతో సమానం కాదు. ధర్మం అన్ని తెలిసిన ఋషులు నిత్యము అన్ని ధర్మాలకంటే సత్యమే గొప్పదని అంటారు. ఓ రాజా! మంచి బుద్ధితో సత్యము గొప్పదిగా భావించి, చేసిన ప్రతిజ్ఞను పాటించి, నీ కొడుకుని స్వీకరించుము. విశ్వామిత్రుడు మేనకలకు జన్మించినదానను అసత్యం ఆడను ధర్మం తప్పను. అని నిండు సభలో పలకగా దుష్యంతుడు ఆమె మాటలను త్రోచి పుచ్చగా శకుంతల అధిక దు:ఖాన్ని పొంది సభనుండి వెనుదిరగగా ఈ భరతుడు నీకు శకుంతలకు మిక్కిలి ముద్దుబిడ్డడు, ఈతనిని స్వీకరించి పోషించుము. ఈమె ఇల్లాలు ఉత్తమ కీర్తికలిగినది. మహా పతివ్రత అయిన శకుంతల వివేకంతో సత్యం పలికినది. అని ఆకాశావాణి ఆ సభలోని వారు విని ఆశ్చర్యపడేటట్లు రాజుకు వినిపించగా రాజు కుమారుని శకుంతలను స్వీకరించాడు. ఇదికూడ శకుంతల వ్యక్తిత్వానికి గీటురాయి. శకుంతల వ్యక్తిత్వం దైవంచే పలికించిన తీరు తద్వారా దుశంత మహారాజు యొక్క నేత్రములు తెరిపించి శకుంతల మహా సాధ్వి అని రాజ్యమంతా వ్యాపింపచేసినది.

ముగింపు: ప్రాచీన భారతంలో శకుంతల వ్యక్తిత్వము – ఒక పరిశీలనలో శకుంతల వ్యక్తిత్వానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది. ఇక కవి నన్నయ గొప్పతనం శబ్దలంకారాలు అర్థాలంకారాలు ఉపయోగించిన తీరు అందరికి తెలిసినదే. ముఖ్యముగా ఈ అంతర్జాతీయ సదస్సులో ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారి సహకారం మరువలేనిది. ప్రాచీన భాషలు అధ్యయన కేంద్రం ద్వారా వారు అందిస్తున్న సేవలు అభినందనీయం. అలాగే Ch.S.D. థెరిసా మహిళా కళాశాల, ఏలూరు వారికి నా కృతజ్ఞతలుతో నా పరిశోధన పత్రమును సమర్పించుచున్నాను.

పరిశీలన గ్రంథాలు:

1) శ్రీమదాంధ్ర మహాభారతం – నన్నయ భట్టారకుడు

2) జీవనయానం – డా॥ చినమిల్లి సత్యనారాయణ రావు గారు

3) వ్యాసమంజూష – డా॥ అరిపిరాల నారాయణ రావు గారు

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 139-141
https://doi.org/10.5281/zenodo.20187050

సుభాషితాలలోని నైతిక వ్యక్తిత్వ వికాసం

బాదార్ల ఈశ్వరి ఎం.ఏ,బి.పి.టి, నెట్ సెట్,
తెలుగు శాఖ సభ్యులు,
సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల ఏలూరు.

నీతి అంటే సరైన ప్రవర్తన, సరైన సత్ప్రవర్తన నైతిక సుత్రాల సమూహం. నీతి ఒక మనిషిని ఏది మంచి ఏది చెడు అని నిర్ణయించి ధర్మ మార్గంలో నడిపించే నియమావళి.ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆచరణ యోగ్యమైన నడవడికను సూచిస్తుంది. మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తుంది.మంచి జీవితాన్ని ఎలా గడపాలి. మన హక్కులు, బాధ్యతలు, మరియు నైతిక నిర్ణయాలు తీసుకోవడంలో సహకరిస్తుంది. నీతుపరులే ధర్మాన్ని ఆచరిస్తారు. మంచి నడవడి గలవారిని నీతిపరులు అంటారు. సమస్త శాస్త్రాలని. అవపో శనపట్టిన వాళ్ళనయినా నీతిపరులు కాకపోతే వాళ్ళు అనేక నిందల పాలవుతారు . నీతిపరులకి సమస్త జీవకోటి ఉపకారం చేస్తాయి. అవి నీతిపరులకు సొంత వాళ్ళు కూడా దూ రంగా ఉంటారు. ఉదాహరణకు రాముడు ధర్మపరుడు కాబట్టి సీతను వెతకడంలో కోతులు,జటాయువు ఆయనకి సహాయపడ్డాయి.అలాగే రావణుడు అవినితిపరుడు కాబట్టి సొంత తమ్ముడైనా విభిషణుడు రావణుడిని విడిచి రాముడి పంచన చేరాడు . ఇతరులు మనకి ఏమి చేస్తే మనం బాధపడతామో అదే మనం ఇతరలకి చేయకుండా ఉండటమే ధర్మం.

నీతికి ఎంతో ఓపిక,శ్రద్ధ, ప్రయత్నము, ధ ర్మాసక్తి మొ దలైనవి ము ఖ్యసాధనాలు ఆ సా ధనాలను మనం మన శతకాలను నుండి గ్రహించి , ఆచరిండం ద్వారా మంచి వ్యక్తిగా వ క్తిత్వాన్ని పెంపొందిం చుకొవొచ్చు.శతకాలు నీతిబోధనలతో కూడినవి.ఇందులో ముఖ్యంగా సంస్కృతంలో భర్తృహరి రచియించిన నీతిశతకం సుభాషిత త్రిశతి. ఇది మానవ జీవితం,నైతిక విలువలు,జ్ఞానం గురించి విలువైన పాఠాలు నేర్పుతాయి , ఇందులో నీతి ,శృగారం,వైరాగ్యం వంటి వాటితో పాటు జీవితాన్ని గడపడానికి మార్గ నిర్దేశనం చేస్తుంది. సంస్కృతంలో ఉన్న ఈ శతకాన్ని ఏనుగు లక్ష్మణ క వి తెలుగులోకి అనువాదం చేశారు. దానికి ఆయన సుభాషిత రత్నావళికి అనే పేరు పెట్టారు. ఇవి సంక్షిప్తంగా, అర్థవంతంగా ఉంటాయి. భ ర్తృహరి సుభాషితాలు తెలుగులో ఎంతో ప్రాచుర్యం పొందాయి వీటి ద్వారా ఎన్నో నీతి ప్రబోధకమైన విషయాలను తెలుసుకోవచ్చు. మచ్చుకు కొన్ని

"ఆపదలందు ధైర్య గుణ మంచిత సంపదలందు దాల్మియున్

భూపసభాంతరాళమున బుష్కల వాక్చతురత్వమాడి బా

హా పటుశక్తియున్ యశమునం దనురక్తియు విద్యయందు వాం

ఛా పరివృద్ధియున్ బ్రకృతి సిద్ధ గుణంబులు సజ్జానాళికిన్"

ఈ పద్యంలో కష్టాల్లో ధైర్యంగా ఉండటం,సంపదలో ఓర్పు, సభలలో వాక్చాతుర్యం,యుద్ధంలో శౌర్యం, కీర్తిపై ఆశక్తి,విద్యపై కోరిక వంటివి సజ్జనులకు సహజ గుణాలు అని అర్థం. ఈ పద్యంలోని సుగుణాలు నేటి యువ తకు ఆదర్శం.

"తమ కార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థ ప్రాపకుల్ సజ్జనుల్.

తమ కార్యంబు ఘటించుచున్ బర హితార్థ వ్యాపృతుల్ మధ్యముల్.

తమకై యన్య హితార్థ ఘాతుక జనుల్ దైత్యుల్. వృధాన్యార్థ భం

గము గావించెడివార లెవ్వరొ యెఱుంగన్ శక్యమే యేరికిన్? "

ఈ పద్యం ద్వారా మనిషి అనేవాడు ఎలా ఉం టాడు మంచి ,చేడు,మధ్యస్థ లక్షణా లను చక్కగా వివరించిన పద్యం . ఇతరుల మంచి కోసం తమ పనిని విడిచి సాయం చేసేవారిని ఉత్తములుగా ,తమ పనులకు ప భంగం లేకుండా సాయం చేసేవారిని మధ్యములుగా, వేరేవాళ్ళ పనులు నష్టం కలిగించే వారిని రాక్షసులుగా చెప్పారు మన షులు స్వభావాలను, వారి స్వార్థాన్ని, పరోపకారాన్ని ఈ పద్యం ద్వారా గ్రహించవచ్చు.

"ఆకాశంబుననుండి శంభుని శిరం బందుండిశీతాద్రి సు

శ్లోకంబైన హిమాద్రినుండి భువి భూలోకంబునందుండి య

స్తోకాంభోధి బయోధినుండి పవనాంధోలోకముం జేరె గం

గాకూలంకష పెక్కుభంగులు వివేకభ్రష్టసంపాతముల్."

ఈ పద్యం ద్వారా మనిషి మంచి చేడులను వివేచించకుండా తనకు నచ్చింది తాను చేస్తూ ఉంటే ఎంతటి ఉన్నతులైన వివేకము కొ ల్పోయి తీసుకునే నిర్ణయాలు, ఆలోచించకుండా ఆవేశంలో నిర్ణయాలు తీసుకుంటే గంగాదేవి వలె (హిందూపురాణాల ప్రకారము కపిలమహర్షి కోపానికి బూడిదయిన తన పూర్వీకులకు స్వర్గలోకప్రాప్తి కొరకు పవిత్రగంగను తెచ్చి బూడిదమీద ప్రవహింపజేయుటకు భగీరథుడు గంగనుప్రార్థించి ఆమెను భూమికి తీసుకువచ్చి తన పూర్వీకులకు స్వర్గలోక ప్రాప్తి కలిగిస్తాడు.భగీరథుని కోరిక తీర్చబోయి గంగ పడిన ఇక్కట్లు ఈ పద్యములో ప్రస్తావించాడు)

ఇబ్బందులు పడవలిసి ఉంటుంది.

"మకరముఖాంతరస్థ మగు మానికముం బెకలింపవచ్చు బా

యక చలదూర్మికానికరమైన మహోదధి దాటవచ్చు. మ

స్తకమున బూవుదండవోలె సర్పమునైన భరింప వచ్చు. మ

చ్చిక ఘటియించి మూర్ఖజన చిత్తముఁ దెల్ప నసాధ్య మేరి కిన్"

మూర్ఖులు కానీ వారు తమకు విరోధులైన వారితో కూడా మిత్రులుగా ఉండవచ్చు.సర్పము కూడా తల మీద పువ్వు దండగాపెట్టుకోవచ్చు అనే అర్థాన్ని సూచిస్తుంది.ఇది మూర్ఖులతో వ్యవహరించడం ఎంత కష్టమో సరైన జ్ఞానం ఉన్నవారు అన్నీ కష్టాలను ఎలా అధిగమించగలరో తెలియజేస్తుంది.

నీతి శతక సాహిత్యం అనేది జీవితాన్ని సన్మార్గంలో నడిపించేందుకు రచించిన నూరు పద్యాల సాహిత్యం. ఈ సాహిత్యం ద్వారా నేటి యువతను నీతి.జ్ఞానం ,నైతిక విలువలను పద్యరూపంలో అందిస్తుంది.జీవిత అనుభవాల నుండి పుట్టిన సూక్తుల ద్వారా సదాచారాన్ని మంచి ప్రవర్తనను నేర్పి వ్యక్తిని ఉన్నతమైన జీవితం వైపు నడిపించి ఆత్మ గౌరవాన్ని,సామాజిక భాద్యతను పెంచుతాయి తద్వారా ఒక ఆదర్శవంతమైన వ్యక్తిత్వాన్ని నిర్మించవచ్చు.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 142–145
https://doi.org/10.5281/zenodo.20187050

ప్రాచీన భారతీయ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం - ఒక పరిశీలన

- **తోటే చిట్టిబాబు,** తెలుగు అధ్యాపకులు
డి.యన్.ఆర్. కళాశాల (ఎ), భీమవరం

తెలుగు ప్రాచీన సాహిత్యం క్రీ॥శ॥ 6వ శతాబ్దం నుండి మొదలై, నన్నయతో పురాణ యుగంలో ఆపై శ్రీనాథుడు, పోతన వంటి కవులతో ప్రబంధ యుగంలో వికసించింది. దీనిలో జైన సాహిత్యం, పురాణ, ప్రబంధాల రచనలు, కీర్తనలు, పద్యాలు ఉన్నాయి. తెలుగుకు తూర్పు దేశపు ఇటాలియన్ అని పిలవడానికి కారణమైన మధురమైన సాహిత్యం, భక్తి, తాత్వికతతో తెలుగుజాతి సంస్కృతికి అద్దం పడుతుంది. తెలుగువాడైన గుణాడ్యుడు రాసిన బృహత్కథ లభిస్తున్న తెలుగువాళ్ళ తొలి సాహిత్యం. ఇది పైశాచి ప్రాకృతంలో వుంది. తెలుగు భాష రెండువేల ఏళ్ళకు పూర్వమే గొప్ప చరిత్ర కలిగివుంది.

భారతీయ సాహిత్యంలో ప్రాచీన కావ్యాలనుండి ఆధునిక ప్రబంధం, శతకం, యక్షగానం, ద్విపద వంటి ప్రక్రియలతో పాటు ఆధునిక యుగంలో గ్రాంధికం నుంచి వ్యవహారిక భాషవైపు మళ్ళడం, నవల, కథ, వ్యాసం, నాటకం వంటి గద్య ప్రక్రియల వికాసం, భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం వంటి ఉద్యమాలు, స్త్రీవాదం, దళిత సాహిత్యం అస్తిత్వ వాదం వంటి వైవిద్య ధోరణులు, అంతర్జాతీయ ప్రభావంతో హైకూ వంటి నూతన రూపాలు వచ్చాయి. ఈ పరిణామ క్రమములోనే తెలుగు సాహిత్య ప్రక్రియలు, ధోరణులు వుంటాయి.

వాక్యాలు : సంస్కృత ప్రభావంతో ప్రబంధాలు ముఖ్యమైనవి. అలాగే వేమన శతకం, సుమతి శతకం వంటివి నీతి సామాజిక విమర్శలకు ప్రాచుర్యం పొందాయి. సంగీత భరితమైన జనరంజకమైన మత ప్రచారానికి ఉపయోగపడిన ప్రక్రియ. చాటువులు - వినోదం, సామాజిక వ్యాఖ్యానాలకు ఉపయో గపడిన చిన్న పద్యాలు, యక్షగానం, బుర్రకథ, జానపద కళారూపాలు,

సాహిత్య ప్రక్రియలుగా వికసించాయి.

భాషా పరిణామాలు గ్రాంధికం నుంచి సాధారణ ప్రజలు మాట్లాడే వ్యవహారిక భాషవైపు మారడం గిడుగు రామమూర్తి వంటి వారి కృషి. గద్య ప్రక్రియలు అభివృద్ధి, నవల, కథ, వ్యాసం, జీవిత చరిత్ర, అమ్మకథలు ప్రాచుర్యం పొందాయి. భావ కవిత్వం ఆత్మాశ్రయిత, ఊహాత్మకతతో కూడినది. అదే విధంగా అభ్యుదయ కవిత్వం సామాజిక సమస్యలపై దృష్టి భావ కవిత్వానికి ప్రతి స్పందన మదన దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం - సామాజిక అసమానతలు, వ్యవస్థపై తిరుగుబాటు. కొన్ని నూతన ధోరణులు తెలుగు సాహిత్యాన్ని నిరంతరం మారుస్తూ విభిన్న కోణాలను ఆవిష్కరిస్తూనే ఉన్నాయి.

తెలుగు సాహిత్యం అనేది తెలుగు భాషలో వెలువడిన రచనల సంపుటి. దీన్ని నన్నయకు ముందు కాలం నుండి ఆధునిక యుగం వరకు వివిధ యుగాలుగా విభజించారు. ఇందులో పురాణాలు, ప్రభందాలు, శతకాలు, నవలలు, నాటకాలు వంటి విభిన్న ప్రక్రియలు ఉన్నాయి. ముఖ్యంగా నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథ వంటి కవులు మరియు రాయల యుగం వంటి కాలాలు ముఖ్యమైనవి ఇది సంస్కృతం, ప్రాకృతం, ప్రభావంతో ప్రారంభమై, భారత, భాగవత అనువాదాలతో ప్రారంభమై భక్తి, జానపద, ఆధునిక సాహిత్య ప్రక్రియలతో సుసంపన్నమైంది.

ప్రాచీన సాహిత్యం యొక్క ప్రముఖత - వేద

పురాణ ఇతిహాసాల ఆధారంగా గొప్ప రచనలు ఉన్నాయి. అన్నమయ్య, దాశరధి, త్యాగరాజు వంటి వారి రచనలు భక్తిని చాటుతాయి. "తూర్పుదేశపు ఇటాలియన్" అని పిలువ బడేటంత మధురమైన భాష సంగీతానికి అనువైనది. తెలుగు భాషా పరిణామం, సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతుంది. మహాభారత అనువాదంతో తెలుగు సాహిత్యానికి పునాది వేసారు. శబ్ద శాసనుడిగా ప్రసిద్ధులు - మహా భారతంలోకి విరాట పర్వం, ఉద్యోగ పర్వాలను అనువదించారు. విభిన్నంగా పేరు పొందారు. నన్నయ, తిక్కనల తర్వాత మహాభారత, రామాయణాన్ని ఎఱ్ఱన కవి పూర్తి చేసారు. "ప్రబంధ పరమేశ్వరుడు" అని పిలవబడతారు శ్రీనాథుడు మహాకవి. శృంగారనైషధం భీమేశ్వర పురాణం, అలాగే బమ్మెర పోతన రచించిన "భాగవత పురాణం అనువాదం భక్తి సాహిత్యం.

అల్లసాని పెద్దన రచించిన మయ చరిత్ర మొదటి ప్రబంధం. శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కవి, ఆయన ఆముక్తమాల్యద రచించారు. వేలాది సంకీర్తనలతో కీర్తన సాహిత్యానికి పునాది వేసారు. అన్నమయ్య, దాశరధి, త్యాగరాజు వంటి వారి రచనలు భక్తిని చాటుతాయి. తెలుగు భాషా పరిణామం, సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతుంది. నన్నయ రచించిన మహాభారతం తెలుగులోకి మొట్టమొదటి సాహిత్య కావ్యమని పరిపక్వత గల వాక్యంగా రూపు దిద్దుకోవడం ఊహించరానిది. కనుక అంతకుముందు చెప్పుకోదగిన సాహిత్యం ఉండి వుండాలి. తెలుగు కావ్య భాషా స్వరూపానికి పూర్ణత్వం సాధించి, పండితులు, పామరులు మెచ్చుకోదగిన శైలిని రూపొందించి తర్వాత కవులకు మార్గదర్శకులయ్యారు.

ఆంధ్రభాషా చరిత్రలో నన్నయ, నారాయణభట్టులు యుగ పురుషులు. వీరు ప్రాచీన తులుగు భాషకు ఒక మార్గాన్ని నిర్దేశించారు. వీరి తర్వాత కవులందరూ ఒక సారి కాకపోతే ఒకసారి అయినా నన్నయ అడుగు జాడలను అనుసరించినవారే. నన్నయ తర్వాత సామాజిక మత సంస్కరణలు చోటు చేసుకున్నాయి. వీరశైవం భక్తి మార్గం ప్రభలమై ఎన్నో కావ్యాలకు కారణమైంది. ఎఱ్ఱన యుగంలో ప్రబంధ రచనా నిర్మాణారికి పునాదులు పడ్డాయి. నన్నయ, తిక్కనాదుల కాలంలో చెల్లిన గ్రాంధిక, పౌరాణిక భాష ఈ యుగంలో ఆధునికతను సంతరించు కోసాగింది.

ప్రాచీన సాహిత్య చరిత్రలో తెలుగు కావ్య భాషాస్వరూపానికి పూర్ణత్వం సాధించి, పండితులు, పామరులు మెచ్చుకొనదగిన శైలిని రూపొందించి తర్వాత కవులకు మార్గదర్శకా లయ్యారు. ఆంధ్ర భాషా చరిత్రలో నన్నయ, నారాయణలు యుగపురుషులే. వీరు తెలుగు భాషకు ఒక మార్గాన్ని నిర్దేశించారు. వీరి తర్వాత కవులందరూ ఒకసారి కాకపోతే ఒకసారి అయినా నన్నయ అగుడు జాడలను అనుసరించిన వారే. అయితే తెలుగు భాష పలుకుబడి, వాక్య నిర్మాణము ఈ కాలంలో ఆధునికతను సంతరించు కున్నాయి. ప్రబంధము అనే కావ్య ప్రక్రియ ఈ కాలంలోనూ రూపుదిద్దుకున్నది. ఈ కాలంలో శ్రీనాథుడు, పోతన, జక్కన గౌరవ పేరెన్నిక గన్న కవులు. ఈ కాలంలో ఛందస్సు మరింత పరిణితి చెందింది. శ్రీనాథుని శృంగార నైషధం, పోతన భాగవతం, జక్కన విక్రమార్క చరిత్ర, తాళ్లపాక తిమ్మన సుభద్రా కళ్యాణం మొదలగునవి ఈ యుగంలో

కొన్ని ముఖ్యమైన కావ్యాలు.

గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామయణం మనకు అందిన మొదటి రామాయణం. ఈ కాలాన్ని మధ్య యుగం అని అంటారు. ఏది ఏమైనా ప్రాచీన సాహిత్యానికి ఉన్న ప్రత్యేకత. వేదాలు, పురాణాలు ఇతిహాసాలు. ఇవన్నీ అవపోషణ చేసుకుని జీవితం ధన్యం చేసుకుని కొన్ని ఆచారాలను, సాంప్రదాయాలను పాటించి వాటికనుగుణంగా నడుచుకుంటాం, సాహిత్యాన్ని ఆకళింపు చేసుకుని ముందుకెళ్ళటమే తెలుగు సాహిత్యానికికున్న విశిష్టమైన, పరిష్టమైన సంబంధం మన సాహిత్యం.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 146–151
https://doi.org/10.5281/zenodo.20187050

ఆంధ్ర మహా భారతంలో గిరిజనుల ప్రస్తావన

గుగులోతు పూల్ సింగ్
పరిశోధకుడు
సూర్యాపేట. తెలంగాణ
సెల్: 9866217572
మెయిల్: poolsinghgugulothu12@gmail.com

ప్రవేశిక:

గిరిజనులు కొండకోనల్లో జీవించే జనం. ఆదిమ జనం. వేల ఏళ్లుగా అడవులు, కొండ ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల్లో జీవించే ప్రజలు. నాగరిక ప్రపంచానికి దూరంగా ప్రకృతిలో కలిసి మనుగడ సాగిస్తున్న మనుషులు. వీరు మొదటి నుంచీ కొండల మీదనే నివాసం ఏర్పరుచుకున్నారు. పోడు వ్యవసాయమే వీళ్ల జీవనాధారం. అడవుల్లో దొరికే ఆకులు అలములు, దుంపలు, తేనెల్ని ఆహారంగా తీసుకుంటారు. గుంపులు గుంపులుగా కలిసి వుంటారు. అక్కడే నివాసం ఏర్పర్చుకుంటారు. అనేక గుంపులు కలిసి 'తెగ' లేదా 'గణం'గా ఏర్పడుతాయి. వీళ్లను భారత ప్రభుత్వం తగలుగా గుర్తించింది. వీళ్లంతా గిరిజనులు. ఆదిమ తగలు."గిరిజనులు" అనే పదంలో 'గిరి' అంటే 'కొండ'. 'జనులు' అంటే 'ప్రజలు' అని అర్థం. ఒక్క మాటలో చెప్పాలంటే కొండ ప్రాంతాల్లో నివసించే వాళ్లని అర్థం. గిరిజనుల్నే ఆదివాసీలుగా వ్యవహరిస్తారు. 'ఆది' అంటే మొదట. 'ఆదివాసులు' అంటే మొదటి నుంచీ భూమిపై ఉన్నవాళ్లు. ఆంగ్లంలో వీరిని ట్రైబల్స్ అని పిలుస్తారు.

ఈనాడు గిరిజనులకు పర్యాయ పదాలుగా 'ఆటవికులు', 'నిషాదులు', 'అనాగరికులు' అని వ్యవహరిస్తున్నారు. ఇంతటి విశిష్టత కలిగిన గిరిజనుల గురించి ప్రాచీన మహాభారతం, కుమార సంభవం, పండితారాధ్య చరిత్ర, శివరాత్రి మహాత్మ్యం, హరవిలాసం, భోజరాజీయం, శృంగార శాకుంతలం, సింహాసన ద్వాత్రింశిక, మనుచరిత్ర, ఆముక్త మాల్యద, రామాభ్యుదయం, శ్రీకాళహస్తి మహాత్మ్యం, వాల్మీకి చరిత్రం, పంచతంత్రం, కథాసరిత్సాగరం, విష్ణుపురాణం, కాదంబరి, హర్షచరిత్ర మొదలైన ప్రాచీన తెలుగు కావ్యాల్లో ప్రస్తావన కన్పిస్తుంది. అంతేకాదు ఆయా

కావ్యాలు, ప్రబంధాల్లో గిరిజనుల ఆచార సంప్రదాయాలు, సంస్కృతి గురించి కూడా ప్రస్తావన కనిపిస్తుంది.

గిరిజనుల ప్రస్తావన పురాణాల్లోను, వేద కాలం నుంచే ఉన్నది. కాబట్టి ఈ జాతి చాలా ప్రాచీనమైనది. ఈ ప్రకారం గిరిజన జాతి చారిత్రాత్మకమైనది. రామాయణంలోనూ గిరిజనుల భూమిక ఉన్నది. రాముడు వనవాసం చేస్తున్నపుడు ఆయనకు గిరిజనులే సహాయ సహకారాలందించారు. గంగా నదిని దాటేటపుడు గుహుడు, ఎంగిలి ఫలాలను అందించిన శబరి, రావణుడు సీతను అపహరించినపడు జఠాయువు, సీతాన్వేషణలో సుగ్రీవుడు, హనుమంతుడు లాంటి వాళ్లంతా రామునికి సహాయమందించారు. వీళ్లంతా ఈ దేశ మూలవాసీలే. ఆదివాసీలే. గిరిజనులే. లంకా యుద్ధ కాలంలో రామునికి సైన్యంలో తోడ్పాటునందించిన వాళ్లలో వానర, భల్లూక, గోలాంగూలు ముఖ్యులు అని చెప్పవచ్చు. మహాభారత గాథలో కూడా గిరిజన సముదాయాలను గమనించవచ్చు. శంతనుడు, పరాశరుడు, భీష్ముడు, వేదవ్యాసుడు, గంగాధరరాజు, శకుని, యాదవ కుల శ్రేష్టులు, జరాసంధులు వీళ్లంతా గిరిజన సంస్కృతికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సన్నిహితంగా ఉన్నవారే. భారతంలోని ఏకలవ్యుని కథ, హిడింబి వివాహం, ఘటోత్కచుడు, అలంబుసాది రాక్షసులు మొదలైనవారిని గిరిజన సంప్రదాయానికి చెందినవారని ఆయా గ్రంథాల్లో పేర్కొన్నబడిన ప్రస్తావనలు బట్టి చెప్పవచ్చు.

ఇక తెలుగులో కవిత్రయ కవులుగా పేరుగాంచిన నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు రాసిన ఆంధ్ర భారతంలోనూ శబర, పులింద, నిషాద్, యవన, పార్వతేయ, కిరాత జాతుల వంటి సందర్భాల్లోను గిరిజనుల ప్రస్తావన గురించి గమనించవచ్చు. మౌర్యుల కాలంలోను, చాణక్యుడి అర్థశాస్త్రంలోను, కాళిదాసాది సంస్కృత మహాకవుల కావ్యాల్లోను గిరిజనం ప్రస్తావన కన్పిస్తుంది. ఇటువంటి నేపథ్యంలో తెలుగు మహాభారతంలో గిరిజనుల ప్రస్తావన ఏయే సందర్భాల్లో పేర్కొనబడిందోతెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

కీలకపదాలు: భారతీయ సాహిత్యం, తెలుగు సాహిత్యం, ఆంధ్ర మహాభారతం, నన్నయ, గిరిజనులు

1. ఆంధ్ర మహాభారతం పరిచయం:

తెలుగులో మొట్టమొదటి రచన మహాభారతం. మహాభారతం హిందువులకు పంచము వేదంగా పిలువబడే ఇతిహాసము. ఇది దేవనాగరి లిపిగల సంస్కృతం భాషలో రచించబడినది. దీనిని సంస్కృతంలో వేద వ్యాసుడు రచించినారు. మహాభారతాన్ని రచించడానికి వేద వ్యాసుడికి మూడు సంవత్సరాల సమయం పట్టింది. మహాభారత కథను చెప్పడానికి స్వర్గ లోకంలో నారద మహర్షిని, పితృ లోకంలో దేవల మహర్షిని, గరుడ గంధర్వ లోకాలలో సుఖ మహర్షిని, సర్ప లోకంలో హనుమంతుడిని, మానవ లోకంలో వైశం పాయాన మహర్షిని నియమించుకున్నారు.

మహాభారతంలో 18 పర్వములతో లక్ష శ్లోకములతో ప్రపంచంలోనే అతి పెద్ద పద్య కావ్యములలో ఒకటి.

మహాభారతమును నన్నయ బట్టు, తిక్కన సోమయాజి, ఎర్ర ప్రగడ అనే ముగ్గురు కవులు రచించారు. క్రమంగా 11వ, 13వ, 14వ, శతాబ్దాలకు చెందిన వారు. వీళ్లు సంస్కృతంలో ఉన్న మహాభారతాన్ని తెలుగులోకి అనువాదించారు.నన్నయ బట్టు: ఆది పర్వము, సభ పర్వము, అరణ్యపర్వము రచించారు .అరణ్యపర్వములో నాలుగవ అశ్వాసము 141 వ పద్యము వరకు రచించినారు.ఎర్ర ప్రగడ: అరణ్య పర్వము అశ్వాసము 142వ పద్యము నుండి ఐదు, ఆరు, ఏడు అశ్వాసములు వరకు రచించినారు.తిక్కన సోమయాజి: విరాటపర్వం నుండి స్వర్గ రోహణ పర్వం వరకు రచించినారు.

2. ఆంధ్ర మహాభారతంలో గిరిజనుల ప్రస్తావన:

తెలుగు సాహిత్యంలో ప్రాచీన కాలం నుండి గిరిజనుల గురించి అనేక ప్రస్తావనలు కనిపిస్తున్నాయి. తెలుగు కవులు తమ రచనలలో గిరిజనుల ప్రస్తావనను దర్భానుసారం జరగడం జరిగింది అందులో ఆయా ప్రాంతంలోని గిరిజన జీవన విధానాన్ని, రూపురేఖలని సభావాలను, కళావైవిద్యాన్ని, వేషధారణను, సంస్కృతి విశేషాలను, చాలా చక్కగా వివరించారు

ఆంధ్ర మహాభారతంలో కవులు శబర, పులింద, కి రాత, నిషాద, పర్వతేయులు, అరణ్యవాసులు, వనచరులు, బోయలు, పర్వత నివాసులు, వ్యాధులు, పక్షి వైరీ, మొదలైన పదాలను గిరిజనులు ఉద్దేశించి వాడినారు. ఎరుక, కిరాత, నిషాద, శబర, పులింద, వ్యాధ, బోయ అనేది పర్యాయపదాలు.

"విషనిధికుక్షి నసంఖ్యము | నిషాదగణ ముండి ధారుణీప్రజకుఁ గడుస్
విషమమును జేయు, దాని ని, మిషమున భక్షించి చను మమిత్రవిభూతీ"
(ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం- 2,పద్యం -58, పుట :134)

ఆంధ్ర మహాభారతంలో గరుత్మంతుని కథ ఒక ముఖ్య ఘట్టంగా కనిపిస్తుంది. ఈ కథలో గరుత్మంతుడు తన తల్లి వినత మాతృదాస్య విమోచనం కోసం స్వర్గానికి వెళ్లి అమృతాన్ని తీసుకురావాలని సంకల్పిస్తాడు. ఆ కార్యాన్ని సాధించేందుకు అతనికి అపారమైన బలం అవసరం అవుతుంది. అందుకే అతడు తన తల్లిని ఆహారం కోరుతాడు.అప్పుడు వినత, సముద్ర గర్భంలో లెక్కలేనంత మంది నిషాదులు నివసిస్తున్నారని చెబుతుంది. వారు భూమిపై ఉన్న ప్రజలకు అనేక విధాలుగా కష్టాలను కలిగిస్తున్నారని కూడా పేర్కొంటుంది. కనుక వారిని భక్షించి తన కార్యాన్ని కొనసాగించమని గరుత్మంతునికి సూచిస్తుంది. ఈ సందర్భాన్ని బట్టి ఆ కథలో నిషాదులను దుర్మార్గులుగా చిత్రించినట్లు స్పష్టమవుతుంది.

"అని యొడంబడ కున్న నలిగి యయాతి 'యదువంశంబునవారు రాజ్యంబున కయోగ్యులుగాఁ, దుర్వసు వంశంబునవారు ధర్మాధర్మవివేకశూన్యు లై సంకీర్ణవర్ణ కిరాతులకు రాజులుగా, ద్రుహ్యువంశంబునవారు డుపప్లవసంతార్యం బైన దేశంబునకు రాజులుగా, జరాదూషకుం డగుట ననువంశంబునవారు ముదియు నంతకు నుండక జవ్వనంబునన పంచత్వంబున కరుగు వారునుంగా శాపంబిచ్చి, యానలువురకుం గొండుక వాని శర్మిష్ఠాపుత్రుఁ బూరుం బిలిచి యడిగిన, వాఁడు దండ్రి కోరినయట్ల చేసిన నవయౌవనుం డై యయాతి యభిమతసుఖంబులు సహస్రవర్షంబు లనుభవించి తృప్తుం డై. పూరుజవ్వనంబు వానిక యిచ్చి, తన జరాభారంబుఁ దాన తాల్చి నిజాజ్ఞావిధేయ చతురంత మహీతల బ్రహ్మక్షత్రాది వర్ణముఖ్యుల నెల్ల రావించి మంత్రిపురోహితసామంత పౌరజన సమక్షంబున సకలక్షోణీ చక్రసామ్రాజ్యంబునకుఁ బూరు నభిషిక్తుం జేసిన సర్వప్రకృతిజనంబు లారాజున కి ట్లనిరి".

(ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం -3, వచనం 195, పుట :314)

మహాభారతంలో యయాతి చరిత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శుక్రాచార్యుని శాపం వల్ల యయాతి అకాల వృద్ధాప్యాన్ని పొందుతాడు. అయితే, తన వృద్ధాప్యాన్ని తన కుమారులలో ఎవరికైనా అప్పగించి, తాను యౌవనంతో సుఖభోగాలను అనుభవించిన అనంతరం మళ్లీ ఆ వృద్ధాప్యాన్ని స్వీకరించి తన రాజ్యాన్ని ఆ కుమారునికి అప్పగించవచ్చని శుక్రాచార్యుడు శాప విమోచన మార్గాన్ని సూచిస్తాడు.కానీ దేవయానివల్ల జన్మించిన యయాతి కుమారులెవరూ ఇందుకు అంగీకరించరు. ముఖ్యంగా తుర్వసుడు వృద్ధాప్యాన్ని అసహ్యించుకుని తిరస్కరిస్తాడు. దీనితో ఆగ్రహించిన యయాతి, తుర్వసుని వంశస్థులు ధర్మాధర్మ వివేకం లేనివారై, సంకీర్ణ జాతులుగా మారి కిరాత రాజులుగా జీవిస్తారని శపిస్తాడు. ఈ సందర్భంలో మహాభారతం కిరాతులను ఆటవికులుగా, ధర్మాధర్మ విచక్షణలేని వారిగా, సంకరజాతులుగా చిత్రించినట్లు తెలుస్తుంది.

"మఱియు గదాకార్ముకప్రాసాసితోమరకుంతశక్త్యాది వివిధాయుధంబులయందును గుమారుల నందఱ జితశ్రములం జేయుచున్న ద్రోణాచార్యుల మహాప్రసిద్ధి విని హిరణ్యధన్వుం డను నెఱుకురాజుకొడు కేకలవ్యుం డనువాఁడు ధనుర్విద్యాగ్రహణార్థి యయి వచ్చినవాని నిషాదపుత్తుం డని శిష్యుంగాఁ జేకొన కున్న, వాఁడును ద్రోణుననుజ్ఞ వడసి చని వనంబులోన." (ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం-5 పద్యం - 231,పుట: 570)

"నెమ్మని నీ దక్షిణహ। స్మున పెనువ్రేలు దునిమి దక్షిణ యి; మ్మి
ష్ట మ్మిది నా 'కనపుడు విన। యమ్మున వాఁ డిచ్చె దాని నాచార్యునకున్"
(ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం-5 పద్యం -243, పుట :575)

ఈ పద్యాలలో ఆంధ్రమహాభారతంలో ఏకలవ్యుని కథ హృదయాన్ని తాకే సంఘటనగా ప్రసిద్ధి చెందింది. ఎరుక రాజైన హిరణ్యధన్వుడి కుమారుడైన ఏకలవ్యుడు, ద్రోణాచార్యుడు తనను శిష్యుడిగా స్వీకరించకపోయినా, అతనినే గురువుగా భావించాడు. ద్రోణాచార్యుని మట్టిబొమ్మను ప్రతిష్ఠించి, అపారమైన గురుభక్తితో స్వయంకృషి ద్వారా

విలువిద్యను సాధించాడు. ఈ విషయం తెలిసిన ద్రోణాచార్యుడు, అర్జునుని శ్రేష్ఠత నిలుపుటకు గురుదక్షిణగా ఏకలవ్యుని బొటనవేలిని కోరాడు. గురువుకిచ్చిన మాటకే ప్రాధాన్యం ఇచ్చిన ఏకలవ్యుడు, ఎలాంటి సంకోచం లేకుండా తన బొటనవేలిని కోసి సమర్పించాడు. ఈ కథలో ఒక ఆటవిక యువకుని అపారమైన గురుభక్తి, త్యాగశీలత, కర్తవ్యనిష్ఠ స్పష్టంగా ఆవిష్కృతమవుతాయి.

"తదీయాభిప్రాయం బెఱింగి నందినియుఁ దనవత్సంబుఁ బట్టికొన వచ్చిన జనుల కలిగి చిందఱఁగి నిదాఘ సమయమధ్యందినదినకరమూర్తియుం బోలె దుర్నిరీక్ష్య యయి, యంగవిక్షేపంబున నంగారవృష్టిఁ
గురియుచు, వాలంబున శబరులను, శకృన్మూత్రంబుల శక యవన పుండ్ర పులింద ద్రవిళ సింహళులను, ఫేనంబున దరబ్బరు లను బుట్టించిన"

(ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం-7, పద్యం - 107,పుట: 565)

"నలి రేఁగి కడఁగి తద్బల | ములు విశ్వామిత్రు సైన్యముల కేనుమడుం
గులు పెరిఁగి మూఁడుయోజన |ములు వాఱఁగ నెగిచె నొక్కమొగిఁ బ్రతిబలముస్."

(ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, ఆశ్వాసం-7 పద్యం -108. పుట:566)

ఈ పద్యాలలో ఆంధ్ర మహాభారతంలో గిరిజనుల ప్రస్తావన విశ్వామిత్రుని కథలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. వశిష్ట మహర్షి ఆశ్రమంలో నందినీధేనువు అపారమైన శక్తిని గమనించిన విశ్వామిత్రుడు, దానిని బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని యత్నించాడు. ఆ సందర్భంలో వశిష్టుని ఆజ్ఞతో నందినీధేనువు తన శరీరం నుండి అనేక జాతుల మానవులను సృష్టించింది. వారిలో శబరులు, పులిందులు వంటి ఆటవిక గణాలు ముఖ్యమైనవిగా నిలిచాయి. వీరు అపారమైన ధైర్యంతో, భీకరమైన యుద్ధ నైపుణ్యంతో విశ్వామిత్రుని సైన్యంపై దాడి చేసి, దానిని మూడు యోజనాల దూరం వరకు తరిమికొట్టారు. ఈ కథనం ద్వారా ఆంధ్రమహాభారతంలో ఆటవికులు కేవలం అడవుల్లో నివసించే వారిగా కాక, అసాధారణ యుద్ధ సామర్థ్యం గల శక్తివంతమైన యోధులుగా చిత్రించబడినారని స్పష్టమవుతుంది.

ముగింపు:

ఆంధ్ర మహాభారతంలో గిరిజనుల ప్రస్తావన విస్తృతంగా, విభిన్న కోణాలలో కనిపిస్తుంది. గిరిజనులు కేవలం అడవుల్లో నివసించే అజ్ఞాన సముదాయంగా కాకుండా, తమకంటూ ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, యుద్ధ నైపుణ్యం, ధైర్యసాహసాలు కలిగిన సమాజంగా మహాభారత కవులు చిత్రించారు. శబరులు, నిషాదులు, పులిందులు, కిరాతులు వంటి గిరిజన జాతులు కొన్ని సందర్భాలలో సహాయకులుగా, కొన్ని సందర్భాలలో యోధులుగా, మరికొన్ని సందర్భాలలో ప్రతిఘటక శక్తులుగా కనిపిస్తాయి.

గరుత్మంతుని కథలో నిషాదులను ప్రతికూలంగా చిత్రించినా, విశ్వామిత్ర–వశిష్ట కథలో శబరులు, పులిందులు అపారమైన యుద్ధ శక్తితో రాజసైన్యాన్ని ఓడించగల సమర్థులుగా చూపబడ్డారు. అలాగే ఏకలవ్యుని కథలో గిరిజన

యువకుని గురుభక్తి, త్యాగశీలత మహోన్నతంగా ఆవిష్కృతమవుతుంది. దీనివల్ల గిరిజనుల పాత్రలు ఏకపక్షంగా కాక, సందర్భానుసారం విభిన్నంగా రూపుదిద్దుకున్నాయని స్పష్టమవుతుంది.అందువల్ల ఆంధ్ర మహాభారతం గిరిజనులను భారతీయ సమాజంలోని మూలవాసులుగా, చారిత్రకంగా ప్రాచీనమైన జాతిగా గుర్తింపజేస్తుంది. వారి జీవనశైలి, సంస్కృతి, ధైర్యం, శక్తి, నైతిక విలువలు మహాభారత కథనంలో విడదీయరాని భాగంగా నిలిచాయి.

ఆధార గ్రంధాలు;

1.నదీమ్ హస్ నైన్, భారతీయ గిరిజనులు, , ఓరియంట్ బ్లాక్ స్వాన్ 2013

.డాక్టర్ మామిడి హరికృష్ణ ,తెలంగాణ గిరిజనుల సంస్కృతి ,భాషా సంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం 2023

3.శ్రీ పోలూరి వెంకట కుసుమహార ప్రసాదరావు,శ్రీ మదాంధ్ర మహాభారతము, అన్న పూర్ణ పబ్లికేషన్స్ హైదరాబాద్.2020

4. డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం(ప్రధాన సంపాదకుడు), కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, తిరుమల తిరుపతి దేవస్థానములు,తిరుపతి,2013

5. డా ॥ మామిడి హరికృష్ణ (సంపాదకుడు), తెలంగాణ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు-నృత్యం-సంగీతం-వాద్యం, భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం కళాభవన్, రవీంద్రభారతి, హైదరాబాద్.2023.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 152–156
https://doi.org/10.5281/zenodo.20187050

సుభాషిత రత్నాలు - వ్యక్తిత్వ వికాసం

-పెదప్రోలు శివ ప్రసాద్, పరిశోధక విద్యార్థి
మద్రాస్ విశ్వవిద్యాలయం

పరిచయం:- భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు పుటినిల్లు, అనేక కులాలు, మతాలు మనుషుల మధ్య తారతమ్య భేదాలు వున్న అందరు ఐకమత్యం గా జీవిస్తున్నాము. ఈ పరంపరలోనే ప్రాచీన కవులు సంస్కృత, తెలుగు కవులు తమ రచనలు ద్వారా సమాజం వికాసం కొరకు అనేక రచనలు చేశారు వారిలో సంస్కృతంలో భర్తృహరి సుభాషితాలు అలాగే తెలుగులో ఏనుగు లక్ష్మణ కవి , వేమన సుమతీ కవులు తమ రచనలు ద్వారా సమాజంలో లోటుపాటులను , ఎత్తిచూపారు. తెలుగు సాహిత్యంలో సుభాషితాలు కేవలం పద్యాలు మాత్రమే కాదు అవి జీవితాన్ని తీర్చిదిద్దే అమూల్యమైన సూత్రాలు. సుభాషితం మంచి మాట అని అర్థం.

ఇక వ్యక్తిత్వ వికాసం విషయానికి వస్తే కేవలం పై పై మెరుగులు తీర్చి దిద్దుకోవటం కాదు, ఒక వ్యక్తిలోని ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన మరియు సామర్థ్యాలను అర్థం చేసుకుని వాటిని మంచిదిశలో అభివృద్ధి చేసుకునే నిరంతర ప్రక్రియనే వ్యక్తిత్వ వికాసం అంటారు. ఆత్మవిశ్వాసం కమ్యూనికేషన్ స్కిల్స్ , సానుకూల దృక్పథం, భావోద్వేగ నియంత్రణ, క్రమశిక్షణ , సమయపాలన, శారీరక వికాసం, మానసిక వికాసం , సామాజిక వికాసం, నైతిక వికాసం అంశాలు మనిషిని 'మనిషి' గా తీర్చిదిద్దటానికి ఉపయోగపడతాయి. నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు మెరుగ్గా తయారవ్వడమే అసలు సిసలైన వ్యక్తిత్వ వికాసం.

సుభాషిత రత్నావళి (భర్తృహరి మూలం) నుండి వ్యక్తిత్వవికాసానికి తోడ్పడే కొని ముఖ్యమైన పద్యాలను, అంతరార్థాలను పరిశీలిద్దాం.

1. పట్టుదల, కార్యసాధన :- ఒక వ్యక్తి విజయం సాధించాలంటే ఉండవలసిన ప్రధాన లక్షణం పట్టుదల గురించి అద్భుతంగా ఈ క్రింది పద్యం వివరిస్తుంది. ఒక పనిని విజయవంతంగా పూర్తి చేయండం.

ఆరంభింపరు నీచమానవులు, విఘ్నాయాస, సంత్రస్తులై
యారంభించి, పరిత్యజించుదురు, విఘ్నాయత్తులై ,
మధ్యముల్
ధీరుల్, విఘ్ననిహన్య మానులగుచు, ద్రుత్యున్నతోత్సాహులై

ప్రారబ్ధార్ధము, లుబ్ధిగింపరు, సుమీ ప్రజ్ఞానిదుల్ గావునన్

అధములు పనులు మొదలు పెడితే అడ్డంకులు వస్తాయోమొ అని భయపడి అసలు పనే మెదలుపెట్టరు. మధ్యములు ఉత్సాహంతో మొదటుపెడతారు కానీ మధ్యలో చిన్న ఇబ్బందులు రాగానే వదిలేస్తారు, ఇక ఉత్తములు ఎన్ని వందల అడ్డంకులు వచ్చినా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిద్రపోరు. ఈ పద్యం మనిషికి ధైర్యాన్ని, తట్టుకునే శక్తిని నేర్పుతుంది.

యోగీ వేమన పద్యాలు లోక జ్ఞానానికి, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతాయి సామాన్య భాషలో 'విశ్వదాభిరామ వినుర వేమ' అనే మకుటంలో ఆయన చెప్పిన పద్యాలు మనిషి అంతర్ముఖుడిని చేసి, తనను తాను దిద్దుకునేలా చేస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన వేమన పద్యాలు మరియు వాటి విశ్లేషణ ఆత్మవిశ్వాసం – స్వీయ పరిశీలిద్దాం.

మనం ఇతరులను తప్పులను ఎత్తి చూపేముందు ముందు మనల్ని మనం సరిచేసుకోవాలని వేమన చెబుతారు.

పద్యం : అల్పబుద్ధి వానికి, నధికారమిచ్చిన
దొడ్డవారి నెల్ల దొలగజేయు
చెప్పుదినెడు కుక్క చెరకు తీపెరుగునా?
విశ్వదాభి రామ వినురవేమ!

తక్కువ బుద్ధి గలవాడికి అధికారం ఇస్తే, వాడు తన చుట్టు ఉన్న మంచివారిని దూరం చేసుకుంటాడు ఇది నాయకత్వ లక్షణాల గురించి చెబుతుంది. ఒక మంచి నాయకుడు తరుల విలువను గుర్తించాలి.

ఒకచోనేలను బవ్వళించు, నొకచోనొప్పారుఁబూసెజ్జపై,
నొకచో శాకములారంగించు, నొకచో,నుత్కృష్టశాల్వోదనం
బొకచో బొంత ధరించు, నొక్కక్క తఱిన్ యోగ్యాంబర శ్రేణిలె
క్కకు ంనీయఁడు, కార్య సాధకుడు దుఖంబున్ సుఖంబున్ మదిన్.

కార్యసాధకుడు (అనుకున్న పనిని సాధించాలనుకునేవాడు) తన లక్ష్యం కోసం కాలానుగుణంగా వచ్చే మార్పులను ఓర్పుతో భరిస్తాడు. ఒక చోట భక్తిలో గౌరపద్రమైన స్థితిలో ఉంటాడు. ఒక చోట నేల మీద నిద్రిస్తాడు. కష్టకాలంలో సౌకర్యాలు లేకపోయినా సర్దుకుపోతాడు. ఒక చోట భోగాలు అనుభవిస్తాడు కాలం కలిసివచ్చినపుడు అన్ని సుఖాలను పొందుతాడు.

కోప నియంత్రణ :- వ్యక్తిత్వ వికాసం భావోద్వేగాల నియంత్రణ అత్యంత కీలకం.

పద్యం :- తన కోపమే, తన శత్రువు
తన శాంతమె, తనకు రక్షదయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము

తన దుఃఖమె నరకమంద్రు తథ్యము సుమతీ !

మనలో వుండే కోపమే మనకు అతి పెద్ద శత్రువు బయట ఎక్కడో శత్రువుల కోసం వెతకాల్సిన అవసరం లేదు ఓర్పు వహించడం వల్ల మనల్ని మనం రక్షించుకోవచ్చు

మాట తీరు :- ఎదుటి వారిలో ఎలా మాట్లాడాలో వేమన ఈ పద్యంలో వివరించారు.

పద్యం :- నిక్కమైన మంచి, నీల, మొక్కటి, చాలు
తళుకు బెళుకు, రాళ్ళు తళ్తిడేల
చదువ పద్య మొక్కటి, చాలును గదా
విశ్వదాభిరామ వినురవేమ!

వందమాటలు మాట్లాడం కంటే విలువైన ఒక్కమాట మాట్లాడటం మేలు ఎంత మాట్లాడాం అని కాదు ఎంత ప్రభావంతంగా మాట్లాడాం అనేది ప్రధాన అంశం.

పట్టుదల మరియు సాధన:-

ఏదైనా సాధించాలంటే నిరంతర సాధన అవసరమని ఈ పద్యం చెబుతుంది

పద్యం :- అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగతినగ మేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

పదే పదే పాడటం వల్ల రాగం మెరగవుతుంది తింటూ ఉంటే చేదు వేముకూడా అలవాటవుతుంది. అలాగే నిరంతర సాధన ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు.

మంచి స్నేహం :- మనం ఎవరితో స్నేహం చేస్తున్నామో మన వ్యక్తిత్వాని అది ప్రభావితం చేస్తుంది.

పద్యం :- వేము ఎాలు పోసి విడక పెంచిన గాని
చేదు పోయి తీపి చెందబోదు
ఓగునోగెకాని యొన్నడు బాగుగాదు
విశ్వదాభిరామ వినురవేమ!

మూలంలో చెడు గుణం ఉన్న వారు ఎంత చెప్పినా మారకపోవచ్చు కాబట్టి మన చుట్టూ ఉన్న వ్యక్తులు ప్రవర్తనను గమనించి మంచివారితో స్నేహం చేయడం మన వ్యక్తిత్వ ఎదుగుదలకు ముఖ్యం.

ఇక బద్దెన రాసిన సుమతీ శతకం తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధి పొందిన నీతి శాస్త్రగ్రంధం సుమతీ అంటే మంచిబుద్ధి కలవాడా! అని అర్థం ఇందులో పద్యాలు చిన్నవిగా ఉన్నప్పటికి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన జీవన సత్యాలు భోదిస్తాయి.

విచక్షణ మరియు నిర్ణయ సామర్థ్యం

ప్రతి పరిస్థితిని ఆలోచించి అర్థం చేసుకోవడం వ్యక్తిత్వ వికాసంలో ముఖ్యమైన అంశం

పద్యం :- ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడు, బంధువులు వత్తురది యొట్లన్నన్
తెప్పలుగా జెరువు నిండిన
కప్పలు పదివేలు చేరుగదరా సుమతీ!

చెరువునిండా నీరు ఉన్నప్పుడు కప్పలు ఎలా చేరుతాయో మన దగ్గర డబ్బు ఉన్నప్పుడే బంధులు, స్నేహితులు వస్తారు. ఇది మనకు సామాజిక స్పృహను నేర్పుతుంది. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలుసుకునే విచక్షణ పెంచుకోవాలని బోధిస్తుంది.

పద్యం :- ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికినుపకారము
నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ!

మనకు మేలు చేసిన వారికి మేలు చేయడం గొప్పకాదు. మనకు కీడుచేసిన వారికి కూడా తిరిగి మేలు చేయగలిగే వాడే అసలైన సమర్థుడు పగ ప్రతీకారం వంటి ప్రతి కూల భావాల నుండి బయటపడుటమే నిజమైన ఎదుగుదల

కష్టకాలంలో స్థిరత్వం :- కష్టాలు వచ్చినపుడు మన ప్రవర్తన ఎలా ఉండాలి.

పద్యం :- కనకపు సింహాసమున
శునకము కూర్చుండబెట్టి, శుభలగ్నమునన్
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినురాసుమతీ!

కుక్కను తెచ్చి సింహాసనం మీద కూర్చోబెట్టినా దాని స్వభావం మారదు బాహ్యమైన అలంకారాలు లేదా పదవులు మనిషిని మార్చలేము. లోపలి గుణం మారాలి, మన అంతర్గత విలువలను మార్చుకున్నప్పుడే నిజమైన వికాసం జరుగుతుంది.

సుమతీ శతకం నుండి నేర్చుకోవాల్సిన 3 ప్రధాన అంశాలు

1. **నిజాయితీ :-** అబద్ధాలు ఆడేవారిని మోసం చేసే వారికి శాశ్వత కీర్తి ఉండదు
2. **వినయం :-** విద్య ఎంత పెరిగినా వినయం తగ్గకూడదు
3. **పని పట్ల శ్రద్ధ :-** చేసే పనిని ప్రేమించి పూర్తి బాధ్యతతో చేయాలి

ముగింపు :- సుభాషిత రత్నాలు కేవలం నీతికి సంబంధించిన పద్యాలు మాత్రమే కావు. మానవజీవితానికి సూచికలు వంటివి వేలాది సంవత్సరాల క్రితం మన తెలుగు, సంస్కృత కవులు అందించిన సూక్తులు నేటి ఆధునిక కాలంలో కూడా ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఒక చిన్న దీపం చీకటి పొగొట్టినట్లుగా ఒక మంచి సుభాషితం మనిషిలోని అజ్ఞానాన్ని పొగొట్టి ప్రకాశవంతమైన భవిష్యత్తును ప్రసాదిస్తుంది. కాబట్టి మనం సుభాషితాలను కేవలం చదవడమే కాకుండా మన నిత్య జీవితంలో ఆచరించినప్పుడే నిజమైన వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది.

ఆధార గ్రంథాలు :-

1. వేమన శతకము – వేమన
2. సుమతీ శతకము – బద్దెన
3. సుభాషిత త్రిశతి – భర్తృహరి
4. ఆంధ్రవాఙ్మయ చరిత్రము – వెంకటాపధాని దివాకర్ల

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 157–164
https://doi.org/10.5281/zenodo.20187050

శ్రీమదాంధ్ర మహాభారతం – వ్యక్తిత్వ వికాసం

డాక్టర్. నారగోని సైదులు
అతిథి ఉపన్యాసకులు
నృపతుంగ విశ్వవిద్యాలయం
బెంగళూరు – 560001

వ్యాస సంగ్రహం:

ప్రాచీన కాలం మొదలుకొని నేటి కాలం వరకు ప్రపంచ వ్యాప్తంగాను, భారతదేశ వ్యాప్తంగాను ఉద్యోగాల రీత్యా, వ్యాపారాల రీత్యా, వివాహ సంబంధాల రీత్యా ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన భారతీయుల సనాతన సంస్కృతికి మణి కిరీటాలుగా మెరుస్తున్న అత్యంత ముఖ్యమైన గ్రంథాలు రామాయణం, మహాభారతం, భాగవతాలు. ఈ మూడు గ్రంథాలు గత ఐదు వేల సంవత్సరాలుగా ధర్మ ప్రచారంలోను, ధర్మ పరిరక్షణలోను, ధర్మ బోధనలోను, నీతిని, మానవీయ విలువలను, వ్యక్తిత్వ వికాసాలను పెంపొందించటంలోను ఎనలేని గౌరవాన్ని, కీర్తిని సొంతం చేసుకున్నాయి. ఈ మూడు గ్రంథాల్లో పంచమ వేదంగా, జయ కావ్యంగా, ప్రాచీన విజ్ఞాన సర్వస్వంగా, భారతీయ సంస్కృతీ భాండాగారంగా ఖ్యాతికెక్కిన గ్రంథం మహాభారతం. ఈ గ్రంథాన్ని సంస్కృత భాషలో వేదవ్యాసుడు లక్షకు పైగా శ్లోకాలతో, 100 పర్వాలతో రచించాడు. ఇంతటి ప్రాముఖ్యత సంతరించుకున్న సంస్కృత భారతాన్ని తెలుగు భాషలోకి క్రీ.శ. 11వ శతాబ్దానికి చెందిన నన్నయ, క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన తిక్కన, క్రీ.శ. 14వ శతాబ్దానికి చెందిన ఎఱ్ఱన అనే ముగ్గురు కవులు 18 పర్వాలతో అనువాదం చేశారు. ఈ ముగ్గురు కవులను కవిత్రయ కవులుగా పిలుస్తారు. తెలుగు భాషలో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ గారు ఆది పర్వం, సభా పర్వం, అరణ్య పర్వంలో 142వ పద్యం వరకు (మొత్తం రెండున్నర పర్వాలు)

రాశారు. ఆ తరువాత తిక్కన గారు విరాట పర్వం మొదలుకొని స్వర్గారోహణ పర్వం వరకు మొత్తం 15 పర్వాలు రాశారు. చివరగా నన్నయ వదిలేసిన అర పర్వాన్ని ఎఱ్ఱన గారు 143వ పద్యం నుంచి ప్రారంభించి శ్రీమదాంధ్ర మహాభారతాన్ని పూర్తి చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు త్రిలింగాల (శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం) మధ్య నివసిస్తున్న తెలుగు ప్రజల వ్యక్తిత్వ వికాసానికి శ్రీమదాంధ్ర మహాభారతం ఒక దివ్యౌషధంగా దోహదం చేస్తూ, అత్యంత ఆదరణీయమైనవిగా, ప్రీతిపాత్రమైనవిగా కొనసాగుతున్నాయి. ఇటువంటి నేపథ్యంలో ఆదికవి నన్నయ రాసిన ఆది పర్వం, సభా పర్వం, అరణ్య పర్వాల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పద్యాలను గుర్తించి, ఆ పద్యాల్లో పేర్కొనబడిన ఆంతర్యాన్ని పరిశోధన పూర్వకంగా విశ్లేషించడం ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం. దీనికంటే ముందు నన్నయ గురించి, ఆయన అనువదించిన శ్రీమదాంధ్ర మహాభారతం గురించి సంక్షిప్తంగా పరిచయం చేస్తాను.

కీలక పదాలు: ప్రపంచ సాహిత్యం, భారతీయ సాహిత్యం, తెలుగు సాహిత్యం, సంస్కృత భారతం, శ్రీమదాంధ్ర మహాభారతం.

1. నన్నయ భారతం – తెలుగు ఆది కావ్యం:

ప్రపంచ, భారతీయ సాహిత్యాల్లో తెలుగు సాహిత్యానికి, తెలుగు భాషకు ఒక విశిష్టమైన స్థానం ఉంది. జానపద సాహిత్యం మొదలుకొని పురాణాలు, ఇతిహాసాలు, కవిత్వం, పద్యాలు, కావ్యాలు, ప్రబంధాలు, శతకాలు, కథలు, నవలలు, నాటకాలు మొదలైన ప్రక్రియల పరంగా తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. ఇంతటి విశిష్టత కలిగిన తెలుగు సాహిత్యానికి నన్నయ ఆదికవిగా చరిత్రకెక్కారు. నన్నయ అనువదించిన మహాభారత కావ్యం తెలుగువారి ఆది కావ్యంగా స్థిరపడింది. తెలుగు సాహిత్యానికి ఆదికవిగా, శబ్దానుశాసనుడుగా, అవిరళ జపహోమ తత్పరుడుగా ఖ్యాతికెక్కిన నన్నయ శ్రీమదాంధ్ర మహాభారతం గురించి ధర్మతత్త్వజ్ఞులు, ఆధ్యాత్మిక

విదులు, నీతివిచక్షణులు, లాక్షణికులు, కవి వృషభులు, ఐతిహాసకులు, పౌరాణికులు ఏయే విధంగా నిర్వచించారో ఈ క్రింది పద్యంలో తెలియజేశారు.

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని, యధ్యాత్మవిదులు వేదాంత మనియు,
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని, కవివృషభులు మహాకావ్య మనియు,
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహ మని, యైతిహాసికు లితిహాస మనియు,
బరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చయం బని మహిగొనియాడుచుండ"

(తి.తి.దే. మహాభారతము, మొదటి సంపుటం. పుట.26)

2. నన్నయ భారతం- అనువాదం:

సంస్కృత భాషలో రాయబడిన పంచమ వేదాన్ని తెలుగు భాషలోకి అనువదించే క్రమంలో నన్నయ మూలంలో లక్ష శ్లోకాలకుపైగా ఉన్న శతపర్వసమన్వితమైన భారతాన్ని అష్టాదశ పర్వాలుగా రచించాలని ప్రణాళిక వేసుకున్నాడు. ఆ క్రమంలో అవసరాన్ని బట్టి మూలాన్ని సంక్షేపించటం, మూలంలో అనుచితము తొలగించటం, అన్యధా ప్రకల్పనలు (మూలానికి మెరుగులు పెట్టడం), అమూలకమైన వర్ణనలు (భావాలతో స్వీయ ముద్రవేయటం) వంటి పద్ధతులను నన్నయ అనుసరించాడు. అంతేకాదు అనేక ధర్మ సూక్ష్మాలకు నిలయమైన వ్యాస మహాభారతాన్ని తెలుగులో వినిపించమని రాజరాజనరేంద్రుడు నన్నయను కోరడంతో శ్రీమదాంధ్ర మహాభారత రచనకు బీజం పడింది. నన్నయ మహాభారతంలోని విజ్ఞానాన్ని, ధర్మ సందేశాన్ని పండిత పామరులందరికీ అర్థమయ్యేలా చెప్పాలని నిర్ణయించుకున్నారు. సంస్కృతంలో శాస్త్రేతిహాసంగా ఉన్న పంచమ వేదాన్ని నన్నయ కావ్యేతిహాసంగా మలిచారు. ఆలంకారిక శైలి కాదని కథాకథన శైలిని ఎంచుకున్నారు. దాంతో పాటు వస్తురూప ధ్వనికి ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చారు. అయితే, నన్నయ అనువదించిన మహాభారతంపై కొంతమంది విమర్శకులు 'నన్నయ భారతం యథాతథ అనువాదమా?, స్వతంత్ర అనువాదమా?' అని వాదోపవాదాలు చేశారు. చివరికి నన్నయ వ్యాసుడు రాసిన సంస్కృత భారతాన్ని యథాతథంగా కాక, కొన్ని మార్పులు, చేర్పులు చేసి స్వతంత్రానువాదం చేశారని నిర్ధారించారు.

ఆస్థాన కవి, కులబ్రాహ్మణుడైన రాజరాజనరేంద్రుని కోరిక మేరకు సంస్కృతంలో రాయబడిన భారతాన్ని తెలుగులో అనువదించటానికి పూనుకున్న నన్నయ గారు తన రచన గుణములను లేదా కవితా రీతులను ఈ క్రింది పద్యంలో పేర్కొన్నారు.

"సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తిలో
నారసి మేలునా, నితరు లక్షరరమ్యత నాదరింప,
నానారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారతసంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్"

(తి.తి.దే. మహాభారతము, మొదటి సంపుటం. పుట. 20)

3. నన్నయ భారతం – వ్యక్తిత్వ వికాసం:

సాహిత్యం సార్వజనీనమైనది అని, సర్వకాలికమైనది అని ఎందరో సాహితీవేత్తలు వారి వారి గ్రంథాల్లో నొక్కి వక్కాణించారు. ఏ సాహిత్య రచన అయినా సమాజానికి హితాన్ని, ధర్మాన్ని, నీతిని, వ్యక్తిత్వ వికాస విలువలను బోధించేదిగా ఉండాలని సూచించారు. ఒక్కమాటలో చెప్పాలంటే విశ్వశ్రేయ కావ్యంగా గుర్తించబడిన ఏ గ్రంథమైనా దేశంతో పని లేకుండా, భాషతో సంబంధం లేకుండా, ప్రాంతం, జాతి, కులం, మతాలను చూడకుండా అందరి మన్ననలు, ప్రశంసలను అందుకుంటూ మారుమూల ప్రాంతాలకు చేరువవుతుంది. అటువంటి గ్రంథాల్లో నన్నయ రచించిన శ్రీమదాంధ్ర మహాభారతం ప్రధానమైనది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 'తింటే గారలే తినాలి, వింటే మహాభారతమే వినాలి' అనే సామెత ప్రాచీన కాలంలోనే స్థిరపడిపోయింది అంటే మహాభారతానికి ఉన్న చరిత్ర, ప్రేమ, అభిమానం ఎటువంటిదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంతటి శక్తి సామర్థ్యాలు కలిగిన శ్రీమదాంధ్ర మహాభారతంలో నన్నయ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి ఎన్ని పద్యాలను రచించాడు, ఆ పద్యాల ద్వారా నేటి మానవులు ఏ విధంగా వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలో ఒకసారి పరిశీలిద్దాం.

3.1. ఆదిపర్వం – వ్యక్తిత్వ వికాస పద్యాలు:

భారతదేశంలో కుటుంబ వ్యవస్థకు ప్రాచీన కాలం నుంచి ఒక విశిష్టమైన స్థానం ఉంది. కుటుంబం అంటే తండ్రీ - తల్లి, అన్నా – తమ్ముడు, అక్కా – చెల్లి వంటి బంధాలతో కూడింది. ఈ బంధాలు కడవరకు కొనసాగాలన్నా, తండ్రులు సంపాదించిన ఆస్తులకు కొడుకులు వారసులు కావాలన్నా ఎటువంటి నిబంధనలు పాటించాలో నన్నయ ఆదిపర్వంలోని తృతీయాశ్వాసంలో చక్కగా వర్ణించారు.

'తనయుండు దల్లిదండ్రులు। పనిచినపని సేయడేని, పలు కెడలో జే
కొనడేని, వాడు తనయం। డనబడునే? పితృధనమున కర్హుం డగునే?'

(తి.తి.దే. మహాభారతము, సంపుటం 1, పుట. 317)

కొడుకు అనేవాడు తల్లిదండ్రులు ఆజ్ఞాపించిన పనులు చేయకపోతే, వారివాక్యం (మాట) హృదయ పూర్వకంగా అంగీకరించకపోతే, అలాంటివాడు కొడుకు అని అనబడతాడా?. అతడు తన తండ్రి కష్టపడి సంపాదించిన సొమ్ముకు లేదా ఆస్తికి తగినవాడు అవుతాడా?, కాడు అంటూ తల్లిదండ్రుల గొప్పదనాన్ని, వారి మాటకున్న విలువను యయాతి చేత పూరునకు బోధించాడు. నేటి కాలంలో జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల, వారు సంపాదించిన ఆస్తుల పట్ల కొడుకులు ఎట్లా వ్యవహరిస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ పద్యం నేడు వ్యవహారంలో ఉన్న తీరును మార్చుకోవటానికి, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవటానికి ఉపయోగపడే పద్యంగా చెప్పవచ్చు.

3.2. ఎఱుక గలవారి చరితలు:

ఈ భూమి మీద ఈనాడు ఆయా దేశాల్లో అమల్లో ఉన్న రాజ్యాంగం ప్రకారం సర్పంచులు మొదలుకొని రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి. ప్రధాన మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు మొదలైన వారు పరిపాలన చేస్తున్నారు. ఇటువంటి సమయంలో తమని నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం నాయకులు ఎటువంటి సేవ చేయాలి?, దేశ కోసం, దేశ అభివృద్ధి కోసం ఏయే పనులు చేపట్టాలి?, అందుకు అనుసరించవలసిన మార్గం ఏమిటి? అనే విషయాలపై తప్పనిసరిగా

స్పృహ ఉండాలి. కాని నేడు నాయకులు చేస్తున్న పరిపాలనలో ఎన్ని లోపాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ లోపాలను సరిదిద్దుకునేందుకు, ప్రజలకు, దేశానికి మంచి పరిపాలన అందించేందుకు పూర్వం రాజులు లేదా నాయకులు అనుసరించిన ధర్మం గురించి తెలియజేస్తూ నన్నయ ఆనాడే ఒక చక్కని పద్యం రాశారు.

'ఎఱుక గలవారి చరితలు | గఱచుచు, సజ్జనుల గదలక ధర్మం
బెఱుగుచు, నెఱిగిన దానిని | మఱువ కనుష్ఠించునది సమంజస బుద్ధిన్'

(తి.తి.దే. మహాభారతము, సంపుటం 1, పుట. 319)

అంటే- జ్ఞానం కలవారి చరిత్రలు అభ్యసిస్తూ, సజ్జనులసల్లాపమందు కదలకుండా ధర్మం తెలుసుకొంటూ, తెలుసుకున్న ధర్మాన్ని మరిచిపోకుండా న్యాయంతో కూడిన బుద్ధితో పని చేయాలి అని అర్థం.

3.3. సభా పర్వం – వ్యక్తిత్వ వికాస పద్యం:

తెలుగు భాషలో నన్నయ రాసిన శ్రీమదాంధ్ర మహాభారతంలోని ప్రతి ఆశ్వాసం ధర్మానికి, నీతికి, నిజాయితీకి ప్రతిరూపం. మానవుడు భూమ్మీద జీవించినంత కాలం ఎలాంటి పనులు చేయాలి?, ఎటువంటి వారితో స్నేహం చేయాలో తెలియజేస్తూ మానవుని వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే ఎన్నో అంశాలను సభా పర్వంలో అద్భుతంగా వర్ణించారు.

'కుటిలమార్గ లయిన కుత్సితకితవుల। తోడగడగి జూదమాడ జనదు;
దానజేసి యర్థధర్మవివర్జితు । లగుదు రెట్టివారు జగములోన'

(తి.తి.దే. ఆంధ్ర మహాభారతము, సంపుటం 2, పుట. 211)

మానవుడిగా జన్మనెత్తిన ప్రతి వ్యక్తి లోకంలో మోసపు మార్గాలు అనుసరించే నీచపు జూదగాళ్ళతో జూదమాడకూడదు అంటాడు నన్నయ. అది ప్రతి వ్యక్తికి అత్యంత ప్రమాదకరం అని హెచ్చరించాడు. ఎందుకంటే- జూదమాడటం మూలంగా లోకంలో ఎటువంటి వాళ్ళయినా ధనాన్ని కోల్పోవడమే కాకుండా ధర్మాన్ని సైతం కోల్పోతారంటాడు. కపటంతో జూదంలో గెలవటం

మహాపాపం అని, ధర్మంగా ఆడి గెలవటం అనేది యుద్ధంలో గెలిచినంత పుణ్యం అని తెలియజేశాడు.

3.4. అరణ్య పర్వం – వ్యక్తిత్వ వికాస పద్యం:

విదేశాల్లోను, భారతదేశంలోను పెళ్లిని పవిత్ర కార్యంగా భావిస్తారు. ఒకసారి పెళ్లైన తరువాత భార్య అయినా, భర్త అయినా ఒకరి యెడల ఒకరు అన్యోన్యత కలిగి, సమాజంలో గౌరవ మర్యాదలతో జీవిస్తేనే ఆ పెళ్లికి ఒక పరమార్థం ఉంటుంది అని పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు వెల్లడించాయి. ఇదే విషయాన్ని నన్నయ కూడా తన శ్రీమదాంధ్ర మహాభారతంలోని అరణ్య పర్వంలో భర్త విషయంలో భార్య చేయవలసిన పనిని చక్కగా వివరించారు.

'అనపహార్యంబు తేజోమయంబు సర్వ । గుణములకు నలంకారంబు గురుతరంబు
భామలకు బతిభక్తియ పరమ మైన । భూషణం; బిట్టివే పెఱ భూషణములు'

(తి.తి.దే. ఆంధ్ర మహాభారతం, సంపుటం 3. పుట. 143)

అంటే- ఆడవారికి పతిభక్తియే గొప్పభూషణం అంటాడు నన్నయ. పాతివ్రత్యానికి సరిపోలే ఆభరణం ఆడవారికి వేరొకటి లేదు కదా!. పతిభక్తియే వారి నుండి అపహరించటానికి వీలులేనిది అని పేర్కొన్నాడు. పతిభక్తి అనేది భార్యకి ప్రకాశమైనది అని, మిక్కిలి గొప్పదైనది అని వెల్లడించాడు. సమస్త సద్గుణాలలోనికెల్ల ఎన్నదగిన అలంకారం ఏదైనా ఉందంటే అది పతిభక్తియే అని పేర్కొన్నాడు. ఇలా మగవారికి, ఆడవారికి వ్యక్తిగతంగాను, సంసార పరంగాను వారి వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి కావలసిన విషయాలను నన్నయ అద్భుతంగా తెలియజేశాడు.

ముగింపు:

పై విధంగా శ్రీమదాంధ్ర మహాభారతంలో ఆదికవి నన్నయ రచించిన ఆది పర్వం, సభా పర్వం, అరణ్యపర్వాలలోని పద్యాలు నేటి మానవులకు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విలువలను సమగ్రంగా ప్రతిపాదిస్తున్నాయని చెప్పవచ్చు. కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రుల పట్ల విధేయత, బాధ్యత, ధర్మబద్ధమైన జీవనం, రాజ్య పరిపాలనలో న్యాయం, సద్బుద్ధి, ప్రజాహితం,

వ్యక్తిగత జీవితంలో జ్ఞానం, వినయం, ధైర్యం వంటి గుణాలు నన్నయ భారతంలో స్పష్టంగా దర్శనమిస్తాయి. నేటి కాలంలో విలువల సంక్షోభం, నాయకత్వ లోపాలు, కుటుంబ విఘటనలు కనిపిస్తున్న సందర్భంలో నన్నయ మహాభారతం చూపే ధర్మమార్గం మరింత ప్రాసంగికంగా నిలుస్తుంది అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. కావున శ్రీమదాంధ్ర మహాభారతం కేవలం ఒక ప్రాచీన కావ్యం మాత్రమే కాక, నేటి మానవుని వ్యక్తిత్వ వికాసానికి దారి చూపే సర్వకాలిక జీవన గ్రంథంగా భావించవచ్చు. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, యువకులు, పెద్దలు, నాయకులు వారి వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవటానికి నన్నయ రాసిన మహాభారతాన్ని కచ్చితంగా చదివి, ప్రతి అంశాన్ని ఆచరించపలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఆధార గ్రంథాలు:

1. నాగయ్య, జి. 1983. తెలుగు సాహిత్య సమీక్ష, ప్రథమ సంపుటం. నవ్య పరిశోధక ప్రచురణలు. తిరుపతి.

2. శాస్త్రి, ద్వా.నా. 2014. తెలుగు సాహిత్య చరిత్ర. ప్రగతి పబ్లిషర్స్, హైదరాబాద్.

3. కమలాకర శర్మ, సాగి. 2014. తెలుగు సాహిత్య ప్రక్రియలు – రూపాలు. మూసీ సాహిత్య ప్రచురణ, హైదరాబాద్.

4. సుబ్రహ్మణ్యం, జి.వి. 2013. శ్రీమదాంధ్ర మహాభారతము. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి.

ఫోన్: 9490585645

మెయిల్: saidulu645@gmail.com

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 165–172
https://doi.org/10.5281/zenodo.20187050

వ్యక్తిత్వ వికాసంలోని నైతిక విలువలు

Y. Jyothi
Assistant Professor in Telugu
St. Pious X Degree & P. G. College for Women

వ్యాససంగ్రహం:
వ్యక్తిత్వ వికాసంలో నైతికవిలువలు పునాది వంటివి. నిజాయితీ, బాధ్యత, సానుభూతి,
మరియుగౌరవంవంటిగుణాలువ్యక్తినిసరైనమార్గంలోనడిపిస్తూ, ఉత్తమమైనపాత్రనునిర్మిస్తాయి.
ఇవిసరైననిర్ణయాలుతీసుకోవడంలో, మానసికఉల్లాసానికి,
మరియుసంఘంలోగౌరవంపొందడంలోసహాయపడిసమతుల్యవ్యక్తిత్వానికిదోహదపడతాయి.
మీవ్యక్తిగతనీతిప్రకటనలోముఖ్యమైనభాగంమీవ్యక్తిగతనమ్మకాలుమరియువ్యక్తిగతవిలువలనుగుర్తించ
డం. కొన్నినీతినియమావళిఉదాహరణలలోసమగ్రత, నిస్వార్థత, నిజాయితీ, విధేయత, సమానత్వం,
న్యాయము, సానుభూతి, గౌరవంమరియుఆత్మగౌరవంఉన్నాయి.
వ్యక్తిత్వవికాసంలోనైతికవిలువలప్రాముఖ్యతమరియుకీలకఅంశాలుఇక్కడఉన్నాయి.
నిర్ణయాధికారంలోమార్గదర్శకత్వం: నైతికవిలువలుఏదిఒప్పు,
ఏదితప్పు అనివివరించడంద్వారావ్యక్తినిసమర్థవంతంగానిర్ణయాలుతీసుకోవడంలోసహాయపడతాయి.
సమగ్రవ్యక్తిత్వవికాసం: నిజాయితీ, సమగ్రత, పట్టుదల,
కరుణమరియుధైర్యంవంటివిఒకవ్యక్తియొక్కపాత్రను (Character) ఉన్నతంగాతీర్చిదిద్దుతాయి.
సామాజికసంబంధాలు: ఇతరులపట్లదయ, సహాయపడేగుణం,
గౌరవంవంటివిలువలుఆరోగ్యకరమైనసామాజికసంబంధాలనుపెంపొందిస్తాయి.
బాధ్యతాయుతప్రవర్తన:
సొంతచర్యలకుబాధ్యతవహించడంమరియుసామాజికనిబంధనలనుగౌరవించడంద్వారావ్యక్తిత్వంలోస్థిర
త్వంవస్తుందిగౌరవం, జవాబుదారీతనం, నిజాయితీమరియుపట్టుదల, కరుణ,
స్వీయనియంత్రణమరియుకృతజ్ఞతఅనేవివిద్యార్థులుఅభివృద్ధిచేసుకోవడానికికృషిచేయాల్సినఅత్యంత
కీలకమైననైతికధర్మాలలోఒకటి. ఈనైతికవిలువలనుఅమలుచేయడంద్వారా,
విద్యార్థులుబలమైనసంబంధాలనుఏర్పరచుకుంటారు,
సానుకూలఅలవాట్లనునేర్చుకుంటారుమరియుచివరికివిజయవంతమైనవ్యక్తులుఅవుతారు
Keywords కీలకపదాలు:నైతికవిలువలు ,గౌరవం,కరుణ,నిజాయితీ,వ్యక్తిత్వం,ఆత్మవిశ్వాసం,బాధ్యత.
ఉపోద్ఘాతం:

వ్యక్తిత్వవికాసంలోనైతికవిలువలుఅంటేమనవ్యక్తిత్వాన్నిమంచిదిశలోతీర్చిదిద్దేమంచిలక్షణాలు.
ఇవిమనప్రవర్తన, ఆలోచనలు, నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి.
ముఖ్యమైననైతికవిలువలు:
నిజాయితీ– నిజంచెప్పడం, మోసంచేయకపోవడం
క్రమశిక్షణ– నియమాలుపాటించడం, సమయపాలన
బాధ్యత– మనపనులకుమనమేబాధ్యతవహించడం
గౌరవం– పెద్దలు, చిన్నలుఅందరినీగౌరవించడం
దయ, కరుణ–ఇతరుల బాధను అర్థంచేసుకుని సహాయం చేయడం.
సహనం–కష్ట పరిస్థితుల్లో కూడా శాంతంగా ఉండటం
న్యాయం–సరి–తప్పులనుగుర్తించిన్యాయంగావ్యవహరించడం.
నైతికవిలువలప్రాధాన్యం:
మంచి వ్యక్తిత్వం ఏర్పడుతుంది.
సమాజంలోగౌరవంలభిస్తుంది.
మంచినిర్ణయాలుతీసుకోగలుగుతాం
సంతోషమైనజీవితంగడపవచ్చు.
మొత్తంగా, నైతికవిలువలుఉన్నప్పుడేవ్యక్తిత్వవికాసంసంపూర్ణంగాజరుగుతుంది.
వ్యక్తిత్వవికాసంఅంటేకేవలంచదువు, నైపుణ్యాలుమాత్రమేకాదు; మనఆలోచనలు, ప్రవర్తన,
జీవనవిలువలుకూడామెరుగుపడటం. ఈవికాసానికిపునాదినైతికవిలువలు.
1. నైతికవిలువలఅర్థం
నైతికవిలువలుఅంటేమంచి–చెడులనుగుర్తించి, సరైనమార్గంలోజీవించడానికిసహాయపడేసూత్రాలు.
ఇవిమనలోఅంతర్గతనియంత్రణనుపెంపొందిస్తాయి.
2. వ్యక్తిత్వంపై నైతిక విలువల ప్రభావం
నైతికవిలువలుఉన్నవ్యక్తినమ్మకమైనవాడుగామారతాడు
తనకోరికలకన్నాధర్మాన్నిముందుఉంచుతాడు
ఒత్తిడి, ప్రలోభాల్లోకూడాసరైననిర్ణయాలుతీసుకుంటాడు
3. ముఖ్యమైననైతికవిలువలుమరియువాటిపాత్ర
నిజాయితీ–మనమాటలకు, పనులకుఒకేఅర్థంఉండేలాచేస్తుంది.
నిజాయితీవ్యక్తికిఅంతర్గతశాంతినిఇస్తుంది.
క్రమశిక్షణ–జీవితంలోలక్ష్యాలనుసాధించడానికిదోహదపడుతుంది. సమయపాలన,
బాధ్యతాభావంపెరుగుతాయి.
బాధ్యతభావం–తనపనులకు తానేబాధ్యతవహించదు.
నైతికవిలువలువ్యక్తికిఎలాతోడ్పడతాయో: నైతికవిలువలుఒకవ్యక్తినిసన్మార్గంలోనడిపిస్తూ,
సమాజంలోమంచిగుర్తింపు, ఆత్మవిశ్వాసాన్నిపెంపొందిస్తాయి. నిజాయితీ, క్రమశిక్షణ,
బాధ్యతవంటివిసరైననిర్ణయాలుతీసుకోవడంలోసహాయపడతాయి. ఇవివ్యక్తిత్వాన్నిమెరుగుపరిచి,
క్లిష్టపరిస్థితుల్లోకూడాస్థిరంగాఉండేధైర్యాన్ని, సంతోషాన్ని, శాంతినిఇస్తాయి.
నైతికవిలువలువ్యక్తికితోడ్పడేవిధానాలు:
సరైననిర్ణయాలు: జీవితంలోమంచి, చెడులమధ్యతేడానుఅర్థంచేసుకుని,

సత్ప్రవర్తనతోముందుకువెళ్ళేలాప్రేరేపిస్తాయి.
వ్యక్తిత్వవికాసం: నిజాయితీ, నమ్మకం, బాధ్యత,
కరుణవంటిగుణాలనుఅలవర్చిమంచిమనిషిగాతీర్చిదిద్దుతాయి.
ఆత్మవిశ్వాసం: నైతికంగాజీవించడంవల్లఆత్మవిశ్వాసంపెరుగుతుంది,
తప్పుడుపనులుచేసేభయంపోతుంది.
సామాజికగుర్తింపు: సమాజంలోగౌరవం, నమ్మకం, మంచిసంబంధాలుఏర్పడటానికిఇవిపునాది.
సమస్యలపరిష్కారం: క్లిష్టమైనపరిస్థితులు, ఒత్తిడినిఎదుర్కొనేలామానసికశక్తినిఇస్తాయి.

సంక్షిప్తంగాచెప్పాలంటే, నైతికవిలువలువ్యక్తిగతప్రగతికి, ప్రశాంతమైనజీవనానికిదిక్సూచిగాపనిచేస్తాయి.
నైతిక విలువలు ఒకవ్యక్తినిసన్మార్గంలోనడిపిస్తూ, సమాజంలోమంచిగుర్తింపు,
ఆత్మవిశ్వాసాన్నిపెంపొందిస్తాయి. నిజాయితీ, క్రమశిక్షణ,
బాధ్యతవంటివిసరైననిర్ణయాలుతీసుకోవడంలోసహాయపడతాయి. ఇవివ్యక్తిత్వాన్నిమెరుగుపరిచి,
క్లిష్టపరిస్థితుల్లోకూడాస్థిరంగాఉండేధైర్యాన్ని, సంతోషాన్ని, శాంతినిఇస్తాయి.

నైతికవిలువలువ్యక్తికితోడ్పడేవిధానాలు: సరైననిర్ణయాలు: జీవితంలోమంచి,
చెడులమధ్యతేడానుఅర్థంచేసుకుని, సత్ప్రవర్తనతోముందుకువెళ్ళేలాప్రేరేపిస్తాయి.

వ్యక్తిత్వవికాసం: నిజాయితీ, నమ్మకం,
బాధ్యత,కరుణవంటిగుణాలనుఅలవర్చిమంచిమనిషిగాతీర్చిదిద్దుతాయి.

ఆత్మవిశ్వాసం: నైతికంగాజీవించడంవల్లఆత్మవిశ్వాసంపెరుగుతుంది,
తప్పుడుపనులుచేసేభయంపోతుంది.

సామాజికగుర్తింపు: సమాజంలోగౌరవం, నమ్మకం, మంచిసంబంధాలుఏర్పడటానికిఇవిపునాది.

సమస్యలపరిష్కారం: క్లిష్టమైనపరిస్థితులు, ఒత్తిడిని ఎదుర్కొనేలా మానసిక శక్తినిఇస్తాయి.
సంక్షిప్తంగాచెప్పాలంటే,
నైతికవిలువలువ్యక్తిగతప్రగతికి,ప్రశాంతమైనజీవననికిదిక్సూచిగాపనిచేస్తాయి.నైతికవిలువలుఒకవ్యక్తిజీ
వితాన్నిసరైనదిశలోనడిపించేదిక్సూచివంటివి.
వ్యక్తిగతప్రవర్తననుండిసామాజికబాధ్యతవరకుఇవిప్రతిదశలోనూకీలకపాత్రపోషిస్తాయి.
వ్యక్తికినైతికవిలువలుతోడ్పడేవిధానాలు: నిర్ణయసామర్థ్యం: ఏదిమంచి,
ఏదిచెడుఅనేవిచక్షణనుఅందిస్తూ,
క్లిష్టపరిస్థితుల్లోసరైననిర్ణయాలుతీసుకోవడానికినైతికవిలువలుమార్గనిర్దేశంచేస్తాయి.

వ్యక్తిత్వవికాసం: నిజాయితీ, క్రమశిక్షణ, సానుభూతి వంటి విలువలు వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని
ఉన్నతంగా తీర్చి దిద్దుతాయి.

ఆత్మవిశ్వాసం: నైతికపద్ధతుల్లోజీవించడంవల్లమనిషిలోభయంపోయిఆత్మవిశ్వాసంపెరుగుతుంది.

సామాజికగౌరవం: విలువలుపాటించేవ్యక్తినిసమాజంగౌరవిస్తుంది.
ఇతరులతోసత్సంబంధాలుఏర్పరచుకోవడానికిఇవిపునాదిగానిలుస్తాయి.

మానసికప్రశాంతత: స్వార్థం, దురాశ వంటి దుర్గుణాలకు దూరంగా ఉంటూ నైతిక మార్గంలో నడవడం
వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది.

బాధ్యతాయుతపౌరసత్వం:
నైతికవిలువలుకలిగినవ్యక్తిసమాజశ్రేయస్సుకోసంపాటుపడుతూఒకఉత్తమపౌరుడిగాగుర్తింపుపొందుతాడు.

మానవతావిలువలుఅంటేమానవునకుఉండవలసినవిలువలు.
మానవుడుఅంటేఒకతలకళ్ళు,నోరు,ముక్కు,
కాళ్ళూచేతులూఉండటంకాదు.ఇదికేవలంఆకారంమాత్రమే.

మానవతావిలువలులేనిమానవుడుఆకారమానవుడేకానిఆచారమానవుడుకాదు.
మానవత్వముయొక్కప్రధాన్యత, ప్రత్యేకతఇట్టివిలువలపైనఆధారపడిఉంటుంది.
మానవత్వమునుపోషించుకునిదైవత్వమునుగుర్తించుటకేమానవజన్మఏర్పడినది.
ఎక్కడనుండీవచ్చామోఅక్కడికితిరిగిసుఖంగావెళ్ళేమార్గాన్నిఈమానవతావిలువలుచూపుతాయి.
మానవుజన్మసార్థకతచేసిగుర్తింపునిస్తాయి. మానవజన్మకువిముక్తికలిగిస్తాయి.సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింసలనేఈఐదువిలువలనూపంచప్రాణములనవచ్చును. ప్రాణములేనిదేమనుగడలేదుకదా!
ఈవిలువలుకూడాఅట్టివే. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానమనుపంచప్రాణములు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింసలనుమానవతావిలువలతోసమానము. సత్యమును పలికితే ప్రమాదము కలుగుతుందనీ, దానినిఎ దుర్కోడం కష్టమనీ, ఆ కష్ట నిష్టూరాల కన్నా ఏదో చెప్పేస్తే సరిపోతుందని మానవులు భావించట ఇలా సత్యాన్నివదిలేసి ఏదో మాట్లాడుతున్నారు.
మానవులునేడుఇందువల్లనేసత్యమునకుదూరమైనారు. ధర్మమనగానేతెలియనిస్థితిలోఉన్నారు.
ధర్మమనగాధరించేది. చొక్కా వేసుకున్నట్లు ధర్మాన్ని ఒంట పట్టించుకుని ఆచరించాలి. పైకి కనిపించేది కాదు ఆచరణ ద్వారా వ్యక్తమయ్యేది ధర్మం.

నిజానికిఎట్టిఅవాంతరపరిస్థితులలోనుఈవిలువలనువిడువకూడదు.ప్రపంచంలోప్రతివస్తువు,ప్రతిపదార్థము, వాటివిలువలనుఅవికలిగిఉంటాయి.
సృష్టిలోవిలువలేనిదిఏదీలేదు.చిన్నగడ్డిపోచసైతంవిలువకలిగిఉంది. అవిపశువులకుమేతగాఉండి, వాటినితిన్నపశువులుకమ్మని పాలనిస్తున్నాయి. అలా గడ్డిపోలు సైతం ఉపకరిస్తున్నాయి.గడ్డిపోచనే మంత్రీకరించి బ్రహ్మాస్త్రం చేశారు రామచంద్రుడు, ఇంకా చాలా మంది ఋషులు కాని దురదృష్టవ శాత్తు ఆధునిక మానవుడు విలువలను కోల్పోయి జంతువుల కన్నా హీనంగా జీవిస్తున్నాడు. నిజానికి పక్షి మరణించినా దాని మాంసానికి విలువ ఉంది. కుందేలు మాంసానికి, మేక మాంసానికీ, కూడా విలువ ఉంది. చివరకు అతిక్రూరమైన పులి చర్మానికీ విలువఉంది.
దాన్నిఇంట్లోఉంచుకుంటారు. .కానిమానవుడుమహాచక్రవర్తియైనాసరే, గొప్పదేశనాయకుడైనాసరే, గొప్పధనికుడైనా సరే మరణానంతరం విలువ ఉండదు. త్వరత్వరగా ఆభౌతికకాయనికి చివరి సంస్కారాలు, కాల్చేయటమో, పూడ్చేయటమో చేయను అతని కుటుంబ సభ్యులు తయారవుతారు, మాకు ఇంత సంపాదించి పెట్టారు కదా!అని వారు చింతించరు.మారాజ్యాన్నిఇంతకాలం పరిపాలించాడు కదా, మమ్మల్ని ఇంతకాలం రక్షించాడు కదా అని ఆకాయాన్ని ఇంట్లోనే ఉంచుకోరు.
ఇరుగుపొరుగువారూఅందుకుసహకరించరు,అంగీకరించరు.కనుకమానవజీవితంబుద్బుదప్రాయంఅని తెల్సుకునివిలువలనుపాటిస్తూజీవితాన్నినిలుపుకోవాలి. విలువైన జీవితాన్ని గడపాలి. మానవతా విలువలను సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అంటూ కేవలం ఉపన్యాసాలిచ్చి నంత మాత్రాన చాలదు. గ్రంథాలు చదివి నంత మాత్రాన ప్రయోజనం లేదు. వీటిని ఆచరించాలి.

మంచుగడ్డకు చల్లదనం, అగ్నికిదహించేగుణం, గాలికిఅంతావీచేగుణంసహజమైనట్లుగా, మానవునికి ఈమానవతా విలువలు సహజంగా ఉండాలి. కేవలం ప్రసంగాలకు పరిమితమైతే విలువల'విలువ' కూడా శూన్యమై పోతుంది.

ఇండియా మ్యాపు చూస్తే దేశమంతా చూసినట్లవుతుందా? ఆకలయ్యేవానికి ఎంతో రుచికరమైన పదార్థాలు చూపితే ఆకలి తీరుతుందా? దాహమేసేవానికి చాలా రుచికరమైన ద్రవాలు చూపితే దాహం తీరుతుందా? వెయ్యి చెప్పడం కంటే ఒక్కటి చేస్తే చాలు.ఒక్కటి నేర్చుకుంటే మిగిలి నవన్నీ లభిస్తాయ?

వృక్షాలు, పశుపక్ష్యాదులువాటిధర్మాన్నిఅవి అనుసరిస్తున్నాయి. మరి మానవుడు తన మానవధర్మాన్ని తాను అనుసరించాలి కదా! అవే మానవతా విలువలు. వాటినే సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింసలంటారు. కానిమానవునికిఒక్కప్రేమఉంటేచాలు, అన్నివిలువలువాటికవేవెంటవస్తాయి.ప్రేమేప్రధానం, ప్రేమేదైవం, ప్రేమేప్రాణం. ఈప్రేమ సంకుచితమైనది గా ఉండకూడదు. విశాలమైనదిగా ఉండాలి. ప్రేమతోనే భగవంతుని బంధింపవచ్చు.

ఇక్కడ ప్రేమ అనగానే ఈ నవీనకాలపు మానవులకు సినిమా ప్రేమ, యువతీ యువకుల మధ్య పిచ్చిప్రేమ గుర్తుకురావడం సహజం. ఐతే ఆప్రేమ ఈప్రేమకాదు.ఇదినిస్వార్థమైన ప్రేమ .నైతికవిలువలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించబడతాయి. నైతికవిలువలు ఒకరి స్వభావం, ప్రవర్తన మరియు జీవితం మరియు ఇతర వ్యక్తులపట్ల మొత్తం వైఖరిని నిర్ణయిస్తాయి. మనజీవితాల్లో, మన నిర్ణయాలు ప్రధానంగా మనవిలువలపై ఆధారపడి ఉంటాయి. మనజీవితాల్లో మనం తీసుకునే ఎంపికలు మనపై మరియు మనసమాజంపై, సంస్థపై మరియు దేశం పైప్రభావం చూపుతాయి. మంచి విలువలు కలిగిన వ్యక్తి అందరికీ ప్రయోజనం చేకూర్చే తెలివైన నిర్ణయాలు తీసుకుంటాడని నమ్ముతారు. దీనికివిరుద్ధంగా, నైతికవిలువలు లేని వ్యక్తులుతమ గురించిమాత్రమే ఆలోచిస్తారు. వారు ఇతరుల అవసరాలు లేదా సమాజం గురించి పట్టించుకోరు మరియువారి అవసరాల ఆధారంగామాత్రమేఎంపికలుచేసుకుంటారు.
వారుతమచుట్టూస్నేహపూర్వకంగామరియుకొన్నిసార్లుఅసురక్షితవాతావరణాన్నిసృష్టిస్తారు.

నైతికవిలువలప్రాముఖ్యత:

ఒకవ్యక్తివిలువవారివ్యక్తిత్వాన్నిప్రతిబింబిస్తుంది. నైతికవిలువలుసరైనదిమరియుతప్పు, మంచి మరియు చెడుల మధ్య వ్యత్యాసాన్ని అర్థంచేసుకోవడానికి మరియు సరైన నిర్ణయాలు మరియు తీర్పులను తీసుకోవడానికి మనకు సహాయపడతాయి. అవి ఒకవ్యక్తిని మెరుగైన మానవుడిగా ఎదగడానికి మరియు సమాజశ్రేయస్సు కోసం పనిచేయడానికి శక్తినిస్తాయి మరియునడిపిస్తాయి. ఒకవ్యక్తితనలోతానుపెంపొందించుకోగలకొన్నినైతికవిలువలు: అంకితభావం, నిజాయితీ, ఆశావాదం, నిబద్ధత, ఓర్పు, మర్యాద, క్షమ, కరుణ, గౌరవం, ఐక్యత, స్వీయనియంత్రణ, సహకారం, శ్రద్ధమరియుప్రేమ . మంచివిలువలతోఒకవ్యక్తివినయంగామరియుఆధారపడదగినవాడిగామారుతాడు. వ్యక్తిగతంగా లేదా వృత్తి పరంగా మంచి విలువలు కలిగిన వ్యక్తిని అందరూ గౌరవిస్తారు. ఒకవ్యక్తికి మంచి విలువలు ఉంటే, అతను ప్రేమ, ఆనందం మరియు సానుకూలత వ్యాపింప జేస్తాడు. మంచి విలువలు కలిగిన వ్యక్తిజీవితాన్ని జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు, సమాజ అభ్యున్నతి కోసం పనిచేస్తాడు. అలాంటి వ్యక్తులు ఎల్లప్పుడూ ఇతరుల అవసరాలను పరిగణనలోకి తీసుకుంటారు. మరియు ఐక్యత మరియు జట్టు కృషియొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు. వారు చాలా సులభంగా తమ కోపాన్నికోల్పోరు మరియు ఇతరులను క్షమించరు. మంచి విలువలు కలిగిన వ్యక్తులు వారు పనిచేసే సంస్థకు మరియు వారు నివసించే సమాజానికి ఒక ఆస్తి.విలువలను తప్పని సరిగా తీసుకోవాలి.

మనం మనుషులు గా జీవించడానికి మరియు సమాజంలో జీవించడానికి మంచి విలువలను అలవర్చుకోవాలి. మంచి విలువలలోపనిపట్ల అంకితభావం, నిజాయితీ, గౌరవం, నిబద్ధత, ప్రేమ, ఇతరులకు సహాయం చేయడం,
ఇతరులపనులకుబాధ్యతవహించడంమరియుబాధ్యతాయుతంగావ్యవహరించడంవంటివిఉంటాయి. ఈవిలువలన్నీఒకవ్యక్తియొక్కసానుకూలవృద్ధికిచాలాఅవసరం. మీరు నిజమైన నాయకుడిగా ఎదగాలంటే మరియు ఇతరులకు స్ఫూర్తినివ్వాలంటే, మీరు మంచి విలువలను కలిగిఉండాలి. మంచి విలువలు కలిగిన వ్యక్తిపట్ల ప్రజలు ఎల్లప్పుడూ గౌరవం మరియు ప్రేమను చూపిస్తారు. అదనంగా, వారు మంచి విలువలు కలిగిన వ్యక్తిని నమ్ముతారు మరియు అతని పై ఆధారపడతారు ఎందుకంటే వారికి అలాంటి వ్యక్తి నుండి సరైన సలహా మరియు అభిప్రాయం లభిస్తుంది.

మంచివిలువలుకలిగినవ్యక్తినైతికంగాప్రవర్తిస్తాడు. మనం తరచుగా నైతిక ప్రవర్తనా నియమావళి గురించి వింటుంటాము. ఇవి ఒకవ్యక్తి అనుసరించాల్సి ననియమాలు లేదా నియమావళి. ఉదాహరణకు,
ఇతరులతో మర్యాదగా మాట్లాడటం, పెద్దలు/సహోద్యోగులనుగౌరవించడం,
క్లిష్టపరిస్థితులనుప్రశాంతంగానిర్వహించడం,
క్రమశిక్షణనుపాటించడంమరియుబాధ్యతాయుతంగావ్యవహరించడం.
ఈనీతినిపాటించడంవల్లఆరోగ్యకరమైనమరియుసురక్షితమైనపనివాతావరణంఏర్పడుతుంది. కాబట్టి, ప్రతిఒక్కరూనైతికప్రవర్తనానియమావళినిపాటించడంచాలాఅవసరం.

ఉపాధ్యాయులపాత్ర

నైతికవిలువలు ఒకవ్యక్తిలో పుట్టడమే కాదు, వాటిని చిన్నప్పటి నుండే బోధించి, వారికినేర్పించాలి. పిల్లలను మంచి విలువలతో పెంచడం లేదా పెంచడం గురించి మనం మాట్లాడేటప్పుడు, ఆఘునత తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయు లదే. పిల్లలకు మంచి విలువలను నేర్పించడం వారి బాధ్యత మరియు నైతిక ప్రవర్తనను ఎందుకు పాటించాలోవారికి అర్థంచేయించాలి.
పాఠశాలలుకూడామొదటినుండినైతికతమరియునైతికవిలువలనుబోధించడానికిఅంకితమైనప్రత్యేకతర గతినిఏర్పాటుచేసేబాధ్యతనుతీసుకోవాలి.
విద్యార్థులుఈవిలువలనుఅలవర్చుకునేలావారికిశిక్షణఇవ్వాలి.

నైతికవిలువలప్రాముఖ్యతనుఅతిగాచెప్పలేము. మంచి విలువలు అధికంగా ఉన్న దేశం నిస్సందేహంగా విలువలు లేనిచోట కంటే వేగంగా అభివృద్ధి చెందుతుందిమరియుఅభివృద్ధిచెందుతుంది.
నైతికవిలువలుమనల్నివ్యక్తిగతంగాపెంచుతాయి, బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి .మరియు మనచుట్టూ మెరుగైన ప్రపంచాన్నిసృష్టించడంలో సహాయపడతాయి.

విలువలు కీలకపాత్రపోషిస్తాయి; ఇవినిజాయితీ, గౌరవం, బాధ్యత, సానుభూతి మరియు క్రమశిక్షణ వంటి సద్గుణాలద్వారా ప్రవర్తనను తీర్చిదిద్ది, సరైననిర్ణయాలుతీసుకోవడంలో, నమ్మక మైన సంబంధాలను పెంపొందించడంలో మరియు ఉత్తమ సమాజ నిర్మాణానికి తోడ్పడతాయి. ఇవి వ్యక్తిని మానసికంగా దృఢంగా మార్చి, సవాళ్లనుఎదుర్కొనేలాచేస్తాయి.

వ్యక్తిత్వ వికాసంలో ఉండాల్సిన ముఖ్యమైన నైతికవిలువలు మరియు వాటిప్రాముఖ్యతఇక్కడఉంది.

కీలకమైననైతికవిలువలు (Core Moral Values)

నిజాయితీ (Honesty): ఎల్లప్పుడూసత్యంపలకడం, నమ్మకంగాఉండటం.

గౌరవం (Respect): ఇతరులను, వారిఅభిప్రాయాలనుగౌరవించడం.

సానుభూతి&కరుణ (Empathy & Compassion): ఇతరులబాధనుఅర్థంచేసుకోవడం, దయకలిగిఉండటం.

బాధ్యత (Responsibility): తనపనులకు, నిర్ణయాలకుజవాబుదారీగాఉండటం.

క్రమశిక్షణ&ఓపిక (Discipline & Patience): నియమాలనుపాటించడం, సహనంతోఉండటం.

ధైర్యం (Courage): కష్టకాలంలోనిలబడటం, సరైనమార్గంలోవెళ్లడం.

కృతజ్ఞత (Gratitude): ఉన్నదానికితృప్తిచెందడం, కృతజ్ఞతకలిగిఉండటం.

వ్యక్తిత్వవికాసంలోవీటిప్రాముఖ్యత

సరైననిర్ణయంతీసుకోవడం: ఏదిమంచి, ఏదిచెడుఅనితేల్చుకోవడంలోసహాయపడతాయి.

మానసికబలం: క్లిష్టపరిస్థితుల్లోధైర్యంగానిలబడేలాచేస్తాయి.

సామాజికసంబంధాలు: నమ్మకం, స్నేహాన్నిబలపరిచిమంచిసంబంధాలనుఏర్పరుస్తాయి.

నాయకత్వలక్షణాలు: బాధ్యతాయుతమైనప్రవర్తనద్వారానాయకత్వపటిమనుపెంచుతాయి.

సారాంశంలో, నైతికవిలువలువ్యక్తినిఒకమంచిమనిషిగామార్చి,
జీవితంలోఉన్నతస్థానానికిచేర్చడంలోపునాదిగాపనిచేస్తాయి.

ముగింపు:

ఒకవ్యక్తి తన వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవితాల్లో బాగా రాణించాలంటే మంచి నైతికవిలువలన అలవర్చుకోవాలి. మంచి విలువలు కలిగిన వ్యక్తిని జనసమూహంలో కూడా గుర్తిస్తారు .మరియు ఇతరుల పట్ల అతని ప్రవర్తన మరియు వైఖరికి ఎల్లప్పుడూ ప్రశంసలు పొందుతారు. దీనికివిరుద్ధంగా, మంచి విలువలు లేని వ్యక్తులు తరచుగా ఇబ్బందుల్లో పడతారు మరియు సమాజంలోఅంగీకరించబడరు. కాబట్టి, మన పిల్లలకు చిన్నప్పటి నుండే మంచి విలువలు మరియు నైతికప్రవర్తనను నేర్పించాలి. మన భవిష్యత్తరానికి నైతిక విలువలుమరియు నీతిని నేర్పించడం మన బాధ్యత. ఇది వారు మంచి మానవులుగా మరియు ప్రపంచంలోని ఉన్నత పౌరులుగామారడానికి సహాయపడుతుంది. అదనంగా, ఇది వారి జీవితాల్లో గొప్పవిషయాలను సాధించడానికి వారికిబలాన్ని మరియు ధైర్యాన్ని ఇస్తుంది.

ఉపయుక్తగ్రంథసూచి:

1.వికాసంమరియునైతికవిలువలపై: డాక్టర్బి.వి. పట్టాభిరామ్

2.యండమూరివీరేంద్రనాథ్: "విజయానికిఅయిదుమెట్లు", 15 ఏప్రిల్2001

3.కె.ఎస్. నారాయణ: ఈయనరాసిన "వ్యక్తిత్వవికాసం".

4.యు.వి.ఎ.ఎన్. రాజు: నైతిక విద్య యొక్కఆవశ్యకతపై ఈయన ప్రత్యేక మైన వ్యాసాలు మరియు పుస్తకాలు రాశారు.

5. శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి :
పురాణగాథలద్వారానైతికవిలువలనుబోధించేఅనేకకథలనువీరుఅందించారు.

Mail id - jyothibudigam@gmail.com

mob.no - 9908023582

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 173–175
https://doi.org/10.5281/zenodo.20187050

శతక సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం

బూర్ల అనూష ఎం.ఫ,టి.పి.టి,

తెలుగు శాఖ సభ్యులు,

సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలఏలూరు

ఆంధ్ర వాఙ్మయము శాఖపశాఖలుగా వికాసమునందిన కావ్య ప్రక్రియలలో శతకమొకటి.ప్రాకృత ,సంస్కృతం నుండి ఈ ప్రక్రియ తెలుగులోకి ప్రవేశించింది. భారతీయ భాషలలొ ఏ భాషలో శతక ప్రక్రియ వికాసము పొందినటువంటి విధంగా తెలుగులో వికాసం పొందింది. తెలుగు సాహిత్యంలో శతక సాహిత్యానికి ప్రత్యేకత ఉన్నది.వంద పద్యాలతో రచించే సాహితి ప్రక్రియను శతకం అంటారు.శతక సాహిత్యంలో వేమన శతకము,సుమతీ శతకము వంటివి బాగా ప్రసిద్ధి చెందాయి.వేమన శతకం మానవులకు జీవిత పాఠాలను నేర్పుతుంది ,సుమతీ శతకం నీతి పద్యాల నిధి మరియు లోకజ్ఞానాన్ని పెంచేది.భాస్కరా శతకం సద్గుణాలు పెంచేది ,ధర్మ నిరతిని పెంచేది శ్రీకాళహస్తీశ్వర శతకం ఇలా తెలుగు వారికి సుపరిచితమైన శతకాలు ఎన్నో ఉన్నాయి.తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియ సామాన్య ప్రజలు కూడా చదివి అర్థం చేసుకోగల వీలు ఉంది.ఎంతో లోతైన బావాలను వాడుక భాషలోని పద్యాలతో చెప్పి సమాజానికి నీతినిభోదించి ,జ్ఞానాన్ని వికసింప చేయవచ్చని నిరూపించాయి మన తెలుగు శతక పద్యాలు.

తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియ వ్యక్తిత్వ వికాసానికి అద్దం పడుతుంది వేమన ,సుమతీ శతకాలు వంటివి నీతినియమాలు,సామాజిక స్పృహ మరియు నైతిక విలువలను భోధిస్తూ.మనిషిని ఉత్తమ పౌరిడిగా తీర్చిదిద్దే మార్గదర్శకాలుగా పని చేస్తాయి.ఇవి సరళమైన భాషలో జీవిత సత్యాలను భోధించి సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయి.

వ్యక్తిత్వాన్ని పెంపొందించే అంశాలు :-

నైతిక విలువలు :

శతకసాహిత్యంలో నైతిక విలువలు అద్దం పడుతుంది.సుమతీ ,వేమనవంటి ప్రసిద్ధ శతకాలు స్నేహం,నిజాయితీ,ధర్మం,క్రమశిక్షణ వంటి విలువలను చిన్ననాటి నుండే అలవాడేలా చేస్తాయి.ఈ పద్యాలు సరళమైన భాషతో జీవిత సత్యాలను తెలుపుతూ ఉంటాయి.ఈ విలువలు కుటుంబ ,సంస్కృతి,విద్య మరియు మతం నుండి అలవడి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో సహాయపడతాయి.

సామాజిక చైతన్యం :-

శతక సాహిత్యం తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యాన్ని ,నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వేమన, సుమతీ శతకాల వంటివి సరళమైన వాడుక భాషలో లోతైన నీతులు , సామాజిక సమస్యలను ఎత్తిచూపుతూ, మూఢనమ్మకాలను విమర్శిస్తూ ప్రజలను జ్ఞానులుగా మార్చడంలో ,సమాజంలో సంస్కరణలు తీసుకురావడంలో మనిషిలో నీతి,నిజాయితీ, దానగుణం ,సోదరభావం వంటివి పెంపోదించడం ద్వారా ఆదర్శవంతమైన వ్యక్తిగా సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతాయి.

మానవీయ విలువలు;-

మానవుడు సంఘజీవి ఈ సమాజంలోని రాజకీయ ,సాంఘిక,ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకుని ఏర్పరిచిన వ్యవస్థీకృత నియమావళిని ఆచరించడమే మానవీయత . తల్లిదండ్రులను,గురువులను,పెద్దలను గౌరవించడం ,తోడబుట్టిన వారిని ,తోటివారిని ప్రేమించడం,ఇరుగు పొరుగు వారితో ఆధారాభిమానాలతో కలిసి మెలిసి ఉండటం ,పశుపక్ష్యాదులతో దయ ,కరుణను కలిగి ఉండటం ద్వారా మానవుడు మానవీయ విలువలను కాపాడవచ్చు మన శతకాలలో ఈ విలువల గురించి ఎంతో చక్కగా వివరించారు

ఉదా;

చంపదగిన శత్రువు తనచేత

చిక్కినేని కీడుసేయరాదు

పొసగమేలు చేసి పొమ్మనుటే చాలు

విశ్వదాభి రామ వినుర వేమ !

ఈ పద్యం సర్వ మతాలసారం చంపాలి అని ఉన్న శత్రువునైనా క్షమించి తిరిగి తనకి మేలు చేయమని చెప్పే ఉన్నతమైన ధర్మాన్ని భోదించే పద్యం.

జీవిత పాఠాలు;-

శతక సాహిత్యం కేవలం పద్యాల సమాహారం కాదు,అది జీవితాన్ని ఎలా జీవించాలో నేర్పే ఒక గొప్ప మార్గదర్శి. మిత్రుల ఎంపిక, ధన ధర్మాల ప్రాముఖ్యత , దురాశ పనికిరాదనే పాఠాలు ,సత్యం, నిజాయితీ, పెద్దలను గౌరవించడం వంటి విలువలను బోధిస్తుంది.మానవ సంబంధాలు&సామాజికవిలువలు,భక్తితో పాటు మానవ సంబంధాలలోని మాధుర్యాన్ని , సమాజ శ్రేయస్సును చాటుతుంది.భక్తిమార్గం ద్వారా జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం ,దైవభక్తితో కూడిన జీవితం ప్రాముఖ్యతను వివరిస్తాయి.వ్యక్తిత్వవికాసం&ఆత్మశక్తి,పట్టుదల&కష్టించేతత్వం.కష్టాలనుఎదుర్కొనిఎదిగేవిధానం,ఆత్మవిశ్వాసంపెంచుకోవడంపై

సూచనలు.అజ్ఞానం వల్ల కలిగే నష్టాలను . విజ్ఞానం యొక్క అవసరాన్ని తెలియజేస్తాయి.సామాన్యులకు కూడా అర్థమయ్యేలా . పద్య పాదం చివర మకుటం (కవి పేరు) ఉండటం వల్ల శతకాలు ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందాయి. శతకాలలోని నీతి సూత్రాలుఅన్ని కాలాలకు వర్తించే విధంగా ఆనాటికే కాకుండా, నేటికీ వర్తించే సార్వత్రిక సత్యాలను తెలియజేస్తాయి.

మానసిక ప్రశాంతత:-

తెలుగు శతక సాహిత్యం మానసిక ప్రశాంతతను , నైతిక విలువలను పెంపొందించే అద్భుతమైన ప్రక్రియ. సుమతీ , వేమన, దాశరథీ వంటి శతకాలలోని నీతి పద్యాలు, లోకజ్ఞానం,భక్తి భావాలను సరళంగా బోధిస్తూ ఒత్తిడిని తగ్గించి,జీవిత సత్యాన్ని గ్రహించేలా చేస్తాయి. మకుటాయుతమైన ఈ పద్యాలు మనసును ప్రశాంతంగా ,జ్ఞానయుతంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వేమన , సుమతీ శతకాలలో దైనందిన జీవితానికి అవసరమైన నీతులను అతి సరళమైన భాషలో (తేటగీతి/ఆటవెలది) చెప్పడం వల్ల .అవి సులభంగా అర్థమై మానసిక ఆందోళనను తగ్గిస్తాయి.సామాజిక దృక్పథం .లోకజ్ఞానం.కులమత రహిత సమాజంపై అవగాహన పెంచి ఆలోచనలను పరిపక్వం చేస్తుంది.మొత్తంగా శతక సాహిత్యం పఠించడం లేదా వినడం అనేది ఒక రకమైన మానసిక చికిత్సలా పనిచేసి, మనిషిని జ్ఞానవంతునిగా, ప్రశాంతమైన వ్యక్తిగా మారుస్తుంది.

వేమన.భర్తృహరి.సుమతీ.దాశరథి వంటి శతకాలు వ్యక్తిత్వ వికాసానికి నిలయాలు.మన దైనందిన జీవితంలో శతక పద్యలను ఆచరించడం ద్వారా వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చు.శతక సాహిత్యం కేవలం సాహిత్య ప్రక్రియ మాత్రమే కాదు మన మనస్సును ప్రశాంతంగా ఉదాత్తంగా ఉంచే జీవిత పాఠాల తరగతి నిధి.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 176–180
https://doi.org/10.5281/zenodo.20187050

ఇతిహాసలలో వ్యక్తిత్వ వికాసం

చిలకా విజయ ఎం.ఏ,బి.ఎడ్,

తెలుగు శాఖ సభ్యులు,

సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల, ఏలూరు

"హితేన సహితం" సాహిత్యం అంటే మంచిని చేకూర్చేది అని అర్థం.సాహిత్యం అంటే మానవ అనుభవాలను సంస్కృతిని,జ్ఞానాన్ని ప్రతిబింబించే అక్షరాలతో కూడిన కళాసాహిత్యం పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా వివిధ కళారూపాలలో అంటే వ్యాసాలు,కథలు,నాటకం,పద్యంలో ఉంటుంది. సాహిత్యం ఒక జాతి సంస్కృతి,చరిత్ర,సాంప్రదాయాలను జ్ఞానాన్ని,వినోదాన్ని అందించటంతో పాటు రాజకీయ ,సామాజిక ఆధ్యాత్మిక విలువలను తెలియజేస్తుంది.

భారతీయ సాహిత్యం ప్రపంచంలోనే "పురాతనమైన వైవిధ్యభరితమైన సాహిత్య సంప్రదాయాలలో ఒకటి. ఇది సంస్కృత, తమిళం, హిందీ, బెంగాలి వంటి అనేక భాషలలో వేల సంవత్సరాలుగా విస్తరించి ఉంది.

తెలుగుకు సుసంపన్నమైన మౌఖిం విఖిత, సాహిత్య సంప్రదాయం ఉంది. సాహిత్యం ఒక జాతి సంస్కృతీకి అద్భుతమైన లిఖితధారం. అలాగే భాషా భాష పరిణామాన్ని తెలియచేప్పే సాధనం కూడా, మానవుడిని పశుతత్వం నుండి పరమేశ్వరతత్వం వైపుకి నడిపించేది సాహిత్యం. ఇది మనిషిని మనిషిలా తీర్చిదిద్దుతుంది.

ఒక దేశం యొక్క భవిష్యత్తును తరగతి గదిలో రామాయణ,భారతాలు, పూరాణ ఇతిహాసాలు మొదలైన ప్రాచీన సాహిత్యం, వ్యక్తిత్వ నిర్మాణం గురించి నమూనాలు అందించాయి. ప్రాచీన సాహిత్యం, వ్యక్తిళు నిర్మాణం, శీలం గురించి ధర్మార్థ కామమోక్షాలు గురించి విస్తారంగా చర్చించింది. శిశువు. బాల్యం, బ్రహ్మ చర్యం, 'గృహస్త్రశ్రమం, వృద్ధాప్యం, వానప్రస్థాశ్రమల గురించి నిర్యాణం గురించి, పరోప్రకారం గురించి, ధర్మాల గురించి మహనీయులు ఆయా కాలాలలో అవసరమనిపించినవి విపులంగా అందించారు. ఇప్పటికి వాటి పాత్ర మహోన్నతమైనది. బాలసాహిత్యం, వ్యక్తిత్వ వికాసంలో గొప్ప పాత్ర నిర్వహిస్తుంది.

ఇతిహాసాల నుండి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే అంశాలు :

నైతిక దార్మిక విలువలు:

రామాయణ, మహభారతాలు కథలు కావు. అవి మన జీవితాలను తీర్చిదిద్దే నైతిక విలువల నిధి. ఇతిహసాలు ధర్మం, కాయం, మోక్షాల గురించి బోధించి, సరైన మార్గంలో నడకకు పునాది వేస్తాయి. వీటిని అభ్యసించడం వలన మానవుడు తన జీవితాన్ని ఉన్నతంగా మలుచుకోగలుగుతాడు.

ఆదర్శ పాత్రలు :

రామాయణ, మహాభారతాలలోని పాత్రలు రాముడు, కృష్ణుడు, సీత, ద్రౌపది, ధర్మరాజు, కర్ణుడు వంటి పాత్రలు ఆదర్శ ప్రాయమైన జీవన శైలిని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో తెలియజేస్తాయి.

ఇంద్రియ నిగ్రహం :

ధర్మం,నీతి,కర్తవ్యం,సత్యం ఇంద్రియ నిగ్రహం వంటివి మానవుడిని పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. రామాయణంలో రాముడు ఇంద్రియ నిగ్రహం కోల్పోయి బలవంతుడిననే అహంకారంతో

రావణుడు, మహర్షులను అవమానించటం, సాధువులని హింసించటం, ఇతరుల భార్యలను చేరపట్టడం వంటివి అతని మరణానికి కారణం అయ్యాయి.

స్వధర్మం పై దృష్టి :

"స్వదర్మే నిధనం శ్రేయ:" వ్యక్తి తన ధర్మాన్ని పాటించడమే శ్రేయస్సు, నిజమైన శ్రేయస్సు. ఒక వ్యక్తి యొక్క సహజ లక్షణాలను గుర్తించడం ద్వారా తన అభివృద్ధికి అవి సహకరిస్తాయి.రామాయణ,మహాభారతాలలో అడుగడుగున స్వదర్శ పాలినే కన్పిస్తుంది.భీష్ముడు తన తండ్రి కోసం అఖండ బ్రహ్మచర్యం పాటించి, హస్తినాపురం సింహసనానికి కట్టుబడి ఉండడం వంటి తాను చేసిన ప్రతిజ్ఞను తన చివరి శ్వాస వరకు పాటించడం,విధురుడు కౌరవసభలో ద్రౌపదికి అవమానం జరుగుతున్నప్పుడు నిర్భయంగా ధర్మబోధ చేయటం. రామయాణంలో భరతుడు అన్నపట్ల భక్తితో సింహసనాన్ని తిరస్కరించి, రామ పాదుకలను సింహాసనం పై ఉంచి రాజ్యాన్ని పాలించడం. ఇలా ఎన్నో పాత్రల కష్టమైన సరే తమ కర్తవ్యాన్ని నిర్వహించడం ద్వారా ధర్మాన్ని స్థాపించవచ్చని మన ఇతిహాసాలు నిరూపించాయి.

సామాజిక బాధ్యత:–

ప్రతి వ్యక్తి సమాజంపై మరియు పర్యావరణంపై నైతికంగా జవాబుదారీగా ఉండటం ద్వారా సమాజ సంక్షేమం.స్థిరమైనఅభివృద్ధికి తోడ్పడుతుంది. మన ఇతిహాసాలలో ఒక నాయపడికి ఉండవలసిన మంచి లక్షణాలు, ఉండకూడని చెడు లక్షణాలను చక్కగా వివరించాయి. వ్యక్తులు తమ సామాజిక బాధ్యతలను ఎలా నిర్వర్తించాలి.ధర్మం, నీతి మరియు సత్యం ఆధారంగా ఒక మంచి సమాజాన్ని ఎలా నిర్మించాలో తెలియజేస్తాయి.

రామాయణంలో రాముడు సీతమ్మ తల్లిని అయోధ్య ప్రజలు నింద వేశారని కాదు. అది రాజధర్మం మరియు లోక కళ్యాణం కోసం రాజుగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ, ప్రజలకు ఆదర్శంగా ఉండటానికి రాముడు బక రాజుగా తన

వ్యక్తిగత సంతోషం కంటే ప్రజల ధర్మాన్ని వారి నైతికతను కాపాడాలని భావించాడు. తద్వారా తన సామాజిక బాధ్యతను నిర్వర్తించాడు.

ఆచరణాత్మక జ్ఞానం :

ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో ఒక సమస్య నిరంతరం ఎదుర్కోవ డం జరుగుతుంది. ఏదైనా సమస్య ఎదురయ్యినప్పుడు ఆ సమస్య పరిష్కార మర్గాన్ని తెలుసుకునే క్రమంలో మనం మన జ్ఞానాన్ని మెరుగు పరుచుకోవల్సి ఉంటుంది. అలా మెరుగుపరిచుకోవటానికి మన ఇతిహాసాలు ఎంతగానో ఉపకరిస్తాయి. రామయణ,మహాభారతాలు ఆచరణీయాలు ఎందుకంటే మానవ జీవితంలోని వివిధ సంబంధాలను తల్లిదండ్రులు –పిల్లలు భార్య భర్తలు,సోదరులు ,స్నేహితులు,బంధువులు మరియు ధర్మాధర్మాలను గురించి వివరిస్తాయి. శ్రీరాముడు,సీత,లక్ష్మణుడు,హనుమంతుడు వంటి పాత్రలు ధర్మం,నిబద్ధత ,త్యాగం,భక్తి వంటి ఉన్నత విలువలను ఆచరించి చూపారు.

ఆత్మ పరిశీలన;

ఒక వ్యక్తి తన ఆలోచనలు,భావాలను తన మానసికస్థితిని పరిశీలన చేసుకోవటం వలన తన అనుభవాలను విశ్లేషించుకోవటం వలన ఒక సంతృప్తికరమైన జీవితానికి మార్గం సుగుమం చేసుకోవచ్చు. అలా పరిశీలిన చేసుకోవడానికి ఇతిహాసాలలోని అనేక సంఘటనలు మనకు ఉదాహరణలుగా నిలుస్తాయి.

రామాయణం,మహాభారతాలు సత్యంపలకడం,పెద్దలను గౌరవించడం,కుటుంబబాధ్యతలు,విధేయత వంటి జీవిత పోరాలను బోధిస్తుంది. దాంపత్యధర్మం,సోదరిబంధం,స్నేహధర్మం అద్భుతంగా వివరిస్తు ఆధర్శవంతమైన సమాజానికి పునాదిగా రామాయణం నిలిచింది. రావణుడి అహంకారం, కోపం, దురాశ వంటి చెడు బావోద్వేగాలను జయించడం ద్వారా మానసిక ప్రశాంతత ఎలా సాదించావచ్చో మానవడు కష్టాల్లో ఎలా జీవించాలి,కష్టాలు ఎలా

ఎదుర్కో వాలి వంటి వాటిని జయించడం ద్వారా మానసిక ప్రశాంతత సూచించే మార్గదర్శి, ధర్మాన్ని ఎలా పాటించాలో తెలిపే దివ్యదర్శి. మానవ జీవితానికి అవసరమైన నైతిక,ఆధ్యాత్మిక,సామాజిక,మార్గదర్శకాలను అందించే ఒక జీవన విధానం. రామాయణ,మహాభారతాలు నిస్సందేహంగా ఆచరణీయాలు.రాముడి ఆదర్శాలకు,ధర్మం కోసం పోరాటాలకు సంక్లిష్ట, నైతిక సందిగ్ధతలకు కర్తవ్య నిర్వాహణకు ఉదాహరణలుగా నిలుస్తాయి. మానవులకు సరైన మార్గాన్ని చూపుతాయి వాటికి తెలుసుకోవడం వల్ల మానవుడు సంపూర్ణ మూర్తిమత్వాన్ని,వ్యక్తిత్వ వికాసాన్ని సాధించచగలడు.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 181–188
https://doi.org/10.5281/zenodo.20187050

భర్తృహరి నీతి శతకం: వ్యక్తిత్వ వికాసం

గూడపాటి అనిల్

పరిశోధక విద్యార్థి,

తెలుగు శాఖ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,

ఫోన్: 8374183991.

వ్యాససంగ్రహం:

మన ప్రాచీన సంస్కృతాంధ్ర సాహిత్యాలలో మానవ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అనేక అంశాలు మిళితమై ఉన్నాయి. కావ్యాలు, ప్రబంధాలు, నాటకాలు, శతకాలు మొదలైన ప్రక్రియలన్నిటిలోనూ వ్యక్తిత్వ నిర్మాణానికి కావలసిన అనేక విషయాలు నిక్షిప్తమై ఉండడం వల్ల మన ప్రాచీన సాహిత్యం మనకు ఎనలేని వ్యక్తిత్వ సంపదను అందిస్తుంది. సంస్కృతాంధ్ర వాఙ్మయాల్లో శతక సాహిత్య ప్రక్రియకు పండితుల్లోనూ, పాఠకుల్లోనూ ఎనలేని గౌరవాభిమానాలు లభించాయి. అందులోనూ భర్తృహరి నీతి శతకం, శృంగార శతకం, వైరాగ్య శతకం అనే పేర్లతో రచించిన సుభాషిత త్రిశతి, దానికి తెలుగులో వచ్చిన అనువాదాలు సంస్కృతాంధ్ర శతకాల్లోనే ప్రథమశ్రేణిలో నిలువదగినవి. ప్రస్తుతం భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతిలోని నీతి శతకానికి ఏనుగు లక్ష్మణకవి చేసిన అనువాదాన్ని మాత్రమే తీసుకుని, ఆ నీతి శతకం మానవుని వ్యక్తిత్వ వికాసానికి ఎలా తోడ్పడుతుందో తెలియజేయడమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

కీలక పదాలు: భర్తృహరి, సుభాషిత త్రిశతి, ఏనుగు లక్ష్మణకవి, నీతి శతకం, వ్యక్తిత్వ వికాసం.

1. ఉపోద్ఘాతం:

తెలుగు సాహిత్యంలో నన్నయ కాలంనుండి నేటివరకు అనేక కావ్య ప్రక్రియలు పుట్టుకొచ్చాయి. వాటిలో కొన్ని సంస్కృత కావ్యప్రక్రియలను అనుసరించి వచ్చాయి. అటువంటి వాటిలో సంస్కృత సాహిత్య ప్రభావంతో వచ్చిన విలక్షణ ప్రక్రియ శతకం. శతక ప్రక్రియకు సంస్కృతాంధ్ర వాఙ్మయాల్లో విశిష్ట స్థానముంది. సంస్కృతంలో భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతి అత్యంత ప్రసిద్ధమైనది. దీనికి సంస్కృతంలోనే కాక ఆంధ్ర సారస్వతమున కూడా ఆదరణ లభించింది. భర్తృహరి సంస్కృతంలో నీతి, శృంగార, వైరాగ్య శతకములనే పేరుతో రచించిన సుభాషిత త్రిశతిని తెలుగులో పుష్పగిరి తిమ్మన, ఏనుగు లక్ష్మణకవి, ఎలకూచి బాలసరస్వతి అనే ముగ్గురు కవులు అనువదించారు. వాటిలో ఏనుగు లక్ష్మణకవి

బహుళ ప్రచారం పొందింది.

ఏనుగు లక్ష్మణకవి చేత అనువదించబడిన భర్తృహరి నీతి శతకానికి తెలుగునాట మంచి గుర్తింపు లభించింది. ఈ శతకంలో మొత్తం ఈ నీతి శతకంలోని పద్యాలు సామాన్య ప్రజానీకాన్ని సైతం ఆకర్షించాయి. ఈ పద్యాల్లో అనేక పంక్తులు సామెతల రూపంలో వాడుకలోకి వచ్చాయి అంటేనే నీతిశతకానికి సమాజంలో గల ప్రాధాన్యత తెలుస్తుంది.

2. భర్తృహరి నీతి శతకం – వ్యక్తిత్వ వికాసం:

నీతి శతకంలో మూర్ఖ, విద్వత్, మానశౌర్య, అర్థ, దుర్జన, సుజన, పరోపకార, ధైర్య, దైవ, కర్మ పద్ధతులు పేర్లతో మొత్తం పది పద్ధతులున్నాయి. ఎటువంటి లక్షణాలు అలవడితే సమాజం అన్ని విధాలా సౌఖ్యంగా ఉంటుందో అటువంటి మంచి లక్షణాలను, విద్యా ప్రాముఖ్యత, ఆత్మ గౌరవం, పట్టుదల, పరోపకారత్వం, ధైర్య–సాహసాలు వంటి సద్గుణాలను అలవరుచుకోవాలనే విషయాలను ఈ నీతి శతకం బోధిస్తుంది. దీనిలోని సూక్తులన్నీ సూటిగా, స్పష్టంగా, సంక్షిప్తంగా ఉండటం పల్ల ఈ శతకం పాఠకులను బాగా ఆకట్టుకుంది.

2.1. నీతిశతకము – మూర్ఖపద్ధతి:

భర్తృహరి నీతి శతకాన్ని ప్రారంభిస్తూ 'మంచి మాటలు చెబితే వినేవారు అరుదు' అంటూనే శతకం మొత్తంలో అనేక మంచి మాటలు చెప్పాడు. మూర్ఖపద్ధతిలో మూర్ఖుని మనస్తత్వాన్ని సరిచేయడం అసాధ్యం అంటూ...

"తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ

దవిలి మృగతృష్ణలో మీరు ద్రావవచ్చుఁ

దిరిగి కుందేటికొమ్ము సాధించవచ్చుఁ

జేరి మూర్ఖులమనసు రంజింపరాదు." (నీతిశతకం: 4)

మనందరం చిన్ననాటినుండి నేర్చుకున్న పద్యమే ఇది. ఈ సృష్టిలో ఇసుకనుండి తైలాన్ని తీయడం, ఎండమావులలో నీటిని సంపాదించడం, కుందేలు కొమ్ముని సాధించడం అనేవి మానవుడు సాధించలేని కృత్యాలు. ఇటువంటి అసాధ్యాలైనా పనులను సైతం ప్రయత్నంచేసి సాధించవచ్చేమో కానీ మూర్ఖుల మనసును సమాధాన పరచడం అనేది అసాధ్యమని మూర్ఖుల ప్రవర్తనను గురించి తెలియజేస్తూ, అటువంటి వారిని మార్చాలనుకోవడం అవివేకమవుతుందని పేర్కొన్నాడు. అంతేకాక మూర్ఖుని మూర్ఖత్వాన్ని పోగొట్టే ఔషధం ఏ శాస్త్రంలోనూ చెప్పబడలేదు అంటూ మూర్ఖులతో ఎలా ప్రవర్తించాలనే విషయాలను ఈ పద్ధతిలో శతకకర్త స్పష్టంగా తెలియజేశారు.

తెలివి లేనప్పుడు మాత్రమే గర్వం కలుగుతుందని, తెలివి వచ్చిన తర్వాత గర్వంపోయి వినయం కలుగుతుందని తనకు కలిగిన స్వానుభవాన్ని ప్రకటిస్తూ శతకకర్త ఇలా పేర్కొన్నాడు...

"తెలివి యొకింత లేనియెడ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్

దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లి యిపుడు

జ్వరమతులైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై

తెలియనివాఁడనై మెలఁగితిం గతమయ్యెనితాంత గర్వమున్." (నీతిశతకం: 7)

నేను తెలుసుకున్న అల్పమాత్రానికే మదించిన ఏనుగు వలె నేనే సర్వజ్ఞుణ్ణి అనుకున్నాను. ఎప్పుడైతే పెద్దల వలన కొంచెం కొంచెం తెలుసుకున్నానో, అప్పుడు నాకేమీ తెలియదని, నేను మూర్ఖుడనని గ్రహించి జ్వరాన్ని వదిలి సుఖపడినట్లుగా నన్ను అంటిపెట్టుకొని ఉన్న గర్వాన్ని వదిలి సుఖపడ్డాను అంటూ గర్వం మనిషి అజ్ఞానానికి కారకమవుతుందని, గర్వాన్ని వీడనాడితేనే ఉన్నత వ్యక్తిత్వం అలవడుతుందనే విషయాన్ని ప్రకటించాడు. ఇలా మూర్ఖపద్ధతిలో మూర్ఖత్వం వ్యక్తిత్వ పతనానికి ఎలా కారకమవుతుందో తెలియజేస్తూ, వ్యక్తిత్వ వికాసానికి ఉపకరించే అనేక సూక్తులను శతకకర్త తెలియజేశారు.

2.2. నీతిశతకము – విద్వత్పద్ధతి:

నీతిశతకంలో విద్యాప్రాముఖ్యతను వివరిస్తూ రాసిన రెండవ పద్ధతి విద్వత్పద్ధతి. దీనిలోని పద్యాలన్నీ చదువు గొప్పతనాన్ని తెలుపుతూ, విద్యాజ్ఞానం అనేది ఎల్లప్పుడూ ఉపయోగపడుతూ వ్యక్తిత్వ వికాసానికి ఎలా సహకరిస్తుందో తెలిపేవిగా ఉంటాయి.

విద్వత్పద్ధతిలో విద్యను ఒకరి దగ్గర నుండి మరొకరు ఎట్టి పరిస్థితుల్లోనూ దూరం చేయలేరని, చదువు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాడు. విద్యాధనాన్ని దొంగలు కూడా దొంగిలించలేరని, అది పంచే కొద్దీ పేరుగుతుందే కానీ తరగదని తెలియజేశాడు. ఇంకా విద్యాప్రాముఖ్యాన్ని గురించి చెప్తూ "విద్య నెరుంగనివాఁడు మర్త్యుఁడే" (విద్యలేని వాడు పశుసమానుడు) అని పేర్కొన్నాడు. (సంస్కృతంలోని నీతిశతకంలోని "విద్యావిహీనః పశుః" అనేమాట తెలుగులో 'విద్యాలేనివాడు వింత పశువు' అనే పేరుతో లోకోక్తిగా ప్రచారం పొందింది.) అంతేకాక మనిషికి విద్యయే అసలైన అభరణమని అంటూ...

"భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్

భూషితకేశపాశమృదు పుష్పసుగంధ జలాభిషేకముల్

భూషలు గావు పూరుషుని భూషితఁజేయుఁ బవిత్రవాణి వా

గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్." (నీతిశతకం: 15)

మనిషికి నానావిధాలైన అలంకరణలు, నగలు, మంచి కురులు, సుగంధద్రవ్యాలు ఇవేమీ అసలైన అలంకారాన్ని ఇవ్వవు. సంస్కారవంతమైన మంచి మాట ఒక్కటే నిజమైన అలంకారం. మిగిలిన అలంకారాలన్నీ

నశిస్తాయేమో కానీ వాక్కు అనే అలంకారానికి మాత్రం నాశనం ఉండదని తెలుపుతూ, మనం మాట్లాడే మాటే మన వ్యక్తిత్వానికి వన్నె తెస్తుందని స్పష్టపరిచాడు. వ్యక్తిత్వ వికాసంలో వాక్కు యొక్క ప్రాధాన్యతను తెలిపే పద్యం ఇది.

ఇదే విద్వత్ప్రదతిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే మరొక పద్యాన్ని చెప్తూ...

"క్షమ కవచంబు క్రోధ మది శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి

త్రము దగుమందు దుర్జనులు దారుణపన్నగముల్ సువిద్య వి

త్తముచితలజ్జ భూషణ ము దాత్తకవిత్వము రాజ్య మీక్షమా

ప్రముఖపదార్థముల్ గలుగు పట్టునఁ దక్క వచాదు లేటికిన్." (నీతిశతకం: 17)

మనిషికి ఓర్పు ఉంటే అతనికి వేరే కవచముతోనూ, కోపం ఉంటే వేరే శత్రువుతోనూ, జ్ఞాతులు (దాయాదులు) ఉంటే నిప్పుతోనూ, మిత్రుడు ఉంటే ఔషధముతోనూ, దుర్మార్గులు ఉంటే పాములతోనూ, మంచి విద్యాధనము ఉంటే సిగ్గుతోనూ పని ఉండదు అంటూ ఒకే పద్యంలో ఓర్పు, స్నేహితుడు, విద్య అనేవి ఉంటే కలిగే లాభాలను, కోపం, దాయాదులు వలన కలిగే నష్టాలను తెలియజేశాడు. ఈ పద్యం ముఖ్యంగా ఓర్పు అవసరాన్ని చెప్తూనే, ఏ అలవాటు మంచిది, ఏది చెడ్డది అనేది వివరిస్తూ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుంది. మన ప్రాచీన తెలుగు పద్యసాహిత్యంలోని వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే ఉత్తమమైన పద్యాలలో ఈ పద్యం ప్రథమ శ్రేణిలో ఉండదగినది.

సజ్జనసాంగత్యం గొప్పదనాన్ని తెలియజేస్తూ...

"సత్యసూక్తి ఘటించు ధీ జడిమ మాన్చు

గౌరవ మొసంగు జనులకుఁ గలుష మడఁచుఁ

గీర్తిఁ బ్రకటించు చిత్తవి స్ఫూర్తిఁజేయు

సాధుసంగంబు సకలార్థ సాధనంబు." (నీతిశతకం: 19)

సజ్జనుల తోటి సాంగత్యం సత్యవాక్యాలనే పలికేలా చేస్తుంది. మందబుద్ధిని పోగొడుతుంది. గౌరవాన్నిస్తూ, పాపాలను పోగొడుతుంది. కీర్తిని తెచ్చిపెడుతూ మనస్సును బాగుచేస్తుంది. మంచి సహవాసం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. ఈ పద్యం మనం పాఠశాల దశ నుండి వింటూ ఉన్నాం. నేర్చుకున్నాం కూడా. ఇటువంటి పద్యాలు ప్రాథమిక విద్యార్థి దశ నుండి నేర్చుకోవడం వల్ల ఇవి మన వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి.

2.3. నీతిశతకము – మానసౌర్యపద్ధతి:

నీతిశతకంలోని మానసౌర్యపద్ధతిలో వ్యక్తిత్వ వికాసానికి కావలసిన అనేక అంశాలు తెలుపబడ్డాయి. ఎలాంటి వారికైనా మానసౌర్యాలనేవి అత్యంత అవసరం. మనిషి ఎటువంటి సందర్భంలో ఎలా ప్రవర్తించాలో ఈ పద్ధతిలో శతకకర్త పది పద్యాల్లో తెలియజేశాడు. వాటిలో మచ్చుకు ఒకదాన్ని కింద ఉదాహరిస్తున్నాను.

"గ్రాసము లేక స్రుక్కిల జరాకృశమైన విశర్ణ మైన సా

యాసము నైన నష్టరుచి యైనను బ్రాణభయార్తమైన ని

స్తాసమదేభకుంభపిశి తగ్రహలాలసశీలసాగ్రహా

గ్రేసరభాసమాన మగు కేసరి జీర్ణతృణంబు మేయునే?" (నీతిశతకం: 21)

సింహం ఆకలితో అలసిపోయినాగాని, ముసలితనం చేత చిక్కిపోయిన కానీ, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాగాని, ఆఖరికి ప్రాణాలు పోతున్న మదించిన మదపుటేనుగు కుంభస్థలాన్ని పగులగొట్టి ఆహారంగా తినాలనుకుంటుందే కానీ ఎండుగడ్డిని మాత్రం తినదు. అలాగే ఆత్మాభిమానం కలిగిన ఏ ఒక్కరూ కూడా చిన్నచిన్న ఆనందాల కోసం తమ వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోకుండా సింహంలా ఉన్నత వ్యక్తిత్వంతో జీవించాలనే విషయాన్ని ఈ పద్యం తెలియజేస్తుంది. భూమిమీద చావుపుట్టుకలు అందరికీ సహజం. కానీ ఎవరి పుట్టుకవల్ల వంశం పేరుపొందుతుందో వారి జన్మ గొప్పది అంటూ శతకకర్త వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అనేక విషయాలను ఈ పద్ధతిలో బోధించాడు.

2.4. నీతిశతకము – అర్థపద్ధతి:

'ధనం మూలం ఇదం జగత్' అన్నట్టుగా మనిషికి ఎన్ని ఉన్నా ధనం అనేది జీవితంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. నీతిశతకంలో వేటిచేత ఏవి నశిస్తాయో తెలియజేస్తూ...

"యతి సంగంబున, బాలుఁడాదరముచే, జ్యాభర్త దుర్మంత్రిచే,

శ్రుతిహానిన్ ద్విజుఁ, డన్వయంబు ఖలుచేఁ, గ్రూరాప్తిచే శీల, ము

ద్ధతిచే మిత్రత, చూపులేమిఁగృషి, మద్యప్రాప్తిచే సిగ్గు, దు

ర్మతిచే సంపదలున్ నశించుఁ, జెడు నర్థంబుల్ ప్రమాదంబునన్." (నీతిశతకం: 33)

సంగం వల్ల యతి, అతిగారాబం చేత పుత్రుడు, దుష్టమంత్రి వల్ల రాజు, వేదాధ్యయనం చేయకపోవుటచేత బ్రాహ్మణుడు, కుపుత్రుని వల్ల వంశము, దుర్మార్గుల సేవచేత సదాచారము, మద్యపానం వల్ల సిగ్గు, తరచుగా చూడకపోవడం చేత వ్యవసాయము, దేశసంచారంచేత స్నేహము, అనురాగం లేకపోవటం వలన మైత్రి, నీతి లేకపోవుట చేత సంపదలు, అపాత్రదానము చేత ధనము నశిస్తాయని తెలియజేశాడు. మనిషి వ్యక్తిత్వ నాశానికి కారణమైన విషయాలను చెప్తూ, వాటిని వీడనాడాలని తెలుపుతూ, వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దే అనేక అంశాలను ఈ పద్యంలో వివరించాడు.

2.5. నీతిశతకము – దుర్జన పద్ధతి:

నీతిశతకంలో దుర్జనుడి లక్షణాలను తెలియజేస్తూ...

"కారణము లేని కలహంబు గరుణలేమి

పరవధూపరధనవాంఛ బంధుసాధు

జనములం దసహిష్ణుత్వ మనఁగ జగతిఁ

బ్రకృతిసిద్ధంబు లివి దుష్ట నికరమునకు." (నీతిశతకం: 41)

కారణం లేకుండా కలహము, కరుణ లేకపోవడం, పరస్త్రీల పట్ల, ఇతరుల ధనం పట్ల కోరిక, బంధువుల పట్ల, సజ్జనుల పట్ల ఓర్పులేకపోవడం ఇవన్నీ కూడా దుష్టుల గుణాలు. వీటిని అలవరచుకోవడం వల్ల మనిషి వ్యక్తిత్వం దెబ్బతింటుంది. ఈ లక్షణాలకు దూరంగా ఉంటూ వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలనే విషయాన్ని ఈ నీతిశతకం ద్వారా మనం గ్రహించవచ్చు.

2.6. నీతిశతకము – సుజన పద్ధతి:

మనిషి సజ్జనుడిగా సదాచారాలతో నడుచుకుంటేనే అతని వ్యక్తిత్వ వికసిస్తుంది. ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వారు దేనినైనా ఎదుర్కునే లక్షణాన్ని కలిగివుంటారు. కొంతమంది చిన్న కష్టానికి సైతం భయపడి చావు వరకు వెళ్తుంటారు. కొందరైతే కొంచం సంపద లభించేసరికి తమ అంతటివారు లేరని గర్వపడుతుంటారు. కానీ ఉత్తములైన వారెవ్వరూ ఇలాంటివి చేయరు. నీతిశతకంలో సదాచారయుక్తుడైన పురుషుడు ఎలా ఉంటాడనేది చెబుతూ...

"ఆపదలందు ధైర్యగుణ, మంచి సంపదలందుఁ దాల్మియున్

భూపసభాంతరాళమునఁ, బష్క అవాక్చతురత్వ, మాజి బా

హాపటుశక్తియున్, యశము నం దనురక్తియు, విద్యయందు వాం

ఛాపరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్." (నీతిశతకం: 52)

ఆపదలు వచ్చినప్పుడు ధైర్యము, మంచి సంపద కలిగినప్పుడు ఓర్పు, సభలో మంచి వాక్చాతుర్యము, యుద్ధంలో శౌర్యప్రతాపాలు, కీర్తి పొందాలనే కోరిక, విద్యాభ్యాసం పట్ల ఆసక్తి అనేవి సజ్జనుడికి ఉండే ఉత్తమ గుణాలు. ఇటువంటి గుణాలున్న పురుషుడే పూరుషుడిగా ఖ్యాతి గడిస్తాడు. వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడే ఉత్తమ పద్యం ఇది. కలిమి–లేములు రెండిటిలోనూ మనిషి స్థిరత్వం కోల్పోకూడదు అనే విషయం మనకు ఈ పద్యం ద్వారా బోధపడుతుంది. ఇంకా ఈ పద్ధతిలో సుజనులకు ఉండే అనేక లక్షణాలను తెలియజేశాడు. వాటిని ప్రతి ఒక్కరూ అలవరచుకుంటే ఉత్తమ జీవితాన్ని గడపవచ్చు.

2.7. నీతిశతకము – పరోపకార పద్ధతి:

ఇతరులకు తనకు చేతనైన ఉపకారం చేసే గుణం అనేది మనిషి వ్యక్తిత్వానికి వన్నెతెచ్చిపెడుతుంది. 'పరోపకారాయ ఫలన్తి వృక్షాः' , 'పరోపకారార్థం ఇదం శరీరం' అనే సూక్తులు మనం వింటూ ఉంటాం. వేమన శతకాదులు కూడా ఇదే విషయాన్ని బోధిస్తాయి. నీతిశతకంలో కూడా పరోపకారం గురించి చెప్పబడింది.

"అఘమువలన మరల్చు, హితార్థకలితుఁ

జేయు, గోప్యంబు దాఁచుఁ బోషించు గుణము,

విడువఁ డాపన్ను, లేపడి వేళ నిచ్చు;

మిత్రుఁ డీలక్షణంబులు మెలంగుచుండు." (నీతిశతకం: 65)

చెడ్డపనులనుండి మరల్చడం, మంచిపనులు చేయడానికి ప్రోత్సహించడం, ఇతరులు చెప్పిన రహస్యాన్ని గోప్యంగా దాచుటం, సద్గుణాలను ప్రకటించడం, ఆపద సమయంలో విడిచిపెట్టకుండా ఉండడం, అవసరానికి

ఆదుకోవడం ఇవన్నీ మిత్రుడికి ఉండవలసిన లక్షణాలు. మనం చేసే మంచిని ప్రోత్సహించి, చెడుని అడ్డుకునేవాడే నిజమైన స్నేహితుడు.

కొంతమంది నిత్యం మనతోనే ఉంటారు కానీ ఏదైనా ఆపదగానీ, అవసరంగానీ వచ్చేసరికి ఆచూకీ లేకుండా తప్పించుకుంటారు. పసం ఎంతో సమ్మకంతో చెప్పిన రహస్యాలను బట్టబయలు చేస్తారు. ఈ లక్షణాలు పదిలిసప్పుడే మన వ్యక్తిత్వం వృద్ధిచెందుతుంది అనే విషయాన్ని ఈ నీతిశతకం ద్వారా తెలుసుకోవచ్చు.

2.8. నీతిశతకము – ధైర్యపద్ధతి:

'ధైర్యే సాహసే లక్ష్మీ' అని ఆర్యోక్తి. మనిషికి ధైర్యం అనేది ఒక కవచం పంటిది. ఎటుపంటి సందర్భంలోనూ ఉత్తములైన వారు తమ ధైర్యాన్ని కోల్పోరు. ఎప్పుడూ న్యాయమార్గంలోనే నడుచుకుంటారు. నీతిశతకంలో కార్యసాధనలో మానవులు మూడు విధాలుగా ఉంటారని, ఉత్తమ, మధ్యమ, అధముల ధైర్యతారతమ్యాలను తెలియజేస్తూ...

"ఆరంభింపరు నీచమానవులు వి ఘ్నాయాససంత్రస్తులై,

యారంభించి పరిత్యజింతురు వి ఘ్నాయత్తు లై మధ్యముల్,

ధీరుల్ విఘ్ననిహన్యమాను లగుచున్ ధృత్యున్నతోత్సాహులై

ప్రారబ్ధార్థము లుజ్ఝగింపరు సుమి ప్రజ్ఞానిధుల్ గావునన్." (నీతిశతకం: 72)

ఏదైనా పనిని ప్రారంభించడానికి కొందరు ధైర్యంగా ముందుకు సాగుతారు. అనుకున్న పని పూర్తయ్యేవరకు అకుంఠిత దీక్షతో నిరంతరం దానికోసం అడ్డంకులన్నిటిని దాటి చివరకు కృత్యకృత్యులవుతారు. ఇటువంటి వారిని ఉత్తములని చెప్పవచ్చు. ఇంకొందరు పనిని మొదలుపెట్టిన తర్వాత మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు ఆ కార్యాన్ని విడిచిపెడతారు. వీరిని మధ్యములు అనవచ్చు. మరికొందరు అయితే విఘ్నాలు ఎదురవుతాయేమో అనే భావనతో అసలు పనినే మొదలుపెట్టరు. అటువంటివారిని అధములు అని పిలువవచ్చు. ఈ పద్యంలో శతకకర్త బోధించిన నీతిని ముఖ్యంగా నేటి యువత గ్రహించాలి. ఏదైనా కార్యాన్ని తలపెట్టినపుడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే ధైర్యంగా వాటిని ఎదుర్కుని లక్ష్యాన్ని చేరుకోవాలి. ధైర్యం అనేది వ్యక్తిత్వ వికాసానికి పదునుపెడుతుంది. ఈ పద్యంలో చెప్పిన ఉత్తముడి లక్షణాన్ని అందరూ అలవాటు చేసుకోవడం వల్ల కార్యసాధనలో లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.

2.9. నీతిశతకము – కర్మ పద్ధతి:

ఏ పని చేసినా ముందే దాని పర్యవసానాన్ని గ్రహించి చేయాలిగాని తొందరపడి ముందుకు వెళ్ళకూడదు అనే విషయాన్ని తెలుపుతూ...

"సగుణనిర్గుణ కార్యముల్ సలుపు సుమతి

సేఁతపరిణతిఁ గడుఁ బ్రతీ క్షింపఁ దగును,

బరుషకర్మవిపాకంబు ఫలముదనుక

హృదయము దహించు శల్యంబు రీతి జగతి." (నీతిశతకం: 95)

ఒక కార్యాన్ని చేయడానికి తలపెట్టిన ఉత్తముడు ఎవరైనా సరే అది మంచిదో చెడ్డదో ముందుగా ఆలోచించిన తర్వాతే ఆ పనిని మొదలుపెట్టాలి. అంతేకాని ఆలోచనా రహితంగా తొందరపాటులో చేసిన పని ఇచ్చే ఫలితము మన హృదయాన్ని ప్రాణంపోయే వరకూ దహిస్తూనే ఉంటుంది. కాబట్టి ఒకటికి రెండుసార్లు ఆలోచించిన తర్వాతనే ఏ పనినైనా ప్రారంభించాలి అనే నైతిక సూత్రాన్ని ఈ శతకం ద్వారా మనం గ్రహించాలి.

3. ముగింపు:

భర్తృహరి సంస్కృతంలో రాసిన సుభాషిత త్రిశతిలోని నీతిశతకానికి ఏనుగు లక్ష్మణకవి చేసిన అనువాదంలోని ప్రతి పద్యమూ మానవుని వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా విద్యార్థులు, యువతరం అలవరచుకోవలసిన అనేక మంచి అలవాట్లు ఈ శతకంలో ఉన్నాయి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలోనే ఈ శతకంలోని పద్యాలు పాఠ్యాంశాలుగా ఉన్నాయంటేనే ఈ పద్యాల ప్రాధాన్యత అర్థమవుతుంది. నీతిశతకంలోని అనేక సూక్తులు సామాన్య ప్రజానీకానికి సైతం దగ్గరై ఆచరణయోగ్యంగా ఉన్నాయి. వ్యాస నిడివిని దృష్టిలో పెట్టుకుని కొన్ని పద్యాలను మాత్రమే ఉదాహరించగలిగాను కానీ నీతిశతకంలోని ప్రతి పద్యమూ, ప్రతి వాక్యము కూడా వ్యక్తిత్వ వికాసానికి ఉపకరిస్తాయి అని చెప్పవచ్చు. విద్యార్థులకు ఇటువంటి శతకాలు ఇచ్చినంత ఉన్నత వ్యక్తిత్వాన్ని మరేవి ఇవ్వజాలవు. ఆంగ్ల విద్యాప్రభావం వల్ల తెలుగుభాష తన అస్థిత్వాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉన్న నేటి తరుణంలో ఇటువంటి శతక సాహిత్యాన్ని కాపాడుకోవలసిన అవసరం, బాధ్యత మనందరిపైనా ఉంది.

4. సంప్రదింపు గ్రంథాలు:

1. గోపాలకృష్ణారావు, కే. 1976. ***ఆంధ్ర శతక సాహిత్య వికాసము***. ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్.

2. ద్వా.నా. శాస్త్రి. 2010. ***ప్రాచీన కవిత్వంలో వ్యక్తిత్వ వికాసం***. సూర్య ప్రచురణలు, హైదరాబాద్.

3. లక్ష్మణకవి, ఏనుగు. 2013. ***భర్తృహరి సుభాషిత రత్నావళి***. జె.పి.పబ్లికేషన్స్, విజయవాడ.

4. లక్ష్మణయ్య, సముద్రాల. 1999. ***భర్తృహరి సుభాషితం నీతిశతకం***. తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 189–192
https://doi.org/10.5281/zenodo.20187050

భగవద్గీత - వ్యక్తిత్వవికాశం

- జి.విజయ భాస్కరరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు
మహారాజా కళాశాల స్వయం ప్రతిపత్తి.
విజయనగరం.
సెల్ నెం.7893791961

భారతదేశం మొదటగా సింధునది ఒడ్డున నాగరికతగా ఆవిర్భవించినందున సింధు నాగరికత అంటారు. సింధు దేశమును పర్షియన్లు మాటల్లో "హిందు" గను కాలక్రమంగా హిందుస్తాన్ గను, యూరోపియన్ను మాటల్లో "ఇండ్ "గను కాలక్రమంగా " ఇండియా" గా మారింది. గతంలో భారతదేశంను "భరతవర్షం" అనియు, పురాణాలల్లో జంబూద్వీపం అనియు, కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం ' బట్టి దుష్యంతుడు శకుంతల కుమారుడైన భరతుడు ఈ దేశంను పాలించాడు కాబట్టి భారతదేశం అనియు , కురు పురు తెగల మధ్య వివాహసంబంధాలు ద్వారా భరత తెగ ఏర్పడి పరిపాలించనది కాబట్టి మనదేశంనకు భారతదేశం అంటారు అని ప్రాచీన భారతీయ సాహిత్య గ్రంధాలు ద్వారా తెలుస్తుంది.

ప్రాచీన భారతీయ చరిత్ర కాలం నాటి సాహిత్యం వలన మన సంస్కృతి , విలువలు, జీవన దృష్టిని ప్రతిబింబిస్తుంది.

వేదాలు (ఋగ్వేదం , యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదము), ఉపనిషత్తులు, ఇతిహాసాలు (రామాయణం , మహాభారతం, భగవద్గీత), పురాణాలు (18) ఉపపురాణాలు (18), ఉపవేదాలు (4) వేదాంగాలు (6) వంటి ప్రాచీన భారత సాహిత్యం లు , మన ఆలోచన విధానం - ప్రవర్తన - నైతికతను పెంపొందించి. వ్యక్తిత్వవికాసంనకు మార్గం చూపుతాయి.

భగవద్గీత - వ్యక్తిత్వవికాసం :-

ఈ క్రమంలో ప్రధానమైనది భగవద్గీత ద్వారా వ్యక్తిత్వ వికాసం. ప్రతివ్యక్తిలో కర్తవ్యబోధన. ఆత్మవిశ్వాసం , మానసిక నియంత్రణ. సమ త్వభావన, నైతిక విలువలు , నాయకత్వ గుణాలు మరియు ఆత్మజ్ఞానం భగవద్గీత ద్వారా పెంపొందించినట్లయితే వ్యక్తిలో మంచి వ్యక్తిత్వ వికాసం ఏర్పడును. అందరిలో ఈ వికాసం కలిగినట్లయితే భారతదేశ ఐక్యతను, అంతర్జాతీయ అవగాహనకు దారి తీయును.

భగవద్గీత ద్వారా వ్యక్తిత్వవికాసం

భగవద్గీత అనేది భారతీయుల ఆధ్యాత్మిక గ్రంథం. ఇది జీవితాన్ని సరియైన దారిలో నడిపించే మార్గదర్శిని కూడ. ఇది మన ఆలోచనలును ప్రవర్తన నిర్ణయాలను మెరుగు పరిచి , మన వ్యక్తిత్వ వికాసంనకు దోహద పడుతుంది.

1 కర్తవ్య భావన (కర్మయోగం) :-

" కర్మణ్యేవాధి కారస్తే మాఫలేషు కథాచన".ఈ శ్లోకం బట్టి మన కర్తవ్యాన్ని నిజాయితీగా చేయాలి. దాని యొక్క ఫలితాలపై అతిగా ఆశపడ కూడదు.

ఉదాహరణ :- తల్లిదండ్రులు తమ పిల్లలను సంరక్షించుట.

2.ఆత్మవిశ్వాసం,ధైర్యం :-

వ్యక్తిలో అపారమైన శక్తి ఉంది. గీత మనకు " నీవు బలహీనుడవు కాదు"అని బోధిస్తుంది.

వ్యక్తి భయాన్ని జయించడం ద్వారా ధైర్యం పెరిగి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మన జీవితంలో కష్టాలు వచ్చినపుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.

ఉదాహరణ: అర్జునుడు కురుక్షేత్ర యుద్ధంలో , యుద్ధం చేయక , భయపడగ, శ్రీకృష్ణుడు ఉపదేశంతో కౌరవులపై ధైర్యంగా యుద్ధం చేసి, విజయానికి తోడ్పడెను.

3.మనస్సు నియంత్రణ :-

వ్యక్తికి " మనసే మిత్రుడు - మనస్సే శత్రువు ' అని భగవద్గీత చెపుతుంది. ప్రతీవ్యక్తికి మనశ్శాంతి, ప్రశాంతత, సంతోషం, అనుకున్నవి జరిగినప్పుడు అనుకూల భావాలు కల్గిన మనస్సు మిత్రుడు అయితే, కోపం - ఆందోళన, అసూయ, ప్రతికూల భావాలు కల్గిన మనస్సు శత్రువుగా మారుతుంది.

ఈ రెండు భావాలను నియంత్రించకోగల్గిన సామర్థ్యం వ్యక్తి పొందినట్లయితే , ఇది సహనం, మానసిక స్థిరత్వంను పెంచుతుంది.

ఉదాహరణ:ఎవరైన మనల్ని దూషించనపుడు కోపంతో స్పందించకుండ శాంతంగా ఉండటం.

4.సమత్వ భావన :-

వ్యక్తి సుఖ దుఃఖములను, లాభనష్టాలను సమానంగా స్వీకరించడమనే సమత్వ ం అలవర్చుకున్నట్లయితే, అతనిలో మానసిక స్థైర్యం పెంపొందుతుంది.

ఉదాహరణ:పోటీలో గెలిస్తే గర్వపడకూడదు. ఓడితే నిరాశపడకూడదు. సమత్వభావన అలవర్చుకోవాలి.

5.నైతిక విలువలు :-

వ్యక్తిలో సత్యం , ధర్మం, అహింస, కరుణ వంటి నైతిక విలువలను భగవద్గీత ప్రోత్సహించడం వలన మంచి వ్యక్తిత్వం ఏర్పడుతుంది. ధర్మం ఎల్లప్పుడు పాటించాలి.

ఉదాహరణ :- విద్యార్థిని, విద్యార్థి దశనుండే క్రమశిక్షణ, నీతి, న్యాయం, ధర్మం అలవర్చినట్లయితే, ఆ విద్యార్థి నైతిక విలువలు గల సంపూర్ణ వ్యక్తిగా మారతాడు. ఇది మంచి వ్యక్తిత్వానికి పునాది.

6.నాయకత్వ గుణాలు :-

తన సేనను సరైన మార్గంలో నడిపించడమే నాయకత్యం. వ్యక్తిలో ఈ నాయకత్వ

లక్షణాలు అలవర్చుకుంటే సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంను పెంచుతుంది. మంచి నాయకుడు ఇతరులను ప్రేరేపిస్తాడు.

ఉదాహరణ:- శ్రీకృష్ణుడు అర్జునుడుని అజ్ఞాపించలేదు. మార్గదర్శనం చేసాడు.

7.ఆత్మ జ్ఞానం :-

మనం శరీరం కాదు. ఆత్మయే నిజమైన స్వరూపమని బోధిస్తుంది. ఆత్మజ్ఞానం వలన జీవితంపై స్పష్టత, శాంతి కల్గుతుంది.

ఉదాహరణ:-జీవితంలో నష్టాలు, కష్టాలు వచ్చినపుడు పూర్తిగా కృంగి పోకుండా ఆత్మజ్ఞానంతో స్థిరత్వంను ఏర్పరచుకొని నిలబడటం.

భగవద్గీత వలన మనకు మంచి ఆలోచనలు, బలమైన వ్యక్తిత్వం, విజయవంతమైన జీవితం సాధ్యపడును.

వ్యక్తిలో కర్తవ్య నిబద్ధత, ఆత్మవిశ్వాసం, మనస్సు నియంత్రణ,నైతిక విలువలు అందించి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంనకు మార్గం చూపును.

- మన భగవద్గీత.

ఆధార గ్రంధాలు:

1. భగవద్గీత-ఏ.సి.భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల.

2.వచన మహాభారతం- ఉషశ్రీ.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 193–195
https://doi.org/10.5281/zenodo.20187050

ప్రాచీన భారతీయ సాహిత్యం: వ్యక్తిత్వ వికాసం

Mrs. K. Kusuma Kumari
Librarian, Ch. S. D. St. Theresa's College for Women (A), Eluru, West Godavari District

సారాంశం

ప్రాచీన భారతీయ సాహిత్యం భారతీయ సంస్కృతి, తత్వశాస్త్రం, నైతిక విలువలకు పునాది. మహాభారతం మరియు ఉపనిషత్తులలో మనిషి జీవన విధానం, ధర్మం, నైతికత, ఆత్మజ్ఞానం వంటి వ్యక్తిత్వ వికాసానికి అవసర అంశాలు విస్తారంగా ఉన్నాయి. ఈ పత్రం వాటిలో ఉన్న విలువలను పరిశీలించి, ఆధునిక జీవితంలో వాటి ఉపయోగాన్ని చూపిస్తుంది.

కీలక పదాలు

ప్రాచీన సాహిత్యం ,ధర్మం ,కర్మ,ఆత్మజ్ఞానం , నైతికత , నాయకత్వం ,వ్యక్తిత్వ వికాసం , మహాభారతం ,ఉపనిషత్తులు.

ప్రారంభిక

భారతీయ సాహిత్యం లక్షల సంవత్సరాల చరిత్ర కలిగినది. రామాయణం, మహాభారతం, వేదాలు, ఉపనిషత్తులు వంటి గ్రంథాలు కేవలం కథలు కాదు; జీవనపథం చూపే జ్ఞానభాండాగారాలు. అందులో మహాభారతం మానవ మనస్తత్వాన్ని వివరిస్తే, ఉపనిషత్తులు ఆత్మసత్యాన్వేషణను బోధిస్తాయి.

మూల విషయం

భగవద్గీత

భారతీయ సాహిత్యం మనకి అనేక విషయాలను తెలియజేస్తుంది.వాటిలో రామాయణం మహాభారతం భగవద్గీత ఇంకా ఉపనిషత్తులు మనకు ధర్మాన్ని న్యాయాన్ని సహనాన్ని ఓర్పుని మంచి మార్గం చూపడానికి ధోహదపడతాయి.

భగవద్గీత మనకు కష్టాల్లో కూడా స్థిరంగా ఉండాలి మరియు విజయంతో గర్వపడకూడదు, అపజయంతో దిగులుపడకూడదు అనే విషయాలను తెలియజేస్తుంది .

మన కర్తవ్యాన్ని నిజాయతీగా చేయాలి ఫలితాన్ని ఆశించి కాదు అని తెలుస్తుంది.ఏ పని చేసినా శ్రద్ధ & కృతజ్ఞతతో చేయాలి.

భగవద్గీత మనకు శ్రద్ధ మరియు నిరంతర సాధన వల్ల కలిగే ప్రయోజనాలను గురించి చెబుతుంది.

కృష్ణుడు మనిషి గుణాలను రెండు రకాలుగా చెబుతాడు దైవ గుణాలు మరియు అసుర గుణాలు.

భగవద్గీత ద్వార మానవుడు కర్మ యోగం , జ్ఞాన యోగం , భక్తి యోగం , మనస్సు నియంత్రణ, ధర్మం, సమత్వం , నిర్భయత్వం, స్వయం-అభివృద్ధినీ నేర్చుకోవచు

తెలుసుకోవచ్చు .

ఆత్మబోధ ఉపనిషత్తు అనేది అథర్వవేదానికి అనుబంధంగా ఉన్న ఒక ముఖ్యమైన వేదాంత గ్రంథం, ఇది ఆత్మ జ్ఞానాన్ని వివరిస్తుంది. మానవ కల్పితమైన ఉపాధి భేదాలను తొలగించి, పరమాత్మ తత్త్వాన్ని అర్థం చేసుకోవడం, మోక్షం పొందడం దీని ప్రధాన లక్ష్యం.

కఠోపనిషత్తు వంటి ఉపనిషత్తుల భావాలను ఇది వివరిస్తుంది, ముఖ్యంగా ఆత్మను మనస్సుతో తెలుసుకోలేమని చెప్పే కఠోపనిషత్తులోని భావాలను ఇది సూచిస్తుంది.

ఆత్మబోధ ఉపనిషద్ ప్రధానంగా

“నేను ఎవరు?”

“నా నిజ స్వరూపం ఏమిటి?” అన్న సత్యాన్ని నేర్పుతుంది.

ఆత్మబోధ ఉపనిషద్ చెబుతుంది:

మనిషి శరీరం కాదు — ఆత్మ.

అనుభవాల నుండి నేర్చుకోవడం అనేది ఎంత ముఖ్యమో ఈ ఉపనిషత్తు మనకు తెలియజేస్తుంది.

ఆత్మ బోధ ప్రకారం,

ప్రపంచం ఒక పాఠశాల,

జీవితం ఒక అధ్యాయం,

మనసు విద్యార్థి.

మన అజ్ఞానం (అవిద్య) వల్లే బాధలు వస్తాయి. అవి తొలగితే జీవితం స్వేచ్ఛతో నిండుతుంది.

ఈ ఉపనిషత్ మనకు మనో నిగ్రహం నేర్పిస్తుంది. మనసు కోరికల బానిస కాకూడదు.

మనసు ఆదేశం ఇచ్చే యజమాని కావాలి.అలవాట్లపై నియంత్రణ , క్రమశిక్షణ ,

ఏ లక్ష్యమైనా సాధించే శక్తి మనకు ఉండాలి.

నిజమైన ఆనందం బయటనుంచి కాదు, మనలోనుంచే వస్తుంది.

ఆత్మబోధ ఉపనిషద్ వ్యక్తిత్వ వికాసాన్ని శరీర స్థాయిలో కాకుండా అత్మ స్థాయిలో నిర్మిస్తుంది.

సంక్షేపం

వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణం, మహాభారతం వంటి ప్రాచీన గ్రంథాలు మనకి ఎన్నో నైతిక విలువలను నేర్పుతాయి అలాగే మనకి జీవనాన్ని సాగించటానికి ఉపాయాగపడతాయి. ఈ గ్రంథాలు కేవలం పుస్తకాలు కాదు మన జీవన విధానానికి ఒక మార్గం . వీటి నుండి మనిషి తన జీవితాన్ని ఎంత ప్రశాంతంగా ఆనందంగా గడపడానికి ఉపయోగించుకోవచ్చు. వీటిలోని సరంసన్ని అర్థం చెస్కుకుంటే మనిషి తనలోని ఎన్నో మార్పులు మరియు విజయానికి కారణం అవుతాడు.

గ్రంథ సూచిక

భగవద్గీత , ఉపనిషత్తులు.

Email: kusumakumarikarepu@gmail.com

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 196–203
https://doi.org/10.5281/zenodo.20187050

ఆంధ్ర మహాభారతము మానవ విలువలు - ఒక పరిశీలన

బి. శంకర్, ఎస్. రవి కుమార్
సర్ సి ఆర్ రెడ్డి కళాశాల, ఏలూరు

మానవ విలువలు అనగా మానవుల చేత మానవుల కొరకు రూపొందించబడిన విలువలు. మానవ విలువలు నీతి సూత్రాలు ఆధారంగా రూపొందించబడతాయి. ఏ దేశంలో అయితే మానవ విలువలు ఉంటాయో, ఆ దేశ ప్రజలు ఉన్నత స్థితిలో జీవన ప్రమాణాలను కలిగి ఉంటారు. మానవ విలువలు అనేవి ఒక వ్యక్తి సమాజంలో గౌరవప్రదంగా, నీతివంతంగా జీవించడానికి అవసరమైన ప్రాథమిక సూత్రాలు. ఇవి మనుషులను జంతువుల కంటే ఉన్నత స్థాయిలో నిలబడతాయి. మానవ విలువలు అనేవి ఒక వ్యక్తి సమాజంలో ఏ విధంగా ప్రవర్తించాలి ఇతరులతో ఎలా మెలగాలి అని నిర్ణయించే నైతిక సూత్రాలు. ఇవి మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా సమాజంలో శాంతి సామరస్యాన్ని పెంపొందిస్తాయి. ఇవి కేవలం ఒక వ్యక్తికే కాకుండా సమాజం శాంతియుతంగా ఉండి ప్రగతి సాధించడానికి ఉపయోగపడతాయి. మనుషులకు ఇతరులపై నమ్మకాన్ని పెంచి సమాజాన్ని ఏకం చేస్తాయి. మంచి చెడులకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించే విచక్షణా జ్ఞానాన్ని అందిస్తాయి.

సత్యాన్ని పలకడం, ధర్మాన్ని ఆచరించడం శాంతియుతంగా ఇతరులతో జీవించడం, సమస్త జీవుల పట్ల కరుణ, ప్రేమ, క్షమ, దయ, దాన గుణం, సేవా భావం, విశాల దృష్టి, బాధ్యత, సమగ్రత, నైతికత, నడవడిక, క్రమశిక్షణ, సమానత్వం, విశ్వాసం, కృతజ్ఞత, గౌరవం, సంరక్షణ, సహనము కలిగివుండడం ఏ ప్రాణిని హింసించకుండా అహింసాయుతంగా జీవించడం, ఇతరులకు స్వేచ్ఛను గుర్తించి వారికి సహకరించడం, ప్రకృతి వనరులను రక్షించడం, సద్గుణాలు కలిగి ఉండడం, అహంకారం లేకుండా ఉండడం, సమాజంలో ఏది మంచి ఏది చెడు అని నిర్ణయించడానికి, వ్యక్తి తనను తాను ఉద్ధరించుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి, ప్రజలను విజ్ఞానవంతులను చేయడానికి, కుటుంబం పట్ల, సమాజం పట్ల, దేశం పట్ల, ప్రపంచ మానవాళి పట్ల తన బాధ్యతలను తెలుసుకునేటట్లు చేస్తాయి. విశ్వ మానవ సౌభ్రాతృత్వమే మానవ విలువల పరమార్థం. మానవసేవే మాధవసేవ అనేది దీని అంతరార్థం.

నేటి ఆధునిక కాలంలో సాంకేతిక పెరిగినప్పటికీ మనుషుల మధ్య దూరం పెరుగుతున్నది. స్వార్థం అసూయ వంటి గుణాలు పెరగడం వలన సమాజంలో అశాంతి నెలకొంటుంది. ఇలాంటి సమయంలో

సమాజంలో మానవ విలువలు పెంపొందించడం చాలా అవసరం. మన ప్రాచీన తెలుగు సాహిత్యం ఆంధ్ర మహాభారతం ద్వారా సమాజంలో మానవ విలువలు ఏ విధంగా వుండాలో నిర్దేశించింది.

ఆంధ్ర మహాభారతం ఉదంకోపాఖ్యానం నందు గురుపత్ని కోరిక మేరకు ఉదంకుడు పౌష్య మహారాజు వద్దకు వెళ్లి మహారాజు భార్య వద్ద నుండి కుండలాలను తీసుకుని వెళ్లేటప్పుడు, పౌష్య మహారాజు అతనికి ఆతిథ్యం ఇవ్వాలని భావించి భోజనం చేసి వెళ్లమంటాడు. అన్నంలో తల వెంట్రుక ఉండడం చూసి ఆగ్ర.హించిన ఉదంకుడు పౌష్యమహారాజుని పరీక్షించకుండా అన్నం పెట్టావు నీవు గుడ్డివాడవైపో అని శపించాడు. దీనికి కోపగించుకున్న పౌష్యుడు ఉదంకుణ్ణి నీవు సంతాన హీనుడవు కమ్మని ప్రతిశాపం ఇచ్చాడు. అప్పుడు ఉదంకుడు తాను సంతాన హీనుడను కాలేననీ పౌష్య మహారాజును తనకు ఇచ్చిన శాపాన్ని ఉపసంహరించమన్నాడు. అప్పుడు పౌష్య మహారాజు ఉదంకునితో తనకు శాపాన్ని ఉపసంహరించే శక్తి లేదని తెలిపి,బ్రాహ్మణుని మనసు వెన్న వంటిదని పేర్కొని ఉదంకుణ్ణి తన శాపాన్ని పోగొట్టమన్నాడు. అప్పుడు ఉదంకుడు కొద్దికాలంలోనే పౌష్య మహారాజుకు శాపవిముక్తి కలుగుతుందని తెలిపాడు. కోపంలో ఉదంకుడు రాజుకు శాపమిచ్చినా తన తప్పును తెలుసుకున్నాడు. పౌష్య మహారాజు ఉదంకుని శాపాన్ని ఉపసంహరించుకోకపోయినా ఉదంకుడు మానవత్వంతో మహారాజు శాపాన్ని ఉపసంహరించాడు. కోపంలో మనం ఎదుటివారికి కష్టం కలిగించిన మన తప్పును గ్రహించి ఎదుటివారికి ఆపద కలగకుండా చేయడమే మానవత్వం అని మనం ఉదంకోపాఖ్యానం ద్వారా గ్రహించవచ్చు.

రురుడు ప్రమద్వర వృత్తాంతము

ప్రమతి ఘృతాచి అనే దంపతులకు జన్మించిన కుమారుడు రురుడు. విశ్వా వసువు అనే గంధర్వ రాజుకు మేనక అనే అప్సరసుకు జన్మించిన కుమార్తె ప్రమద్వర. ఈమె స్థూలకేసుడు అనే ముని శ్రేష్ఠుని ఆశ్రమంలో పెరుగుతున్నది. రూప సౌందర్యములలోను గుణములలోను గొప్పది కావటం వలన రురుడు ప్రమద్వరను వివాహం చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడు. తన తోటి కన్యలతో ఆడుతున్న ఆ ప్రమద్వర ఒక పాముని పాదంతో తొక్కగా పాము ఆమెను కరిచింది. ప్రమద్వర మరణించింది. అక్కడున్న గౌతముడు, కుత్సుడు మొదలైన ఋషులందరూ దుఃఖిస్తుండగా రురుడు అక్కడ ఉండలేక అడవికి వెళ్ళాడు.

అక్కడ దేవతలందరినీ స్మరిస్తూ ఓ దేవతా ప్రభువులారా! బ్రాహ్మణులారా! నేను అలసట లేకుండా దేవతలను పూజించడం, యజ్ఞాలను ఆచరించడం అనే పుణ్య కార్యాలను చేసిన వాడినైతే, గురువులకు

ఉత్తమ బ్రాహ్మణులకు భక్తుడనైతే, గొప్ప తపస్సు కలవాడునైతే నా మనస్సే నిలయంగా గల ప్రాణనాయిక అయిన ఈ ప్రమద్వర మీ దయచేత విష విముక్తురాలు అగుగాక అని ప్రార్థించాడు.

అంతేకాకుండా మహాత్ములు మహిమాన్వితమైన ఆజ్ఞ చేసి కాని, విష తత్వాన్ని తెలిపే శాస్త్రంలో నేర్పులు అయిన వారు, మంత్ర తంత్రాలు ఉచ్చరించికానీ, విషము చేత ప్రాణాలు కోల్పోయిన ఈ ప్రమద్వరను బ్రతికించమని, ఆ విధంగా చేసిన వారికి నా తపఃఫలమును, వేదాధ్యయన ఫలమును, దాన ఫలమును ఇస్తానన్నాడు. దైన్యముతో దుఃఖిస్తున్న రురుడుకు ఆకాశము నుండి ఒక దేవదూత ఈ విధంగా పలికాడు.

మరణం ఎవరికైనా తప్పదని, దానిని ఎవరూ తొలగించలేరన్నాడు అయిననూ ఒక మార్గం ఉందన్నాడు. నీ ఆయుర్దాయములో సగం ఈమెకు ఇచ్చినట్లు అయినా ఆమె బ్రతకగలదని చెప్పాడు. అప్పుడు రురుడు తన ఆయుష్షులో సగభాగాన్ని ప్రమద్వరకు ఇవ్వగా ఆమె బ్రతికింది.

ఈ విధముగా తన ఆయువులో సగభాగాన్ని ఇచ్చి ప్రమద్వరను బ్రతికించిన మహనీయుడు రురుడు. ప్రమద్వరను బ్రతికించడానికి తన ఆయువుచ్చిన మానవతామూర్తి రురుడు. తన ప్రాణాలను ఇచ్చైనా సరే ఇతరుల ప్రాణాలను రక్షించాలనే మానవత్వపు సందేశం ఈ కథ ద్వారా మనకు తెలుస్తుంది.

గరుత్మంతుని వృత్తాంతము

గరుత్మంతుని వృత్తాంతములో గరుడుడు తన తల్లి అయిన వినతి యొక్క దీవెనలు పొందాడు. అమృతాన్ని తీసుకురావడానికి బయలుదేరే సమయంలో అమృతము తేవడానికి తగిన బలం కావాలి. కాబట్టి నాకు ఆహారాన్ని అనుగ్రహించమన్నాడు అప్పుడు ఆమె సముద్రంలో నిషాదులున్నారు. వారు మానవాళికి శోకాన్ని కలిగిస్తున్నారు. వారినందరిని ఆహారంగా తినమని చెప్పినది. తినే సందర్భంలో బ్రాహ్మణుడిని విడిచి పెట్టమని చెప్పింది. అప్పుడు గరుడుడు బ్రాహ్మణుడుని తెలుసుకునే విధమును తెలియజేయమనగా ఆహారాన్ని మింగేటప్పుడు గొంతులోకి పోకుండా కంఠం దగ్గర అగ్ని వలే దహిస్తూ ఉంటాడో అట్టివాడు బ్రాహ్మణుడుగా తెలుసుకోమన్నది. గరుడుడు సముద్ర గర్భాన ఉండే నిషాదులందరినీ మింగి వేశాడు వారిలో ఒక బ్రాహ్మణుడు గొంతులోకి వెళ్లకుండా అగ్ని వలే దహిస్తూ ఉండగా, తల్లి చెప్పిన లక్షణాన్ని బట్టి బ్రాహ్మణుడు ఎవరైనా ఉంటే అతనిని బయటకు రావలసిందిగా గరుడుడు కోరాడు. అప్పుడు ఆ బ్రాహ్మణుడు తనకు నిషాద వనిత భార్యగా ఉందన్నాడు. ఆమెను విడిచి తాను మాత్రమే బయటకు రావడం అధర్మం అన్నాడు. గరుడుని దయ వలన అతని భార్యకు ప్రాణహాని కలుగలేదు. మంచి వారితో నున్న చెడ్డ వారికి కూడా ప్రాణదానం చేయడమే మానవత్వంగా చెప్పవచ్చును.

శమీకుని వృత్తాంతము

శత్రువుల గర్వాన్ని అణచే పరీక్షిత్తు ఒకనాడు అడవికి వేటకు వెళ్ళాడు. అడవిలో అనేక జంతువులను చంపాడు తన బాణపు దెబ్బతిని పారిపోయిన ఒక లేడిని వెతుకుతూ అడవి చివర అధికమైన ఓర్పుతో అంతరింద్రియ నిగ్రహంతోను తపస్సమాధిలో నున్న శమీకుడనే మునిశ్రేష్ఠుడిని చూశాడు. పరీక్షిత్తు ఆయనతో ఓ ముని శ్రేష్ఠా నా చేత బాణపు దెబ్బతిన్న లేడీ ఇక్కడికి వచ్చింది, అది ఎక్కడికి పోయింది. నీకు తెలిసి ఉంటే చెప్పుము, అని అడగగా ఆ ముని మౌనవ్రతం కలవాడు కనుక పరీక్షిత్తుకు సమాధానం చెప్పలేదు. దీనికి కోపించిన పరీక్షిత్తు అతని ప్రక్కనే చచ్చిపడి ఉన్న ఒక పామును తన వింటి కొన చేత పైకి తీసి ఆ శమీక ముని మెడలో తగిలించి వెళ్ళిపోయాడు. శమీకుని కుమారుడైన శృంగి తన తండ్రి మెడలో పాము యొక్క కళేబరాన్ని అంటేటట్లు వేసి, దర్పంతో పరీక్షణ్మహారాజు వెళ్ళటం కృశుడనే మునివల్ల తెలుసుకున్నాడు. దానికి శృంగి మిక్కిలి కోపించి, జనరహితమైన అడవి నందు ఇంద్రయాలను నిగ్రహించి ఆవుల పాలు దూడలు తాగుతున్నప్పుడు బయటకు వచ్చే పాల నురుగును ఆహారంగా స్వీకరించి మౌనవ్రతం పూని తపస్సు చేస్తున్న మా తండ్రిని అవమానించిన పరీక్షిత్తు మహారాజు నేటితో మొదలుకొని ఏడు రోజుల్లో తక్షకుడనే సర్పరాజు చేత కాటు వేయబడి మరణించు గాకా అని శాపం ఇచ్చాడు.

గొప్ప తపస్సమాధిలోనున్న తన తండ్రిని చూచి ఆ పాము శవాన్ని తీసివేశాడు శృంగి. అప్పుడే కన్నులు తెరిచిన తన తండ్రికి నమస్కారం చేసి కన్నీటితో కూడిన కన్నులు కలవాడై పరీక్షిత్తుకి తాను ఇచ్చిన శాపం గురించి తండ్రికి తెలియజేశాడు. దానిని విన్న శమీక మహర్షి మిక్కిలి దుఃఖించి ఇట్లా పలికాడు.

కోపమే తప్పస్సును చెడగొడుతుంది. కోపమే అష్టసిద్ధులను పోగొడుతుంది. కోపమే ధర్మ కార్యాలకు హాని కలిగిస్తుంది. కావున తపస్సు చేసే మునికి కోపం ఉండరాదని ఓర్పు లేని ముని తపస్సు తొందరపడే వాడి ధనమును, ధర్మము నుండి తొలగిన రాజు రాజ్యమును ఇవన్నియు పగిలిన కొండల్లోని నీళ్ళవలే అస్థిరాలవుతాయి.

ఓర్పు విడిచి నీవు ఇది వరకు ఎప్పుడూ చూడనట్టి మునులకు ఉండరాని కోపాన్ని పొంది సరిగా ఆలోచింపక సర్వ భూమిని రక్షించేవాడైన పరీక్షిత్తు మహారాజుకు శాపం ఇచ్చి చెడు చేశావు. రాజులచే రక్షింపబడే కదా! గొప్ప మునులు మిక్కిలి తీవ్రమైన తపస్సు చేస్తారు. అటువంటి రాజులకు కీడు చేయటం అధికమైన పాపము కంటే మరొకటి లేదు. అదీకాక పరీక్షిత్తు మహారాజు సామాన్యమైన రాజు కాదు ప్రజలందరినీ ధర్మం తప్పకుండా పాలించే రాజు.

ఆ పరీక్షిత్తు వేట పై ఆసక్తి చేత అధికమైన ఆకలి, దాహం చేత మిక్కిలి అలిసిపోయి తెలియక నాకు అవమానం చేశాడు. ఆ మహనీయుడైన పరీక్షిత్తుకు నీవు ఇచ్చిన శాపం ఉపసంహరించగలిగితే మంచిది అని కుమారుడుతో అన్నాడు. అప్పుడు శృంగి తన పలుకులు వ్యర్థంకావని శాపాన్ని ఉపసంహరించలేనని అన్నాడు. అప్పుడు శమీకుడు దుఃఖం చేత కలత చెందిన హృదయం కలవాడై గౌరవముఖుడు అనే తన శిష్యుని పిలిచి జరిగిన విషయాన్ని అంతటినీ మహారాజుకు చెప్పి రమ్మన్నాడు. అప్పుడు గౌరవముఖుడు పరీక్షిత్తు వద్దకు వెళ్లి జరిగినదంతా విన్నవించాడు. శృంగి శాపం ఇవ్వడం శమీకుడికి ఎంతో దుఃఖం కలిగిందని చెప్పాడు. శాపం వల్ల కలిగే ఆపదలను తొలగించే మంత్ర, తంత్రాలు మొదలైన విధానాలతో జాగరూకతతో ఉండాలని నీకు బోధించేందుకు నన్ను నీ వద్దకు పంపారని చెప్పాడు.
తను చేసిన అధర్మ కార్యానికి పరీక్షిత్తు ఎంతో శోకించాడు. శమీకుని ఓర్పును మెచ్చుకున్నాడు. కోపం వలన పరీక్షిత్తు శమీకున్ని అవమానించినా ఆయన ఎంతో ఓర్పుతో, సహనంతో పరీక్షిత్తును క్షమించాడు ఎదుటి వారు మనకు అవమానం చేసిన వారికి హాని చేయకూడదని మానవతను చాటిన వాడు శమీకుడు.

ఆస్తిక మహర్షి జన్మే సర్పయాగాన్ని నివారించే సర్పజాతిని రక్షించుట.

కద్రువ కుమారుడైన వాసుకి తల్లి శాపం వలన జనమేజయుని సర్పయాగంలో పాములు నశిస్తాయని దుఃఖించాడు. ఈ సర్పయాగాన్ని ఏ విధంగానైనా జరగకుండా చేయాలని తన చెల్లెలు అయిన జరత్కారువుని చూచి ఇట్లా పలికాడు.

పద్మముల వంటి కన్నులు కలిగిన జరత్కారూ! జనమేజయుడి చేత ఆరంభించబడిన సర్పయాగం వలన నశిస్తున్న పాములన్నిటికీని మేలు చేయడానికి అవసరమైన సమయం ఇప్పుడు నీ కుమారుడైన ఆస్తీకుడికి కలిగింది. నీ కుమారుడైన ఆస్తిక మహాముని తపస్సంపదలో బ్రహ్మ దేవుని వంటి వాడు, పాప రహితమైన అతని మాటల చేత నాగజాతి సమూహం రక్షించబడుతుంది. బ్రహ్మ దేవుని వాక్కు కూడా ఇదే అని ఏలా పుత్రుడనే నాగ కుమారుడు మాకు తెలిపాడు. అందుకనే జరత్కారు మహామునికే నిన్ను ఇచ్చి పెళ్లి చేయటం కూడా ఒక ప్రయోజనం నెరవేరటానికే! ఇంకొక్క నిమిషమైనా ఆశ్రద్ధ చేస్తే సర్వ సర్ప వినాశనం అవుతుంది. కాబట్టి ఆస్తీకుడు జనమేజయ మహారాజు చెంతకు వెళ్లి సర్పయాగం మాన్పించి పాములను రక్షించాలని, వాసుకి తన చెల్లెలైన జరత్కారువుకు చెప్పాడు. అన్నగారి మాటలను విన్న జరత్కారు ఆస్తీకుని ముఖం చూచి నీ మేనమామ అయిన వాసుకి చెప్పిన పని చేయమని కుమారునితో చెప్పింది అప్పుడు

ఆస్తీకుడు తన తల్లితో ఇంతకుముందు సర్పయాగంలో మరణించిన పాములు కాకుండా మిగిలిన పాములన్నిటిని కాపాడతానని సర్పయాగాన్ని మాన్పిస్తానని ఇంక భయపడవద్దని తల్లికి చెప్పాడు.

తల్లితో చెప్పిన విధంగా ఆస్తీకుడు వాసుకి మొదలైన నాగరాజులను ఓదార్చి నాలుగు వేదాలలోనూ ఆరు వేదాంగాలలోనూ నిష్ణాతులైన బ్రాహ్మణ శ్రేష్ఠులతో జనమేజయుడు సర్పయాగం చేసే యాగశాలకు వచ్చి తన మేని కాంతిచే సభా మధ్య మంతా ప్రకాశిస్తుండగా మంగళ వాక్పూర్వకంగా జనమేజయుడిని ఈ విధంగా కీర్తించాడు.

ఓ జనమేజయ మహారాజా! చంద్రవంశ ప్రధాన అలంకారానివై, ఋషి వంటి రాజువై, దయతోను, ధర్మంతోనూ కూడిన ప్రవర్తనతో భూమిలోనే ప్రజలందరినీ పరిపాలిస్తూ ముందు ప్రసిద్ధులైన నాభాగుడిని, భగీరథుడిని, రాముడుని, రఘు మహారాజును, అర్జునుడిని ఉత్తమ గుణాలతో సరిపోలినావు. భూమి మీద ప్రజల కోరిన కోరికకు తగినట్లు నీకు పాండవుల వంశం ప్రకాశించేటట్లుగా పుట్టావు. స్థిరంగా రాజ్యలక్ష్మితో భూరాజ్య భారం వహించినప్పటి నుండి యజ్ఞాలలో బ్రాహ్మణులు కోరిన ధనాన్ని ఇవ్వటం వలన వారు సంతృప్తులయ్యారు. కౌరవ వంశాన్ని వృద్ధి పొందించేవాడా! జనమేజయా! ప్రసిద్ధుడైన నలమహారాజు యాగం, ధర్మరాజు చేసిన రాజసూయ యజ్ఞం, బ్రహ్మదేవుడు ప్రయాగ క్షేత్రంలో చేసిన యజ్ఞం, వరుణ దేవుడు యజ్ఞం, శ్రీకృష్ణుడు యజ్ఞం, చంద్రుడు యజ్ఞం, మనోహరమైన నీ యజ్ఞం ప్రకాశించే మహత్వంతో సమానమే.

నీవు చేస్తున్న ఈ సర్పయాగంలో ఋత్విక్కులు విస్తృతమైన యజ్ఞచరణ విధానాన్ని బాగా ఎరిగినవారు. అధిక బుద్ధి సంపన్నులు, లోకంచేత పొగడబడినవారు. తపస్సంపదే ధనంగా గలవారు. దయతో చూడడం, శపించి శిక్షించడం అనే శక్తులతో కూడిన వారు, బ్రహ్మతో సమానులు, అన్ని విద్యలలోనూ తూర్పు దిక్కును ఏలే ఇంద్రుడు యజ్ఞంలోని ఉత్తమ ఋత్విజుల కంటే ప్రసిద్ధిని పొందిన వారు.

కౌరవ వంశంలో శ్రేష్ఠుడా! విద్వాంసులలో శ్రేష్ఠుడు, ధర్మమూర్తి, ముల్లోకాల్లో ప్రసిద్ధమైన తేజం కలవాడు సుజన వందనీయుడు అయిన వ్యాస మహర్షి స్వయంగా కుమారులతోనూ శిష్యులతోనూ ఋత్విజుల సముదాయంతో వచ్చి నీ యజ్ఞములో సదస్యుడైనాడంటే, నిన్ను వర్ణింప తరమవుతుందా? రాజులలో సాక్షాత్తుగా విష్ణుమూర్తివే.

చంద్రవంశంలో పుట్టిన జనమేజయ మహారాజా! బాధను తొలగించే కర్మలందు ఆసక్తుడై, సన్నిహితుడై అగ్నిదేవుడు బ్రాహ్మణోత్తముల దివ్య మంత్రాల చేత హోమం చేయబడిన అన్నాది హవ్యాలను కుడికి తిరిగే

ముంజేతులతో గ్రహిస్తూ నిండైన కోరికలను, పుణ్యాల ఫలితాలను నీకు ఇస్తూ ఉండుగాక! అని జనమే జయ మహారాజును అతను చేసే యజ్ఞం యొక్క మహత్వాన్ని యజ్ఞం చేయించే ఋత్విక్కులను యజ్ఞవిధి పరీక్షికులైన సదస్యులను, పూజ్యుడైన అగ్నిని వారివారికి తగిన మంగళవాక్కులతో పొగడగా అక్కడున్న వారందరూ ఆస్తీకుడు పట్ల ప్రీతి కలవారైనారు. అప్పుడు జనమేజయుడు అస్తీకుని చూచి ముని శ్రేష్ఠా! నీకేది ప్రియమో దానినే ఇస్తాను అడుగుము అని పలుకగా మిక్కిలి సంతోషించి ఆస్తికుడు ఇట్లా అన్నాడు.

పూజింపబడిన సత్యవాక్యం కలవాడా! అభిమన్యుడి వంశాన్ని ఉద్ధరించేవాడా! విశాలమైన భూజనులందరి చేత పొగడబడేవాడా! జనమేజయా! శమించిన కోపాదుల సమూహం కలవాడివై, నా చుట్టాలైన పాముల సమూహం యొక్క మనసులలోని ఆర్తి మానేటట్లుగా, నాకు ప్రీతి కలిగేటట్లుగా ఈ సర్పయాగాన్ని మానివేసి, పాముల సమూహాన్ని కాపాడుమని ఆస్తికుడు అడుగగా అక్కడున్న వారందరూ బ్రాహ్మణుడికి ప్రీతితో ఏది ఇచ్చినా అది మిక్కిలి క్షయం లేనిది అవుతుంది. కాబట్టి ఈ బ్రాహ్మణ శ్రేష్ఠుని కోరిక వ్యర్థం చేయడం తగదని గౌరవంతోను, ప్రేమతోను ఇతడు అడిగింది ఇవ్వండని సదస్యులు పలుకగా అందరికీ సమ్మతమయ్యేటట్లుగా ఆస్తీకుడు అడగడం చేత అతని కోరికను అనుసరించి సర్పయాగం మాన్పించాడు. భయంకరమైన అగ్నిలో పడటానికి సిద్ధంగా ఉన్నట్టి ఆ తక్షకుడిని ఆస్తీకుడు ఓ తక్షకా! మరలి పొమ్ము అని పలికి అగ్నిలో పడకుండా వెనక్కి మరల్చాడు. తల్లి అయిన కద్రువ ఇచ్చిన శాపం వలన భయం చేత మిక్కిలి బాధించబడిన గొప్ప సర్ప రాజులను మరణం పొందకుండా రక్షించాడని యాగశాలలో సభ్యులు సంతోషం పొంది ఆస్తీక మునీంద్రుడిని అధికమైన స్తోత్ర శబ్దాల ధ్వనులతో మనోహరంగా పదేపదే స్తుతించారు.

జనమేజయుడి ఆభిజాత్యాన్ని ధర్మచరిత్రని సద్గుణాలను, రుచిరార్థ సూక్తులతో ఉదాత్తంగా కీర్తించాడు అస్తీకుడు. సర్పయాగం చేయటం ఆస్తీకుని దృష్టిలో ఉత్తమ ధర్మకార్యం కాదు. అటువంటి అమానుష యజ్ఞాన్ని నిర్వహిస్తున్న జనమేజయుడుని విమర్శించకుండా ఉదాత్త ప్రశంసలతో అభినందించి, ఇంతటి వాడికి ఈ పని తగదని తేల్చి చెప్పడానికి అనువుగా, తీయగా పొగడడంతో ఆస్తీకుని మాటలలోని పరమార్థాన్ని మనం గ్రహించవచ్చు.

ఈ విధంగా జనమేజయుడు చేస్తున్న సర్పయాగాన్ని అత్యంత దయా దృష్టితో ఆస్తీకుడు నివారించాడు. తోటి ప్రాణుల ప్రాణాలను కాపాడమే నిజమైన మానవత్వమని ఆస్తీకుని కథ ద్వారా నిరూపితమైంది.

యయాతి మహారాజు శుక్రాచార్యుని కుమార్తె దేవయానిని రక్షించుట

రాక్షస గురువైన శుక్రాచార్యుడు వృషపర్వుడు అనే రాక్షస రాజు వద్ద ఆచార్యుడిగా ఉన్నాడు. వృషపర్వు డికి శర్మిష్ఠ అనే కుమార్తె కలదు. శుక్రాచార్యుడికి దేవయాని అనే కుమార్తె కలదు. ఒకనాడు దేవయాని సబ్మిస్ట ఉద్యానవనానికి వెళ్లారు. అక్కడ ఒక కొలను ఒడ్డున తాము కట్టుకునే వస్త్రాలను విడిచి జల క్రీడకు వెళ్లారు అప్పుడు సుడిగాలి చేత వాళ్ళ వస్త్రాలు కలిసిపోయాయి వారు ఇద్దరూ సరస్సు నుండి బయటకు వచ్చే తొందరలో దేవయాని చీర శర్మిష్ఠ కట్టుకున్నది. అప్పుడు శర్మిష్ఠ వస్త్రాన్ని దేవయాని కట్టుకోకుండా యావగించుకుని ఈ విధంగా పలికినది.

అసాధారణ చరిత్రుడైన శుక్రుడి కూతురిని, నీకు పూజనీయురాలిని. ప్రసిద్ధమైన బ్రాహ్మణ కులాన పుట్టిన కన్యనైన నేను నీవు కట్టుకున్న మలిన వస్త్రాన్ని కట్టుకోగలనా? చెప్పుము అని దేవయాని పలికినది. అప్పుడు శర్మిష్టి దేవయానితో మీ తండ్రి అయిన శుక్రుడు మా తండ్రి అయిన వృషపర్వుడిని సేవిస్తూ ఉంటారు. మీ గొప్పలు మా దగ్గర పలకడానికి నీకు సిగ్గు లేదా? నేను కట్టుకున్న వస్త్రం నీవు కట్టుకోరాదా ఏమిటి? అని గర్వంతో నిందలాడి దేవయానిని ఒక నూతిలో తోసివేసి తన గృహమునకు చెలికత్తెలతో వచ్చింది.

అప్పుడు నహుషుడి కుమారుడైన యయాతి మహారాజు వేట అనే వినోదమందు ఆసక్తి కలవాడై ఆ అడవి అంతా తిరిగి బడలికతో దేవయాని పడి ఉన్న నూతి వద్దకు వచ్చాడు. యయాతి మహారాజు దాహంతో నీరు తాగాలనే కోరికతో నూతిలోనికి చూడగా అందులో దేవయాని కనిపించినది. యయాతి దేవయానిని చూచి నీవు ఎవరివి? ఈ విధంగా ఒంటరిగా అడవిలోనున్న నూతిలో ఎందుకు పడి ఉన్నావు అని అడిగాడు. అప్పుడు దేవయాని తాను ఎప్పుడూ విహరించే ఆ అడవికి యయాతి మహారాజు రావడం అంతకు ముందు కూడా అతనిని చూచి ఉన్నది కాబట్టి గుర్తించి ఇట్లా పలికినది.

దేవతాసమానుడవైన ఓ యయాతి నేను భయంకరమైన దేవరాక్షస యుద్ధంలో మరణించిన రాక్షసులను తన మృతసంజీవని విద్యా ప్రభావం చేత బతికించే శక్తి కలిగిన శుక్రుడి కుమార్తెను. నేను దేవయాని అని పేరు కలిగిన దానిని. ఏమరుపాటున ఈ నూతిలో పడి పైకి రాలేకున్నాను. నన్ను పైకి తీసి రక్షించమని పలికింది ఆమె పట్ల మిక్కిలి దయ కలిగినవాడైన యయాతి ఆమెను నూతి నుండి బయటకు తీశాడు.

ఆపదలో ఉన్నవారిని రక్షించడమే గొప్ప మానవత్వం అని ఈ కథ ద్వారా మనం గ్రహించవచ్చు. ఈ విధంగా ఆంధ్ర మహా భారత ఉప కథల్లో మానవ విలువలు పోషించ బడ్డాయి.

విద్యార్థి పేరు - ఎం. రామారావు, బియస్సీ ప్రథమ సంవత్సరం – ఫిషరీస్ – రోల్ నెంబర్.2251433

ఆధార గ్రంధాలు

1. శ్రీమదాంధ్ర మహాభారతం - టి.టి.డి. – తిరుపతి

2. మానవ విలువలు & వృత్తి ధర్మాలు - టెక్నికల్ పబ్లిషర్స్ - గుంటూరు.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 204–207
https://doi.org/10.5281/zenodo.20187050

भर्तृहरि – सुभाषितेषु व्यक्तित्वविकासः

(Personality Development in the Subhashitas of Bartrihari)

Dr. Varanasi Venkateswara Sarma
Sr. Asst. Prof. in Sanskrit, Head of the Dept. of Languages,
Gayatri Vidya Parishad College for Degree and PG Course[A] Visakhapatnam

जन्तूनां नरजन्म दुर्लभम् । [1]

प्रस्तावना

आचार्यशंकरभगवत्पादाचार्येणोक्तं वाक्यं अत्र स्मरणीयं भवति । मानवजन्म अति दुर्लभं लोके इति सर्वशास्त्राणि उद्घोषयन्ति । तदनुसृत्य मानवजन्म अपि दैवानुग्रहमेव संभवति। दैवानुग्रह्कारणादेव मानवजन्म ,मोक्षासक्तिः, महापुरूषसगः अपि भवन्त्येव इति । किमर्थं मानवजन्म किमर्थं अन्यजन्म इति विचार्यते । विवेकः,विचक्षणाज्ञानं मानवानामेव जन्तूनां नेति।

आहारनिद्राभयमैथुनानि सामान्यमेतत्पशुभिर्नराणाम् ।

ज्ञानं हि तेषां अधिको विशषः ज्ञानेन हीनाः पशुभिःसमानाः ॥

इति सूक्तिः अपि मानवानां प्रत्येकता विशिष्टता च वदति । अतः मानवजन्म सर्वोत्कृष्ट जन्म इति ज्ञायते । तर्हि मानवाः कथं लोके प्रवर्तनीयं कथं लोके संचरणीयं इत्यादि विषयाः अस्माकं वेदपुराणेतिहासाः काव्यनाटकादि ग्रन्थेषु उपलभ्यन्ते । ते विषयाः अत्यन्तसुलभरीत्या सुकुमारशैल्या नैककवयः सुभाषितानि व्यरचयन् । तेषु भर्तुहरिणा विरचित सुभाषितत्रिशतिः विशेषग्रन्थः । ग्रन्थेस्मिन् नीतिशतके मानवानां व्यक्तित्वविकासाय उपकरणसाधनानि अवोचदयं कविः । अधुनातनकाले मानवानां व्यक्तित्वविकासाय अनेक प्रकारेण अध्ययनं कुर्वन्ति । भारतीयसंस्कृतसाहित्ये व्यक्तित्वविकासविषयाः नैके विराजन्ते । श्रीरामचन्द्रस्य गुणवर्णन समये आदिकविः वाल्मीकिमहर्षिणोक्तानि गुणानि व्यक्तित्वविकासाय एव ।

व्यक्तित्वनिर्वचनम्

व्यक्तित्वम् (Personality) इति शब्दः व्यक्तेः सम्पूर्णस्वभावं सूचयति। आचारः, विचारः, व्यवहारः, संस्कारः च व्यक्तित्वस्य प्रमुखाङ्गानि। व्यक्तित्वं नाम व्यक्तेः शीलं,आचारः,निग्रहः,धर्ममार्गानुगामी सर्वे समाहृय व्यक्तित्वं भवति इति विद्वासः प्रवदन्ति । न केवलं बाह्यप्रवर्तनं किन्तु अन्तः प्रवर्तनमपि मार्गदर्शकं भवेत् । शीलं कथं भवति विद्यया न तु अन्य मार्गेण भर्तृहरिः सुभाषितैः व्यक्तित्वस्य नैतिकाधारं दृढं करोति। विनयः, संयमः, धर्मपालनं, आत्मचिन्तनं च व्यक्तित्वविकासस्य मूलभूततत्त्वानि भवन्ति । विनयः कथं आगच्छति विद्यया एव । नीतिशतके एकस्मिन् सन्दर्भे भर्तृहरिः श्रुतस्य विनयः इति सूचितवान् । अतः विद्या विनयस्य प्रधानकारणं भवति । अन्यत्र विद्या ददाति विनयं इत्यपि श्रूयते खलु । विद्या किं ददाति लोके कथं प्रवर्तनीयं कथं न प्रवर्तनीयं इत्यादि विषयाः विद्यया एव ज्ञातुमवकाशः भवति। विद्यायाः विशिष्टता अनेन कविना उक्तमेवं

व्यक्तित्वविकासे विद्यायाः प्रामुख्यता

विद्या नाम नरस्य रूपमधिकं प्रच्छन्नगुप्तं धनम्

विद्या भोगकरी यशः सुखकरी विद्या गुरूणां गुरुः ।

विद्या बन्धुजनो विदेशगमने विद्या परा देवता

विद्या राजसु पूज्यते न हि धनं विद्याविहीनः पशुः ॥[1]

श्लोकेस्मिन् मानवानां विशेषगौरवं आदरः च विद्ययैव साध्यं भवति इति विषयः अवगम्यते । यदि विद्या तर्हि ज्ञानं भवति । ज्ञानमस्ति लोके गौरवः भवति । गौरवेण अत्यधिक कीर्तिः सम्पदः भवन्त्येव । अत्र मानवस्य व्यक्तित्वविकास विषये विद्या प्रधानलक्षणं भवति इति ज्ञायते ।

व्यक्तित्वविकासाय सन्मित्रस्य आवश्यकता

मानवजीवने सन्मित्रस्य आवश्यकता प्राधान्यं भवति । व्यक्तित्वविकासाय यदि सन्मित्रसाहचर्यं प्राप्यते तर्हि जीवने उन्नतशिखराणि प्राप्तुं अवकाशः भवति । सन्मित्रस्य सांगत्ये सन्मार्गदर्शनं भवति । श्रेयोदायकं ददाति । मनसि प्रशान्तता भवति । सर्वविध उपयोगिता भवति इति विषयं सूचयितुं अत्र सन्मित्रस्य लक्षणं भर्तुहरिः वदतीत्थम्

पापान्निवारयति योजयते हिताय गूह्यं निगूहति गुणान् प्रकटीकरोति ।

आपद्गतं च न जहाति ददाति काले सन्मित्रलक्षणमिदं प्रवदन्ति सन्तः ॥

सन्मित्रस्य लक्षणानि एवं भवन्ति पापकार्याणि न करोति न कारयति च । पापकार्याणि करोति चेत् व्यक्तित्वं नश्यति । अतः पापकार्यरतः न भवति मित्रस्य अभिवृद्ध्यर्थं सर्वदा आलोचयति सन्मार्गे नेतुम् । आपत्काले न त्यजति सन्मित्रः । रक्षति अपिच मनोधैर्यं ददाति च । सन्मित्रस्य साहचर्येण सत्संगतिः भवति। सत्सांगत्य कथं उपयोगः भवति ? इति सूचयति ।

व्यक्तित्वविकासे सत्संगतेः प्राधान्यता

मानवानां व्यक्तित्वविकासविषये सत्संगतिरपि प्राधान्यता भवति । किमर्थमिति चेत् सत्सांगत्यमेव मानवानां प्राधान्यता संतरति । विद्या ज्ञानं ददाति सत्संगति मानसिक आनन्दं प्रशान्तता ददाति इति वक्तुं कोपि सन्देहः ।

जाड्यं धियो हरति सिंचति वाचि सत्यं मानोन्नतिं दिशति पापमपाकरोति ।

चेतः प्रसादयति दिक्षु तनोति कीर्तिं सत्संगतिः कथय किं न करोति पुंसाम् ॥

अस्मिन्श्लोके सत्सांगत्येन मानवः कथं अभिवृद्धिं प्राप्नोतीति स्पष्टमवगम्यते । बुद्धेः जडत्वं अपहरति सत्संगतिः । वाक्षु सत्यं भवति । मनसि आनन्दः जायतेत्यादि लक्षणानि सत्संगत्यैव भवन्ति इति अवगम्यते। व्यक्तित्वविकासाय सत्संगतिरपि प्रधानलक्षणम् ।

आधुनिकसमाजे प्रासंगिकता

अद्यतनसमाजे नैतिकमूल्यानां ह्रासः, मानसिकअशान्तिः, आत्मकेन्द्रितजीवनशैली च दृश्यते। एतस्मिन् सन्दर्भे भर्तृहरिसुभाषितानि—

1. नैतिकदृढतां
2. आत्मसंयमं
3. समाजोपयोगि व्यक्तित्वं
4. मानसिकशान्तिं विकसयितुं समर्थानि भवन्ति इति विषये निःसन्देहः

उपसंहारः

भर्तृहरिसुभाषितानि काव्यरचनाः एव न, अपि तु जीवनमार्गदर्शकानि शास्त्राणि। तेषु निहिताः विचाराः व्यक्तित्वविकासाय अत्यन्तं उपयोगिनः सन्ति। अतः भर्तृहरिसुभाषितानां अध्ययनं, मननं, आचरणं च समग्रव्यक्तित्वनिर्माणाय अनिवार्यम्।

References:

1. भर्तृहरिः. *नीतिशतकम्*. वाराणसी: चौखम्बा संस्कृत संस्थानम्.
2. राधाकृष्णन्, एस्. (2015). *Indian Philosophy*. Oxford University Press.
3. शर्मा, आर. (2018). *Sanskrit Ethics and Values*. Delhi: Bharatiya Vidya Prakashan.
4. विवेकचूडामणि: Ramakrishna Mission, Calcutta

Email: drvenkateswarasarma@gvpcdpgc.edu.in

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 208–213
https://doi.org/10.5281/zenodo.20187050

श्रीमद्भगवद्गीता - व्यक्तित्वविकासः

Dr. K.V.R.B. VARALAKSHMI
Head of the Sanskrit, Sri Y.N.M. College, Narsapur, W.G. Distt, A.P.-534275

उपोद्घातः :-

संस्कृतवाङ्मयं वैदिकलौकिकभेदेन द्विविधम्। ऋग्यजुस्सामाथर्ववेदाः संहिताब्राह्मणारण्यकोपनिषदश्च एतत्सर्वं वैदिकवाङ्मयं भवति। "वेदो धर्ममूलम्" इति श्रूयते। वेदस्य धर्ममूलत्वं जगति सुप्रसिद्धं एव। अतः धर्मस्य मूलत्वेन वेदो विचार्यः। वेद प्रतिपादित धर्म एव स्मृतौ प्रदृश्यते।

"वेदे तु विदितो धर्मः स्मृतौ तादृश एव तु।
अनुवाकः श्रुति सूक्तं कार्यार्थामिति मानवाः॥"

इति वशिष्ठगीता। अनेन श्लोकेन वेदप्रतिपादित धर्मविस्तारकत्वमेव स्मृति, अनुवाकादिषु ग्रन्थेषु लभ्यते इति ज्ञायते। अत एव मनुस्मृतौ

"वेदोऽखिलो धर्ममूलं स्मृतिशीले च तद्विदाम्।
आचारश्चैव साधूनामात्मनस्तुष्टिरेव च॥"

इति श्लोकेन वेदो धर्ममूलं, शिष्टानां आचारोपि धर्ममूलं, महात्मानां मनः प्रसादः धर्ममूलं चेति ज्ञायते। दुःखमये संसारे धर्मः एक एव मार्गनिर्देशको भवति।

अतः वैदिकवाङ्मयानन्तरं लौकिकवाङ्मये धर्मोपदेशात्मकाः श्रीमद्रामायण महाभारतादि ग्रन्थाः सुप्रसिद्धाः। इतिहास इति सुप्रसिद्धं श्रीमन्महाभारतं सर्वधर्माणां, सकलविषयाणां च निधानं भूत्वा आदित्यवत् प्रकाशते। अत एव

"धर्मे चार्थे च कामे च मोक्षे च भरतर्षभ।
यदि हास्ति तदन्यत्र यन्नेहास्ति न तत् क्वचित्॥"

इति श्लाघ्यते। अनेन इदं चतुर्विधपुरुषार्थसमन्वितमिति सर्वशास्त्र समन्वितमिति च ज्ञायते। श्रीमद्भगवद्गीता एवमनसि स्फुरति। गीताज्ञानामृतं व्यामोहरोगस्य दिव्यौषधं भवति। शोकसन्तप्तानां मानवानां सुखशान्तिकारकं च भवति। समाजकल्याणकारकाः अहिंसा,

सत्यं, धर्मः शान्ति इत्यादि विषयाः सुष्ठु बोधिताः।अद्यतनकालेऽपि समाजाभ्युदय सिद्ध्यर्थं, व्यक्ति विकाससिद्ध्यर्थं च गीतानां पठनं आवश्यकम्।

गीताशब्दनिष्पत्तिः :-

गै धातोः कर्मणि क्तप्रत्यये गीता इति शब्दः स्त्रीलिङ्गे सिद्ध्यति। अस्य शब्दस्य अर्थं विवृण्वता शब्दकल्पद्रुमेण गीयते स्म आत्मविद्योपदेशात्मिका ब्रह्मतत्त्वोपदेशमयी कथा यत्र इति उक्तम्। ततः मोनिमियर्विलियं महाभागेन गेयं पवित्रगेयं अथवा पवित्रग्रन्थः आदर्शमुनिकथितः छन्दोबद्धमतसिद्धान्तः वा गीता शब्दवाच्यः भवति इति उक्तम्। गुरुशिष्यकल्पनया आत्मविद्योपदेशात्मिके कथाविशेषे गीता शब्दः सुप्रसिद्धः इति वाचस्पत्यम्।

गीता इति आकारन्तस्त्रीलिङ्गः प्राचुर्येण बहुवचनान्तश्च चिरात् दृश्यते। अत एव 'भगवद्गीता किञ्चिदधीता' इति आदिशङ्कराचार्यः जगौ। गीताग्रन्थेष्वपि अध्यायान्तेषु इति श्रीमद्भगवद्गीतासु उपनिषत्सु द्वितीयोध्यायः इत्येवं दृश्यते।

श्रीमद्भगवद्गीता :-

श्रीमन्महाभारतान्तर्गत भीष्मपर्वणि पञ्चविंशतमाध्यायतः (२५) द्विचत्वारिंशत्तमाध्यायपर्यन्तं (४२) कथ्यमाना भगवद्गीता। साक्षाद्भगवतः श्रीकृष्णमुखारविन्दाद्विनिर्गता सा गीता सप्तशतश्लोकैर्विराजते (७००)। अस्यां गीतायां अष्टादशाध्यायाः (१८) सन्ति। कुरुक्षेत्रसंग्रामे गुरून्, बन्धून्, दायादीन् दृष्ट्वा मोहमुपगतं, युद्धविमुखं अर्जुनं च कर्तव्योन्मुखं कर्तुं भगवता श्रीकृष्णेनोपदिष्टा भगवद्गीता। श्रीमन्महाभारतस्य भगवद्गीता आत्मैव भवति। महाभारतस्य गीतायाश्च देहदेहिसम्बन्धो विद्यते।

विश्वे सर्वधर्माणां लक्ष्यं सर्वप्राणिनां कल्याणकारणं एव भवति। अत एव "सर्वे भवन्तु सुखिनः सर्वे सन्तु निरामयाः"[1] इति शान्तिमत्रं सर्वेषां सुखमिच्छन्ति। श्रीमद्भगवद्गीतायां प्रथमाध्याये प्रथमश्लोके धर्मशब्देनारभते। "धर्मक्षेत्रे कुरु क्षेत्रे"[2] इति प्रारम्भः कृतः। धर्मस्य प्रधान उद्देश्यमस्ति मानवं सन्मार्गेण योजयेदिति। धर्मे मनुष्यस्य लौकिकं पारलौकिकं च उन्नतिं करोति। मनुष्याणां नैतिकीम् आध्यात्मिकीं च चेतनां, जागरयति। अपि च सुखस्य शन्तेश्च प्रशस्तं मार्गं निर्देशति।

आचार्यः काणादः यतोभ्युदयनिःश्रेयससिद्धिः स धर्मः"[3] इत्यकथयत्। सर्वधर्माणां

लक्ष्यं, गन्तव्यं, प्राप्तव्यं तथा उद्देश्यं एकमेव अस्ति। मानवः आत्मानुशासनेन, इन्द्रिय संयममेन मानवीयानां गुणानां वृद्धि करोतु। गुणाभिवृद्धि द्वारा अभ्युदयं विकासं च प्राप्नोति। धर्माचरणः आत्मकल्याणस्य जनकल्याणस्य च कारको भवेदिति। भगवान् श्रीकृष्णः "धर्मसंस्थापनार्थाय सम्भवामि युगे युगे" इत्यकथयत्।[4] अधर्मनाशनं, धर्मसंरक्षणं च श्रीमद्भगवद्गीतायाः प्रथमकर्तव्यो भवति। धर्मस्य मूलत्त्वेषु उदारता - त्यागः - सत्सङ्गः- अहिंसा- भक्तिः इत्यादयः सम्मिलिताः भवन्ति।

मानवजीवने व्यक्तित्वविकासाय परमदोहदकाराणं सत्सङ्ग एव अभवत्। परमात्मा सदिति कथ्यते, तेन सह एव नित्यसंगकरणं सत्सङ्गः इति कथ्यते। संगः इति शब्दस्य तात्पर्यं, प्रीतिः अथवा साहचर्यं इत्यर्थः। भगवतः सङ्गः भगवतत्प्रीतिः अथवा भगवता सह वासनम् इदं सर्वं सत्सङ्गः। श्रीमन्महाभारते दुर्योधनादिकस्य भगवति श्रीकृष्णे न स्नेह आसीत् न च श्रद्धा एव। तेषां अपि श्रीकृष्णेन वसतां सङ्गस्तु भवति स्म परन्तु सः सङ्गः वास्तविकः सत्सङ्गः न आसीत्। गोप्यः बृन्दावने निवसन्ति स्म भगवान् श्रीकृष्णः द्वारकानगर्यां निवसति स्म तथापि तयोर्मध्ये सर्वश्रेष्ठ सत्सङ्गः वर्तते। श्रीमद्भागवते अनेक जन्मानां संचितपुण्य समुदायेन मनुष्याः सत्सङ्गं प्राप्नुवन्ति। सत्सङ्गप्रभावेण अज्ञानजनितो मोहः मदरूपः अन्धकारश्च विनश्यति, विवेकश्च उदेति।[5] अत एव श्रीशङ्करभगवत्पादाचार्यः "सत्सङ्गत्वे निस्सङ्गत्वं, निस्सङ्गत्वे निर्मोहत्वं, निर्मोहत्वे निश्चलतत्त्वं, निश्चलतत्त्वे जीवन्मुक्तिः"[6] इत्यबोधयत्। सत्सङ्गः निर्मोहकारकः, निश्चलतत्त्वकारकः तथा जीवन्मुक्ति हेतुश्च भवति। सत्सङ्गमहिमानं वर्णयन् श्रीकृष्णः कथयति यत् जगति यावत्यः आसक्तयः सन्ति ताः सत्सङ्गं नाशयन्ति। यथा सत्सङ्गः मां प्रसन्नं करोति तथा न सांख्यं न धर्मपालनं न च स्वाध्यायः।[7]

व्यक्तित्वविकासे प्रथमसोपानं सत्सङ्गः एव भवति। नीतिशतके

"जाड्यं धियो हरति सिञ्चति वाचि सत्यं
मानोन्नतिं दिशति पापमपाकरोति
चेतः प्रसादयति दिक्षु तनोति कीर्तिं
सत्संगतिः कथय किं न करोति पुंसाम्"[8]

भर्तृहरिमहाकविः सत्सङ्गतेः श्रेयस्करत्वमाह। सत्सङ्गतिः बुद्धेः मान्द्यं निरस्यति। सत्यवचनं सिञ्चति। बहुमानातिशयं प्रयच्छति। पापं नाशयति। ज्ञानोपदेशेन चेतः प्रसादयति।

दिक्षुं कीर्तिं विस्तारयति सज्जनसमागतः पुंसां सर्वमपि श्रेयः करोतीत्यर्थः।

श्रीमद्भगवद्गीतायां श्रीकृष्णस्य सखा अर्जुनः। भगवान् श्रीकृष्णः अर्जुनं पुरस्कृत्य कुरुक्षेत्रसंग्रामे गीतोपदेशो चकार। जगतिस्थित सर्वप्राणिनां प्रतीकः अर्जुनः अहङ्कारसमन्वितोऽर्जुनः "सेनयोरुभयोर्मध्ये रथं स्थापयमेच्युत"[9] इति श्रीकृष्णं समादिशत्। मानवस्वभावः एतादृशः एव अस्ति। युद्धरङ्गे समुपस्थितान् सर्वान् दृष्ट्वा ममकारसमन्वितो भूत्वा अर्जुनः युद्धरङ्गविमुखोऽभूत्। तादृशं अर्जुनं कर्तव्यबोधनं कृत्वा युद्धसम्मुखमकरोत्। अत्र व्यक्तित्वविकासे प्रथमसोपानाय

"क्लैब्यं मा स्म गमः पार्थ नैतत्त्वय्युपपद्यते।
क्षुद्रं हृदयदौर्बल्यं त्यक्त्वोत्तिष्ठ परन्तप॥"[10]

इति श्लोके व्यक्तित्वविकासोपयोगित लक्षणानि कथितानि। अधैर्यं माप्नोतु, दौर्बल्यं परित्यज इति। हृदयदौर्बल्यमेव सकल आपदानां कारणं भवति। "व्यसने समुपस्थिते यस्य बुद्धिर्निह्रीयते स ताभ्यापारमभ्येति" इति अकथयत्। विपत्समये यस्य बुद्धिः युक्तायुक्त विचक्षणसमन्विता भवति स एव व्यसनात् मुक्तो भवतीति ज्ञायते।

मानवानां अन्तर्गतशत्रवः काम, क्रोध, लोभ, मोहमदमात्सर्यादयः तेषां शत्रूणां संयमनं आवश्यकं भवति। एते अरिषड्वर्गः इति नाम्ना अभिधीयते। तेषु प्रथमशत्रुः कामः। "काम एष क्रोध एष रजोगुण समुद्भवः।"[11] कामक्रोधौ रजोगुण जायमानौ भवतः॥

क्रोधाद्भवति सम्मोहः सम्मोहात्स्मृतिविभ्रमः।
स्मृतिभ्रंशाद् बुद्धिनाशो बुद्धिनाशात्प्रणश्यति॥[12]

कामात् क्रोधः सम्भवति, क्रोधात् मोहं जनयति, सम्मोह कारणेन स्मृतिविभ्रमः सम्भवति। स्मृतिभ्रंशात् बुद्धिः विनश्यति। बुद्धिनाशात् विनश्यति मानवः। निश्चियात्मिका बुद्धिरिति ज्ञायते। आधुनिक समाजे व्यक्तित्वविकासाय युक्तायुक्त विचक्षण समन्वितबुद्धिरावश्यकी। क्रोधसमन्वितो भूत्वा युवकाः विचक्षणा रहिताः अकार्याणि कुर्वन्ति। तत्र सम्मोह एव प्रधानकारणमभवत्। यथा कामो सफलतां नाप्नोति तत्र क्रोधं संजयति। क्रोधाभिभूतो मानवः अकार्याणि कुर्वन्ति। क्रोधात् युक्तायुक्तविचक्षणरहितोऽभूत्वा स्मृतिनाशत्वमाप्नोति, स्मृतिनाशेन बुद्धिरपि विनश्यति।

श्रीमद्भगवद्गीता षट्कत्रयेण विभज्यते। प्रथमषट्कः कर्मयोगः प्रथमाध्यायतः

षष्ठाध्यायपर्यन्तं २८० श्लोकसमन्वितः, द्वितीयषट्कः सप्तमाध्यायतः द्वादशाध्यायपर्यन्तः २०९ श्लोकसमन्वितः, तृतीयषट्कः त्रयोदशाध्यायतः अष्टादशाध्यायपर्यन्तः २११ श्लोकसमन्वितः भवति। कर्मयोगे कर्माचरणं कथं करणीयम् इति विषयो अकथयत्।

"कर्मण्येवाधिकारस्ते मा फलेषु कदाचन।
मा कर्म फलहेतुर्भूर्माते सङ्गोस्त्वकर्मणि॥"[13]

इति अहं करोमि इत्यहङ्कारभावनां त्यक्त्वा,, फलविषये आपेक्षां परित्यज्य निष्कामभावनया कर्माचरणं कर्तव्यम्। अत एव गीताचार्यः "योगस्थः कुरु कर्माणि"[14] अहङ्कारममकारान् परित्यज्य, फलप्राप्ति रप्राप्तिविषयेऽपि समस्थितौ भूत्वा कर्माचरणीयम् इति ज्ञायते। "युक्तः कर्मफलं त्यक्त्वा शान्तिमाप्नोति नैष्ठिकीम्, अयुक्तः कामकारेण फले सक्तो निबध्यते।[15] योगयुक्तः कर्मफलविषये आसक्तिं त्यक्त्वा शाश्वतशान्तिमवाप्नोति। अयुक्तः फलापेक्षानुरक्तः कर्माचरणं कृत्वा बद्धो भवति।

एवं रीत्या श्रीमद्भगवद्गीतायां कर्माचरणविषये नित्यव्यवहारविषये, सत्सङ्गविषये च व्यक्तित्वविकासनार्थं विविधविषयाः प्रतिपादिताः।

उपयुक्तग्रन्थसूची :-

1. भर्तृहरि सुभाषितरत्नावलि- भर्तृहरि-जे.पि. पब्लिकेशन्स्, विजयवाडा-५२०००२-२००६
2. गीतामकरन्दः-श्रीविद्याप्रकाशानन्दगिरिः-श्रीशुकब्रह्माश्रमः-श्रीकालहस्ति-२०२१
3. पञ्चतन्त्रम्-विष्णुगुप्तः-मोतीलाल् बेनारसी दास् प्रकाशन् —नई दिल्ली-१९१२
4. अमरकोशः, अमरसिंहः, गुरुबालप्रबोधिका, जयलक्ष्मी पब्लिकेषन्स्, हैदराबाद्, 1996
5. संस्कृतसाहित्येतिहासः, आचार्य बलरामचन्द्रमिश्र, चौखाम्बा विद्याभवन्, वरणासी, 1998
6. उपनिषत्संग्रहः-पण्डितजगदीशशास्त्रि- मोतीलाल् बेनारसी दास् प्रकाशन्-दिल्ली-१९७०
7. संस्कृतशब्दार्थकौस्तुभः, चतुर्वेदी द्वारकाप्रसादशर्मा, रामनारायणलाल् प्रकाशक्, हलहाबाद्, 1957
8. वाचस्पत्यम्, श्रीतारानाथ तर्कवाचस्पति भट्टाचार्येण सङ्कल्पितम्, चौखाम्बा संस्कृतसीरीज्, विद्याविलास प्रेस्, वरणासी, 1962
9. योगसूत्रम्, श्री पतञ्जलिमहर्षिः, चौखाम्बा संस्कृतसीरीज्, विद्याविलास प्रेस्, वरणासी, 1930

10. महाभारतम् भारतभावद्धीपव्याख्या समेतम्, श्री वेदव्यासमहर्षिः पण्डित रामचन्द्रशास्त्री किञ्जवडेकर्, ओरियण्टल् बुक्स् रीप्रिंट् कार्पोरेशन्, आन्सीरोड्, नई दिल्ली, 1979 द्वितीय प्रचुरण
11. श्रीमद्भगवद्गीता, श्री वेदव्यासमहर्षिः, इण्डोलाजिकल् बुक् हउस् बि.एच्.यु. रोड् लङ्का, वारणासी, १९८३

उद्धरणानि :

1.सर्वे भवन्तु सुखिनः सर्वे सन्तु निरामयाः
सर्वे भद्राणि पश्यन्तु मा कश्चित् दुःखभाग्भवेत्॥
गरुडपुरणम्-अ-३५-श्लो-५१
2. श्रीमद्भगवद्गीता-अ-१-श्लो-१
3. वैशेषिकदर्शनम्-काणादः
4. श्रीमद्भगवद्गीता-अ-४-श्लो-८
5.अत्रैव-अ-२-श्लो-७६
6. भजगोविन्दश्लोकाः-मोहमुद्गरम्
7.श्रीमद्भागवतपुराणम्-११-१२-१-७
8. भर्तृहरिसुभाषितानि-नीतिशतकम्-श्लो-१९
9. श्रीमद्भगवद्गीता-अ-१-श्लो-२१
10. अत्रैव-अ-२-श्लो-३-पृ.-२१६
11. अत्रैव-अ-३-श्लो-३७
12. अत्रैव-अ-२-श्लो-३३-पृ.-२७२
13. अत्रैव- श्लो-४७-पृ.-२५४
14. अत्रैव- श्लो-४८-पृ.-२५५
15. अत्रैव-अ-५-श्लो-१२-पृ.-३९९

Cell : 9393392619
Email Id : varalakshmikvrb@gmail.com

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE
PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
SANGAM
Vol. 14, Issue 1
पृष्ठ : 214–219
https://doi.org/10.5281/zenodo.20187050

వేదోపనిషత్తులు - వ్యక్తిత్వవికాసము

డా.జి.అమృతవల్లి తాయారు

అసిస్టెంట్ ప్రొఫెసర్ , ఎస్.కె.ఎస్.డి.మహిళా కళాశాల , యుజి మరియు పి.జి. (అటానమస్), తణుకు.

సంక్షిప్త సారాంశము:- మైత్రీంభజత, అఖిల హృజ్జేత్రీమ్, ఆత్మవదేవపరానపిపశ్యత
యుద్ధంత్యజత, స్పర్ధాంత్యజత, త్యజతపరేషు అక్రమాక్రమణమ్
జననీప్పథినీ కామదుఘూస్తే, జన కోదేవః సకలదయాలుః
దామ్యత, దత్త , దయధ్వంజనతాః శ్రేయోభూయాత్ సకలజనా నామ్

(కంచిమహాస్వామి శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారు)

Key Words : ఆధ్యాత్మికత, వివేకము, జ్ఞానము, వ్యక్తిత్వ వికాసము

స్నేహము, మానవత్వముతో హృదయాలను గెలుచుకో, ఇతరులను కూడా తనవారి వలే చూడండి. యుద్ధాన్ని వదిలిపెట్టండి. అధికారం కోసం అనవసరమైన పోటీలను వదిలిపెట్టండి. ఇతరుల ఆక్రమణలను వదిలిపెట్టండి. దోషపూరితమైన విధానాలను అనుసరించవద్దు. భూమాత మనకు తల్లి ఆమె మనకు కామధేనువువలే అన్ని సమకూరుస్తుంది. భగవంతుడు మనకు తండ్రి ఆయనే మనకు అన్ని సమకూరుస్తాడు. ఆత్మసంయమనం , కలిగివుండటం, మనల్నిమనం నియంత్రించుకోవడం, దానగుణాన్ని కలిగి వుండడం, దయను కలిగి ఉండడం లోకంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో , జీవించాలని కోరుకుందాం.

(దత్త, దామ్యత, దయాధ్వమ్, బృ.ఉ దకారకథ)

1. సర్వేజనాః స్సుఖినోభవన్తు, సర్వేసన్తునిరామయాః, సర్వేభద్రాణిపశ్యన్తు, మాకశ్చిద్ దుఃఖ భాక్ భవేత్

ఐతరేయోపనిషత్ – ఋగ్వేదభాగః

ఈశావాస్య , బృహదారణ్యక – శుక్లయజుర్వేదః

కేన, ఛాందోగ్య – సామవేదః

ప్రశ్న , ముండక , మాండుక్య – అధర్వవేదః

భారతీయజీవిత విధానంలో ఉపనిషత్తులు శోధసారములై ఆధ్యాత్మిక, సాంస్కృతిక , నైతిక, వ్యక్తిత్వ వికాసమునకు మార్గనిర్దేశం చేయుచున్నవి.

సత్యాన్వేషణమ్ :- కేన సుఖతరేషు వర్తామవహే బ్రహ్మవిదో వ్యవస్థాన్ **(శ్వేతాశ్వతరోపనిషత్) (ప్ర. అ)**

ఈ అనంతమైన విశ్వంలో జీవుడు అణు స్వరూపుఁ, కాలం అనంతమైనది. జీవుని ఆయుస్సు 100 సంవత్సరములు.

సృష్టికారకుడు ఎవడు, శాసనకర్త, ఎవడు, మానవుని యొక్క జన్మరహస్యము ఏమిటి? మరణానంతర అవస్థ ఎటువంటిది, వ్యక్తిత్వవికాసము, స్వీయ క్రమశిక్షణ, స్వీయ రక్షణ, వీటి అన్నింటికీ సమాధానమే ఉపనిషత్తులు అనడంలో సందేహం లేదు.

पूर्णमदः पूर्णमदं पूर्णात्पर्ण मुदच्यते।
पूर्णस्यपूर्णमादाय पूर्णमेववशिष्यते

పూర్ణమదః పూర్ణమదం పూర్ణాతూపర్ణముదచ్యతే.

పూర్ణస్యపూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే (బృ . 5-1-1)

సత్యం జ్ఞానమనస్తం బ్రహ్మ **(తై. బ్ర.వ.ప్ర -1)**

తస్యోపనిషత్ సత్యస్యసత్యమ్ **(బృ.2-1-20)**

సత్యమేవ జయతే, నానృతః **(ము.తృ.ప్ర -6)**

ఎవరైతే యజ్ఞముచేత, బ్రహ్మచర్యము చేత పరమాత్మను తెలుసుకుంటారో అతను పరమాత్మను పొందగలడు **(ఛాందోగ్యం)**

చతురాశ్రమాలలో బ్రహ్మచర్యాశ్రమం మొదటి ఆశ్రమం, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమాలు కూడా మోక్షసాధకాలే అందులో బ్రహ్మచర్యాశ్రమం వ్యక్తిత్వవికాసానికి పునాది.

ఓం భూర్భువస్సువః తత్ సవితృవరేణ్యం భర్గోదేవస్యధీమహి ధియో, యోనః ప్రచోదయాత్.

జ్ఞానస్వరూపుడు, జగత్కారణభూతుడు, తేజస్వరూపుడు, మంగళకరుడు అయిన పరమాత్మను మనం ఉపాసిద్దాం. ఆయన మనకు జ్ఞాన్రపదాత. సద్బుద్ధిని ప్రసాదించగలడు. జ్ఞాన, ధర్మ, త్యాగ మార్గములు,

వ్యక్తిత్వవికాసము, ఇంద్రియ నిగ్రహము, స్వీయ క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ ఆచార్యునిచే బోధింపబడు ప్రాధమిక విషయాలు.

ప్రాచీన విద్యావిధానములో 10 విభాగాలు కలవు.

1. వేదాధ్యయనము – నిరుక్తము, శిక్ష , వ్యాకరణము, ఛందః మరియు భాషా విషయపరమైన విజ్ఞానము.
2. వేదాంత శాస్త్రము – ఉపనిషత్తులు, తర్క, న్యాయ , మీమాంసా, మానసిక శాస్త్రాలు.
3. ఆయుర్వేదం – శరీర , జన్తు, వృక్ష , ప్రకృతి శాస్త్రాలు
4. జ్యోతిషము , గణితము , భూగోళ శాస్త్రం , భూ గర్భ శాస్త్రం
5. ధనుర్వేదము – సైనిక శిక్షణము
6. శిల్ప శాస్త్రము – చిత్రలేఖనము, శిల్ప , దేవాలయనిర్మాణము
7. అర్థ శాస్త్రము – ఆర్థిక రాజకీయ శాస్త్రం, ప్రభుత్వవిధానం
8. ధర్మశాస్త్రం – న్యాయ , సామాజిక శాస్త్రములు
9. గాంధర్వ వేదం – సంగీత, నాట్యశాస్త్రాలు
10. వృత్తి విద్యా – వ్యవసాయం, వాణిజ్యం , హస్త కళలు , ఉద్యాన పోషణము పశు పోషణము.

ధర్మం , సత్యం , తపస్సు, ఇంద్రియ నిగ్రహం, హృదయ నైర్మల్యం ఇవి అన్ని గురుముఖతః అధ్యయనమువలన ఏర్పడి సమాజాభివృద్ధికి కావలసిన పౌరులుగా తయారు అవుతారు.

యః ఛందసామృషభో విశ్వరూపః సమేంద్రోమేధయా స్పృణోతు.

శరీరం మే విచర్షణమే జిహ్వామే మధూత్తమా, కర్ణాభ్యాంభూరి విశ్రువమే **(శిక్ష. చతుర్థ అనువాకం)**

వేద మంత్రములు ఎవనిని పరమ పురుషుడని తెలుపుచున్నవో, ఎవరు న్యాయమైన కోరికలను తీర్చునో, అట్టి పరమాత్మనీకు బుద్ధ బలమును ప్రసాదించుగాక.

నా శరీరము బల, ఆరోగ్యములు గలది యై ప్రకాశించుగాక , నా నాలుక మధుర వాక్కుగా ఉండుగాక, నా చెవులు ఎల్లప్పుడు యోగ్యమైన వాటినే వినుచుండుగాక.

చరకసంహితయందు జీవుడు ఆరోగ్యముగా ఉండవలెనన్నా

ఆహారః , స్వప్నః (నిద్ర) బ్రహ్మచర్యం ఈ మూడు ముఖ్యమైన నియములు పాటించవలెనని తెలియజేసినాడు.

1. మాతృదేవోభవ, పితృదేవోభవ , ఆచార్య దేవోభవ, అతిథిదేవో భవ. **(తై.శ. 11 అ)**

యాన్యన వద్యాని కర్మాణి తాని సేవితవ్యాని, నో ఇతరాణి

ఏపనులు నింద్యములు కావో ఆ పనులు చేయదగినవి. ఇతరములు ఆచరింపదగినవి కావు.

2. సత్యం వద, ధర్మంచర, స్వాధ్యాయప్రపవచనాభ్యాంన ప్రమాదితవ్యమ్,

ధర్మాన్న ప్రమదితవ్యమ్, సత్యాన్ని ప్రమదితవ్యమ్, దేవ, పితృ కార్యాభ్యాం న ప్రమదితవ్యమ్ **(తై.ఉ.శి.ఏ.అ)**

3. అన్నం నపరిచక్షీత. తద్వ్రతమ్

అన్నం బహుకుర్వీత, తద్వ్రతమ్

(అన్నమును పాడవేయకూడదు. అది వ్రతముగా భావించవలెను, అన్నమును వృద్ధి చేసి (వ్యవసాయము) బహుజనోపయుక్తముగా చేయుము.

స కంచసపసతౌ ప్రత్యాచక్షీత, తద్వ్రతమ్ , తస్మాద్యయా కయాచ విధియా బహ్వన్నం ప్రాప్నుయాత్

గృహమునకు వచ్చిన యే అతిథిని నిరాకరించరాదు. అది వ్రతముగా భావించవలెను. అందువలన బహుజనోపయుక్తముగా చేయుటకై సమృద్ధిగా న్యాయబద్ధముగా అన్నము సంపాదించవలెను.

4. ఈ శావాస్యమిదగ్ సర్వం, యత్కిఞ్చజ్జగత్యాంజగత్

తేనత్యక్తేనభుఞ్జధా, మాగృధః కస్యస్విద్ధనమ్

(ఈ మంత్రము యొక్క ఉద్దేశము 'సర్వేజనాః సుఖినోభవన్తు' అని మానవులు తోటి మానవులను , మానవ సంఘములు సాటి మానవసంఘములను, మానవజాతులు తోటిమానవజాతులను అణగద్రొక్కి వారి అస్తిత్వమును, ఆస్తిని, సంపదను అపహరించకూడదని ఈ మహామంత్రము శాసించుచున్నది. లోకములో శాంతి, ప్రేమ, సోదరత్వము వర్ధిల్లును, మానవజాతి నైతిక విలువలతో ప్రకాశించెదరు. నైతిక విలువలు ఎప్పుడు మానవజాతి కలిగి దురో అప్పుడు వ్యక్తిత్వ వికాసము కలిగి ఉందురు.

దామ్యత, దత్త , దయ ధ్వమితి తదేతత్త్రయంశిక్షేత్. ధమం, దానం, దయామితి **(బృ.5-2-3)**

ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండు. దానముచేయుము దయనుకల్గి ఉండుము.

శ్రద్ధయాదేయం, అశ్రద్ధయా దేయం, శ్రియాదేయం , హ్రియాదేయం, భయాదేయం, సంవిదాదేయం

(తై.ఉ.శి.శ. ఏకాదశానువాకం)

తపస్సు, త్యాగము, అందరి యందును సమభావము, అహింస, సత్యము అనునవి ఈ యజ్ఞమునకు దక్షిణలు (అనగా ఈ మూడు లక్షణములు వ్యక్తి యొక్క శారీరక, మానసిక వికాసమునకు తోడ్పడును.

సత్యాన్న ప్రమదితవ్యం, ధర్మాన్న ప్రమదితవ్యం, కుశలాన్న ప్రమదితవ్యం భూత్యైనప్రమదితవ్యం

(తై.శి.ఏకాదశ.అ)

సత్యము, ధర్మము, యోగ్యమైన పనులు, పరోపకార కార్యములనుండి ఎన్నడు తప్పిపోకుము.

ఋతంచస్వాధ్యాయ ప్రవచన్చే, సత్యంచ స్వాధ్యాయప్రపవచనేచ,

తపశ్చ స్వాధ్యాయప్రవచనేచ, దమశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ, శమశ్చ

స్వాధ్యాయ ప్రవచనేచ అగ్నయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ, అగ్నిహోత్రం చ

స్వాధ్యాయ ప్రవచనేచ, అతిధయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ, మానుషంచ

స్వాధ్యాయ ప్రవచనేచ, ప్రజాచ , ప్రజనశ్చ , ప్రజాతిశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ

ధర్మము, సత్యము ఇంద్రియ నిగ్రహము, మనః శుద్ధత్వము, అగ్నిహోత్రాది కార్య్రకమములను గూర్చి, అతిధిని గౌరవించుట , సిరిసంపదలకు , ప్రపంచ వ్యవహారములకు కావలసిన, లౌకికజీవితమునకు కావల్సిన విద్యలను బాగుగా తెలుసుకొని ఇతరులకు బోధించవలెను. పిల్లల పెంపకము, ధర్మపత్నికి సంబంధించిన, కుటుంబధర్మములను గూర్చి బోధించవలెను.

ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత **(క.ఉ.ప్ర. అ.తృ.ప్ర)**

అసతోమా సద్గమయా, తమసోమా జ్యోతిర్గమయా , మృత్యోర్మాఅమృంతగమయ **(బృ.1.అ.3.బ్ర)**

హే భగవన్ నీ సర్వాంగములు , ఇంద్రియములు, స్వధర్మ నిర్వహణకు సమాజ పరిరక్షణకు ఉపయోగించగల శక్తిని శ్రద్ధను ఇవ్వవలసినదని ప్రార్థిస్తున్నాను. అసత్యము నుండి, సత్యమార్గము, అజ్ఞానము నుండి జ్ఞాన మార్గము, మరణము నుండి శాశ్వతానందము ఇచ్చెదవుగాక.

మానవ జాతి ప్రశాంతమైన జీవితముగడుపుటకు, జాతీయ నాగరికతకు పునాది ఉపనిషత్తులు అనుటలో ఎటువంటి సందేహము లేదు. వీటిని సరిగా అర్థము చేసికొని భావి తరాలవారికి అందించిన ఎడల నవ్యభారత జాతీయజీవవాహినిగా ప్రవహించగలదు. నేటి యువతరంలో నూతన చైతన్యము కలిగి నిస్సహాయతకు బదులు ఆత్మవిశ్వాసము, ఆత్మశక్తి, ఆత్మస్వాతంత్ర్యము, ధైర్యము, పరమతసహనం, సోదరభావం, ఐకమత్యం, దైవభక్తి, పారమార్థిక చింతనం, అహింస, సత్యం, స్వార్థము విడనాడుట, మానవ సేవాను రక్తి, దేశోద్ధరణాసక్తి , మొదలగుసద్గుణములు కలిగి వ్యక్తిత్వ వికాసముకలవారై ఉజ్జ్వలభారతావనని ప్రగతి పథంలో నడిపించగలరు.

భద్రం కర్ణేంభశృణుయామదేవా,

భద్రం పశ్యేభ అక్షుభిః యజత్రాః

స్థిరైరంగైః స్తుష్టువాగుంస్తతనూభిః

వ్యశేమ దేవహితం యదాయుః

ఈ శాంతి మంత్రము భారతీయసనాతన ధర్మము యొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది. మా చెవులు ఎల్లప్పుడు శుభమైన దానినే వినుగాక, మా కళ్ళు ఎప్పుడూ శుభమైన దానినే దర్శించుగాక. మాకు మంచి ఆయుస్సు దేహదారుఢ్యము కలుగజేసి, భగవంతుడు ఇచ్చిన ఆయుస్సును (జీవితమును) అనుభవించెదముగాక.

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 220–223
https://doi.org/10.5281/zenodo.20187050

भगवद्गीता अनुसरेण व्यक्तित्व निर्माणं एकम् शास्त्रीयमवलोकनम्

Dr. A. Ramakrishna, Assistant Professor Sanskrit Department
Dr. B. Vinayakudu, Lecturer in Sanskrit
R. Keertan, Branch : I, B.Sc. AI
G. Kalyani, Branch : I, BCA
SIR C. R. REDDY DEGREE COLLEGE, ELURU

प्रस्तावना

मानवव्यक्तित्वनिर्माणे नैतिकमूल्यानां तत्वचिन्तनस्य च महान् महत्त्वं दृश्यते, तत्र भगवद्गीता व्यक्तित्वविकासस्य मौलिकं दर्शनं ददाति । व्यक्तेः स्वधर्मपालनेन निःस्वार्थकर्मणा च कर्तव्यपरायणभावः सुसंस्कृति धैर्ययुक्तं समतासंपन्नं च व्यक्तित्वं उत्पादयति ।

कर्तव्यपरायणताया दर्शनम्

गीता–शास्त्रे कर्तव्यं केवलं बाह्यकर्तव्यसूचना न परीतं, किन्तु स्वस्वभावानुकूलं स्वधर्मरूपं नैतिकदायित्वं रूपेण विवक्षितम् । यत् स्वधर्मसमन्वितं कर्तव्यं निःस्वार्थतया क्रियते, तदेव अन्तःकरणशुद्धेः, आत्मविश्वासस्य, व्यक्तित्वस्थैर्यस्य च बीजरूपेण भवति ।

गीता–दर्शनस्य केन्द्रीयतत्त्वं यत् – "कर्तव्यं कुर्वीत, फलेनानुसङ्गं मा कार्षीः" इति निष्कामकर्मयोगः, अस्य आचरिते कर्तव्यपरायणता आत्मानुशासनरूपेण व्यक्तित्वे जागरूकतां, संयमं, धैर्यं च संवर्धयति ।

स्वधर्मपालनं च व्यक्तित्वविकासः

गीता–शास्त्रे स्वधर्मस्य, यः स्वभावानुगुणो वृत्तिपर्यायः, विशेषोच्चारणेन सम्यग्दर्शनं कृतम् । "स्वधर्मे निधानं श्रेयः" इत्यादि वचनेन स्वकर्तव्यानुष्ठानं व्यक्तेः अन्तःशक्तिविकासस्य, नैतिकसाहसस्य, अखण्डसमर्पणस्य च मूलकारणं भवतीति निरूप्यते ।

स्वधर्मपालनशीलः पुरुषः स्वकर्तव्ये स्थिरभावं, निर्णयशक्तिं, उत्तरदायित्वबुद्धिं च अवाप्तुं शक्नोति; एते गुणा व्यक्तित्वनिर्माणे नेतृत्वशक्तेः, नैतिकगौरवस्य, सामाजिकविश्वासस्य च आधाररूपेण दृश्यन्ते ।

निष्कामकर्मयोगः कर्तव्यपरायणताया आधारः

भगवद्गीता निष्कामकर्मयोगं व्यक्तित्वशुद्धेः केन्द्रीयमार्गरूपेण निर्दिशति । कर्माणि कर्तव्यानि, न तु फलासक्तिरेव प्रेरणा; एषा वृत्तिः कर्तव्यपरायणतां लोभ, भय, स्पर्धा, मानापमानाद्यतिक्रमणेन सत्त्वगुणपरिपोषे स्थापयति ।

निष्कामकर्मयोगी व्यक्तिः –

- स्वकर्तव्ये एकाग्रतया प्रवर्तते, परिणामेषु समत्वबुद्धिं धारयति ।
- असफलतासु अपि आत्मदमनं धृतिं च न जहाति, यतो हि कर्म एव तस्य साधनं, न बाह्यफलम् ।

एवं दीर्घकालिकनिष्कामकर्माभ्यासेन व्यक्तेः चित्तप्रसादः, साहसयुक्तं धैर्यम्, नीतिपरायणता च दृढीभवति, या व्यक्तित्वविकासस्य मूलधुरा भवति ।

समत्वबुद्धिः स्थैर्यं च

गीता–दर्शने "समत्वं योग उच्यते" इति, लाभालाभ, जयापजयरूपद्वन्द्वेषु समचित्ततां योगरूपां निरूपयति । समत्वबुद्धिमन्तः कर्तव्यपरायणाः जनाः प्रसङ्गद्वेषरहितं निर्णयशक्तिं, भावनात्मक–बौद्धिकसमतोलं च व्यक्तित्वं वहन्ति ।

एवं समत्वस्थितप्रज्ञस्य व्यक्तित्वलक्षणानि –

- प्रतिक्रियायां न त्वरितत्वम्, किन्तु विवेकपूर्णविचारपूर्वकं आचरणम् ।
- संकटेषु अपि न धैर्यभङ्गः, अपि तु समाधानपरायणता च मानसिकक्षमता ।

एते गुणाः आन्तरिकस्थैर्यं निर्माय निर्णयनेतृत्वं, सामाजिकविश्वसनीयतां च विकसितवन्ति, येन व्यक्तित्वं गाम्भीर्योपेतं भवति ।

श्रद्धा–सङ्कल्पौ च आत्मविश्वासः

गीता–शास्त्रे श्रद्धाया महत्त्वं विशेषतया प्रतिपादितम्, या व्यक्तित्वे आत्मविश्वासस्य, ध्येयनिष्ठायाः च मूलशक्तिरीत्या प्रसिद्धा । श्रद्धावान् कर्तव्यपरायणः व्यक्ति स्वधर्ममार्गे दीर्घकालं विनिवर्तितुं न शक्नोति, संकटेष्वपि आस्तिक्यभावेन, भगवदाधारभावेन च धैर्यं धारयति ।

श्रद्धासहितः दृढसङ्कल्पः युवजनानां व्यक्तित्वे –

- दीर्घकालिकलक्ष्यनिष्ठां,
- असफलतासु अपि पुनःप्रयत्नप्रवृत्तिं,
- स्वसंस्कारपरिरक्षणं च पुष्णाति ।

एवं श्रद्धा–सङ्कल्पसंयुक्ता कर्तव्यपरायणता व्यक्तित्वं न केवलं व्यावसायिकसफलतायाम्, किं तु आध्यात्मिकसमृद्धौ अपि प्रपूरयति ।

नैतिकमूल्यपरायणता च सामाजिकव्यक्तित्वम्

भगवद्गीता धैर्य, क्षमा, दया, शौच, स्वाध्याय, दाक्षिण्यादीनि गुणान् ब्राह्म्य–दैवीगुणान् इति निर्देशयति, ये गुणा कर्तव्यपरायणस्य व्यक्तेः सामाजिकव्यक्तित्वं निर्दिशन्ति । एतादृशो व्यक्ति –

- स्वकर्तव्यमार्गे न केवलं आत्महितं, अपि तु लोकसंग्रहार्थं च प्रवर्तते ।
- सहयोग, न्यायभावना, विश्वासार्हता, सेवाभावना इत्यादिभिः गुणैः समाजे आदर्शरूपेण स्थाप्यते ।

एवं गीता–प्रदर्शिताः नैतिकगुणाः कर्तव्यपरायणतां सार्वत्रिकहिताभियुक्त्या संयोजयन्ति, येन व्यक्तित्वं दयाशील–न्यायनिष्ठ–सामंजस्यमयम् भवति ।

आध्यात्मिकदृष्ट्या कर्तव्यपरायणता

गीता–दर्शने कर्तव्यपालनं केवलं लौकिक–व्यावहारिकनियमपालनं न, किन्तु ईश्वरार्पणभावेन कृतं कर्माद्वारा आत्मशुद्धेः साधनमिति प्रतीयते । "ईश्वरप्रणिधान–बुद्ध्या कर्तव्यपालनम्" इति भावः व्यक्तित्वे नम्रतां, अहंकारशैथिल्यं, कृतज्ञतां च वर्धयति ।

एवं कर्तव्यपरायणः योगी –

- कर्माणि ईश्वरसमर्पितानि मन्यते, अतः तस्य दुर्लभाः अपि कर्तव्यव्यवस्थाः तपोभावेन स्वीकृताः भवन्ति ।
- आध्यात्मिक–अहंकाररहितम् व्यक्तित्वं धारयन् अनुकम्पासहितं नेतृत्वं प्रदर्शयति ।

एषा आध्यात्मिक–कर्तव्यपरायणता व्यक्तित्वस्य आध्यात्मिकपरिमाणं दृढीकृत्य, सम्पूर्ण–पुरुषार्थसमन्वितं जीवनमार्गं दर्शयति ।

व्यक्तित्वविकासे गीता–तत्त्वानां आधुनिकप्रयोजनम्

अधुना व्यक्तित्वविकासप्रशिक्षणेषु कृत्रिम–कौशलप्रशिक्षणानां प्रवृत्तिः बहुशः दृश्यते; तु गीता–दर्शनं कर्तव्यपरायणतां मनोनिग्रहम्, नैतिकदृढतां, आध्यात्मिकसमतोलं च दीर्घकालिकरूपेण विकसितुं समर्थम् ।

आधुनिकशोधेषु अपि भगवद्गीताया शिक्षाः आध्यात्मिकव्यक्तित्वनिर्माणे, मानसिकस्वास्थ्यवृद्धौ, तनाव–उत्पीडन–निवृत्तौ च प्रभावी इति निदर्शितम् । विशिष्टशोधप्रबन्धाः दर्शयन्ति यत्, गीता–विचारित–कर्मयोग–भक्तियोग–ज्ञानयोग–समन्वितजीवनम् व्यक्तेः आत्मबोधं, नैतिकशौर्यं, करुणामयव्यवहारं च पुष्णाति ।

एवं, कर्तव्यपरायणता गीता–समन्वित–सम्यग्दर्शनरूपेण यदा शिक्षायां, प्रशासनव्यवस्थायां, पारिवारिकजीवने च आचर्यते, तदा समग्रव्यक्तित्व–विकासः, सामूहिक–सामाजिक–कल्याणश्च संपद्यते ।

उपसंहारः

एवं समग्रदृष्ट्या अवलोक्यते यत्, भगवद्गीतादर्शित–कर्तव्यपरायणता व्यक्तित्वनिर्माणे केवलं एका नैतिकसूचना न, किन्तु समग्र–आध्यात्मिक–मानसिक–सामाजिक–विकासप्रक्रिया अस्ति । स्वधर्मपालनं, निष्कामकर्मयोगः, समत्वबुद्धिः, श्रद्धासङ्कल्पसमन्वितः आत्मविश्वासः, नैतिक–आध्यात्मिक–दृष्टयः च एकत्र मिलित्वा व्यक्तित्वं धैर्यं, करुणा, सत्यनिष्ठा, नेतृत्वशक्ति, आत्मशुद्धि, लोकसंग्रहपरायणता च गुणैः सम्पन्नं कुर्वन्ति ।

तस्मात् "भगवद्गीता अनुसरेण व्यक्तित्व निर्माणं एकम् शास्त्रीयमवलोकनम्" इत्यस्य निष्कर्षो भवति यत्, गीता–प्रदर्शिता कर्तव्यदृष्टिः यदा जीवनसर्वाङ्गेषु व्यावहारिकतया स्वरूपीकृता भवति, तदा व्यक्तित्वं न केवलं स्वतः पूर्णं भवति, किं तु समाजस्यापि कल्याणकारिणं प्रकाशस्तम्भं रूपेण प्रतिष्ठते ।

उपयुक्त ग्रन्थसूची (Bibliography)

1. श्रीमद्भगवद्गीता, विभिन्नसंस्करणानि, गीता–प्रकाशन–संस्थाः, भारतम्।
2. "Influence of Bhagavad Gita on the Development of Spiritual Personality", Indian Journal of Positive Psychology (IJIP) इति नियतकालिके प्रकाशितः शोधप्रबन्धः।
3. "The usefulness of Shrimad Bhagwat Gita in personality development", Knowledgeable Research Journal इत्यत्र प्रकाशितः लेखः।
4. Himalayan Yoga Institute, "Human Duty in the Bhagavad Gita" – ऑनलाइन–लेखः।
5. Learn Gita Live Gita तथा अन्यैः वेब–स्रोतैः प्रकाशिताः भगवद्गीताया व्यक्तित्वविकास–सम्बद्धाः विवेचनात्मकाः लेखाः।

✉: dr.ramakrishna99@gmail.com ✉: vinayakudubale777@gmail.com
✉: keertanrompicharla@gmail.com ✉: kalyanigedda37@gmail.com

संगम Impact Factor : 7.834
Website : www.ginajournal.com
ISSN : 2321-8037
SANGAM
गीना देवी शोध संस्थान द्वारा प्रकाशित बहुभाषिक–बहुविषयक शोध को समर्पित अंतर्राष्ट्रीय मासिक
AN INTERNATIONAL MULTIDISCIPLINARY MONTHLY MULTI LANGUAGE PEER REVIEWED REFEREED RESEARCH JOURNAL
Vol. 14, Issue 1
पृष्ठ : 224–229
https://doi.org/10.5281/zenodo.20187050

महिलासाधिकारता – प्राचीनाधुनिकपरिप्रेक्षा

Dr. P. Srivalli
Lecturer in Sanskrit, SKR GDC (W), Rajamahendravaram.

सारांशः

भारतीयसंस्कृतौ महिलानां स्थानं प्राचीनकालात् एव गौरवपूर्णम् आसीत्। वैदिककाले स्त्रियः शिक्षायां, तत्त्वचिन्तायां, यज्ञकर्मणि च रामानभागिन्यः आरान्। मध्यकाले तासां स्थितिः किञ्चित् अवनता अभवत्। आधुनिककाले पुनः महिलासाधिकारता अभिवृद्धिं प्राप्तवती। अस्मिन् शोधलेखे वैदिककालात् आधुनिककालपर्यन्तं शिक्षितमहिलानां योगदानं, अधिकाराः, च विवेच्यन्ते।

प्रस्तावना

"यत्र नार्यस्तु पूज्यन्ते रमन्ते तत्र देवताः"
— *मनुस्मृतिः (३. ५६)*

अनेन वचनेन स्पष्टं भवति यत् भारतीयसमाजे महिलानां महत्त्वपूर्णं स्थानम् अस्ति। समाजस्य सम्यग्विकासः महिलानां सशक्तीकरणेन एव सम्भवति।

अतः अस्मिन् लेखे प्राचीन–आधुनिकपरिप्रेक्ष्ये महिलासाधिकारतायाः स्वरूपं निरूप्यते।

वैदिककाले महिलाः

वैदिककालः महिलानां स्वर्णयुगः इति कथ्यते। तस्मिन् काले स्त्रियः—

- वेदाध्ययनम् अकुर्वन्
- उपनयनसंस्कारं प्राप्नुवन्
- यज्ञकर्मणि सहभागीभवन्ति स्म

शास्त्रीयप्रमाणम्

"अहं रुद्रेभिर्वसुभिश्चरामि..."
— *ऋग्वेदः (१०.१२५) – देवीसूक्तम्*

अयं सूक्तः स्त्रीणां आध्यात्मिकसामर्थ्यं दर्शयति।

प्रसिद्धाः विदुषीमहिलाः

- **गार्गी वाचक्नवी** – ब्रह्मविद्यायां प्रख्याता
- **मैत्रेयी** – आत्मविद्यायाः जिज्ञासुः
- **लोपामुद्रा** – ऋग्वेदस्य मन्त्रद्रष्ट्री

"येनाहं नामृता स्याम् किं अहं तेन कुर्याम्"
— *बृहदारण्यकोपनिषद् (२.४.३) – मैत्रेयीसंवादः*

1. वैदिककाले स्त्रीशिक्षायाः विस्तृतविवरणम्

वैदिकसमये स्त्रियः द्विविधाः आसन्—
(१) ब्राह्मवादिन्यः – या वेदानधीयन्ते, ब्रह्मविद्यायां च प्रवृत्ताः आसन्।
(२) सद्यःवध्वः – या विवाहपर्यन्तं शिक्षां प्राप्नुवन्ति स्म।

अस्मिन् विषये धर्मसूत्रेषु संकेतः दृश्यते—

"उद्वाहे नारीणां ब्रह्मचर्यं विधीयते"
— धर्मसूत्रसन्दर्भः

अनेन स्पष्टं भवति यत् स्त्रियः अपि ब्रह्मचर्यव्रतं सम्यगाचरन्ति स्म, तथा च तासां शिक्षायाः अधिकारः स्वीकृतः आसीत्।

2. ऋग्वेदे स्त्रीणां स्थानम्

ऋग्वेदे बहवः सूक्ताः स्त्रीभिः दृष्टाः सन्ति, येन तासां मन्त्रद्रष्टृत्वं सिद्ध्यति।

उदाहरणरूपेण—

- लोपामुद्रासूक्तम् — ऋग्वेदः (१.१७९)
- अपालासूक्तम् — ऋग्वेदः (८.९१)
- विश्ववारा — ऋषिका

तत्र अपाला ऋषिकायाः मन्त्रः—

"अपाला त्वा वृष्णे वयं हवामहे"
— ऋग्वेदः (८.९१)

अनेन ज्ञायते यत् स्त्रियः केवलं शिक्षिताः एव न, अपि तु मन्त्रद्रष्टारः अपि आसन्।

3. उपनिषदकाले स्त्रीविदुषीणां भूमिका

उपनिषद्सु स्त्रियः उच्चकोटितत्त्वचिन्तायां सहभागीभवन्ति स्म।

गार्गी–याज्ञवल्क्यसंवादे—

"यदिदं सर्वं आपो वा आकाशे प्रतिष्ठितम्"
— बृहदारण्यकोपनिषद् (३.८)

गार्गी नाम विदुषी याज्ञवल्क्यं प्रति गूढप्रश्नान् पृच्छति, यत् स्त्रीणां गम्भीरबौद्धिकशक्तेः द्योतकं भवति।

तथैव मैत्रेयीवचनम्—

"येनाहं नामृता स्याम् किं अहं तेन कुर्याम्"
— बृहदारण्यकोपनिषद् (२.४.३)

4. रामायणे महाभारते च महिलाः

रामायणे सीता नाम नायिका धर्मनिष्ठायाः, पतिव्रतधर्मस्य च आदर्शरूपेण दृश्यते।

महाभारते द्रौपदी न्यायबुद्ध्या, धैर्येण च प्रसिद्धा।

"धर्मो रक्षति रक्षितः"
— महाभारतसन्दर्भः

इतिहासनायिकाः स्त्रियः धर्म, न्याय, साहसस्य प्रतीकाः आसन्।

5. मध्यकाले पतनस्य गहनविश्लेषणम्

मध्यकाले स्त्रीणां सामाजिकस्थितिः अवनता अभवत्।

तस्य कारणानि—

- स्त्रीशिक्षायाः न्यूनता
- पर्दाप्रथायाः प्रचलनम्
- सतीप्रथायाः अस्तित्वम्
- सामाजिकसंकीर्णमानसिकता

एतेषां कारणानां प्रभावेण महिलानां स्वातन्त्र्यं, अधिकाराश्च सीमिताः अभवन्।

6. आधुनिकसुधारकाः

आधुनिककाले महिलासाधिकारतायाः उन्नत्यर्थं अनेकाः समाजसुधारकाः प्रयत्नवन्तः—

- राजाराममोहनरायः – सतीप्रथाया निवारणम् अकरोत्।
- ईश्वरचन्द्रविद्यासागरः – विधवाविवाहस्य समर्थनं कृतवान्।
- महात्मा गांधी – स्त्रीशक्तेः प्रोत्साहनं कृतवान्।

7. भारतीयसंविधाने महिलासाधिकारता

भारतीयसंविधानं महिलानां समानाधिकारान् विधत्ते।

मुख्याः अनुच्छेदाः—

- Article 14 – समता
- Article 15 – भेदभावनिषेधः
- Article 16 – समानअवसरप्रदानम्

एते अनुच्छेदाः आधुनिकभारते महिलासशक्तीकरणस्य मूलाधाराः सन्ति।

उत्तरवैदिक–मध्यकालीनपरिस्थितिः

उत्तरवैदिककाले महिलानां स्थिति: अवनता अभवत्।

कारणानि

- सामाजिकनियमाः कठोराः अभवन्
- बालविवाहप्रथा
- शिक्षायाः अभावः

तथापि, भक्ति-आन्दोलनकाले महिलाः पुनः प्रख्याताः अभवन्।

प्रमुखाः महिलाः

- **आण्डाळ् (गोदादेवी)** – वैष्णवभक्तिकवयित्री
- **अक्कमहादेवी** – वीरशैवानुसारिणी
- **मीराबाई** – कृष्णभक्तिपरायणा

"भक्त्या त्वनन्यया शक्य अहमेवंविधोऽर्जुन"
— *भगवद्गीता (११.५४)*

आधुनिककाले महिलाः

आधुनिककाले महिलानां स्थितिः अत्यन्तं सुधारिता।

मुख्यविकासाः

- शिक्षायाः अधिकारः
- राजनैतिकसहभागिता
- आर्थिकस्वावलम्बनम्

प्रमुखाः महिलाः

- **सरोजिनी नायडू** – कवयित्री, स्वतन्त्रतासेनानी
- **इन्दिरा गान्धी** – भारतस्य प्रथमामहिलाप्रधानमन्त्री

- **सावित्रीबाई फुले** – महिलाशिक्षायाः प्रवर्तिका
- **कल्पना चावला** – अन्तरिक्षयात्री

महिलासाधिकारता

महिलासाधिकारता नाम—
स्त्रीणां समानाधिकारप्रदानम्।

मुख्यतत्त्वानि

- शिक्षा
- स्वावलम्बनम्
- राजनैतिकाधिकाराः
- विधिसंरक्षणम्

"न स्त्री स्वातन्त्र्यमर्हति" इति प्राचीनवाक्यानि सन्ति, किन्तु आधुनिकसमाजे तस्य प्रतिपक्षे **"स्त्री स्वातन्त्र्यं समाजस्य विकासस्य आधारः"** इति स्वीकृतम्।

तुलनात्मकविश्लेषणम्

पक्षः	**वैदिककालः**	**मध्यकालः**	**आधुनिककालः**
शिक्षा	समाना	न्यूनता	व्यापकता
स्थानम्	उच्चम्	अवनतम्	समता
योगदानम्	तत्त्वचिन्तनम्	भक्तिसाहित्यं	सर्वक्षेत्रेषु

उपसंहारः

प्राचीनकाले महिलाः उच्चस्थानं प्राप्नुवन्, मध्यकाले तासां स्थितिः अवनता, आधुनिककाले पुनः उत्थानम् अभवत्।

अतः महिलासाधिकारता समाजस्य समग्रविकासाय अत्यावश्यकम्।

संदर्भसूची

1. **ऋग्वेदः** – विशेषतः १०.१२५ (देवीसूक्तम्)
2. **बृहदारण्यकोपनिषद्** – २.४ (मैत्रेयी–याज्ञवल्क्यसंवादः)
3. **मनुस्मृतिः** – अध्याय ३
4. **भगवद्गीता** – अध्याय ११
5. Altekar, A.S. – *The Position of Women in Hindu Civilization*
6. Government of India Reports on Women Empowerment
7. UNESCO Reports on Gender Equality

prabhalasv@gcrjy.ac.in
PH-No- +919640604153

Brochure Release of International Conference on Ancient Indian Literature and Personality Development

ABN ఆంధ్రజ్యోతి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

వచ్చే నెలలో అంతర్జాతీయ సదస్సు

ఏలూరు ఆర్బన్, డిసెంబరు 23 (ఆంధ్ర జ్యోతి): ప్రాచీన భారతీయ సాహిత్యం అనే అంశంపై జనవరి 8, 9 తేదీల్లో ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ తెలిపారు. మంగళవారం కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రాచీన బాపా విశిష్ట అధ్యయన కేంద్రం సహకారంతో నిర్వహించే ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా వున్న ప్రఖ్యాత పండితులు, పరిశోధకులు, భాషావేత్తలు ఒకే వేదిక పైకివచ్చి చర్చల్లో పాల్గొంటారని వివరించారు. వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, భగవద్గీత, రామాయణం, మహాభారతం నుంచి నైతిక విలువలు, వ్యక్తిత్వ నిర్మాణం, నీతి, సుభాషిత సాహిత్యం, ప్రాచీన సాహిత్యంలో స్త్రీ వ్యక్తిత్వం, మహిళా సాధికారత వంటి అంశాలపై విస్తృత చర్చలు జరుగుతాయన్నారు. కళాశాల హిందీ, తెలుగు విభాగాధిపతి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ మహాలక్ష్మి.అధ్యాపకులు జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

24/12/2025 | ELURU DISTRICT | Page : 7
Source : https://epaper.andhrajyothy.com

8,9 తేదీలలో భారతీయ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసంపై వర్క్‌షాప్



ఏలూరు, మేజర్ న్యూస్ : స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలోని తెలుగు, హిందీ విభాగం వారు ప్రాచీన భారతీయ సాహిత్యం – వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై జనవరి 8,9 తేదీలలో రెండు రోజులు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ తెలియజేశారు.నెల్లూరుకి చెందిన ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం వారి తో కలసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందీ తెలుగు విభాగాధిపతి డా.సి.హెచ్. వి.మహాలక్ష్మి మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పండితులు పరిశోధకులు, భాషా వేత్తలను ఒక చోట చేర్చి ప్రాచీన భారతీయ సాహిత్య సంప్రదాయాల జ్ఞానంపై అర్థవంతమైన చర్చల్లో పాల్గొనేలా చేస్తుంది.కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సీ తెలుగు హిందీ విభాగ అధ్యాపకులు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి ఏ జ్యోతిర్మయి తో కలిసి కార్యక్రమ వివరాలతో కూడిన పత్రికను ఆవిష్కరించారు.

ఆంధ్రప్రభ

భారతీయ సాహిత్యం వ్యక్తిత వికాసంపై అంతర్జాతీయ సదస్సు



భారతీయ సాహిత్య పత్రికను ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబర్ 23 (ఆంధ్రప్రభ): ఏలూరులోని స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలోని తెలుగు హిందీ విభాగం ప్రాచీన భారతీయ సాహిత్యం వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై రెండు రోజులు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ తెలియజేశారు. నెల్లూరుకి చెందిన ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం వారి తో కలసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందీ తెలుగు విభాగాధిపతి మహాలక్ష్మి మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పండితులు పరిశోధకులు ,భాషావేత్తలను ఒక చోట చేర్చి ప్రాచీన భారతీయ సాహిత్య సంప్రదాయాల జ్ఞానంపై అర్థవంతమైన చర్చల్లో పాల్గొనేలా చేస్తుంది. ప్రాచీన భారతీయ సాహిత్యం అనేది మన సంస్కృతికి ఆధ్యాత్మికతకు,మానవ విలువలకు మూలాధారం వ్యక్తిత్వ వికాసానికి శాశ్వత మార్గదర్శి ఈ సాహిత్యం ఆధునిక సమాజంలో వ్యక్తి సమగ్ర అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడుతుంది అనేది చర్చనీయాంశం గా కార్యక్రమం సాగబోతోంది అని తెలిపారు. కళాశాల సిబ్బంది వివరాలతో కూడిన పత్రికను ఆవిష్కరించారు.

24/12/2025 | West Godavari | Page : 10
Source : https://epaper.prabhanews.com

International Conference on 8th and 9th January 2026

సూర్య
www.suryaa.com
10 Jan 2026 - Page 2

పెద్దలను వృద్ధులను గౌరవిస్తూ వారి అనుభవాలను స్ఫూర్తిగా తీసుకోవాలి





,మేజర్‌న్యూస్ : మన పురాణాల్లో వేదాల్లో స్త్రీకి ప్రథమ స్థానం ఇవ్వబడింది స్త్రీ శక్తి స్వరూపిణి. నేటి విద్యార్థులు పెద్దలను వృద్ధులను గౌరవిస్తూ వారి అనుభవాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు బ్రహ్మశ్రీ మైలవరపు లక్ష్మినరసింహం. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో జనవరి 7,8 తారీకులలో ప్రాచీన భారతీయ సాహిత్యం వ్యక్తిత్వ వికాసం అనే అంతర్జాతీయ సదస్సులో స్థానిక సంస్కృత పండితుడు అవధాని ప్రవచనకర్త బ్రహ్మశ్రీ మైలవరపు లక్ష్మి నరసింహ పాల్గొని ప్రసంగించారు.సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడుకు చెందిన విభాగ దిపతి డాక్టర్.ఎస్.వి.ఎస్.ఎస్. ఎన్ రాజు మాట్లాడుతూ వేదాలు ఉపనిషత్తులు, ఆత్మజ్ఞానం యోగ, ధ్యానం అంతర్గత శక్తిని ప్రశాంతతను పెంపొందించుకోవడానికి మార్గ నిర్దేశం చేస్తాయన్నారు. విజయనగరం జిల్లా తగరపువలస గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన అయ్యగారి సీతారత్నం మాట్లాడుతూ మహాభారత రామాయణంలో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయన్నారు. ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరుకు చెందిన డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ వేదాలు ఉపనిషత్తులు ఇతిహాసాలు పురాణాలు కావ్యాలు నైతిక విలువలు,ధర్మం,కర్తవ్యం,ఇంద్రియ నిగ్రహం అతిథి సత్కారం వంటి ఎన్నో విలువలతో పాటు స్వధర్మే నిధనం శ్రేయఃఅనే విషయాలు మనకు నేర్పిస్తాయన్నారు.

కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సి మాట్లాడుతూ ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు వారి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల హిందీ తెలుగు విభాగానికి చెందిన అధ్యాపకులు నిర్వాహకులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్ ప్రసాద్ తోటకూర, స్థానిక సీన్ థెరిసా మహిళా స్వయంప్రతి కళాశాలలో జరిగిన రెండు రోజులు అంతర్జాతీయ సదస్సులో ముగింపు సభలో పాల్గొన్న తానాపూర్వ అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ మన చతుర్వేదాలలో పురాణాలలో వ్యక్తిత్వ వికాసం గురించి ఏ విధంగా ప్రాయబడిందో వివరించారు.

ABN ఆంధ్రజ్యోతి

వేదాలు, ఉపనిషత్తులు భారతీయ సంస్కృతికి చిహ్నాలు

ముగిసిన ప్రాచీన భారతీయ సాహిత్య అంతర్జాతీయ సమావేశం

ఏలూరుఅర్బన్,జనవరి9(ఆంధ్రజ్యోతి):ప్రాచీన భారతీయ సాహిత్యం- వ్యక్తిత్వవికాసం' అంశంపై భారతీయ భాషల కేంద్ర సంస్థ(సీఐఐఎల్) సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ స్టడీస్ ఇన్ క్లాసికల్ తెలుగు సౌజన్యంతో స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో జరిగిన రెండురోజుల అంతర్జాతీయ సమావేశం శుక్రవారం ముగిసింది. ప్రాచీనభాషా విశిష్ట అధ్యయన కేంద్రం(నెల్లూరు) ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడుతూ వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, నైతిక విలువలు, ధర్మం, కర్తవ్యం, ఇంద్రియ నిగ్రహం, అతిథి సత్కారం భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. విజయనగరం జిల్లా తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెచ్‌వోడీ అయ్యగారి సీతా రత్నం మాట్లాడుతూ మహాభారత, రామాయణంలో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఎన్నో విషయాలున్నాయన్నారు. ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (తానా) మాజీ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్, తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌వోడీ డాక్టర్ రాజు మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ రెండురోజుల అంతర్జాతీయ సమావేశానికి దేశ, విదేశాలనుంచి హాజరైన విద్యావేత్తలు, ప్రముఖులు, పలు అంశాలపై జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయన్నారు. అవధాని, ప్రవచనకర్త మైలవరపు లక్ష్మీనరసింహ,





సమావేశంలో మాడభూషి సంపత్‌కుమార్, తోటకూర ప్రసాద్ తదితరులు

పాల్గొన్న అధ్యాపకులు, రచయితలు

తెలుగు హెచ్‌వోడీ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మహాలక్ష్మి, రచయిత రాధిక మంగిపూడి(సింగపూర్), ఇందిరా సంధ్య(హైదరాబాద్), డాక్టర్ బందనా చంద్(ఉత్తరాఖండ్), డాక్టర్ వర్షారాజి(ఆగ్రా), డాక్టర్ నరేష్‌కుమార్ సెహవాగ్ (బిహార్), తదితరులు మాట్లాడారు.

Convener

Prof. Madabhushi Sampath Kumar

Project Director

Centre of Excellence for Studies in Classical Telugu

Co Conveners

Dr. Ch. V. Mahalakshmi, HOD, Second Languages

Dr. Sr. Sunila Rani P, Vice-Principal

Co-Ordinators

Mrs. Y. Aruna Jhansi Rani, Asst. Professor, Telugu

Dr. K. Aruna, Asst. Professor, Telugu

Mr. P. Ch. Jani , Asst.Professor, Hindi

Advisory Committee

Dr. Sr. M. Suseela , Controller of Examinations

Sr.Pallavi .M, Office Supdt.

Tech. Support

Mr. P. Srinivas

Head of the Dept, Comp.Science

Mr. Md Sharif

Asst. Professor, Comp. Science

ABOUT THE PUBLICATION

Papers can be submitted in any other related topics in Sanskrit and English also.
Papers will be published in an International journal with ISSN no.
Pls send the papers to..chsdteluguhindi@gmail.com
We are planning to publish with in this Academic year with all your co operation.
Please send the papers in Unicode..12,
for Telugu and Kruthidev 010 for Hindi, Timrd New Rom 12
Page limit...5 pages, on or before 20th January, 2026.
Publication fee ...Soft copy(pdf)..Rs.700 Hard copy (By post) Rs.1400
Only Participation Certificate_300..Phone Pay no..9490970021
Working Lunch will be provided. No Accommodation will be provided

Registration LINK:

https://docs.google.com/forms/d/e/1FAIpQLSdX50HLLGsw1cRjdu9GRxjqjBTGi497HJnONYnHH_7rupnEeA/viewform?usp=dialog

for further details pls contact

7036005001, 7013015271, 9346779855

CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN (A),ELURU

Autonomous since 1987, College of Excellence

NAAC A+3.34/4 CGPA (V Cycle) , IIC 3 *



In Collaboration with

CENTRE OF EXCELLENCE FOR STUDIES IN CLASSICAL TELUGU

(Central Institute of Indian Languages)

International Conference on

8th & 9th of january 2026

ప్రాచీన భారతీయ సాహిత్యం : వ్యక్తిత్వ వికాసం

प्राचीन भारतीय साहित्य : व्यक्तित्व विकास

Chief Patron:

Mother Ernestine Fernandes

Superior & Correspondent

Patron

Dr. Sr. P. Mercy, Principal

Venue

Seminar Hall, Ch.S.D.St.Theresa's College for women(A), Eluru.






SONY


SONY






CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN (A), ELURU
CENTRE OF EXCELLENCE FOR STUDIES IN CLASSICAL TELUGU



పేరు: డాక్టర్ కొలిపాక అరుణ

తల్లిదండ్రులు : శ్రీమతి సీతారత్నం , శ్రీ సింహాచలం

విద్య: MA, M.Com, B. Ed, AP SET, UGC NET, Ph. D

వృత్తి : సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, చింతలపాటి సత్యవతి దేవి సెయింట్ థెరిస్సా మహిళా కలశాల, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్.

పరిశోధనలు : 1. "హెచ్ఆర్ చంద్రం, శతక సాహిత్యం – ఒక పరిశీలన" అంశం పై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా.

2. "కృష్ణా గోదావరి జిల్లాల, చేనేత వృత్తి పదాలు – పరిశీలన" అంశం పై మైనర్ రీసెర్చ్ ప్రాజెక్ట్.

రచనలు : 1. వ్యాస వీక్షణం ISBN- 978-93-83729-46-3

2. హాస్య వాహిని ISBN – 937-93-83729-02-9

సంపాదకీయం : సాహిత్యంలో హాలికులు, వ్యాస సంకలనం. ISBN - 978-93-83729-00-5

ప్రచురణలు : 52 కు పైగా అంతర్జాతీయ , జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధనా పత్రాలు ISSN, ISBN తో ముద్రితమయ్యాయి.

పురస్కారాలు : ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, సాహితీ సుధ అవార్డు, గాంధీ స్మారక అవార్డు, బోయి భీమన్న స్మారక అవార్డు, ఉగాది పురస్కారాలు.

కుటుంబ నేపధ్యం: భర్త కానూరి రఘు, ఎంటెక్ (సిఎస్ఇ), ఎంటెక్ (ఐటి), రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏలూరు. కుమారుడు కానూరి హర్ష వర్ధన్, B.Tech చివరి సంవత్సరం, KL యూనివర్సిటీ, విజయవాడ. కుమార్తె కానూరి దామిని సుధ, Ch.S.D.St.థెరిసా కళాశాల (A), ఏలూరులో BCA 2వ సంవత్సరం చదువుతున్నారు. నివాసం: ఏలూరు, ఆంధ్రప్రదేశ్.

పరిచయం



పేరు : శ్రీమతి.వై. అరుణ యూస్సీ రాణి

తల్లి :శ్రీమతి.నిర్మల కుమారి

తండ్రి : శ్రీ సత్యనారాయణ

భర్త : శ్రీ. సిహెచ్.వీరాస్వామి

చదువు:ఎమ్. ఎ.,బి. ఈడీ

చరవాణి : 7036005001

హోదా : తెలుగు అధ్యాపకురాలు. సి. హెచ్. ఎస్. డి. సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాల

కో- ఆర్డినేటర్ : రెడ్ రిబ్బన్ క్లబ్, నోడల్ ఆఫీసర్- రెడ్ క్రాస్.

పురస్కారాలు : గవర్నర్ గౌరవ పురస్కారం : రెడ్ క్రాస్ బెస్ట్ నోడల్ ఆఫీసర్- 2019

ఆసక్తి : విద్యాబోధన, సాహిత్య పఠనం.

అభిరుచి: జానపద గీతాలు, సామెతల సేకరణ

ఆకాంక్ష: జానపద సాహిత్యం పై పరిశోధన

ప్రచురణ లు: 20 జాతీయ సదస్సులు , 10 అంతర్జాతీయ సదస్సుల పరిశోధన పత్రాలు.

ISBN/ISSNతో 20 కు పైగా పత్రాలప్రచురణ.

ఫ్యాకల్టీడెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ 10

శ్రీమతి : వై. అరుణ యూస్సీ రాణి.

ఇంటి నెంబర్ :5 -38

ఎమ్. నాగుల పల్లి

ద్వారక తిరుమల మండలం

ఏలూరు జిల్లా.

పిన్ కోడ్ :534425

PRINTED MATTER/PRINTING BOOK CLAUSE 121 (A) P & T GUIDE







स्वामी, प्रकाशक, मुद्रक गीना देवी शोध संस्थान भिवानी के लिए डॉ. नरेश सिहाग एडवोकेट ने मनभावन प्रिन्टर्ज भिवानी से छपवाकर कार्यालय #202, पुराना हाऊसिंग बोर्ड, भिवानी-127021 (हरियाणा) से वितरित की।

ISSN 2321:8037